ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ
epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
విశాఖపట్నం
fb.com/vaartha
Published from Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
29-9-2024 ఆదివారం సంపుటి: 30 సంచిక: 242 పేజీలు: 14 వెల: 8.00


ఇజ్రాయెల్ దాడుల్లో హెజ్బుల్లా చీఫ్ హతం 5లో
నేరం రుజువైతే మాజీ ప్రిన్సిపాల్‌కు ఉరిశిక్షే

# 'స్వర్ణాంధ్ర' సాధిద్దాం, రండి

## ప్రజల సూచనలు, సలహాలు ఇవ్వాలని సిఎం చంద్రబాబు పిలుపు

## 100 రోజుల కూటమి ప్రభుత్వంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు

## ప్రజారోగ్యంపై ప్రత్యేక చర్యలు: సిఎం



**విజయవాడ,సెప్టెంబరు28,ప్రభాతవార్తప్రతినిధి:** స్వర్ణాంధ్ర లక్ష్యంగా ఎపి ప్రభుత్వం పనిచేస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఈ క్రమంలో ప్రజలనుంచి సలహాలు,సూచనలు ఆహ్వాని స్తున్నట్లు ఆయన తెలిపారు.స్వర్ణాంధ్ర సాధనకు ప్రజల నుంచి వారి అభిప్రాయాలు ప్రభుత్వానికి పంపాలని సామాజిక మాధ్యమం ఎక్స్(పూర్వపు ట్విటరు)లోని తన ఖాతా చంద్ర బాబు పోస్టు చేసారు. "స్వర్ణాంధ్ర.ఏపి.జీఓ.ఐఎన్/ సజెక్షన్స్(ఆంగ్లంలో చిన్నఅక్షరాలు) ద్వారా పంప వచ్చునన్నారు. ఇలా చేసిన అనంతరం అభినంద నలు ఇ-సర్టిఫికెట్ ద్వారా అందుకోవచ్చని చెప్పారు.2047 నాటికి మెరుగైన వృద్ధిరేటు సాధనే లక్ష్యమని తెలిపారు.స్వర్ణాంధ్రప్రదేశ్ .2047 వైపు ప్రయాణాన్ని ప్రారంభించామని చెప్పారు.ఏపీ భవిష్యత్తు రూపకల్పనకు పౌరుల సూచనలు ఆహ్వానిస్తున్నట్లు చంద్రబాబు పేర్కొన్నారు. ఎక్స్‌లోనే మరో పోస్టులో పేదల సమస్యల పరిష్కారం విషయంలో తమ ప్రభుత్వం రాజీపడదని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు స్పష్టం చేసారు.100 రోజుల తమ కూటమి ప్రభుత్వ పాలనలో అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామన్నారు. రాష్ట్రంలో స్వచ్ఛత. ప్రజారోగ్యం విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామన్నారు. పరిపాలనా వ్యవస్థలో అన్నిలోటుపాటులను సరిచేసుకుంటూ ప్రజాప్రయోజన దిశలో ముందుకు సాగాలన్నారు,ఆ దిశలో ఆయన ఆయా శాఖల అధికారులు కీలకాదేశాలు జారీ చేసామన్నారు. చెత్త నుంచి సంపద సృష్టించవచ్చని తాను ఏనాడో చెప్పానని, ఇప్పుడు ఎన్నో ప్రైవేటు సంస్థలు చెత్తను విద్యుత్తుగా మార్చి మనకు డబ్బులు చెల్లించడానికి ముందుకొస్తున్నాయని దాన్ని సమర్థవంతంగా వినియోగించుకోవాలన్నారు.

అన్ని మున్సిపాల్టీల్లో చెత్త సేకరించి, దాని నుంచి విద్యుత్తు తయారీ దిశగా అడుగులు వేయాలన్నారు. రహదారుల నిర్వహణ పిపిపి విధానంలో ప్రైవేటు సంస్థలకు అప్పగించే అంశాన్ని పరిశీలించాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. రాష్ట్రం ఆరోగ్య బీమా నిర్వహణ దేశంలోనే అత్యంత బెస్ట్ మోడల్‌గా ఉండాలన్నారు. నాడు తాము వైద్య రంగంలో పిపిపి మోడల్‌లో చేపట్టిన చర్యలో భాగంగా మెడ్ టెక్ ఏర్పాటు చేస్తే అది ఇప్పుడు దేశంలోనే నెంబర్ వన్‌గా ఉందన్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో నాణ్యమైన వైద్యం అందించేందుకు కృషి చేయాలి. వైద్య ఆరోగ్య శాఖ, ఆస్పత్రుల పనితీరును మెరుగుపర్చాల్సిన అవసరం ఉంది. ఓపెన్ మార్కెట్‌తో పోటీ పడేందుకు ప్రయత్నించాలి. ప్రజారోగ్యానికి పెద్ద పీట వేయాలి. సామాన్యుడికి మెరుగైన వైద్యం అందుబాటులోకి రావాలి. సామాన్యుడు ఖర్చు చేసిన ప్రతి రూపాయికి తగ్గ వైద్యం అందాలి.

కార్పొరేట్ ఆస్పత్రులు లాభాలు ఆశించి మెరుగైన వైద్యం అందిస్తున్నప్పుడు మనం ఏలాభం లేకుండా కేవలం సేవ చేస్తున్నప్పుడు ఎందుకు మెరుగైన వైద్యం అందించలేకపోతున్నాం? ఈ అంశంపై అధికారులు దృష్టిసారించాలి. ఇన్సూరెన్స్ కూడా అందరికి యూనిఫాంగాపెట్టాలి. ప్రైవేట్ ఆస్పత్రులతో మనం ఎందుకు పోటీపడలేం? రాబోయే రోజుల్లో ప్రైవేట్ ఆస్పత్రులతో >>2



శనివారం గ్రామీణాభివృద్ధి పనులపై సమీక్ష జరుపుతున్న డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్

# అక్టోబర్ 14 నుంచి అభివృద్ధి 'పండుగ'

## స్థానిక ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలను భాగస్వాములను చేయాలి: డిసిఎం పవన్ కల్యాణ్

**విజయవాడ సెప్టెంబరు 28 ప్రభాతవార్త ప్రతినిధి:** గ్రామాల్లో అభివృద్ధి పనుల్ని పండుగలా చేయాలని, అక్టోబరు 14 నుంచి 20 వరకు ప్రతి పల్లెలో పనులకు శ్రీకారం చుట్టాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులకు ఉపముఖ్య మంత్రి పవన్ కల్యాణ్ సూచించారు.స్థానిక ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీల్ని ఇందులో భాగస్వాముల్ని చేయాలని తెలిపారు. గ్రామీణాభివృద్ధి పనులపై తన క్యాంపు కార్యాలయంలో అధికారులతో ఆయన సమీక్షించారు. 15వ ఆర్థిక సంఘం నుంచి రూ.1987 కోట్లు, ఎన్ఆర్ఇజిఎస్ ద్వారా రూ.4500 కోట్ల నిధులు కేంద్రం >>2

# వెయ్యి కోట్లతో పర్యాటకం అభివృద్ధి



రాష్ట్ర పర్యాటక మంత్రి దుర్గేష్

**విజయవాడ సెప్టెంబరు 28 ప్రభాతవార్త ప్రతినిధి:** రూ.1000 కోట్లతో రాష్ట్రంలో పర్యాటకాన్ని అభివృద్ధి చేస్తామని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు. అందులో భాగంగా కేవలం అమరావతి రాజధానిలోనే మెగా టూరిజం పేరుతో రూ.500 కోట్లు ఖర్చు చేస్తామన్నారు. శ్రీశైలం అఖండ గోదావరి, సూర్య లంక బీచ్, సంగమేశ్వరంలాంటి ప్రాంతాలను ఐకానిక్ టూరిస్ట్ సెంటర్లుగా తీర్చిదిద్దుతామన్నారు. అక్టోబర్ 15 నాటికి కేంద్ర ప్రభుత్వానికి సమగ్ర నివేదిక సమర్పిస్తామన్నారు. అనంతరం రెండేళ్లలో పర్యాటక ప్రాజెక్టులన్నింటిని పట్టాలెక్కిస్తామన్నారు. రాష్ట్రంలో పర్యాటకాన్ని అభివృద్ధి చేసేందుకు విదేశాల నుండి పెట్టుబడులు వెల్లువలా వస్తున్నాయన్నారు. ఇటీవల ఆంధ్రప్రదేశ్ వియత్నాం టూరిజం కాన్ క్లేవ్ నిర్వహించిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు .ఈ కార్యక్రమం తర్వాత వియత్నాంనుండి విశాఖకు ఫ్లైట్ ఏర్పాటుచేసేందుకు ముందుకు వచ్చారన్నారు. రాష్ట్రంలో నెలకొన్న శాంతియుతవాతావరణం, రాజకీయ చిత్తశుద్ధిక ఇందుకు కారణంఅన్నారు. పర్యాటక రంగంలో పెట్టు >>2

# కొత్త అబ్కారీ పాలసీ రెడీ

## అమలుకు అంతా సిద్ధం కావాలి: ఎక్సైజ్ కమిషనర్

**విజయవాడ సెప్టెంబరు 28 ప్రభాతవార్త ప్రతినిధి:** అతి త్వరలో రానున్న నూతన ఎక్సైజ్ పాలసీ అమలుకురాష్ట్ర వ్యాప్తంగా అబ్కారీ శాఖ సంసిద్ధంగా ఉండాలని ఆ శాఖ సంచాలకులు నిషాంత్ కుమార్ తెలిపారు. అవసరమైన మౌలిక సదుపాయాలు, యంత్రాంగాన్ని సిద్ధం చేసుకోవాలని సూచించారు. శుక్రవారం కమిషనరేట్ నుండి సంచాలకు ఐఎంఎల్ డిపోలు, రిటైల్ అవుట్ లెట్ల బాధ్యులతో దృశ్య శ్రవణ విధాన సమీక్ష నిర్వహించారు. ప్రస్తుతమున్న దేశీయ తయారీ విదేశీ మద్యం డిపోలు, రిటైల్ అవుట్‌లెట్‌ల పనితీరును ఈ సందర్భంగా మదింపు చేశారు. సమీక్షలో భాగంగా డిపోలు, ప్రభుత్వ రిటైల్ అవుట్‌లెట్‌లో నిల్వలను ఎప్పటికప్పుడు అంచనా వేయాలని నిషాంత్ కుమార్ సూచించారు.

ప్రభు త్వానికి నష్టంవచ్చే విధంగా షాపులను నిర్దేశించిన సమయానికంటే ముందుగా మూసివేయటాన్ని అంగీకరించబోమని, తప్పనిసరిగా సమయపాలన పాటించాలని స్పష్టం చేశారు. ప్రతి షాపులోనూ తగినంత మేర నిల్వలు నిర్వహించాలని అధికారు లను ఆదేశించారు. ప్రొహిబిషన్, ఎక్సైజ్ డిప్యూటీ కమీషనర్‌లు తమ పరిధిలోని స్టేషన్‌లను సందర్శించాలని >>2

# ఎవరి మెడకు 'కల్తీ' లడ్డూ!

## • పోటు విభాగం అధికారులపై వేటు తప్పదా? • తిరుపతి,తిరుమలలో 'సిట్'దర్యాప్తు



తిరుమలలో సిట్ అధికారి సర్వశ్రేష్ఠత్రిపాఠి బృందం

**తిరుమల,సెప్టెంబరు 28ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి లడ్డూప్రసాదం తయారీలో కీలకమైన నెయ్యి కల్తీచేశారనే వివాదం ఎవరి మెడకు చుట్టుకోనుందనే విషయం టిటిడి ఉద్యోగుల్లో ఆందోళన కలిగిస్తోంది. పవిత్రమైన దేవుని లడ్డూల తయారీలో గత ఐదేళ్ల వైఎస్సార్సీ ప్రభుత్వంలోని గత టిటిడి ధర్మకర్తలమండలి తక్కువ రేటుకు టెండర్ కేటాయించి నాణ్యత లేని, కల్తీ నెయ్యి సరఫరా జరిగిందనే విషయం ఇప్పటికే తిరుమల పోటులోని శ్రీవైష్ణవబ్రాహ్మణులు ప్రస్తుత టిటిడి ఇఒ జె.శ్యామలరావుకు రెండునెలల క్రిందటే ఫిర్యాదు చేసిన విషయం విదితమే. లడ్డూ రుచి కరంగా, నాణ్యత తీసికట్టుగా తయారవడం వెనుక నాణ్యతలేని నెయ్యి, నాసిరకం ముడిసరుకులు వినియోగించారనే సమాచారం పోటులోని వైష్ణవ బ్రాహ్మణులు,కార్మికులు టిటిడి అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై ఆవునెయ్యిలో జంతువుల కొవ్వునూనె, చేపనూనెతోబాటు ఇతర శాఖాహార పదార్థాల నూనె వాడారనే ఆధారాలతో స్పష్టతకు వచ్చారు. ఆ తరువాత ఈ విషయాన్ని టిటిడి



అధికారులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు తెలియజేశారు. పవిత్రమైన దేవుని లడ్డూలో జంతువుల కొవ్వునూనె వాడారనే కల్తీనెయ్యి విషయం బయటకు వచ్చింది. గత పదిరోజులుగా దేశవ్యాప్తంగా నేగాక ప్రపంచంలోని హిందు భక్తుల్లో అలజడి రేకెత్తించింది. నెయ్యి కల్తీ విషయం భక్తుల్లో సంచలనంగా మారింది.

**కల్తీనెయ్యి ఘటనపై ప్రభుత్వం సీరియస్:** కోట్లాదిమంది హిందు భక్తులు పవిత్రంగా, భక్తితో స్వీకరించే లడ్డూ ప్రసాదం కల్తీనెయ్యితో తయారుచేశారనే ఘటనను ప్రభుత్వం తీవ్రంగా పరిగణించింది. జంతువుల కొవ్వునూనె వాడారనే ఆధారాలతో ఇందుకు కారకులైన వారిపై చట్టపరంగా కఠినచర్యలుతీసుకోవాలని, ఇలాంటి >>2

# భగ్గుమంటున్న పశ్చిమాసియా

## ఇరాన్‌లో హైఅలర్ట్

**టెహ్రాన్, సెప్టెంబర్ 28:** ఇజ్రాయెల్, హెజ్‌బొల్లాల మధ్య జరుగుతోన్న పోరుతో పశ్చిమాసియాలో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఇజ్రాయెల్ దళాలు చేస్తోన్న భీకరదాడులతో హెజబొల్లాకు భారీ నష్టం సంభవిస్తోంది. తాజాగా ఆ గ్రూప్ చీఫ్ హసన్ నస్రల్లాను మట్టుపెట్టినట్లు సమాచారం. ఇజ్రాయెల్ సైన్యం దూకుడు వేళ ఇరాన్ అప్రమత్తమవుతోంది. తమ సుప్రీంలీడర్ అయతుల్లా అలీ ఖమేనీని సురక్షిత ప్రాంతానికి తరలించినట్లు తెలుస్తోంది. లెబనాన్ రాజధాని బీరుట్‌లోని హెజ్‌బొల్లా ప్రధాన కార్యాలయంపై ఇజ్రాయెల్ బాంబులను ప్రయోగించింది. ఈ దాడుల్లో హెజ్‌బొల్లాఅధిపతి హసన్ నస్రల్లా మరణించినట్లు తాజాగా ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్స్ ధృవీకరించింది. ఆసమయంలో నస్రల్లాఇదే కార్యాలయంలో సమావేశం నిర్వహిస్తున్నట్లు తమకుపక్కా సమాచారం వచ్చిందని ఇజ్రాయెల్ వెల్లడించింది.

# ధర్మవరంలో ఉద్రిక్తత

## టిడిపి, బిజెపి మధ్య భగ్గుమన్న విభేదాలు

**అనంతపురం, సెప్టెంబరు 28 ప్రభాతవార్త బ్యూరో:** బిజెపి అగ్రనేత, రాష్ట్ర మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రాతినిధ్యం వహిస్తున్న శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం శాసనసభ నియోజకవర్గంలో టిడిపి, బిజెపి మద్దతు దారుల మధ్య అగ్గి రాజుకుంది. ధర్మవరం మున్సిపల్ కమిషనర్‌గా మల్లికార్జున విధులు నిర్వహించ వద్దని టిడిపి నేత పరిటాల శ్రీరామ్, ఆయన మద్దతు దారులు పట్టు బడుతుంటే ధర్మవరం మున్సిపల్ కమిషనర్‌గా మల్లికార్జున ఉండాలని రాష్ట్ర మంత్రి సత్యకుమార్ యాదవ్ గట్టిగా పట్టుబడుతుండడం వివాదంగా మారింది. రెండు వర్గాలు పంతానికి పోవడంతో పరిస్థితి విషమిస్తోంది. శనివారం మంత్రి కాన్వాయిని అడ్డుకునేందుకు టిడిపి వర్గీయులు యత్నించారు. అంటే పరిస్థితిఎలా ఉందో >>2



శనివారం తిరుచానూరు పద్మావతీ అమ్మవారిని కుటుంబ సభ్యులతో కలిసి దర్శించిన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ చంద్రచూడ్ - '2'లో

# రాష్ట్రంలో ఉత్తమ రైల్వే స్టేషన్‌గా తిరుపతి ఎంపిక

## ప్రపంచ పర్యాటక పురస్కారం అందుకున్న గుంతకల్లు ఎడిఆర్ఎం సుధాకర్

**గుంతకల్లు రైల్వే, సెప్టెంబరు 28 ప్రభాతవార్త :** రాష్ట్రంలోని గుంతకల్లు రైల్వే డివిజన్, తిరుపతి రైల్వే స్టేషన్‌కు రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక ఉత్తమ రైల్వే స్టేషన్ పురష్కారంలభించింది. ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగావిజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగిన కార్యక్రమంలో సిఎం చంద్రబాబు నాయుడు చేతుల >>2

# విద్యుదుత్పత్తిలో కొత్తపుంతలు

## సిఎం చంద్రబాబు సమక్షంలో ఎపి జెన్‌కో, నేషనల్ పవర్ కార్పొరేషన్ భాగస్వామ్య ఒప్పందం

## దాని ద్వారా రానున్న రూ. 100106 కోట్లు పెట్టుబడులు

## కొత్తగా 5070 మె.వా. విద్యుత్ అందుబాటులోకి




ఎపి జెన్‌కో, నేషనల్ హైడ్రోఎలక్ట్రిక్ పవర్ కార్పొరేషన్ ప్రైవేట్ లిమిటెడ్‌లు భాగస్వామ్య ఒప్పందం చేసుకున్న దృశ్యం

**విజయవాడ సెప్టెంబరు 28 ప్రభాతవార్త ప్రతినిధి:** విద్యుత్తు ఉత్పత్తిరంగంలో ఎపి ప్రభుత్వం పలు మార్పులు చేపట్టింది. రాష్ట్రంలో పంప్డ్ స్టోరేజి విద్యుత్ ప్రాజెక్టుల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన విద్యుత్ ఉత్పత్తి సంస్థ ఎపి జెన్‌కో, నేషనల్ హైడ్రోఎలక్ట్రిక్ పవర్ కార్పొరేషన్ ప్రైవేట్ లిమిటెడ్ లు భాగస్వామ్య ఒప్పందంపై సిఎం చంద్రబాబు సమక్షంలో సంతకాలు చేశాయి. దీనిద్వారా మొత్తంగా రూ.100106 కోట్ల పెట్టుబడులు రానున్నాయి. ప్రతిపాదిత పిఎస్పీలను రెండుదశల్లో పూర్తి చేయనున్నారు. వీటిద్వారా కొత్తగా 5070 మెగావాట్ల విద్యుత్ అందుబాటులోకి రానుంది. సచివాలయంలో శుక్రవారం సాయంత్రం సిఎం చంద్రబాబు సమక్షంలో ఎన్‌హెచ్‌పీసీ వీసీ, ఎండీ రాజ్‌కుమార్ చౌదరీ, జెన్‌కో ఎండీ చక్రధర్ బాబు ఈ అవగాహన ఒప్పందంపై సంతకాలు చేశారు. ఈ ఒప్పందం ప్రకారం రాష్ట్రంలో పిఎస్పీలు పునరుత్పాదక విద్యుత్ ప్రాజెక్టులను రెండు సంస్థలు సంయుక్తంగా అభివృద్ధి చేస్తాయి. ప్రాజెక్టుల ఏర్పాటు వ్యయాన్ని సమానంగా భరిస్తాయి. రాష్ట్ర ప్రభుత్వం నుంచి ప్రాథమిక అనుమతులు నీటి కేటాయింపులు ప్రాజెక్టు ఏర్పాటుకు భూసేకరణ నిపుణులైన సిబ్బంది నిర్మాణానికి అవసరమైన నిధులను ఒప్పందంలోని వాటా మేరకు ఎపి జెన్‌కో సమకూరుస్తుంది.

కేంద్ర ప్రభుత్వ సంస్థలు సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ పర్యావరణ అటవీ శాఖల నుంచి ప్రాజెక్టులకు అనుమతులు తీసుకురావడం, సాంకేతిక సిబ్బంది. తన వాటా కింద పెట్టుబడి మొత్తాన్ని ఎన్‌హెచ్‌పీసీ సమకూరుస్తుంది. పెట్టుబడి వ్యయం కింద అవసరమైన మొత్తాన్ని జాతీయ , అంతర్జాతీయ సంస్థల నుంచి సమకూర్చేలా సంప్రదింపులు జరుపుతుంది. ప్రతి ఐదేళ్లకు రొటేషన్ విధానంలో ఛైర్మన్ ఎండీ నియామకం, జేవీ కంపెనీ మొదటి ఛైర్మన్‌గా ఎపి జెన్‌కో వ్యవహారిస్తుంది. ఒక సంస్థనుంచి ఛైర్మన్ ఉంటే మరో సంస్థ అధికారిని ఎండీ సిఎఫ్ఓగా జేవీకంపెనీ నామినేట్‌చేస్తుంది. రాష్ట్రంలో అందుబా >>2

భద్రతా మండలిలో భారత్ సభ్యత్వ డిమాండ్‌కు పెరుగుతున్న మద్దతు 5లో



ముఖ్యమంత్రి చంద్రబాబు నుంచి ఉత్తమ రైల్వే స్టేషన్ అవార్డును అందుకున్న ఎడిఆర్ఎం సుధాకర్

# తిరుపతి ఎంపిక

>> మీదుగా రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక పురస్కారాన్ని గుంతకల్లు రైల్వే డివిజన్ అదనపు డిఆర్ఎం సుధాకర్, తిరుపతి రైల్వే స్టేషన్ డైరెక్టర్ కె.సత్యనారాయణలు అందుకున్నారు.

**తిరుపతి రైల్వే స్టేషన్‌ప్రాముఖ్యం :**

దేశీయ పర్యటక రంగం అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న దక్షిణ మధ్య రైల్వే గొప్ప సాంస్కృతిక వారసత్వ, పర్యటక అవకాశాలకు భారతదేశం ప్రసిద్ధి గాంచింది. దేశ వ్యాప్తంగా పర్యటించాలనుకునే ఔత్సాహిక పర్యటకులకు సాధ్యమైనంత ఉత్తమ సేవలను అందించడంలో దక్షిణ మ ధ్య రైల్వే అగ్రగామిగా ఉంది. ఈ దిశలో భాగంగా దక్షిణ మధ్య రైల్వే భారతదేశంలోని అన్ని ప్రధాన నగరాలకు, దేశంలోని అన్ని ముఖ్యమైన యాత్రా కేంద్రాలకు రైళ్లను నడుపుతోంది. భారతదేశంలోని ఉత్తర, దక్షిణ, తూర్పు, పశ్చిమ ప్రాంతాల నుంచి ప్రపంచ ప్రఖ్యాత శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయానికి సదుపాయాల కల్పన, మెరుగైన రైలు అనుసంధానంతో తిరుమలలోని వేంకటేశ్వర స్వామి ఆలయానికి నిరంత, సౌకర్యవంతమైన ప్రయాణానికి మార్గం సుగమం చేశాయి. తిరుపతి రైల్వే స్టేషన్‌కు ప్రతిష్టాత్మక ఉత్తమ రైల్వే పురస్కారం ఎందుకు వచ్చిందంటే.. అంతర్జాతీయ ప్రమాణాలతో సౌకర్యాలు కల్పించడంలో భాగంగా తిరుపతి రైల్వే స్టేషన్‌ను అమృత్ భారత్ స్టేషన్‌పథకం కింద సుమారు రూ.300 కోట్ల వ్యయంతో పునరాభివృద్ధి పనులు మే 2022లో ప్రారంభమయ్యాయి. ఫిబ్రవరి 2025 నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. 2024 సెప్టెంబర్ నాటికి అరవై శాతం పనులు పూర్తయ్యాయి. మిగిలిన పనులు శరవేగంగా జరుగుతున్నాయి. పునరాభివృద్ధి చేయబడిన తిరుపతి రైల్వే స్టేషన్ ప్రపంచ నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో యాత్రికులు, పర్యాటకులు రైలు వినియోగదారులకు సేవలందించేందుకు ప్రపంచ స్థాయి సౌకర్యాలు కలిగి ఉంటుంది. పునరాభివృద్ధి చేయబడిన స్టేషన్‌లో ఎయిర్‌కోర్స్, వెయిటింగ్ లాంజ్, ఫుడ్ కోర్ట్, విఐపి లాంజ్, కియోస్కులు, విశ్రాంతి గదులు, ఎస్కలేటర్లు, లిఫ్టులు మొదలైన ఆధునిక సౌకర్యాలు ఉంటాయి. అదనంగా, తిరుపతి స్టేషన్ దక్షిణం వైపు కొత్త స్టేషన్ భవన నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయి. బేస్‌మెంట్ ఫ్లోర్‌తోపాటు మొదటి, రెండవ, మూడవ, నాల్గవ అంతస్తులకు సంబంధించిన స్లాబ్ పనులు పూర్తయ్యాయి. అదనంగా, గ్రౌండ్, రెండవ అంతస్తుల్లో పనులు దాదాపు పూర్తయ్యాయి.

మూడవ అంతస్తులో కొనసాగుతున్న ఫ్లోరింగ్ పనుల విషయానికొస్తే గ్రౌండ్ ఫ్లోర్‌లో గ్రానైట్ పనులు తొంబైశాతం పూర్తయ్యాయి. రెండవ అంతస్తులో అరవైశాతం గ్రానైట్ ఫ్లోరింగ్ పనులు కూడా పూర్తయ్యాయి. తిరుపతి రైల్వే స్టేషన్‌లో 35 మీటర్ల వెడల్పుతో రెండు ఎయిర్ కాన్‌కోర్సుల నిర్మాణం వేగంగా సాగుతోంది. పునాదులు పూర్తయ్యాయి. స్టీల్ స్తంభాలు, 40 గిర్డర్లు నిర్మించ బడ్డాయి. కాంక్రీట్ ఫ్లోరింగ్ పూర్తయింది. ట్రస్సులు ప్రారంభించబడుతున్నాయి. భూగర్భ నీటి ట్యాంకులు తొంబై శాతం పూర్తయ్యాయి.

మురుగునీటి శుద్ధి కర్మాగారం పనులు కూడా ఎనబై శాతం మేర పూర్తయ్యాయి. వీటన్నింటినీ పరిగణ లోకి తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వం తిరుపతి రైల్వే స్టేషన్‌కు అంతర్జాతీయ పర్యాటక దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ఉత్తమ పురస్కారానికి ఎంపిక చేసింది.

# 'స్వర్ణాంధ్ర' సాధిద్దాం, రండి

>> ప్రభుత్వ ఆస్పత్రులు పోటీపడాలి. ఇది సవాల్‌గా తీసుకొని అధికార యంత్రాంగం పనిచేయాలి. విశాఖను ఐటి హబ్‌ను చేసేందుకు ప్రణాళికను సిద్ధం చేయాలని ఇప్పటికే అధికారులకు ఆదేశాలు ఇచ్చామన్నారు. మనం తీసుకుని వచ్చే నూతన ఐటీ పాలసీ కచ్చితంగా పెట్టుబడులకు ముందుకు వచ్చే వారికి అనుకూలరీతిలో ఉండే విధానాలతో అమలు చేస్తామన్నారు. తిరుపతిని ఎలక్ట్రానిక్స్ హబ్‌గా చేసేందుకు ప్రణాళికను సిద్ధం చేయాలని పేర్కొన్నారు. పేరున్న ఐటి. ఎలక్ట్రానిక్స్ కంపెనీలను ప్రత్యేకంగా ఆహ్వానించాలని లోకేష్ అధికారులకు సూచన చేసారు. ఉపాధి ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని మన రాష్ట్రంలో ఐటి అభివృద్ధి చర్యలు తీసుకుంటామన్నారు. విద్యార్థులకు విద్య ముగియగానే ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. ఐటి రంగంలో పెట్టుబడులకు వచ్చే వారికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా అండదండగా ఉంటుందన్నారు.

వి జయవాడ(కీసరపల్లి) ఐటి పార్కుతో సహా మన రాష్ట్రంలో ఎక్కడ ఐటి రంగాన్ని అభివృద్ధి చేయడానికి వీలుందో అక్కడ దృష్టిపెట్టి తమ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. పాఠశాల విద్యాస్థాయి నుంచే విద్యార్థులకు ఐటిపై అవగాహన కలిగించే దిశలో ప్రభుత్వ ఆలోచనా విధానం ఉంటుందన్నారు. కచ్చితంగా ఎపి ఐటి రంగంలో ఉన్నత ప్రమాణాలతో జాతీయ అంతర్జాతీయ రంగాలను ఆకర్షించే దిశలో సాగుతుందన్నారు.

# కొత్త అబ్కారీ పాలసీ రెడీ

>> ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న కేసులు ప్రస్తుతం విచారణలో ఉన్న కేసులను పరిశీలించి కార్యాలయానికి నివేదించాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సబార్డినేట్ కార్యాలయాల్లో త్రైమాసికఅర్ధ వార్షిక తనిఖీలు నిర్వహించాలన్నారు. దిగువ స్థాయి సిబ్బందికి సంబంధించి అవసరమైన బదిలీలలను నిర్వహించాలని నియామక అధికారులకు నిశాంత్ కుమార్ ఆదేశాలు జారీచేశారు. పాలసీ మార్పులు నేపథ్యంలో ప్రస్తుతం ఉన్న ప్రభుత్వ రిటైల్ అవుట్‌లెట్‌లు ప్రైవేటు నిర్వహణకు మారుతున్న పరిస్థితులలో రిటైల్ అవుట్‌లెట్‌ల వద్ద ఆస్తుల భద్రతపై ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. ఎలక్ట్రానిక్ గాడ్జెట్‌లు, పిఓఎస్ మెషీన్‌లు, నగదు భద్రతా బీరువాలు, రిఫ్రిజిరేటర్లు ఇతర పరికరాలకు సంబంధించి జాబితాలు సిద్ధం చేయాలని ఆయా ప్రాంతాల స్టేషన్ హౌస్ ఆఫీసర్లు ఈ విషయంలో బాధ్యత తీసుకోవాలని సూచించారు. ఈ సమస్యలను అధికమించటానికి అక్కడి ప్రతి అంశాన్ని నిశితంగా పరిశీలించాలని సమస్యాత్మకంగా గుర్తించబడిన ప్రాంతాలలో అవసరమైన ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న డిప్యూటీ కమిషనర్‌లు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్లు ఆయా ప్రాంతాల నుండి సమీక్షలో పాల్గొన్నారు.

# ధర్మవరంలో ఉద్రిక్తత

>> అర్థం చేసుకోవచ్చు. వివరాల్లోకి వెళ్తే.. శనివారం ఆసక్తికర సంఘటన చోటు చేసుకున్నాయి. ధర్మవరం మ ఉన్సిపల్ కమిషనర్ మల్లికార్జునను వెంటనే మార్చాలంటు మంత్రి సత్యకుమార్ కాన్వాయ్‌ని టిడిపి శ్రేణులు అడ్డుకున్నారు. టిడిపి, బిజెపి శ్రేణుల మధ్య వాగ్వాదం తోపులాట ఇరువర్గాలకు సర్ది చెప్పేందుకు పోలీసులు ప్రయత్నాలు చేయాల్సి వచ్చింది. కమిషనర్‌ను మార్చేంత వరకు ఆందోళన విరమించేది లేదంటూ టిడిపి శ్రేణులు అంటున్నారు. అందోళన కారులను సైడ్ చేసి మంత్రి సత్యకుమార్ కాన్వాయర్ పోలీసులు ముందుకు పంపించాల్సి వచ్చింది. కమిషనర్ మల్లికార్జున గోబ్యాక్.. గోబ్యాక్ కమిషనర్ డౌన్‌డౌన్ అంటు టిడిపి శ్రేణులు నినాదాలుచేశారు.

ధర్మవరం మున్సిపల్ కమిష నర్‌గా ప్రస్తుతం కొత్తగా మల్లికార్జున రావడంతో టిడిపి బిజెపి నేతల మధ్య వివాదం నెలకొంది. కమిషనర్ మల్లికార్జున గత వైసీపీ ప్రభుత్వంలో (2021 నుంచి 2023) వరకు ధర్మవరంలో కమిష నర్‌గా పని చేసినారు. ఆ సమయంలో టిడిపి వారిని ధర్మవరం నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్ చెబుతున్నారు.

మున్సిపల్ స్థలాలను కమిషనర్ మల్లికార్జున అక్రమంగా వైసీపీ నాయకులకు అప్పనంగా కట్టబెట్టాడు అని అలాంటి వారిని మళ్లీ కమిషనర్‌గా ఎలా వేస్తారు పరిటాల శ్రీరామ్ ప్రశ్నిస్తున్నారు. వెంటనే కమిష నర్ మల్లికార్జున ధర్మవరం నుంచి వెళ్లిపోవాలి లేకపోతే కాలర్ పట్టుకొని బకటికి ఈడ్చేస్తామని టిడిపి నేత పరిటాల శ్రీరామ్ హెచ్చరిస్తున్నారు. అవగాహన లేకుండా వైసిపికి వత్తాసు పలికిన కమిషనర్‌ని మళ్లీ ఎలా నియమిస్తారు అని శ్రీరామ్ ప్రశ్నిస్తున్నారు.

**మల్లికార్జున సమర్థవంతమైన నాయకుడు అంటున్న మంత్రి సత్యకుమార్ :**

మున్సిపల్ కమిషనర్ వివాదంపై మంత్రి సత్యకుమార్ శనివారం విలేకరులకు వివరించారు. సమర్థవంతమైన అధికారి కాబట్టే కమిషనర్ మల్లికార్జునను నియమించాం.. ఆయన గతంలో ఏదో చేశాడని చెబుతున్నారు.

సరైన కారణాలు చూపలేదు అని మంత్రి సత్యకుమార్ వెళ్లడించారు. గత ప్రభుత్వంలో ఆయన తప్పిదాలు ఉంటే చర్యలు తీసుకుంటామని, నాకు ధర్మవరం స్వచ్ఛ తగా ఉండాలనేది లక్ష్యం, ఇండుదకు నేను అధికారుల మీదనే ఆధారపడాలి కదా అని మంత్రి సత్యకుమార్ తన అభిప్రాయాన్ని వెల్లడించారు.

# అభివృద్ధి 'పండుగ'

>> నుంచి వచ్చినందున పనులకు ఇబ్బందులు తలెత్తవని పేర్కొన్నారు. గ్రామసభలు ఆమోదించిన పనులు ,15వ ఆర్థికసంఘం నిధులతో చేపట్టాల్సిన కార్యక్రమాలపై ప్రధానంగా చర్చించారు. 13326 పంచాయతీల్లో ఉపాధిహామీ పనులకు తీర్మానాలు చేశారని, ఈ మేరకు చేపట్టే పనుల్ని, పనిదినాల వివరాల్ని అధికారులు ఆయనకు వివరించారు.



శనివారం సిఎం చంద్రబాబుతో భేటీ అయిన కర్ణాటక మంత్రి ఈశ్వర్ బి.కండ్రే

# సిఎం చంద్రబాబుతో కర్ణాటక మంత్రి భేటీ

**విజయవాడ సెప్టెంబరు 28 ప్రభాతవార్త ప్రతినిధి:** సిఎం చంద్రబాబు నాయుడుని సచివాలయంలో కర్నాటక అటవీశాఖ మంత్రి ఈశ్వర్ బి. కండ్రే మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్రానికి కర్నాటక నుండి కుంకీ ఏనుగులను పంపే అంశంలో ఎంఓయూ కుదుర్చుకునేందుకు వచ్చిన కర్నాటక మంత్రి ఈశ్వరన్ బి కండ్రే సీఎంను మర్యాదపూర్వకంగా కలిశారు.

# తిరుమలలో సిజెఐ జస్టిస్ చంద్రచూడ్

**తిరుమల,సెప్టెంబరు 28ప్రభాతవార్తప్రతినిధి:** భారతప్రధాన న్యాయమూర్తి జస్టీస్ డాక్టర్ వై.చంద్రచూడ్ కుటుంబంతో కలసి శనివారం రాత్రి తిరుమలకు చేరుకున్నారు. తిరుమల పద్మావతి అతిధిగృహం వద్ద టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ల వెంకయ్యచౌదరి, డిప్యూటీ ఇఒ భాస్కర్ పుష్పగుచ్చంతో స్వాగతం పలికారు. ఆదివారం ఉదయం శ్రీవారిసేవలో పాల్గొంటారు. అంతకుముందు శనివారం సాయంత్రం జస్టీస్ చంద్రచూడ్ కుటుంబంతో కలసి తిరుచానూరు శ్రీపద్మావతి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఇఒ శ్యామలరావు, జెఇఒ వీరబ్రహ్మం అమ్మవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# సిఎం చంద్రబాబుతో లులు గ్రూప్ చైర్మన్ భేటీ

**విజయవాడ,సెప్తెంబరు 28,ప్రభాతవార్తప్రతినిధి:** సిఎం చంద్రబాబుతో లులుగ్రూప్ చైర్మన్‌యూసఫ్ ఆలీ భేటీ అయ్యారు. రాష్ట్రంలో ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో పెట్టుబడులుపై చర్చిం చారు. విశాఖలో మాల్ మల్టీ ప్లెక్స్, హైపర్ మార్కెట్ ఏర్పాటు విజయవాడ, తిరుపతిలోని మల్టీప్లెక్స్ లనిర్మాణంపై చర్చించారు. లులు బృందంతో సానుకూల వాతావరణంలో చర్చలు జరిగినట్లు ఎక్స్(పూర్వపు ట్వీటరు)లో పోస్టుచేసారు. లులు ప్రతినిధులకు పూర్తి స్థాయిలో మద్దతిస్తామని, అభివృద్ధిలో పాల్గొనే భాగస్వాములు కోసం ఎదురుచూస్తున్నామని చంద్రబాబు తెలిపారు.

# అభివృద్ధి

>> బడులు పెట్టేందుకు రాష్ట్రం నుండి పలువురు ఔత్సాహికులు ముందుకు రావాలని పిపిపి విధానంలో పర్యాటకాన్ని అభివృద్ధి చేయాలన్నారు. అందరం కలిసి సమీకృతంగా పనిచేసి రాష్ట్రాన్ని స్వర్ణ మయంగా తిర్చిదిద్దుకుందామన్నారు. సిఎం చంద్రబాబు నాయుడు వచ్చాకే రాష్ట్రంలో శాంతిని సాధించుకుంటున్నామన్నారు. శాంతిస్థాపనకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారన్నారు. ఈ సందర్భంగా గతంలో ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు చంద్రబాబు నాయుడు నిర్విరామంగా కృషిచేసి పర్యాటకాన్ని ఏ విధంగా అభివృద్ధి చేశారు మంత్రి వివరించారు. గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా గడచిన ఐదేళ్లలో పర్యాటక రంగం క్షీణించింద న్నారు. 2047 నాటికి ఆంధ్రప్రదేశ్ స్వర్ణాంధ్ర ప్రదేశ్ గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామన్నారు. సుదీర్ఘ పరిపాలన అనుభవం ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో పేదలక కంట కన్నీరుతుడవడమే లక్ష్యంగా పాటుపడు తున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆధ్వర్యంలో వీరి పైనున్న ప్రధాని నరేంద్ర మోడీ ఆశీస్సులతో రాష్ట్రం పర్యాటకంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తున్నామని రాష్ట్ర పర్యాటక మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు.

# కొత్తపుంతలు

>> టులో ఉన్న వనరులను పూర్తి స్థాయిలో వినియోగించుకునే వెసులుబాటు, ప్రాజెక్ట వ్యయంలో భాగస్వామ్యం. ప్రాజెక్టులను వేగంగా పూర్తి చేయడం ద్వారావచ్చే అదనపు విద్యుత్‌తో గ్రిడ్ భద్రత . కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల నుంచి వేగంగా అనుమతులు, అంతర్జాతీయ సంస్థలు బ్యాంకులు నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీల నుంచి తక్కువ వడ్డీ రేటుకు రుణం పొందే అవకాశం. పిఎస్పీలకు సుమారు 11200 మెగావాట్ల సౌర విద్యుత్ ప్రాజెక్టులను ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. దీనికోసం సుమారు 50395 ఎకరాల భూమి సేకరించాలని అధికారుల అంచనా వేస్తున్నారు.

## వారం - వర్జ్యం

తేది : 29-09-2024, ఆదివారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
భాద్రపదమాసం, దక్షిణాయనం,
వర్షఋతువు, కృష్ణపక్షం,
ద్వాదశి సా.4.48
మఖ పూర్తి
వర్జ్యం : సా.4.57-6.44
దు.సా.4.27-5.15
రాహుకాలం - సా.4.30-6.00

## వార్తాఫలం

**మేషం :** దీర్ఘకాలిక కోర్టుకేసుల నుండి బయటపడతారు. వృత్తి, వ్యాపారాలలో అభివృద్ధి సాధిస్తారు.

**వృషభం:** కళా, రాజకీయ రంగాల వారు సన్మానాలు, సత్కారాలు పొందుతారు.

**మిథునం:** బంధువులను కలిసి కష్టసుఖాలను పంచుకొంటారు. కొత్త కార్యక్రమాలకు శ్రీకారంచుడతారు.

**కర్కాటకం :** దీర్ఘకాలిక సమస్యల నుండి బయటపడతారు. మానసిక ప్రశాంతత పొందుతారు. ఆరోగ్యంపట్ల జాగ్రత్త అవసరం.

**సింహం:** కీలక నిర్ణయాలలో సొంత ఆలోచనలు శ్రేయస్కరం. ఉద్యోగులలో ఇంక్రిమెంట్లు పొందుతారు.

**కన్య :** ముఖ్యమైన పనులు సకాలంలో పూర్తిచేస్తారు. కుటుంబంలో శుభ కార్యాల ప్రస్తావనవుంటుంది.

**తుల :** వృత్తి, వ్యాపారాలలో ఆటుపోట్లు ఎదురై చికాకులు పెడతాయి. కీలక నిర్ణయాలలో తొందరపాటు వద్దు.

**వృశ్చికం:** అన్ని పనులు ఎలాంటి ఆటంకాలు లేకుండా నిర్విఘ్నంగా జరుగుతాయి.

**ధనుస్సు:** ఆర్థికపరమైన ఇబ్బందులు తొలుగుతాయి. ఎంతోకాలంగా ఎదురు చూస్తున్న అవకాశం మీ చెంతకువస్తుంది.

**మకరం:** దీర్ఘకాలిక సమస్యల నుండి బయటపడతారు. రుణవత్తిడులు తొలుగుతాయి.

**కుంభం:** సోదరుల నుండి విలువైన సమాచారం అందుకొంటారు. గృహం, వాహనాల కొనుగోలు యత్నాలు నిదానంగా ఫలిస్తాయి.

**మీనం :** ప్రముఖులతో ముఖ్య విషయాలపై ఉత్తర ప్రత్యుత్తరాలు సాగిస్తారు. అనుకోని విధంగా డబ్బు చేతికందుతుంది.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# ఎవరి మెడకు 'కల్తీ' లడ్డూ!

>> ఘటనలు మరోసారి పునరావృతం కాకుండా చూడాలని భక్తులు, ముఖ్యమంత్రి కోరారు. ఈ నేపథ్యంలోనే లడ్డూలకు కల్తీనెయ్యి వినియోగించారనే ఆరోపణలపై దర్యాప్తుకు ప్రత్యేక దర్యాప్తు బృందం(సిట్)ను ప్రభుత్వం నియమించింది. ఈ బృందంలో అధిపతిగా గుంటూరు రేంజి ఐజి సర్వశ్రేష్ఠత్రిపాఠి, సభ్యులుగా విశాఖపట్నం రేంజ్ డిఐజి గోపీనాథజెట్టీ, కడప జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధనరాజు, తిరుపతి అదనపు ఎస్పీ వెంకట్రావు, డిఎస్పీలు జి.సీతారామారావు, జె.శివనారాయణస్వామి, టి.సూర్యనారాయణ, అన్నమయ్యజిల్లా ఎస్‌బి సిఐ సత్యనారాయణ, ఎన్టీఆర్‌జిల్లా సిఐ కె.ఉమామహేశ్వర్, చిత్తూరు జిల్లా కల్లూరు సిఐ ఎం.సూర్యనారాయణ ఉన్నారు. ఈ సిట్ బృందం దర్యాప్తుకు శనివారం ఉదయం తిరుపతికి చేరుకుంది.

తిరుపతిలోని పద్మావతివిశ్రాంతి భవనంలో తొలుత టిటిడిలో మార్కెటింగ్ విభాగం జిఎం మురళీకృష్ణ, సూపరింటెండెంట్,ఎఇఒలను ప్రత్యేకంగా విచారణ చేసింది. అంతేగాక కల్తీనెయ్యి సరఫరాకు టెండర్లు పిలిచిన టిటిడి బోర్డు ఛైర్మన్, కొనుగోలుకమిటీలో సభ్యులు ఎవరున్నారనే సమాచారం సేకరించారు. దీనికి సంబంధించి కొన్ని రికార్డులు కూడా స్వాధీనం చేసుకున్నట్లు తెలుస్తోంది. ఆ తరువాత సిట్ బృందంలోని ఐజి త్రిపాఠి, డిఐజి గోపీనాథజెట్టీ, ఎస్పీ హర్షవర్ధన్‌రాజు శనివారం సాయంత్రం తిరుమలకు చేరుకున్నారు. తొలుత ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. ఆ తరువాత పోటులోని బ్రాహ్మణ వైష్ణవులను, కొందరు కార్మికులను పలకరించి కొన్ని వివరాలు రాబట్టారు. ఈ వివరాలతో ఇప్పుడు పోటువిభాగంపై సిట్ దృష్టి సారించింది. లడ్డూ తయారీలో బూందీ ప్రత్యేకమని, ఇందుకు వినియోగించే నెయ్యి. శనగపిండి, యాలకులు, జీడిపప్పు,ఎండుద్రాక్ష, కుంకుమపువ్వు ఇలా వాటిని ఎక్కడ నుండి సరఫరా చేసుకున్నారు? కాంట్రాక్టర్లు ఏ ప్రాంతం వాసులు, ఎక్కడ నుండి పంపారు అనే వివరాలు సేకరించారు. పోటులో కీలకంగా ఉన్న సూపరింటెండెంట్, ఎఇఒ అధికారులను నేడు (ఆదివారం)తిరుపతిలో ప్రత్యేకంగా విచారణకు పిలవనున్నారు. కల్తీనెయ్యి ఘటనపై నిజానిజాలు వెలికితీసి నివేదికను ప్రభుత్వానికి అందించే వరకు తిరుపతిలోనే సిట్ బృందం అధికారులు ఉంటారు. వీరికి అవసరమైన తాత్కాలిక కార్యాలయం, వసతి ఏర్పాట్లు టిటిడి సమకూర్చింది.

**కొంత ప్రాథమిక సమాచారం సేకరించిన సిట్:**

లడ్డూల తయారీలో కల్తీనెయ్యి వాడారనే ఆరోపణలపై ఏర్పాటైన సిట్ బృందం శనివారం తిరుపతికి చేరుకుని నెయ్యికల్తీకి సంబంధించి పలు విషయాలపై కీలకమైన ప్రాథమిక సమాచారం సేకరించినట్లు తెలుస్తోంది. ఇందులో పోటు కార్మికులు, కొందరు ఉద్యోగులను సిట్ విచారణచేసింది. అంతేగాక ఇప్పటికే కల్తీనెయ్యి ఘటనపై తిరుపతి ఈస్టు పోలీసులు కేసు కూడానమోదు చేసిన విషయం విదితమే. ఈ కేసు సిడి ఫైల్‌ను సిట్ అధికారులు తెప్పించుకుని ఆరా తీసింది. మరో మరో మూడునాలుగు రోజుల్లో కల్తీనెయ్యి సరఫరా, జంతువుల కొవ్వునూనె వాడటంపై పూర్తిస్థాయిలో సిట్ చేపట్టే విచారణలో ఎలాంటి నిజాలు బయటకు వస్తాయనేది, ఎవరిని టార్గెట్ చేసి ఎవరిపై కేసులు నమోదు చేయనున్నారనేది అటు టిటిడి ఉద్యోగులు ఇటు శ్రీవారి భక్తులు ఆసక్తికరంగా చర్చ మొదలు పెట్టేశారు. మరీ ఇదే పోటులో కార్మికులు, పోటు అధికారులు నాణ్యతలేని నెయ్యిపై నోరుమెదవలేదనే అంశంపై ఈనెల 23వతేదీ "వార్త"లో "అప్పుడు ఎందుకలా...!? ఇప్పుడు గోల ఇలా!!-"కల్తీ" నెయ్యి యవ్వారం "పోటు"పైనేనా!?" కథనం ముందుగానే ప్రచురించింది. ఇప్పుడు సిట్ బృందం కూడా ఆ కోణంలో విచారణ చేపట్టారు.

THE GOVERNMENT OF BODOLAND
Results of 28/09/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:13
1st Prize Rs.100000/- 415804
2nd Prize Rs.7000/- 17620
3rd Prize Rs.3500/-
06177 09376 16489 20070 42519
46599 51297 70360 72578 95558
4th Prize Rs.200/-
0313 2050 3301 3534 4140
4528 7073 7298 9927 9967
5th Prize Rs.100/-
0019 0033 0653 1405 2803
5210 5892 5927 7154 7925
6th Prize Rs.50/-
0236 1835 2937 4469 6927 8646
0247 1860 2955 4773 6956 8695
0352 1863 2999 4854 6978 8725
0473 1984 3098 5559 7062 8838
0489 2030 3121 5717 7344 9089
0663 2113 3226 5856 7372 9102
0685 2158 3302 5911 7484 9105
0805 2169 3308 5956 7919 9136
0846 2179 3343 6052 7927 9301
0857 2216 3426 6302 7970 9307
1182 2375 3545 6427 8167 9312
1188 2652 3612 6551 8209 9681
1287 2721 3658 6562 8474 9707
1434 2759 3664 6594 8499 9868
1574 2761 3951 6684 8539 9871
1768 2805 4055 6685 8559
1829 2900 4228 6702 8574

SINGAM SERIES Dr No:13
1st Prize Rs.100000/- 554931
2nd Prize Rs.7000/- 54021
3rd Prize Rs.3500/-
01774 11485 12040 12820 15979
21243 32082 55742 62109 88314
4th Prize Rs.200/-
0807 2561 4423 4882 6033
6216 7908 8242 9267 9791
5th Prize Rs.100/-
0995 2105 2916 3374 3506
3573 4728 5969 7155 9061
6th Prize Rs.50/-
0009 1473 3195 5500 7270 8974
0117 1639 3419 5573 7288 9042
0153 1904 3555 5733 7309 9046
0290 2098 3564 6120 7428 9048
0501 2151 3787 6236 7528 9159
0618 2189 3795 6434 7652 9258
0693 2296 3993 6519 7703 9364
0703 2375 4308 6587 7814 9374
0831 2388 4452 6667 7879 9516
0847 2458 4457 6792 7990 9705
1030 2530 5020 6932 8014 9722
1035 2705 5033 6951 8092 9743
1237 2754 5070 6996 8278 9771
1297 2963 5148 7045 8523 9855
1356 3015 5290 7080 8626 9871
1358 3071 5450 7082 8721
1398 3175 5488 7165 8752

KUIL SERIES Dr No:13
1st Prize Rs.100000/- 273210
2nd Prize Rs.7000/- 35126
3rd Prize Rs.3500/-
06708 35512 35650 40441 41487
42907 49052 56324 86192 99444
4th Prize Rs.200/-
1652 3430 3910 4633 5589
6103 6388 7366 7479 8928
5th Prize Rs.100/-
2036 3660 4491 4851 5162
5242 6193 6565 7226 8688
6th Prize Rs.50/-
0030 2383 3755 5428 6918 8519
0580 2475 3905 5503 6955 8600
0670 2476 3982 5573 7045 8684
0700 2601 4009 5836 7098 8719
0845 2602 4113 5864 7293 8830
0859 2687 4144 5943 7410 8910
0863 2835 4158 6002 7441 8914
0869 2840 4334 6156 7519 8954
1125 2862 4470 6280 7687 9321
1207 2941 4658 6317 7699 9425
1450 3067 4672 6453 7905 9456
1485 3143 4937 6554 7996 9527
1585 3291 5057 6568 8058 9685
1643 3294 5222 6575 8284 9893
1774 3313 5253 6686 8394 9905
1895 3334 5305 6733 8457
2324 3622 5375 6870 8495

ROSA SERIES Dr No:13
1st Prize Rs.100000/- 117843
2nd Prize Rs.7000/- 52504
3rd Prize Rs.3500/-
00225 00692 11874 26374 56238
60891 74328 81765 88143 96460
4th Prize Rs.200/-
0408 1590 1739 3408 5286
6636 7857 8227 8812 9775
5th Prize Rs.100/-
1138 1388 1957 2199 2336
2894 4103 4918 6524 9071
6th Prize Rs.50/-
0024 1859 3263 5046 6562 8216
0278 1983 3558 5147 6740 8248
0306 2105 3624 5327 6881 8291
0355 2180 3698 5409 7036 8437
0493 2381 3846 5427 7046 8566
0610 2437 3981 5549 7083 8787
0629 2530 4063 5580 7148 8793
0750 2532 4092 5599 7188 8848
0805 2540 4159 5774 7308 8990
0844 2703 4340 5827 7353 9194
0951 2977 4400 5912 7358 9274
0964 3010 4546 5992 7647 9492
1455 3025 4582 6033 7668 9559
1465 3117 4663 6170 7787 9721
1577 3154 4694 6282 7874 9929
1679 3224 4858 6440 8123
1724 3242 4996 6512 8131

KUMARAN SERIES Dr No:13
1st Prize Rs.100000/- 524561
2nd Prize Rs.7000/- 81855
3rd Prize Rs.3500/-
08037 20116 20292 33545 34947
42084 43946 64390 91309 95310
4th Prize Rs.200/-
2544 3252 4346 4821 5744
6227 6300 7102 7647 9600
5th Prize Rs.100/-
0268 1650 2747 3025 3290
5588 5614 6565 7970 8492
6th Prize Rs.50/-
0039 0991 1938 3884 6080 7939
0062 1017 1944 4046 6249 7976
0123 1093 1965 4081 6321 8081
0145 1170 2155 4394 6348 8087
0220 1191 2181 4516 6664 8115
0311 1220 2526 4562 6700 8420
0512 1275 2534 4794 6713 8641
0524 1449 2823 4950 6721 8676
0532 1611 3007 5017 6922 9043
0533 1612 3283 5417 7013 9181
0550 1708 3392 5423 7112 9240
0619 1749 3682 5637 7140 9341
0670 1765 3718 5660 7218 9488
0841 1824 3736 5706 7235 9587
0856 1890 3785 5835 7296 9809
0889 1895 3836 5865 7323
0892 1927 3869 5938 7415

VISHNU SERIES Dr No:13
1st Prize Rs.100000/- 148755
2nd Prize Rs.7000/- 57092
3rd Prize Rs.3500/-
10152 15633 19964 21405 26235
33379 34167 42580 56953 58144
4th Prize Rs.200/-
0049 2461 3816 3932 4464
6671 6874 8803 9267 9511
5th Prize Rs.100/-
2185 2290 4484 5112 5948
7084 7342 9097 9125 9688
6th Prize Rs.50/-
0034 1214 2988 5000 6715 8705
0137 1215 3037 5047 6780 8810
0209 1227 3210 5119 7088 8847
0272 1232 3501 5249 7390 8877
0430 1263 3709 5289 7477 9122
0536 1302 3995 5294 7633 9208
0633 1344 4053 5350 7723 9244
0663 1413 4335 5429 7787 9297
0916 1603 4385 5571 7820 9322
0932 1715 4429 6238 7962 9515
0934 1819 4515 6331 8021 9542
0956 2297 4518 6340 8218 9769
0979 2327 4529 6403 8259 9845
1034 2332 4681 6428 8269 9935
1047 2433 4719 6589 8308 9997
1071 2763 4863 6679 8463
1096 2771 4980 6696 8583

THE GOVERNMENT OF BODOLAND
Results of 28/09/2024
M.R.P. ₹.2/-

DEAR SERIES Dr No:13
1st Prize Rs.100000/- 548262
2nd Prize Rs.7000/- 25167
3rd Prize Rs.3500/-
04453 13253 22400 26050 26926
30148 35188 38428 58737 68795
4th Prize Rs.200/-
0601 2067 2923 3030 4464
5974 6651 7048 7663 7894
5th Prize Rs.100/-
2344 2673 4920 5129 5502
5559 5652 5724 7202 8225
6th Prize Rs.50/-
0447 2157 3643 5423 6849 8513
0455 2305 3668 5581 6878 8610
0509 2364 3699 5710 6898 8892
0621 2542 3822 5768 6907 8910
0779 2564 4070 5801 6923 8927
0843 2582 4248 5831 7189 8996
1051 2594 4331 5884 7196 9016
1064 2630 4442 5922 7394 9047
1173 2666 4471 6113 7412 9054
1300 2788 4474 6131 7543 9072
1316 2917 4523 6182 7777 9556
1408 2949 4546 6185 7796 9564
1672 3055 4765 6237 7883 9729
1787 3232 4798 6244 7980 9737
1789 3386 4830 6477 8158 9811
1914 3445 5021 6585 8203
1981 3567 5159 6827 8454

THANGAM SERIES Dr No:13
1st Prize Rs.100000/- 126616
2nd Prize Rs.7000/- 27177
3rd Prize Rs.3500/-
20906 33093 34248 35577 55146
74772 76297 76873 78899 83752
4th Prize Rs.200/-
1153 2017 2947 4837 6844
7241 7572 7598 8341 9949
5th Prize Rs.100/-
0053 1170 2094 4091 5029
5130 6457 6585 8777 9301
6th Prize Rs.50/-
0417 1984 3947 5361 6747 7855
0600 1993 4076 5438 6788 8073
0669 2027 4156 5472 7003 8120
0715 2033 4170 5509 7017 8178
0727 2065 4204 5588 7076 8218
0736 2262 4480 5681 7100 8415
0756 2463 4653 5686 7104 8602
0800 2543 4704 5735 7140 8681
0848 2569 4810 5934 7145 8859
0942 2997 4862 6085 7238 8979
0990 3010 4961 6162 7259 9209
1034 3163 4975 6333 7564 9401
1201 3186 4986 6339 7618 9828
1293 3243 5052 6430 7626 9884
1340 3317 5077 6493 7638 9897
1529 3596 5106 6535 7641
1953 3908 5320 6592 7659

ABBLE SERIES Dr No:13
1st Prize Rs.100000/- 482133
2nd Prize Rs.7000/- 14627
3rd Prize Rs.3500/-
02140 10950 13731 16483 26971
42696 43243 46521 48355 80644
4th Prize Rs.200/-
0214 0859 0860 2159 3415
3739 4634 5695 6403 9034
5th Prize Rs.100/-
0094 2254 3149 3810 5098
5631 5861 6368 6855 7070
6th Prize Rs.50/-
0061 1334 2385 4516 6560 8176
0129 1337 2559 4828 6570 8194
0201 1347 2644 4932 6593 8207
0459 1373 2670 4984 6827 8334
0508 1402 2930 5063 6924 8451
0561 1423 3020 5104 6941 8785
0768 1587 3052 5144 6953 8827
0819 1700 3082 5167 7139 8836
0823 1752 3199 5194 7166 8932
0825 1753 3327 5344 7473 9256
0922 1883 3425 5391 7516 9468
0952 1950 3437 6009 7636 9690
0980 1964 3491 6023 7648 9793
1039 2009 3735 6089 7748 9835
1129 2036 3820 6170 7791 9998
1152 2054 3952 6441 8169
1288 2115 3987 6461 8174

NALLANERAM SERIES Dr No:13
1st Prize Rs.100000/- 984686
2nd Prize Rs.7000/- 75105
3rd Prize Rs.3500/-
02832 06642 07229 11841 39009
59247 68501 84421 90138 98819
4th Prize Rs.200/-
0518 1244 2481 2625 3885
5611 5889 5924 7203 7865
5th Prize Rs.100/-
0814 1058 1097 2117 2319
2571 5321 7777 8985 9638
6th Prize Rs.50/-
0045 2233 4114 5286 7331 8783
0241 2519 4199 5394 7450 8792
0297 2602 4376 5556 7480 8813
0416 2685 4441 5582 7666 8815
0782 3040 4444 6009 7750 9097
0953 3056 4459 6200 7873 9294
1064 3221 4502 6440 7890 9455
1074 3387 4671 6525 8059 9529
1075 3471 4736 6536 8241 9534
1190 3608 4789 6554 8250 9633
1392 3628 4790 6562 8251 9648
1450 3828 4903 6801 8373 9666
1558 3853 4920 6848 8409 9706
1697 3889 4936 6940 8557 9876
1736 4047 4997 7015 8563 9997
1894 4051 5171 7039 8646
2049 4068 5243 7242 8778

SWARNALAXMI SERIES Dr No:13
1st Prize Rs.100000/- 843771
2nd Prize Rs.7000/- 65603
3rd Prize Rs.3500/-
19543 21195 32562 32963 54412
65451 76215 87419 98211 98375
4th Prize Rs.200/-
0617 4003 4310 6015 6858
7025 8065 8788 9169 9411
5th Prize Rs.100/-
0205 0555 2980 3751 3809
4814 5420 6592 8699 9728
6th Prize Rs.50/-
0324 1808 2952 4189 6473 8755
0341 1892 3177 4473 6480 8778
0506 2029 3207 4825 6522 8823
0567 2057 3485 4879 6606 8870
0660 2101 3495 4980 6796 8923
0744 2332 3530 5415 6824 9162
0793 2398 3545 5508 6916 9215
1018 2458 3644 5535 7035 9273
1188 2513 3661 5642 7354 9304
1260 2601 3676 5752 7519 9382
1268 2615 3722 5800 7577 9445
1321 2644 3850 5802 7755 9550
1336 2767 3920 6031 7864 9886
1489 2794 3948 6115 8283 9987
1585 2844 3970 6216 8404 9990
1617 2866 4039 6307 8574
1686 2900 4120 6416 8702

LION SERIES Dr No:13
1st Prize Rs.100000/- 929100
2nd Prize Rs.7000/- 53437
3rd Prize Rs.3500/-
18407 18915 29539 31606 42580
64265 64834 86178 86854 97838
4th Prize Rs.200/-
0283 0299 0693 1971 3102
4608 5721 8024 8319 9973
5th Prize Rs.100/-
0013 0715 2895 4637 4907
5147 5652 5915 7289 8747
6th Prize Rs.50/-
0101 1358 2551 4561 6714 8979
0404 1469 2607 4649 6756 9020
0413 1536 2662 4728 6828 9023
0456 1618 2688 4915 6844 9044
0490 1635 2823 4948 6887 9048
0675 1800 2937 4987 6889 9066
0829 1881 3076 5115 7191 9376
0892 1890 3152 5306 7406 9585
0906 1939 3412 5573 7825 9631
0943 1964 3598 5606 8007 9699
0956 2010 3627 5745 8033 9711
1026 2147 3658 6035 8261 9715
1071 2271 3887 6042 8274 9793
1101 2306 4055 6243 8405 9884
1122 2308 4261 6383 8521 9929
1134 2338 4278 6429 8569
1161 2463 4414 6474 8795

29-9Pg3exHMNWJQE.qxd:29-9Pg3exHMNWJQE.qxd 1/1/02 5:48 AM Page 1





విశ్వకవి జాషువా జయంతి సందర్భంగా ఆయన పేరిట నెలకొల్పిన పురస్కారాలను అందుకున్న కవులతో మంత్రి కందుల

# కవులు, కళాకారులకు ప్రభుత్వం చేయూత

## నలుగురికి గుర్రంజాషువా పురస్కారం ప్రదానం చేసిన మంత్రి దుర్గేష్

**విజయవాడ సెప్టెంబరు 28 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆధునిక తెలుగు కవుల్లో ప్రముఖ స్థానం పొందిన కవి గుర్రం జాషువా అని సామాజిక ప్రయోజనం ఆశించి ఆయన రచనలు చేశారని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. కవి కోకిల కవి విశారద, కళాప్రపూర్ణ గుర్రం జాషువా 129 వ జయంతి సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ శనివారం ఎన్టీఆర్ జిల్లా విజయవాడలోని కలెక్టరేట్లో నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి దుర్గేష్ పాల్గొన్నారు. జాషువా చిత్రపటానికి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా భాషా సాంస్కృతిక శాఖ ఎంపిక చేసిన కర్రి సంజీవరావు దుగ్గినపల్లి ఎజ్రా, శాస్త్రి, టి. వరప్రసాద్ పి.రమణయ్యలకు గుర్రం జాషువా కవి కోకిల పురస్కారం -2024 ప్రధానం చేసిన మంత్రి దుర్గేష్ వారిని ఘనంగా సత్కారించి అభినందనలు తెలిపారు. ఒక్కో పురస్కార తరపున మంత్రి అందించారు. కార్యాలయ ఆవరణలో ఏర్పాటుచేసిన పెయింటింగును మంత్రి ఆసక్తిగా తిలకించారు. ప్రభుత్వం ఎప్పుడు వెన్నంటే ఉంటుందని మంత్రి కందులు దుర్గేష్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా అభిజ్ఞ రసజ్ఞులైన ప్రేక్షకులను ఉద్దేశించి మంత్రి కందల దుర్గేష్ మాట్లాడుతూ తన కవితాప్రతిభతో తెలుగు సాహితీ లో కంలో ప్రజ్వరిల్లిన తేజోమూర్తి విశ్వమానవుడు గుర్రం జాషువా అని కీర్తించారు. నిరంతరం రాజకీయ విమర్శలు, ప్రతి విమర్శలతో సతమతమయ్యే తమకు ఆహ్లాదకరమైన జాషువా కవిత సౌరభాన్ని విని తరించే భాగ్యం కలగడం అదృష్టమని మంత్రి అన్నారు. పద్మభూషణ్ గుర్రం జాషువా అధ్భుతమైన సామాజిక కవి అన్నారు. నేడు ఆయన జయంతి సందర్భంగా ఆయన చూపించిన మార్గాన్ని అనుసరించాలని ఆయన అందించిన స్ఫూర్తికిక పునర్ అంకితం కావాలని మంత్రి సూచించారు. నాటి సామాజిక పరిస్థితులకు వ్యతిరేకంగా కొందరు ఉద్యమకారులు ఉద్యమాల ద్వారా ఎలుగెత్తిచాటితే గుర్రం జాషువా తనదైన రీతిలో సాహితీ సౌరభంతో సామాజికి రుగ్మతలను ఎదిరించాలని మంత్రి వివరించారు. సామాజిక చైతన్యానికి పెద్దపీట వేసి సాహిత్య ప్రక్రియను సుసంపన్నం చేసిన మహానుభావులు గుర్రం జాషువా అని పేర్కొన్నారు. గుర్రం జాషువా జీవించిన తప్పును నిర్భయంగా చెప్పారన్నారు. సాంఘీక దురాచారాలను అరికట్టాలన్న పరంపరను కొనసాగిస్తూనే తన వారిలో ఉన్న ఇబ్బందులను సరిదిద్దాలని ముందుకు వెళ్లిన నిజమైన కవి గుర్రం జాషువా అన్నారు. నాడు ఆలయాల్లోకి దళితులకు ప్రవేశం లేదని గుర్తించి వారణాసి విశ్వనాథుడికి గబ్బిలం ద్వారా తన ఆవేదనను సందేశం రూపంలో నివేదించిన కవి గుర్రం జాషువా అని మంత్రి తెలిపారు.



# ఏం మాట్లాడుతున్నారో తెలీని స్థితిలో జగన్ :

## హోంమంత్రి అనిత విమర్శ

**విజయవాడ,సెప్టెంబరు28,ప్రభాతవార్తప్రతినిధి:** ఎప్పుడు ఏమీ మాట్లాడాతున్నారో తెలియని స్థితిలో మాజీ సీఎం జగన్ ఉన్నారని ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత వ్యాఖ్యానించారు. పూటకో మాట జగన్‌కు బాగా అలవాటుగా మారిందన్నారు. తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ జగన్ ఆఖరి నిమిషంలో తిరుమల పర్యటన ఆపేసుకున్నారు. నోటీసులు ఇచ్చారంటూ అబద్దాలు చెబుతున్నారు. అసత్యాలతో ప్రజలను మభ్య పెట్టాలని చూస్తున్నారు. ఒక్క నాయకుడినైనా గృహానిర్భంధం చేసారా?, ఆయన్ను రావద్దని ఎవరు నోటీసు ఇవ్వలేదే?, తిరుమల వెళ్ళేందుకు జగన్‌కు ఇష్టం లేదు.డిక్లరేషన్ ఇచ్చే ఉద్దేశం లేకనే పర్యటన ఆపేస్తున్నారు. ప్రసాదం ఇస్తే పక్కన పెట్టేవాళ్ళు గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు.లడ్డూ రుచిపై మాట్లాడిన జగన్, ఏ రోజైనా తిరుమల లడ్డూ తిన్నారా?, ఆయనకు ప్రసాదం ఇస్తేత టిష్యూ పేపర్‌లో చుట్టి పక్కన పెట్టేస్తారు.అక్షింతలు వేస్తే దులుసేసుకున్న సందర్భాలు ఎన్నో చూడలేదా? డిక్లరేషన్ ఇవ్వమంటే దళితుల అంశాన్ని ముడిపెడుతున్నారు. మత విద్వేషాలు రెచ్చగొట్టే ప్రయత్నం చేసారు. మానవత్వంపై ఆయన మాట్లాడుతుంటే, ఆ పదమే సిగ్గుపడతుంధి,. జగన్ పర్యటన సందర్భంగా ఒక్కరినైనా బైండోవర్ చేసామా ? సెక్షన్ 30 యాక్ట్ చేస్తే తనకే అది జారీ చేసినట్లు కథలు అల్లారు.,జగన్ ప్రజలను తప్పుద్రోవ పట్టించే ప్రయత్నాలు మానుకోవాలన్నారు.

# తిరుమల సమాచారం

## భక్తులకు అసౌకర్యం కలుగకుండా పూర్తిస్థాయిలో ఏర్పాట్లు

### - భద్రతాపరంగా పటిష్ట చర్యలు - టిటిడి అదనపు ఇఒ వెంకయ్యచౌదరి



**తిరుమల,సెప్టెంబర్ 28ప్రభాత వార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామికి వారంరోజుల్లో మొదలుకానున్న సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాలను విజయవంతం చేద్దామని, భక్తులకు అసౌకర్యం కలగకుండా విస్తృత ఏర్పాట్లు చేశామని టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి తెలిపారు. బ్రహ్మోత్సవాల్లో వాహనసేవల వీక్షణంతో బాటు మూలవిరాట్టు దర్శనం ప్రశాంతంగా చేసుకునేలా చూడాలన్నారు. ఆలయ మాఢవీధుల్లోనా గ్యాలరీల్లో ఎలాంటి అసౌకర్యం కలగకుండా భద్రత ఏర్పాట్లు చేయాలని ఆయన సూచించారు. శనివారం మధ్యాహ్నం నుండి సాయంత్రం వరకు తిరుమల అన్నమయ్యభవనంలో తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు, టిటిడి జెఇఒ వీరబ్రహ్మం, టిటిడి సివిఎస్ఒ శ్రీధర్, విఎస్ఒలు ఎన్టీవి రామ్‌కుమార్, ఎ.సురేంద్ర, సిఇ సత్యనారాయణ, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం,తిరుపతి అదనపు ఎస్పీ వెంకట్రావు, తిరుమల డిఎస్పీ విజయశేఖర్, టిటిడి సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవితో కలసి అదనపు ఇఒ వెంకయ్యచౌదరి సమీక్షించారు. భక్తుల భద్రత అంశాల్లో టిటిడి విజిలెన్స్, తిరుపతి జిల్లా పోలీసులు పరస్పరం సహాయసహకారాలు, సమన్వయంతో పనిచేయాలన్నారు. వార్షిక బ్రహ్మోత్సవాలకు అశేషభక్తులు వస్తారని, భద్రత పరంగా అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. భక్తులకు ఇబ్బందులు లేకుండా మాఢవీధుల్లోని గ్యాలరీల్లోకి సాఫీగా ప్రవేశం, నిష్క్రమణ ఉండేలా చూడాలన్నారు. భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. అక్టోబర్ 8వతేదీ మంగళవారం రాత్రి గరుడసేవరోజు లక్షలాదిగా భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున వారికి సాఫీగా వాహనసేవతోబాటు మూలవిరాట్టును దర్శించుకునేలా ఏర్పాట్లు చేయాలన్నారు. తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అదనపు ఇఒ అన్నారు.

## తిరుమలలో జోరువాన



**తిరుమల,సెప్టెంబర్ 28ప్రభాతవార్తప్రతినిధి:** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా శనివారం ఉదయం తిరుమలలో జోరువాన కురిసింది. ఉదయం కొంతసమయం ఎండవేడి తీవ్రత ఉన్నా ఆ తరువాత ఉదయం కొద్దిసేపు, సాయంత్రం జోరు వానకురిసింది. కురిసిన వర్షానికి భక్తులు ఆలయం ముందు సంతోషం చెందారు.గత కొంతకాలంగా వర్షాలు లేకపోవడంతో తిరుమలలో ఉష్ణోగ్రత తీవ్రంగా ఉంది. భక్తులు అసౌకర్యం చెందారు.శనివారం ఉదయం కురిసిన వర్షానికి ఆలయం ముందు నీరుచేరింది. సాయంత్రం వాతావరణం మారడంతో చల్లటిగాలులు వీస్తున్నాయి. బ్రహ్మోత్సవాలు ముందు వాన కురవడం కొంత భక్తులు ఊరటచెందారు.

## అక్టోబర్ 1న కోయిల్ ఆళ్వార్‌తిరుమంజనం

### - ఎల్లుండి విఐపి బ్రేక్ రద్దు - రేపు సిఫార్సులేఖలు తేవద్దండి

**తిరుమల,సెప్టెంబర్ 28ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి సాలకట్ల బ్రహ్మోత్సవాలకు తొలిఘట్టంగా అక్టోబర్ 1వతేదీ మంగళవారం ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం జరగనుంది. ఉదయం 6గంటల నుండి 11 గంటల వరకు జరిగే మహాయజ్ఞంలో ఆలయం ప్రాంగణాలు, ఉప ఆలయాలు, సన్నిధి, బంగారువాకిలి, ధ్వజస్తంభం, మహ ద్వారం వరకు సుగంధద్రవ్యాల పరిమళజలంతో శుద్దిచేస్తారు. అక్టోబర్ 1వతేదీ మంగళవారం విఐపి బ్రేక్ దర్శనాలు రద్దుచేశారు. దీనికి ముందు ఈనెల 30వతేదీ విఐపి బ్రేక్ దర్శనాలకు సిఫార్సులేఖలు స్వీకరించరు. ఆ రోజు ఆలయంలో అష్టదళపాదపద్మారాధన సేవ రద్దుచేశారు. బ్రహ్మోత్సవాలకు అక్టోబర్ 3వతేదీ గురువారం సాయంత్రం అంకురార్పణం, 4న శుక్రవారం సాయంత్రం ధ్వజారోహణంతో బ్రహ్మోత్సవాలకు శ్రీకారమవుతాయి. తొలిరోజు అక్టోబర్ 4వతేదీన ధ్వజారోహణంరోజునే రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు తిరుమలకు చేరుకుని శ్రీవారికి పట్టువస్త్రాలు సమర్పించనున్నారు.4వతేదీ రాత్రి తొలివాహనంగా శుక్రవారం రాత్రి 9గంటలకు వైకుంఠ శ్రీమహావిష్ణువు కలియుగప్రత్యక్షదైవంగా శ్రీనివాసుడు అవతారంలో ఏడుతలల పెద్దశేషవాహనంపై అధిరోహించి ఆలయమాఢవీధుల్లో ఊరేగుతారు.ప్రతిరోజూ ఉదయం వాహనసేవ 8గంటలకు ప్రారంభమవుతుంది. రాత్రి వాహనసేవ 7గంటలకు జరగనున్నాయి. అక్టోబర్ 8వతేదీ మంగళవారం రాత్రికి గరుడవాహనసేవమాత్రం సాయంత్రం 6.30గంటలకే మొదలవుతుంది. బ్రహ్మోత్సవాలు జరిగే తొమ్మిదిరోజులు పూర్తిగా ఆలయంలో అన్ని ప్రత్యేక దర్శనాలు, ఆర్జితసేవలు రద్దుచేశారు.

సర్వదర్శనంలోనే భక్తులు స్వామివారి మూలవిరాట్టుతోబాటు వాహనసేవలు వీక్షించాల్సి ఉంటుంది.

# రాష్ట్ర వ్యాప్తంగా చేనేత ఎగ్జిబిషన్లు ఏర్పాటు

## చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత



చేనేత ఎగ్జిబిషనులో చీర కొనుగోలు చేస్తున్న మంత్రి సవిత

**విజయవాడ సెప్టెంబరు 28 ప్రభాతవార్త ప్రతినిధి:** చేనేతలకు ఆర్థిక భరోసా కల్పించేలా రాష్ట్ర వ్యాప్తంగా ఎగ్జిబిషన్లు, హ్యాండ్లూమ్ బజార్లు ఏర్పాటు చేయనున్నట్లు రాష్ట్ర బీసీ ఈడబ్ల్యూఎస్ సంక్షేమ చేనేత మరియు జౌళి శాఖమంత్రి ఎస్.సవిత తెలిపారు. విజయవాడ నగరంలోని పీవీపీ స్క్వేర్ మాల్‌లో ఏర్పాటుచేసిన హాండ్ల్యూమ్ బజార్‌ను శనివారం ఆమె జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ చేనేత కార్మికులకు పరిశ్రమ అభివృద్ధి సీఎం చంద్రబాబు నాయుడు అధిక ప్రాధాన్యమిస్తున్నారన్నారు. ప్రస్తుత మార్పులకనుగుణంగా ట్రెండ్ కు తగ్గట్లుగా చేనేత దుస్తుల తయారీలో డిజైన్లను క్రాఫ్ట్ కౌన్సిల్ ఆఫ్ ఏపీ ఆధ్వర్యంలో నూతన డిజైన్లు రూపొందిస్తున్నామన్నారు. ఈడిజైన్లను చేనేత వస్త్రాల తయారీలో వినియోగించేలా నేతన్నలకు శిక్షనిస్తున్నామన్నారు. చేనేత వస్త్రాల తయారీలో నేచురల్ కలర్స్ వినియోగంపై ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. కేవలండిజైన్లు రూపొందించడమే కాకుండా నేతన్నలు తయారు చేసి వస్త్రాలు మార్కెటింగ్ సదుపాయం కూడాచంద్రబాబు ప్రభుత్వం కల్పిస్తోందన్నారు. అంతిమంగా చేనేతలకు మేలు చేయాలన్నదే సీఎం చంద్రబాబు నాయుడు ప్రధాన లక్ష్యమన్నారు. అంతకుముందు మంత్రి సవిత హ్యాండ్లూమ్ బజార్లు ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు. ప్రతి స్టాల్ వద్దకు వెళ్లి, ఎక్కడి నుండి వచ్చారు. అమ్మకాలు సాగుతున్నాయా? అని అడిగి తెలుసుకున్నారు. ఏపీతో పాటు బెంగుళూరు చెన్నై బికనీర్ సహీ ఇతర రాష్ట్రాలకు చెందిన చేనేత కార్మికులు స్టాళ్లను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన క్రాఫ్ట్ స్టాల్ వద్ద ఆభరణాలను పరిశీలించారు. ఏ మెటీరియల్ తో తయారు చేశారో అక్కడి ఉన్న సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. చేనేత వస్త్రాల అమ్మకాలను ప్రోత్సహించడంలో భాగంగా ఓ స్టాల్ వద్ద చేనేత చీరను మంత్రి సవిత కొనుగోలు చేశారు. చేనేత, జౌళి శాఖ కమిషనర్ రేఖారాణి కూడా చీరలు కొనుగోలు చేశారు. ఈ కార్యక్రమంలో క్రాఫ్ట్ కౌన్సిల్ ఆఫ్ ఏపీ ప్రతినిదిలు రంజన, సుజాత పాల్గొన్నారు.

## గత ప్రభుత్వ హాయాంలో జరిగిన మైనింగ్ కుంభకోణంపై సమగ్ర దర్యాప్తు చేయండి

### రాష్ట్ర పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

**విజయవాడ,సెప్టెంబరు28,ప్రభాతవార్తప్రతినిధి:** వైకాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ పాలనలో జరిగిన గనుల దోపిడిపై మైనింగ్‌శాఖ మాజీ డైరెక్టర్ వెంకట్‌రెడ్డి లాంటి తీగలేకాదని,పెద్ద డొంకలు కుడా కదలాలని ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు.గత ప్రభుత్వ హాయంలో జరిగిన మైనింగ్ కుంభకోణంపై ఏసీబీ విచారణతో పాటు పూర్తి స్దాయి సమగ్ర దర్యాప్తు జరిపించాలన్నారు.ఆమె విజయవాడలో మీడియాతో మాట్లాడుతూ పెద్ద డొంక ఏ ప్యాలెస్‌లో ఉన్నా,విచారణ జరపాలని ఆమె డిమాండ్ చేసారు. రూ.2,566కోట్ల దోపిడికి పాల్పడిన ఘనుడు వెంకట్‌రెడ్డి అయితే, తెర వెనుక ఉండి, సర్వం తానై రూ. వేల కోట్లు కాజేసిన ఆ ఘనాపాటి ఎవరో రాష్ట్ర ప్రజలందరికి తెలుసునని విమర్శించారు.ఐదేళ్ళగా రాష్ట్రంలో అడ్డగోలుగా సహజ సంపదను దోచుకుని తిన్నారన్నారు.

అస్మదీయు కంపెనీలకు మైనింగ్ కాంట్రాక్టులు ఇచ్చారన్నారు.

# గిరిజనులు, ఆదివాసీల సంక్షేమానికి జాతీయ షెడ్యూల్ తెగల కమిషన్ కృషి

### - కమిషన్ సభ్యుడు జాతోతు హుస్సేన్



**ఒంగోలు, ప్రభాతవార్త** గిరిజనులు, ఆదివాసీల సంక్షేమానికి జాతీయ షెడ్యూల్ తెగల కమీషన్ కృషి చేస్తుందని జాతీయ షెడ్యూల్ తెగల కమీషన్ సభ్యులు జాతోతు హుస్సేన్ పేర్కొన్నారు. శనివారం ఉదయం చీమకుర్తి మండల కేంద్రంలోని గరికమిట్టలోని ప్రభుత్వ గిరిజన సంక్షేమ గురుకుల బాలుర పాఠశాలను జాతీయ షెడ్యూల్ తెగల కమీషన్ సభ్యులు జాతోతు హుస్సేన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గురుకుల పాఠశాలలో విద్యార్థుల సంఖ్య, అందిస్తున్న భోజనం మెనూ వివరాలు, వసతి సౌకర్యాలను హెచ్ఎం ప్రవీణ్‌కుమార్ ను అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది హాజరు పట్టిక, పలు రిజిష్టర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా వంట గది, మరుగుదొడ్లు, స్టోర్ రూమ్, విద్యార్థుల నివాస గదులు, తరగతి గదులను సభ్యులు హుస్సేన్ పరిశీలించారు. విద్యార్థులతో మమేకమై వారి అభ్యసన సామార్ధ్యాలను పరీక్షించారు. అలాగే రెసిడెన్షియల్ పాఠశాలలో అందుతున్న వసతులు, భోజన వసతులు, అందిస్తున్న విద్య తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. నేటి పరిస్థితుల్లో చిన్నపాటి ఉపాధి కలగాలన్న చదువు అవసరమని, ముఖ్యంగా ఆంగ్ల విద్య వచ్చి ఉండాలని, విద్యార్థులు తెలుగు భాషతో పాటు ఆంగ్లం, హింది భాషలపై పట్టు సాధించాలని ఈ సందర్భంగా కమీషన్ సభ్యులు హుస్సేన్ విద్యార్థులకు సూచించారు. విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించి నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. రోజువారి సిలబస్‌తో పాటు విద్యార్థులకు కనీస విషయ పరిజ్ఞానం ఉండేలా ఆంగ్ల బోధనపై విద్యార్థులు నైపుణ్యం సాధించేలా ప్రత్యేకంగాస్టడీ అవర్స్ నిర్వహించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ముఖ్యంగా విద్యార్థులకు ఆంగ్ల బోధన పటిష్టంగా అమలు చేసేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఇదే ప్రాంగణంలో నూతనంగా నిర్మిస్తున్న భవనాన్ని పరిశీలించారు. 2016 సంవత్సరంలో వసతి గృహాన్ని రెసిడెన్షియల్ పాటశాలగా మారుస్తూ నూతన భవనాన్ని ప్రభుత్వం మంజూరు చేయడం జరిగిందని, నిధులు పూర్తి స్థాయిలో మంజూరు కాకపోవడంతో కొన్ని పనులు అసంపూర్తిగా మిగిలి పోయాయని, ఈ పాఠశాలలో 3వ తరగతి నుండి 10వ తరగతి వరకు తరగతి 40 మంది విద్యార్థులతో మొత్తం 320 మంది విద్యార్థులను మంజూరు చేయగా, ప్రస్తుతం అన్నీ తరగతుల్లో కలిపి 134 మంది విద్యార్థులు ఈ పాఠశాలలో ఉన్నారని, అలాగే శాశ్వత ప్రాతిపదికన ఉపాధ్యాయుల నియామకం జరగలేదని, ఆరు మంది ఔట్‌సోర్సింగ్ ఉపాధ్యాయులతో విద్యను అందించడం జరుగుతుందని పాఠశాల ప్రిన్సిపాల్ ప్రవీణ్ కుమార్ కమీషన్ సభ్యులకు వివరించారు.

# కట్టుబొట్టుపై ఉద్యోగులపై కట్టడి:ఆకస్మిక తనిఖీలు

## శ్రీకాళహస్తీశ్వరాలయంపై ఆర్‌జెసి ప్రత్యేక దృష్టి




**శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 28 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయంలో పని చేసే ఉద్యోగులకు కట్టుబొట్టుపై ఆర్‌జెసి ఎస్ ఎస్ చంద్రశేఖర్ ఆజాద్ దృష్టి సారించారు. వారం క్రితం చంద్రశేఖర్ ఆజాద్ శ్రీకాళహస్తీశ్వరాలయ ఆదనపు పూర్తి బాధ్యత ఇఒగా కూడా స్వీకరించారు.ఆయన బాధ్యతలు చేపట్టిన మొదటి రోజే ఆలయంలో పరిశీలనల పేరుతో సిబ్బందికి దడ పుట్టించారు.అంతేకాక ఆ రోజు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఇఒ కార్యాలయాన్ని కంచుగడప వద్ద ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. ఆయన బాధ్యతలు చేపట్టిన మరుసటి రోజు వేకువ జాము 3గంటల నుంచే పరిశీలనలు ప్రారంభించారు.మొదట సప్త గోకులంను పరిశీలించి అక్కడ ఉద్యోగం చేస్తున్న ఉద్యోగి కట్టుబొట్టుపై దిశ దెశ నిర్దేశం చేసారు.తరువాత అతిథి గృహాలను పరిశీలించి బాత్‌రూంలో షవర్ పని చేయకపోవటంపై డిఇఇపై శివమెత్తారు.అలాగే ఆలయంలో కలియ జూసి సిబ్బందికి సూచనలు చేసారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహిస్తున్న 17 రకాల పూజలకు సంబంధించిన వివరాలతో పాటు టిక్కెట్ కౌంటర్ వద్ద ధరల పట్టికను భక్తులకు అర్ధమయ్యేరీతిలో పలు భాషల్లో ఏర్పాటు చేసారు. గత ఏడాదిగా ఇక్కడ ధరల పట్టిక లేదంటూ గగ్గోలు పెడుతున్న ఇక్కడ పని చేసే ఉద్యోగులు,అధికారులు పట్టించుకోలేదు.ఆజాద్ ఈ సమస్యను గుర్తించి మూడు రోజుల్లో ఏర్పాటు చేసారు.పరిపాలనా పరంగానూ, భక్తుల సౌకర్యాల కల్పనలోనూ ఆయన ప్రత్యేక దృష్టి సారించారు. శ్రీకాళహస్తీశ్వరాలయ రెగ్యూలర్ ఇఒగానే రావాలని ఆజాద్ ప్రయత్నించినట్లు చర్చలు చోటు చేసుకున్నాయి.అయితే స్థానిక నాయకుడు నుడాలో పని చేస్తున్న స్పెషల్ డెప్యూటీ కలెక్టర్ (నుడా వైస్ ఛైర్మెన్)ను నియమించుకోవాలని భావించటంతో ఆయన ప్రయత్నాలు ఫలించలేదు.అయితే తిరుపతి ఆర్‌జెసిగా దేవాదాయశాఖ నియమించింది. గతంలో తిరుపతి ఆర్‌జెసిగా పని చేసిన ఎన్‌వియస్‌ఎన్ మూర్తి శ్రీకాళహస్తీశ్వరాలయ ఇఒగా ఆదనపు ఫుల్ అడిషనల్ చార్జిగా వ్యవహారించారు. ఆయన బదిలి అయ్యారు కాబట్టి దేవాదాయశాఖ కమిషనర్ సూచనలతో చంద్రశేఖర్ ఆజాద్ శ్రీకాళహస్తీశ్వరాలయ పాలనను పర్యవేక్షిస్తున్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో పని చేసే ఉద్యోగులెవరో? దళారులు ఎవరో సునాయాసంగా కనిపెట్టుటకు కట్టుబొట్టు సిగను ఆచరించాలని కట్టడి చేసిన ఆర్‌జెసి చంద్రశేఖర్ ఆజాద్ భక్తులకు సంబంధించిన డ్రెస్ కోడ్‌ను కూడా ఛాయా చిత్రాల మూలకంగా ఏర్పాటు చేసారు.


## లడ్డూ దుర్మార్గపు వ్యాఖ్యలు చేయించిన పాపం చంద్రబాబుదే!

### - ప్రభుత్వ మాజీ సలహాదారుడు సజ్జల రామకృష్ణారెడ్డి

**విజయవాడ,సెప్టెంబరు28,ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్యమంత్రి హోదాలో చంద్రబాబ తిరుమల స్వామివారి లడ్డూ ప్రసాదంపై దుర్మార్గపు వ్యాఖ్యలు చేసారని వైకాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి ఆరోపించారు. భక్తుల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఆ వ్యాఖ్యలు ఉన్నాయన్నారు. కొన్ని యూట్యూబ్ ఛానల్స్ ద్వారా లడ్డూ కల్తీ జరిగిందని బలీయంగా ప్రచారం జరిపించారన్నారు. ఆ రోజే వైవీ సుబ్బారెడ్డి కోర్టును ఆశ్రయించారన్నారు. చంద్రబాబు చేసిన అపచార వ్యాఖ్యలు మాములుగా ప్రజల్లోకి వెళ్ళవన్నారు.ఆ పాపం చంద్రబాబుదేన్న నిజం ప్రజలకు తెలియాలన్నారు.అయోధ్య రామాలయం వారు కుడా ఇక్కడి విధానం నచ్చి ఇక్కడి నుంచి తీసుకోవడానికి ముందుకు వచ్చారన్నారు.కల్తీ లేకుండా ప్రసాదాలు, భోజనాలు అందించిన చరిత్ర టీటీడీదన్నారు.ఇప్పుడు ఆ నమ్మకాన్ని చంద్రబాబు పొగొట్టే ప్రయత్నం చేసారన్నారు. సంజాయి లేఖలోను జంతువుల కొవ్వుకు సంబంధించిన అంశం లేదన్నారు.నేషనల్ ల్యాబ్‌లు ఎవరు కుడా ముందుకు రావడం లేదన్నారు.జంతువులు కొవ్వు ఉన్నట్లు ఏ రిపోర్టులోను చూపించడం లేదన్నారు.వాణ్యాతా లోపం ఉన్న ఏ ఒక్క నెయ్యి ట్యాంకర్ కుడా మేములోనికి రానివ్వలేదని ఆయన వెల్లడించారు.స్వయంగా చంద్రబాబు కొడుకు నారా లోకేష్‌కుమార్ ట్యాంకర్‌లోని వెళ్ళలేదు అంటున్నారన్నారు. చంద్రబాబు మాత్రం పదే,పదే ట్యాంకరు లోనికి వెళ్ళిందని అనడం వెనుక అంతర్యమేమిటో అర్దం కావడబలేదన్నారు.వారి ప్రభుత్వంలో మాదిరిగానే మా ప్రభుత్వంలో కుడా కొన్ని ట్యాంకర్లు వెనక్కి వెళ్ళిన సందర్భాలు ఉన్నాయన్నారు. ముఖ్యమంత్రే జంతువుల కొవ్వు ఉందని ప్రస్తావించినా కుడా నోటీస్‌లో ఎందుకు చేర్చలేదని ఆయన ప్రశ్నించారు. చంద్రబాబు ఘోరమైన అబద్దం ఆడారని ఆయన విమర్శించారు.యానిమల్ ఫ్యాట్ అని చెప్పినా రిపోర్టులో ఎందుకు లేదని ప్రజలందరు అడగాలన్నారు.హిందువుల మనోబావాలు దెబ్బతీసేలా చంద్రబాబు వ్యాఖ్యలు చేస్తే బీజేపీ స్పందించడం లేదన్నారు.భారతీయ జనతాపార్టీ చంద్రబాబును ప్రశ్నించాల్సింది పోయి,మా పై మాట్లాడుతున్నారన్నారు, జగన్ పట్టుదలకు పోకుండా టీటీడీకి వెళ్ళకుండా ఆగిపోయా రన్నారు. జగన్ వెళ్తే అక్కడ అనవసర సీన్ క్రియేట్ చేయాలని చూస్తున్నారని ,దాని వలకల అక్కడ వున్న భక్తులకు ఇబ్బంది జరుగకుండా జగన్ వెళ్ళకపోవడం అభినందించాల్సిన విషయం అన్నారు.

## వరదబాధితుల సహాయార్థం సిఎంఆర్ భారీ విరాళం

### -సిఎం చంద్రబాబుకు 50లక్షల చెక్కును అందజేత



**విశాఖపట్నం, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త** ఆపత్కాలంలో అన్నివిధాలా ఆదుకుంటున్న సిఎంఆర్ సంస్థ మరో బృహత్ కార్యక్రమానికి ముందుకు వచ్చింది. విజయవాడను అతలా కుతలం చేసిన బుడమేరు వరదబాధితుల్ని ఆదుకునేందుకు మరోమారు సిఎంఆర్ సంసథ్ సిద్ధమైంది వరదబాదితుల్ని ఆదుకునేందుకు రూ.50లక్షల సాయం ప్రకటించింది. సిఎంఆర్ ఫౌండర్ చైర్మన్ మావూరి వెంకటరమణ సిఎంరిలీఫ్ ఫండ్‌కు అందజేశారు. విజయవాడలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కి 50లక్షల రూపాయల చెక్కు అందజేసి జ్ఞాపికను కూడా అందజేశారు.

# భారీగా జనసేన ప్రాయశ్చిత్త పాదయాత్ర

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త:** తిరుమల తిరుపతి లడ్డు ప్రసాద కల్తీ విషయంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేపట్టిన ప్రాయశ్చిత్త దీక్షకు సంఘీభావంగా అమలాపురంలో మహా పాదయాత్ర చేపట్టారు. జనసేన పార్టీ ఆధ్వర్యంలో సీనియర్ నాయకులు నల్లా శ్రీధర్ పర్యవేక్షణలో ఈ ప్రాయశ్చిత్త మహా పాదయాత్రకు అనూహ్య స్పందన లభించింది. అమలాపురం నుంచి అప్పనపల్లి వరకూ సాగిన ఈ పాదయాత్ర సందర్భంగా గోవింద నామస్మరణతో మారుమ్రోగింది. భక్తులు పసుపురంగు ప్రత్యేక వస్త్రధారణతో పాటు స్వామిని ఊరేగింపుగా స్థానిక వెంకటేశ్వర స్వామి దేవాలయం నుండి అప్పనపల్లి బాల బాలాజీ దేవాలయం వరకు కొనసాగింది. ఈ పాదయాత్రలో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, కూటమి నాయకులు, ధార్మిక సంఘాలు పాల్గొన్నాయి. తొలుత ఉదయం వెంకన్న ఆలయంలో కోలాటంతో భక్తులందరిలో చైతన్య పరచి అనంతరం నిర్వాహకులు ప్రత్యేకంగా తయారు చేయించిన స్వామి రథానికి పూజలు నిర్వహించారు. పాదయాత్ర చేసేందుకు విచ్చేసిన వందలాది మందిని అమలాపురం పార్లమెంట్ సభ్యులు గంటి హారీష్ మాధుర్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు జండా ఊపి మహా పాదయాత్రను ప్రారంభించారు. మహిపాల వీధి నుంచి ముమ్మిడివరం గేటు, గడియార స్తంభం, కాలేజీ రోడ్డు, వై జంక్షన్, బోడసకుర్రు, పాసర్లపూడి మీదుగా ఈ పాదయాత్ర అప్పనపల్లి బాల బాలాజీ దేవాలయం వరకు సాగింది. ఆద్యంతం పట్టణంలోని, గ్రామాల్లోని భక్తులు, ప్రజలు, దేవాలయ కమిటీలు ఈ పాదయాత్రకి ఘన స్వాగతం పలుకుతూ సంఘీభావం తెలిపారు.



# చంద్రబాబుకు భయం, భక్తి రెండూ లేవు: మాజీ మంత్రి రోజా

## - మధురై మీనాక్షి టెంపుల్‌లో ఘాటు వ్యాఖ్యలు



నగరి, సెప్టెంబరు 28 ప్రభాత వార్త: చంద్రబాబుకి బుద్ధి రావాలని తాను అన్ని ఆలయాలు తిరిగి పూజలు చేయిస్తున్నానని రోజా తెలిపారు. మధురై మీనాక్షి అమ్మవారిని ఆమె దర్శించుకున్నారు. కుల రాజకీయాలతో రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించిన నాయకులు, ఇప్పుడు మత రాజకీయాలు మొదలు పెట్టారని మండి పడ్డారు. మాజీ మంత్రి రోజా ఏపీలో ప్రస్తుతం మత రాజకీయాలు జోరందకున్నాయని అన్నారు. మధురై మీనాక్షి ఆలయంలో ఆమె ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజల అనంతరం బయటకు వచ్చిన రోజా మీడియాతో మాట్లాడుతూ కూటమి నేతలపై మండి పడ్డారు. చంద్రబాబు, పవన్‌కల్యాణ్, నాగబాబులపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. సీఎం చంద్రబాబుకి దేవుడంటే భయం, భక్తి రెండూ లేవని విమర్శించారు. ఆయన పూజలు చేసే సమయంలో కూడా కాళ్ళకు షూ వేసుకుంటారని అన్నారు. కనీసం షూ విడిచి పూజలు చేయాలని కూడా ఆయన అనుకోరని, కొన్ని ఫోటోలను చూపించారు. చంద్రబాబు షూ వేసుకుని పూజలు చేస్తున్నట్టుగా వీడియో ఆధారాలు కూడా ఉన్నాయన్నారు. ఇక పవన్ భార్య, క్రిష్టియన్ అని ఆయనతో పాటు ఆయన పిల్లలు కూడా బాప్టిజం తీసుకున్నారని తెలిపారు. వీళ్ళంతా సనాతన ధర్మం గురించి మాట్లాడడం షాకింగ్‌గా ఉందన్నారు. పవన్ అన్నయ్య నాగబాబు గతంలో దేవుడే లేడని అన్నారని, ఆ వీడియో కూడా సోషల్ మీడియాలో ఉందని, ఇలాంటి వారంతా ఇప్పుడు దేవుడి గురించి గొప్పగా మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. తిరుమల లడ్డూ వివాదంపై తాము సీబీఐ తనిఖీలు నిర్వహించాలని కోరారు. బీజేపీతో పొత్తు పెట్టుకుని కేంద్రంలోని కూటమి ప్రభుత్వంలో చంద్రబాబు భాగస్వామిగా ఉన్నారని, వారు ఏ విచారణ జరిపించినా ఎదు ర్కొవ దానికి తాము సిద్ధంగా ఉన్నామన్నారు. అసలు తిరుమల లడ్డూలో కల్తీ జరగలేదని తేల్చి చెప్పారు. సీబీఐ తనిఖీలు నిర్వహించి సుప్రీం కోర్టు పర్యవేక్షణలో విచారణ జరిపించాలన్నారు.

# భక్తుల మనోభావాలను దెబ్బతీస్తున్న చంద్రబాబునాయుడు

## వైఎస్సార్సీ మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి



**ఒంగోలు, ప్రభాతవార్త** రాష్ట్ర వ్యాప్తంగా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు జగన్‌మోహన్‌రెడ్డి పిలుపు మేరకు వెంకటేశ్వరస్వామికి పూజలు నిర్వహించామని ఒంగోలు పార్లమెంటు నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ పరిశీలకులు, వైఎస్సార్సీ మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి వెల్లడించారు. శనివారం మధ్యాహ్నం ఒంగోలులోని సంతపేట సాయిబాబా ఆలయ సముదాయంలోని వెంకటేశ్వరస్వామి గుడి వద్ద పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పూజ అనంతరం విలేకర్లతో మాట్లాడుతూ స్వార్ధ రాజకీయాల కోసం సాక్షాత్తు వెంకటేశ్వరస్వామి ప్రసాదంమీద ఆరోపణలు చేసిన సీఎం చంద్రబాబు పాపాల ఎఫెక్ట్ ప్రజలపై పడకూడదని ఈ రోజు వెంకటేశ్వరస్వామి వారికి పూజలు నిర్వహించామన్నారు. వెంకటేశ్వరస్వామిని దర్శించుకోవడానికి జగన్‌ను వెళ్ళనీయకుండా అడ్డుకున్నారని ఆయన తెలిపారు. రాజకీయ ప్రయోజనాల కోసం చంద్రబాబు ఎప్పటికైనా దిగజారుతారని విమర్శించారు. చంద్రబాబు ఆడిన అబద్దాలను నిజం చేయడానికి పడుతున్న తపన చూస్తుంటే జాలి వేస్తుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఐదుసార్లు పట్టు వస్త్రాలను తిరుమల వెంకటేశ్వరస్వామికి సమర్పించారని, ఎన్నో సార్లు వెంకటేశ్వరస్వామిని సందర్శించి పూజలు నిర్వహించారని ఆయన పేర్కొన్నారు. ఆయన తనయుడు జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల ముందు పాదయాత్ర మొదలపెట్టే ముందు శ్రీవెంకటేశ్వరస్వామిని దర్శించుకుని పూజలు నిర్వహించారని చెవిరెడ్డి అన్నారు. పాదయాత్ర పూర్తయిన అనంతరం మరలా వచ్చి తిరుపతిలోని అలిపిరి నుంచి కాలినడకన తిరుమల చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారని ఆయన పేర్కొన్నారు. ఐదు సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉంటే జగన్‌మోహన్‌రెడ్డి పట్టు వస్త్రాలు స్వామివారికి సమర్పించారని ఆయన పేర్కొన్నారు. 4వేల దేవాలయాలను ఎస్సీ,ఎస్టీ కాలనీల్లో ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. వేలాది దేవాలయాలకు నిధులు కేటాయించింది జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. కరోనా సమయంలో పూజారులను అన్ని విధాల ఆదుకున్న వ్యక్తి జగన్‌మోహన్‌రెడ్డి అని ఆయన పేర్కొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు దసరాకు ఐఆర్, డిఏ లు ఇవ్వాలి

**విజయవాడ, సెప్టెంబర్ 28, ప్రభాత'వార్త' :** రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు దసరా కానుకగా ఐఆర్, డిఏలు ఇవ్వాలని ఏపి గ్రామ రెవెన్యూ అధికారులసంఘం అధ్యక్షులు భూపతిరాజు రవీంద్రరాజు , ప్రధాన కార్యదర్శి ఎం అప్పలనాయుడులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కోరారు. తమ సమస్యలు పరిష్కరిస్తారనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులంతా కలిసికట్టుగా టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి కృషి చేశారని, ఆ మేరకు ఉద్యోగులకు పెండింగ్ బిల్లులు, ఇతర సమస్యలు పరిష్కరించాలని కోరారు. గ్రామ సచివాలయాల్లో రిజిస్ట్రేషన్‌లను నిలిపివేస్తూ ఆదేశాలిచ్చిన కూటమి ప్రభుత్వం కు వారు కృతజ్ఞతలు తెలపుతూ హర్షం వెలిబుచ్చారు.

# బ్రాందీషాపుల్లో పనిచేసే వారి భవిష్యత్తు ఏమిటో?

**ఒంగోలు, ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్‌లో నూతన మద్యం విధానం వచ్చే నెల నుంచి అమల్లోకి రానుంది. ఈ మేరకు ఆర్డినెన్స్ జారీ అయింది. దీనిని గవర్నర్ ఆమోదించగానే నోటీఫికేషన్ జారీ కావాల్సి ఉంది. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ 3,236 మద్యం షాపులు ఉన్నాయి. ఈ షాపులన్ని ఇప్పటి వరకు ప్రభుత్వ ఆధీనంలోనే పని చేశాయి. అయితే నూతనంగా బాధ్యతలు చేపట్టిన టీడీపీ ప్రభుత్వం ఈ విధానాన్ని మార్చి ప్రవేటు వ్యక్తులకు అప్పగించనుంది మద్యం ధరలను కూడా తగ్గించనుంది. మద్యం షాపుల్లో సేల్స్ మేన్‌లుగా 7324 మందిని, సూపర్‌వైజర్‌లుగా 2834 మందిని గత ప్రభుత్వం ఔట్‌సోర్సింగ్ పద్ధతిపై తీసుకుంది. వీరికి మద్యం అమ్మకాలపై తగిన శిక్షణ కూడా ఇచ్చింది. ఏడాది కాలానికి ఔట్‌సోర్సింగ్ ఏజన్సీ ద్వారా కొనసాగిస్తూ వచ్చింది. మద్యం విధానం మారి ప్రైవేటు వారి చేతుల్లోకి వెళ్తున్నందున షాపుల్లో వారికి ఇష్టమొచ్చిన వారిని సేల్స్ మెన్‌లుగా, సూపర్‌వైజర్లుగా నియమించుకుంటారు. అదే జరిగితే 10258 మంది పరిస్థితి ఏమిటనే సందిగ్ధం కొనసాగుతుంది. ఇంత వరకు వీరి గురించి ప్రభుత్వం ఎటువంటి ప్రకటన చేయలేదు. కేవలం ఔట్‌సోర్సింగ్ పద్ధతిపై కొనసాగుతున్నారు. కాబట్టి ఏజన్సీ తో ఒప్పందం రద్దు కావడం వల్ల వీరిని ఎట్టి పరిస్థితుల్లోనూ కొనసాగించేఅవకాశం లేదు. తాము ఐదుళ్లుగా పని చేస్తున్నాం, కాబట్టి తమను కాంట్రాక్ట్ పద్దతిపై క్వాలిఫికేషన్ బట్టి వేరే సెక్టార్‌లలో అవకాశం కల్పించాలని కోరుతున్నారు. ఉన్నతాధికారులకు ఈ మేరకు అర్జీలు కూడా ఇచ్చారు. నూతన మద్యం విధానం ప్రకారం లాటరీ ద్వారా షాపుల కేటాయింపు జరుగుతుంది. మొత్తం షాపుల్లో 340 కల్లుగీత కులాల వారికి కేటాయించారు. మద్యం పాలసీపై నివేదిక ఇచ్చిన ఉప సంఘం సిఫార్సుల మేరకు అమలు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. కల్లుగీత వారికి పోను 3396 షాపులను లాటరీ ద్వారా ఎంపిక చేస్తారు. లాటరీలో పాల్గొనేందుకు డిపాజిటు చేయాల్సి ఉంటుంది.

# ఇంద్రకీలాద్రిలో వైభవోపేతంగా దసరా ఉత్సవాలు

**ఇంద్రకీలాద్రి, సెప్టెంబర్ 28, ప్రభాత'వార్త' :** దుర్గమ్మ ఆలయంలో జరుగుతున్న దసరా ఉత్సవ ఏర్పాట్లను రాష్ట్ర దేవదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్ సత్యనారాయణ పరిశీలించారు. పలు చోట్ల చేయాల్సిన ఏర్పాట్లను పరిశీలించి పలు సూచనలు చేశారు. సీతమ్మవారి పాదాలు, కేశఖండనశాల, స్నానఘాట్లు, షవర్లు, ఘాట్‌రోడ్డుపై పనులు, వినాయకస్వామి వారి గుడినుండి క్యూలైన్ల నిర్మాణం, షామియానాల ఏర్పాటు వంటి పలు ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సంవత్సరం దసరా ఉత్సవాలను వైభవోపేతంగా నిర్వహిస్తున్నామన్నారు. ఈ దసరా ఉత్సవాలకు ప్రభుత్వానికి మంచి పేరుతెచ్చేలా ఏర్పాట్లు చేయాలన్నారు. సామాన్యభక్తులకు త్వరితంగా, సౌకర్యవంతంగా దర్శనం అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. సాయం సంధ్యాసమయంలో పవిత్ర కృష్ణనదిమతల్లికి ట్రైల్‌రన్‌గా నిర్వహించిన నవహారతుల ను వీక్షించారు. కార్యక్రమంలో ఆలయ స్థానాచార్యులు విష్ణుబొట్ల శివప్రసాద్ శర్మ, కార్యనిర్వాహక ఇంజనీర్లు కెవిఎస్ కోటేశ్వరరావు, వైకుంఠరావు, లింగం రమ, డిఇఇ, ఎఇఇ, ఏఇఓలు, పర్యవేక్షకులు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

**- దుర్గమ్మ ఆలయానికి విరాళాలు, కానుకలు:** దుర్గమ్మవారికి రేపల్లెకు చెందిన ఏ విజయ్ కుమార్ మరియు కుటుంబ సభ్యులు 752 గ్రాముల బరువైన వెండి పళ్లెంను శనివారం కానుకగా సమర్పించారు. అలాగే విజయవాడకు చెందిన వాగిచర్ల శ్రీనివాస్ సునీత, మరియు కుటుంబ సభ్యులతో కలిసి 1975గ్రాముల బరువైన 4వెండి గిన్నెలను ఇఓ కెఎస్ రామారావుకు అందించారు. హైదరాబాద్‌కు చెందిన శివరామరాజు, కుటుంబసభ్యులతో కలిసి రు.1,00,116ల విరాళాన్ని స్వర్ణతాపడం పనులకు విరాళంగా ఇఓ కెఎస్ రామారావుకు అందించారు. వారికి దుర్గమ్మవారి దర్శన ఏర్పాట్లు చేసిన అధికారులు, తదుపరి దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమెంటోలను అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.



వెండి గిన్నెలు విరాళమందిస్తున్న దాతలు

**- దుర్గమ్మ సేవలో హైకోర్టు న్యాయమూర్తి:** దుర్గమ్మవారిని శనివారం రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ టి మల్లికార్జునరావు ఆయన కుటుంబసభ్యులతో కలిసి దర్శించుకున్నారు. వారికి దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమెంటోలను అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.



హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ టి మల్లికార్జునరావు కు దుర్గమ్మవారి చిత్రపటం అందజేస్తున్న దృశ్యం

**- దుర్గమ్మ ఆలయంలో నూతన డిప్యూటి ఇఓ:** దుర్గమ్మ ఆలయంలో నూతన డిప్యూటి ఇఓగా రాష్ట్ర దేవదాయ శాఖ డిప్యూటి కమీషనర్ రత్నరాజు బాధ్యతలు స్వీకరించారు.

**- కూచిపూడి నృత్యంతో దుర్గమ్మకు నీరాజనం:** దుర్గమ్మకు కూచిపూడి నృత్యంతో కళాకారులు నీరాజనాలర్పించారు. శనివారం విజయవాడకుచెందిన హంసధ్వని కూచిపూడి నృత్యాలయ ఆచార్యులు సిహెచ్ అజయ్‌కుమార్ నేతృత్వంలో భజమానస, ఆనంద నర్తన గణపతి, ఆనంద తాండవం, నమశ్శివాయతే, భూపాళం థిల్లానా, శివపంచాక్షరి స్తోత్రం, బృందావన శారంగ థిల్లాన, నవదుర్గ స్వరూపిణి అంటూ సాగిన కీర్తనలకు అనుగుణంగా నృత్యరీతులను ప్రదర్శించారు.

# పవిత్రమైన లడ్డూపై దుష్ప్రచారం ఇకనైనా ఆపండి

## వైఎస్సార్సీ ఇంచార్జి తోట నరసింహం



**గండేపల్లి, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త:** పవిత్రమైన తిరుపతి లడ్డూపై దుష్ప్రచారం ఇకనైనా ఆపాలని, ప్రపంచ దేశాల్లోనే వెంకటేశ్వర స్వామి భక్తుల మనోభావాలు దెబ్బతీయవద్దని మాజీ మంత్రి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి తోట నరసింహం కూటమి ప్రభుత్వానికి హితవు పలికారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహనరెడ్డి పిలుపు మేరకు కాకినాడ జిల్లా గండేపల్లి మండలం తాళ్లూరు జీయర్ మఠం వెంకటేశ్వరస్వామి ఆలయంలో మెట్లు కడిగి ప్రక్షాళన చేసి స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ఏర్పడ్డాక 100 రోజులు పూర్తయినా ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదన్నారు. పైగా ప్రజల దృష్టిని మళ్లించి దానికి డైవర్షన్ పాలిటిక్స్ ఒక్కొక్కటిగా తెరతీస్తున్నారని ఆరోపించారు. అందులో భాగంగానే కలియుగ దైవం వెంకటేశ్వర స్వామి ప్రసాదం లడ్డూపై కల్తీ జరిగిందని ఆరోపిస్తూ అందుకు బాధ్యులు గత ప్రభుత్వ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అని బురద జల్లడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. భక్తుల మనోభావాలతో ముడిపడి ఉన్న అంశాలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కూటమి నేతలు రాజకీయ ప్రయోజనాల కోసం రార్ధాంతం చేయడం సరికాదన్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి తిరుమల వెంకటేశ్వర స్వామిని దర్శించుకోవడాన్ని పాలకులు కుట్రతో అడ్డుకోవడం సరికాదన్నారు. ఇదంతా ప్రజలు గమనిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఓబిణ్ణి సత్యనారాయణ, రామకుర్తి మూర్తి, ఓబిణ్ణి వీరబాబు, తోట అయ్యన్న, బాబ్జి, మద్దిపట్ల రామకృష్ణ, తాళ్లూరి మధు కుమార్, జగాలు, శ్రీను, జగ్గంపేట నియోజకవర్గం వైఎస్ఆర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



పారిశుధ్య కార్మికుల కాళ్లను శుభ్రం చేస్తున్న మంత్రి సత్యకుమార్ యాదవ్

# ప్రధానమంత్రి నరేంద్రమోడీ బాటలో మంత్రి సత్యకుమార్ యాదవ్

## - పారిశుధ్య కార్మికుల కాళ్లు కడిగి వారి సేవలను స్మరించుకున్న వైనం

**ధర్మవరం, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త** స్వచ్ఛభారత్ నిర్మాణానికి పారిశుధ్య కార్మికులే స్ఫూర్తి ప్రదాతలని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్‌యాదవ్ పేర్కొన్నారు. సత్యసాయి జిల్లా ధర్మవరం పట్టణానికి చెందని జెఆర్.సిల్క్స్ అధినేత జింక రామాంజినేయులు దుస్తులు మంత్రికి అందజేయగా వాటిని ఎన్‌డిఎ కార్యాలయంలో శనివారం రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ మున్సిపల్ కార్మికులకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మున్సిపల్ కార్మికులు చేస్తున్న కృషిని ప్రశంసించారు.

మీరు ప్రతిరోజు సమాజానికి అందించే సేవలు ఎంతో కీలకమైనవన్నారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్స్‌పెక్టర్లు కేశవా, పార్థ, సంసన్, బిజెపి నాయకులు జింక రామాంజినేయులు, డోలా రాజారెడ్డి, డి.చర్లపల్లి నారాయణస్వామి, జింకా చంద్ర, గొట్లూరు చంద్ర సాకే ఓబులేసు, కోటి బాబు తదితరులు పాల్గొన్నారు.

# స్విమ్స్‌లో మాదక ద్రవ్య వ్యతిరేక అవగాహన కార్యక్రమం



**తిరుపతి హెల్త్, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త :** స్విమ్స్ ఫిజియోథెరఫి కాలేజ్ ఆధ్వర్యంలో శ్రీ పద్మావతి ఆడిటోయంలో నిషాముక్త భారత్ అభియాన్ డ్రగ్ ఫ్రీ ఇండియా కార్యక్రమంను నిర్వహించినట్లు స్విమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్విమ్స్ కాలేజ్ ఆఫ్ ఫిజియోథెరఫి ప్రిన్సిపాల్ ప్రొ. డా. కె. మాధవి మాట్లాడుతూ నషాముక్త్ భారత్ అభియాన్ దేశంలోని అన్ని చోట్ల అమలులో ఉన్న మాదకద్రవ్యాల రహిత భారతదేశంగా మార్చే ఒక కార్యక్రమం ఈ ప్రచారం ఆరోగ్యకరమైన సమాజం వైపు వెళ్లాలనే లక్ష్యంగా పెట్టుకున్నామని తెలియజేశారు. విద్యార్థులు జీవితంలో సరైన మార్గంలో నడవడం చాలా అవసరమని పేర్కొన్నారు. మానసిక ఆర్యోగాన్ని పెంపొందించుకోవాలన్నారు. మంచి ఆలోచన, శారీరక వ్యాయామాలు, మంచి ఆహార సూత్రాలు పాటించడం ద్వారా ఆరోగ్యకరమైన జీవనశైలికి తోడ్పడతుందన్నారు. మాదక ద్రవ్యాల వినియోగం, వ్యక్తిగత జీవితం, కుటుంబం, సామాజిక జీవితంలో దాని హానికరమైన పరిణామాలను చిత్రీకరించిన విద్యార్థులు స్కిట్ చాలా చక్కగా ప్రదర్శించారని ఈ కార్యక్రమం ద్వారా స్విమ్స్ పేషంట్లకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజింగ్ సభ్యులు డా. ఎన్. కవిత, డా.కె. సెంథిల్ కుమార్, డా. వి. కుమారి, డా.సి. శాంతి, డా. ఎం. సురేష్ కుమార్, జి. కామేశ్వరి పాల్గొన్నారు.

# మక్తలో చోరీకి పాల్పడిన 8 మందినిందితుల అరెస్టు

## 84 లక్షల నగదు, కారు, బైక్, ఆటో స్వాధీనం

**ఘట్‌కేసర్ రూరల్, సెప్టెంబరు 28, ప్రభాతవార్త:** మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా ఘట్‌కేసర్ మండలంలోని మక్త గ్రామంలో ఈనెల 22 వ తేదిన చోరీకి పాల్పడి నగదును తస్కరించిన 8 మంది దొంగలను అరెస్టు చేసి వారి వద్ద నుండి 84 లక్షల రూపాయలు రికవరీ చేసినట్లు పోచారం ఐటీ కారిడార్ పోలీసులు తెలిపారు. మరోక నిందితుడు పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. చోరీకి పాల్పడిన నిందితులను చాకచక్యంగా పట్టుకుని కేసు నమోదు చేసి కోర్టుకు రిమాండ్‌కు తరలించినట్లు సీఐ రాజు వర్మ తెలిపారు. సంఘటన వివరాలు సీఐ రాజు వర్మ తెలిపిన కథనం ప్రకారం ఇలా ఉన్నాయి. పోచారం ఐటీ కారిడార్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని మక్త గ్రామానికి చెందిన బైనగారి నాగభూషణం ఇంట్లో ఈ నెల 22 వ తేదిన చోరీ జరిగింది. చోరీలో రెండు కోట్ల నగదు పోయినట్లు అప్పట్లో కుటుంబ సభ్యులు తెలిపారు. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సంఘటనలో ప్రాథమిక విచారణలో భాగంగా బాధితుడి వద్ద గత పదేండ్లు కారు డ్రైవర్‌గా పనిచేస్తున్న రవిని అదుపులోకి పోలీసులు విచారించగా ఎలాంటి ఫలితం కనిపించలేదు. దీంతో సంఘటన జరిగిన రోజున సీసీ పుటేజీలను పోలీసులు పరిశీలించారు. రెండు బృందాలుగా ఏర్పడిన పోలీస్ బృందం నిందితుల కొరకు 350 సీసీ పుటేజీలను పరిశీలించగా కారుడ్రైవర్ రవి దగ్గరి స్నేహితుడు ఠాగూర్ పవన్‌కల్యాణ్ సింగ్ (27)ను పోలీసులు అదుపులోకి ప్రశ్నించారు.

# వరద ముంపునకు గురైన ద్విచక్ర వాహనదారులకు చేయూతనందించండి

## - విజయవాడ తూర్పు నియోజక వర్గ శాసనసభ్యుడు గద్దె రామ్మోహన్

**విజయవాడ,సెప్టెంబరు 28,ప్రభాతవార్త ప్రతినిధి:** ఇటీవల సంభవించిన ప్రకృతి వైపరీత్యాల నేపథ్యంలో విజయవాడ నగరం లోని వరద ముంపుకు గురైన ప్రాంతాలలో మరమ్మత్తులకు గురైన ద్విచక్ర వాహనదారుల ఆర్థిక పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని వారు నూతన వాహనాలు కొనుగోలు చేసేందుకు కార్పొరేట్ సంస్థలు ముందుకు రావడం అభినందనీయమని విజయవాడ తూర్పు నియోజక వర్గ శాసనసభ్యులు గద్దె రామ్మోహన్ అన్నారు. బందర్ రోడ్ లోని పీవీపీ మాల్‌లో శ్రీరాం ఫైనాన్స్ సంస్థ ద్విచక్ర వాహనాల ఎక్స్ఛేంజి,నూతన వాహనాల కొనుగోలు కోసం శనివారం ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగటా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరదలలో లక్షలాది మంది వాహనదారులు పనికిరాని స్థితిలో ఉన్న తమ తమ ద్విచక్ర వాహనాలను సులభకరమైన రీతిలో మార్చుకునేందుకు సంస్థ నిబంధనలను సరళీకృతంగా మార్చడం ఈ సంస్థకు సమాజం పట్ల ఉన్న సామాజిక భాధ్యతను గుర్తు చేస్తోందన్నారు. వరదల సమయంలో సిఎం చంద్రబాబునాయుడు వరద భాధితులకు కార్పొరేట్ సంస్థలు కూడ వివిధ రూపాల్లో వారి వారి అవకాషశాలను బట్టి సహకరించాలని ఇచ్చిన పిలుపు మేరకు ఈ సంస్థ స్పందించిన తీరు మరికొన్ని సంస్థలు,వ్యాపారులకు స్ఫూర్తిదాయకంగా ఉంటుందన్నారు. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ(సిఎస్ఆర్)ద్వారా అందిస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలు ఏ రూపంలో అందించినా అంతిమంగా వరద భాధితులు వేగంగా సాధారణ జీవితం గడిపేందుకు దోహదపడుతుందన్నారు. సాధారణ కొనుగోలుదారులతో పాటు వాహనదారులకు రుణ అంశాలలో సడలింపు ఇవ్వాలని సంస్థ అధికారులకు సూచించారు. శ్రీరాం ఫైనాన్స్ సంస్థ ప్రతినిథులు ఎం.వెంకటేశ్వరరావు,ఎంఎస్ చౌదరి మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాల కారణంగా ముంపుకు గురైన వాహనాల మార్పిడి విషయంలో సంస్థ సరళీకృతమైన నిబంధనలను పాటిస్తోందని తెలిపారు. ముపుఉ గురైన ప్రాంతాల వారికి ప్రత్యేకమైన ప్రణా ళికతో వాహనలను అందచేస్తామన్నారు. కార్యక్రమంలో వివిధ ద్విచక్ర వాహనాల అధీకృత విక్రయదారులతో సహా ఫైనాన్స్ సంస్థ ఉన్నతాధికారులు కెవి ప్రసాద్, ఆర్. చక్రధర్, నాగేంద్ర, ఫణికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్సార్సీ అసత్య ప్రచారాల పట్ల అప్రమత్తంగా ఉండాలి : సిఎం చంద్రబాబు

**విజయవాడ.సెప్టెంబరు 28.ప్రభాతవార్తప్రతినిధి:** వైకాంగ్రెస్ పార్టీ తిరుపతి కల్తీ ప్రసాద వ్యవహారాన్ని వేగంగా వ్యాప్తి చేయాలనుకుంటున్నదని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు ఆరోపించారు. ఈ టీడీసీ కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. ఆ పార్టీ జనాన్ని నమ్మించడానికి చేసే అసత్యాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎన్టీఆర్ భవన్‌లో పార్టీ నేతలతో నిర్వహించినసమావేశంలో ఆయన పలు సూచనలు చేశారు. మనం ప్రజలకు నిజం చెప్పే లోపు జగన్ అబద్దాలను ప్రచారం చేయాలని చూస్తున్నారన్నారు. ప్రభుత్వం, పార్టీ సమన్వయంతో కుట్రలను సమర్థంగా తిప్పికొట్టాలని చెప్పారు. అనంతపురం జిల్లాలో రాములవారి రథానికి నిప్పు పెట్టిన ఘటనలో పోలీసుల తీరుపై సిఎం వద్ద నేతలు అసంతృప్తి వ్యక్తం చేశారు.

నిందితులు వైకాపా నేతలంటూనే రాజకీయ ప్రమేయం లేదని భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేయడాన్ని నేతలు ప్రస్తావించారు. విచారణ పూర్తి చేయకుండా రాజకీయ ప్రమేయం లేదనడం సరికాదనే అభిప్రాయం వ్యక్తం చేశారు. కొందరు పోలీసులు అత్యుత్సాహంతో ప్రకటనలు ఇవ్వకుండా చూడాలని నేతలు కోరారు. వైకాంగ్రెస్ పార్టీ ఎంత కైనా దిగజారుతుందన్నారు.

# విద్యుదుత్పత్తిలో కొత్త పుంతలు

## ఎపి సిఎం చంద్రబాబు సమక్షంలోఎపి జెన్‌కో, నేషనల్ పవర్ కార్పొరేషన్ భాగస్వామ్య ఒప్పందం

## దాని ద్వారా రానున్న రూ. 100106 కోట్ల పెట్టుబడులుకొత్తగా 5070 మె.వా. విద్యుత్ అందుబాటులోకి

**విజయవాడ సెప్టెంబరు 28, ప్రభాతవార్త ప్రతినిధి:** విద్యుత్తు ఉత్పత్తిరంగంలో ఏపీ ప్రభుత్వం పలు మార్పులు చేపట్టింది. రాష్ట్రంలో పంప్డ్ స్టోరేజి విద్యుత్ ప్రాజెక్ట ల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన విద్యుత్ ఉత్పత్తి సంస్థ ఏపీ జెన్‌కో, నేషనల్ హైడ్రోఎలక్ట్రిక్ పవర్ కార్పొరేషన్ ప్రైవేట్ లిమిటెడ్ లు భాగస్వామయ్య ఒప్పందం పై సీఎం చంద్రబాబు సమక్షంలో సంతకాలు చేశాయి. దీనిద్వారా మొత్తంగా రూ.100106 కోట్ల పెట్టుబడులు రానున్నాయి. ప్రతిపాదిత పీఎస్పీలను రెండుదశల్లో పూర్తి చేయనున్నారు. వీటిద్వారా కొత్తగా 5070 మెగావాట్ల విద్యుత్ అందుబాటులోకి రానుంది. సచివాలయంలో శుక్రవారం సాయంత్రం సీఎం చంద్రబాబు సమక్షంలో ఎన్‌హెచ్‌పీసీ వీసీ, ఎండీ రాజ్‌కుమార్ చౌదరీ, జెన్‌కో ఎండీ చక్రధర్ బాబు ఈ అవగాహన ఒప్పందంపై సంతకాలు చేశారు. ఈ ఒప్పందం ప్రకారం రాష్ట్రంలో పీఎస్పీలు పునరుత్పాదక విద్యుత్ ప్రాజెక్టులను రెండు సంస్థలు సంయుక్తంగా అభివృద్ధి చేస్తాయి.ప్రాజెక్టుల ఏర్పాటు వ్యయాన్ని సమానంగా భరిస్తాయి. రాష్ట్ర ప్రభుత్వం నుంచి ప్రాథమిక అనుమతులు నీటి కేటాయింపులు ప్రాజెక్టు ఏర్పాటుకు భూసేకరణ నిపుణులైన సిబ్బంది నిర్మాణానికి అవసరమైన నిధులను ఒప్పందంలోని వాటా మేరకు ఏపీ జెన్‌కో సమకూరుస్తుంది కేంద్ర ప్రభుత్వ సంస్థలు సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ పర్యావరణ అటవీ శాఖల నుంచి ప్రాజెక్టులకు అనుమతులు తీసుకురావడం, సాంకేతిక సిబ్బంది. తన వాటా కింద పెట్టుబడి మొత్తాన్ని ఎన్‌హెచ్‌పీసీ సమకూరుస్తుంది. పెట్టుబడి వ్యయం కింద అవసరమైన మొత్తాన్ని జాతీయ, అంతర్జాతీయ సంస్థల నుంచి సమకూర్చేలా సంప్రదింపులు జరుపుతుంది. ప్రతి ఐదేళ్లకు రొటేషన్ విధానంలో ఛైర్మన్ ఎండీ నియామకం, జేవీ కంపెనీ మొదటి ఛైర్మన్‌గా ఏపీ జెన్‌కో వ్యవహరిస్తుంది. ఒక సంస్థ నుంచి ఛైర్మన్ ఉంటే మరో సంస్థ అధికారిని ఎండీ సీఎఫ్ఓగా జేవీ కంపెనీ నామినేట్ చేస్తుంది. రాష్ట్రంలో అందుబాటులో ఉన్న వనరులను పూర్తి స్థాయిలో వినియోగించుకునే వెసులుబాటు, ప్రాజెక్టు వ్యయంలో భాగస్వామ్యం. ప్రాజెక్టులను వేగంగా పూర్తి చేయడం ద్వారావచ్చే అదనపు విద్యుత్‌తో గ్రిడ్ భద్రత . కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల నుంచి వేగంగా అనుమతులు, అంతర్జాతీయ సంస్థలు బ్యాంకులు నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీల నుంచి తక్కువ వడ్డీ రేటుకు రుణం పొందే అవకాశం. పీఎస్పీలకు సుమారు 11200 మెగావాట్ల సౌర విద్యుత్ ప్రాజెక్టులను ఏర్పాటు చేయాల్సి ఉంటుంది.

29-9Pg5.qxd:29-9Pg5.qxd 1/1/02 5:51 AM Page 1





# ఇజ్రాయెల్ దాడుల్లో హెజ్బుల్లా చీఫ్ హాసన్ నస్రల్లా హతం

## డిఫెన్స్ ఫోర్స్ ధ్రువీకరణ

**బీరుట్, సెప్టెంబరు 28:** హెజ్బుల్లా లక్ష్యంగా దాడులు కొనసాగిస్తున్న ఇజ్రాయెల్ శుక్రవారం భీకరంగా విరుచుకుపడింది. ఈ క్రమంలోనే బీరుట్‌లోని హెజ్‌బొల్లా ప్రధాన కార్యాలయంపై విధ్వంసకర బాంబులను ప్రయోగించింది. ఈ దాడుల్లో హెజ్బుల్లా చీఫ్ హసన్ నస్రల్లా మరణించినట్లు తాజాగా ఇజ్రాయెల్ డిఫెన్స్ ధ్రువీకరించింది. ఈ మేరకు తమ 'ఎక్స్' ఖాతాలో పోస్టు చేసింది. 'నస్రల్లా ఇక ఈ ప్రపంచాన్ని ఉగ్రవాదంతో భయభ్రాంతులకు గురిచేయలేడు' అని రాసుకొచ్చింది. అటు ఇజ్రాయెల్ వార్ రూమ్ దీనిపై స్పందించింది. 'ఆపరేషన్ న్యూ ఆర్డర్' మిషన్ విజయవంతమైనట్లు వెల్లడించింది. శుక్రవారం రాత్రి దక్షిన లెబనాన్‌లోని దాహియాలోని ఇళ్ల కింద నేలమాలిగలో ఉన్న హెజ్‌బొల్లా ప్రధాన కార్యాలయంపై ఐడిఎఫ్ వైమానిక దాడులు చేసిన సంగతి తెలిసిందే. ఆ సమయంలో నస్రల్లా ఇదే కార్యాలయంలో సమావేశం నిర్వహిస్తున్నట్లు తమకు పక్కా సమాచారం వచ్చిందని ఇజ్రాయెల్ మిలిటరీ వెల్లడించింది. ఈ దాడుల్లో భవనం పూర్తిగా ధ్వంసమైందని, ఇందులో నస్రల్లా సహా ఎవరూ బతికే అవకాశాలు లేవని ఆ తర్వాత ఐడిఎఫ్ అభిప్రాయం వ్యక్తం చేసింది. తాజాగా అతడు మృతి చెందినట్లు ధ్రువీకరించింది. ఈ దాడుల్లో ఆరుగురు మృతి చెందినట్లు లెబనాన్ ఆరోగ్య శాఖ ప్రకటించింది. హసన్ నస్రల్లా మరణ వార్తలపై హెజ్బుల్లా ఇంకా స్పందించలేదు. అయితే, శుక్రవారం రాత్రి అతడు కాంటాక్ట్‌లో లేదని హెజ్‌బొల్లా వర్గాలు వెల్లడించాయి. అలు నస్రల్లా కుమార్తె కూడా ఈ దాడుల్లో చనిపోయినట్లు ఇజ్రాయెల్ మీడియా కథనాలు వెల్లడించిన సంగతి తెలిసిందే. దక్షిణ బీరుట్‌లోని హెజ్బుల్లా స్థావరాలపై జరిపిన వైమానిక దాడుల్లో జైనబ్ నస్రల్లా మరణించినట్లు ఆ కథనాలు పేర్కొన్నాయి. ఆమె మృతిని కూడా హెజ్‌బొల్లా గానీ, లెబనాన్ అధికారులు గానీ ధ్రువీకరించలేదు. శనివారం ఉదయం కూడా లెబనాన్‌లోని బెకా వ్యాలీలో ఐడిఎఫ్ వైమానిక దాడులతో విరుచుకుపడింది. ఇందులో హెజ్బుల్లా క్షిపణి యూనిట్ కమాండర్ మహమ్మద్ అలీ ఇస్మాయిల్‌ను తుదముట్టించినట్లు ఇజ్రాయెలన సైన్యం తెలిపింది. మరోవైపు, బీరుట్‌లో దాడుల నేపథ్యంలో హెజ్బుల్లా ప్రతీకార చర్యలకు దిగింది. ఇజ్రాయెల్ భూభాగాలను లక్ష్యంగా చేసుకొని రాకెట్లతో విరుచుకుపడింది.



# ఆ మూడు కుటుంబాలే నాశనం చేశాయ్..

## జమ్ముకాశ్మీర్ ప్రచారంలో ప్రధాని మోడీ

**శ్రీనగర్, సెప్టెంబరు 28:** కాంగ్రెస్, ఎ న్సీ, పిడిపి ఈమూడు కుటుంబ పార్టీలతో జమ్ము కాశ్మీర్‌ప్రజలు విసిగిపోయారని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. మూడో విడత జరిగే ఎన్నికల కోసం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ప్రధానిమోడీ అవినీతి, ఉద్యోగాల్లో వివక్షను ఈప్రాంత ప్రజలు కోరుకోవడం లేదన్నారు. ఉగ్రవాదం, వేర్పాటువాదం, రక్తపాతానికి దూరంగా ఉండాలనే జమ్ము కాశ్మీర్‌ప్రజలు కోరుకుంటున్నారని ప్రధాని అన్నారు. దేశం కోసం ప్రాణాలు త్యాగంచేసిన జవాన్ల విలువ కాంగ్రెస్‌కు తెలియదంటూ ఆ పార్టీపై తీవ్ర ఆరోపణలు చేసారు. కాంగ్రెస్ హయాంలో సరిహద్దుల్లో కాల్పులు జరిగినప్పుడల్లా ఆ పార్టీ తెల్ల జెండాలను ఎగురవేసింది. కానీ బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత భారత్ ఉగ్రవాదులపై ఎదురుకాల్పులకు దిగింది. 2016 సెప్టెంబరు 28 రాత్రి మెరుపుదాడులు జరిగాయి. శత్రువుల భూభాగంలోకి వెళ్లి దాడిచేసి నవభారత్‌ను నేడు ప్రపంచం అంతాచూసిందని మోడీ అన్నారు. దేశ రక్షణకోసం జవాన్లుచేసిన త్యాగం విలువ ఆ పార్టీకి తెలియదని వారిని ఎన్నటికీ దేశం గౌరవించదని నాలుగుద శాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీ సైనికులకు మాయమాటలు చెప్పిందని వన్ ర్యాంక్ వన్ పెన్షన్ ఇస్తామంటూ వారికి ఆశలు కల్పించి ఇవ్వలేదని తీవ్ర ఆరోపణలు చేసారు. జమ్ముకాశ్మీర్‌లోని ఏడు జిల్లాల పరిధిలో తొలిదశకింద 24 శాసనసభ నియోజక వర్గాలకు ఎన్నికలు జరిగాయి. ఎన్నికల్లో బిజెపి విజయం సాధిస్తుందని ప్రధాని ధీమా వ్యక్తం చేసారు. ఈ విజయదశమి మనందరికీ ఎంతో ప్రత్యేకమని జమ్ముకాశ్మీర్‌లో తొలిసారిగా బిజెపి ప్రభుత్వం పూర్తి మెజార్టీతో అధికారంలోకి వస్తుందని మోడీ విశ్వాసం ప్రకటించారు.

# 300 యూనిట్ల విద్యుత్ ఉచితం

## రూ.25 లక్షల వరకూ ఉచిత వైద్యం

## 200 గజాల ఇళ్లస్థలం లేదా పక్కా ఇల్లు

## హర్యానాలో కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టో

**చండీఘర్, సెప్టెంబరు 28:** హర్యానా అసెంబ్లీ ఎన్నికలకోసం కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోను విడుదలచేసింది. ఉచిత విద్యుత్, ఉచిత వైద్యం, మహిళలకు ఆర్థికసాయం, పంటలకు గిట్టుబాటు ధరలు, ఎంఎస్‌పి, కులగణన నిర్వహణ వంటి అంశాలు మేనిఫెస్టోలో ఉన్నాయి. కాంగ్రెస్ నేత భూపీందర్‌సింగ్ హుడా, రాజస్థాన్ మాజీ సీఎం అశోక్ గెహ్లోత్, హర్యానా పిసిసి అధ్యక్షుడు ఉదయ్‌భాన్‌లు ఈకార్యక్రమంలో పాల్గొన్నారు. తమ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రతి కుటుంబానికి 300 యూనిట్ల విద్యుత్ ఉచితంగా అందచేస్తామని, 25 లక్షలరూపాయల వరకూ ఉచిత వైద్య సౌకర్యం కల్పిస్తామని వెల్లడించింది. మధ్యప్రదేశ్‌లో ప్రకటించిన లాడ్లీ బెహెన్ యోజన, మహారాష్ట్రలో నలడ్కీబెహెన్



యోజనా పథకాల తరహాలోనే హర్యానాలో కూడా మహిళలకు పథకం ప్రకటించారు. ప్రతి నెలా 18 నుంచి 60 ఏళ్ల మహిళలకు నెలసరి 2000 రూపాయలు అందచేస్తామని చెప్పారు. మేనిఫెస్టోలో గ్యాస్ సిలిండర్లను మహిళలకు 500 కే అందిస్తామనికూడా హామీ ఇచ్చింది. లోక్‌సభ ఎన్నికల తరహాలోనే కాంగ్రెస్ ఎంఎస్‌పికి చట్టబద్ధత కల్పిస్తామని, పంటలకు నష్టపరిహారం వెంటనే అందచేస్తామని వెల్లడించింది. అలాగే రైతు కమిషన్‌ను ఏర్పాటుచేస్తామని, రైతులకు డీజిల్‌పై సబ్సిడీ కూడా ఇస్తామని వివరించింది. అలాగే హర్యానాలోని నిరుపేదలకు 200గజాలస్థలం, ఇల్లు కట్టుకోలేనివారైతే వారికి రెండుగదుల పక్కా ఇల్లు అందిస్తామని వివరించింది. అలాగే ప్రభుత్వం పాలన చేపట్టిన వెంటనే రాష్ట్రంలో కులగణన చేపడతామని ప్రకటించింది. అలాగే క్రీమీలేయర్‌ను పదిలక్షలకు పెంచుతామని వెల్లడించింది. కాంగ్రెస్ ప్రభుత్వంలో నిరుద్యోగ యువతకు రెండులక్షలు ఉద్యోగాలు కల్పిస్తామని, రాష్ట్రాన్ని డ్రగ్‌రహితంగా మారుస్తామని ప్రకటించింది. అలాగే పింఛన్‌దార్లకోసం పాత పింఛన్ వ్యవస్థనే అమలు చేస్తామని, సామాజిక న్యాయం అందిస్తామని చెపుతూ పార్టీ సీనియర్ సిటిజన్లకు ఆరువేల రూపాయలు, వితంతువులు, వికలాంగులకు బుధపా పింఛన్ అందిస్తామని, దివ్యాంగ్ పెన్షన్, విధవా పెన్షన్లను కూడా అందచేస్తామని ప్రకటించింది. కురుక్షేత్రలో యూనివర్సిటీని ఏర్పాటుచేస్తామని, గురుగోవింద్‌సింగ్‌జీ పేరిట వర్సిటీ ఏర్పాటవుతుందని హామీ ఇచ్చింది. అలాగే పంజాబి భాషను గౌరవిస్తామని, మేవత్‌లో ఇందుకోసం ప్రత్యేక వర్సిటీని ఏర్పాటుచేస్తామన్నారు. కాంగ్రెస్ నాయకుడు భూపేందర్‌సింగ్ హుడా మాట్లాడుతూ కఠోరశ్రమతో మేనిఫెస్టోను రూపొందించామని రాజస్థాన్‌తోపాటు అనేక ఇతరరాష్ట్రాల్లో అమలవుతున్న పథకాలను పరిశీలనచేసి కొత్తగా రూపొందించామన్నారు. మేనిఫెస్టో ఛైర్మన్ గీతా, రాజస్థాన్ మాజీ సీఎం అశోక్ గెహ్లోత్‌లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. 90 స్థానాలున్న హర్యానా అసెంబ్లీకి వచ్చేనెల ఐదున ఎన్నికలు జరుగుతాయి. ఓట్ల లెక్కింపు అదేనెల 8వ తేదీ జరుగుతుంది. 2019లో బిజెపి ఏకైక అతిపెద్దపార్టీగా వచ్చింది. 40 స్థానాలు గెలుచుకుంది. కాంగ్రెస్ 30 స్థానాలతో రెండో అతిపెద్దపార్టీగా నిలిచింది. మరో ప్రాంతీయ పార్టీ జన్‌నాయక్ జనతాపార్టీ పది మందితో మూడోస్థానంలో నిలిచింది. అందువల్లనే మనోహర్‌లాల్ ఖట్టర్ ప్రభుత్వం జెజెపి మద్దతుతో ప్రభుత్వం ఏర్పాటు చేసింది.

# మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలపై సిఇసి ప్రత్యేక సమీక్ష

**ముంబయి,సెప్టెంబరు 28:** మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల సన్నాహకాలను ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్‌కుమార్ శనివారం సమీక్షించారు. ముంబయికి వచ్చిన ఆయన అన్ని విభాగాల అదికారులతో సమావేశం అయ్యారు. ఎన్నికల కమిషనర్లు జ్ఞానేష్‌కుమార్, ఎస్ఎస్ సంధు, జిల్లా ఎలక్టోరల్ అధికారులు ఎస్పీలు, మున్సిపల్‌కమిషనర్లు, డివిజనల్ కమిషనర్లు పలువురు ప్రభుత్వ సీనియర్ అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ ఏడాది ప్రారంభంలో లోక్‌సభ ఎన్నికల సమయంలో జరిగిన ఎన్నికల నేరాలపై విచారణ వేగవంతంచేయాలని రాష్ట్రపోలీస్‌లకు రాజీవ్‌కుమార్ ఆదేశాలు జారీ చేసారు. తర్వాత జరిగిన మీడియా సమావేశంలో ఎన్నికల తేదీలపై రాజీవ్‌కుమార్ స్పందించారు. మహారాష్ట్రలోని 288 నియోజక వర్గాల్లో 25ఎస్సీ, 29 ఎస్టీ నియోజకవర్గాలు ఉన్నట్లు చెప్పారు. ప్రస్తుత మహారాష్ట్ర అసెంబ్లీ గడువు నవంబరు 26వ తేదీతోముగుస్తున్నదని అందువల్ల ఆ తేదీకి ముందే ఎన్నికలు పూర్తికావాల్సి ఉంటుందని వివరించారు. రాష్ట్రంలో



మొత్తం 9.59 కోట్లమంది ఓటర్లు ఉన్నారని, వారిలో 4.59 కోట్లమంది పురుషులు, 4.64 కోట్లమంది స్త్రీలు ఉన్నట్లు తెలిపారు. 18-19 ఏళ్లుకలిగి తొలిసారి ఓటింగ్ హక్కు పొందినవారి సంఖ్య ప్రోత్సాహకరంగా ఉందని సుమారు 19.48 లక్షలమందివరకూ ఉంటారని చెప్పారు. నవంబరు 26వ తేదీతో అసెంబ్లీ గడువు ముగియనుందని ఈసీ వివరించిన నేపథ్యంలో అక్టోబరులో ఎన్నికలు ఉంటాయని రెండు విడతల్లో ఎన్నికలు జరిగే అవకాశం ఉందని మహారాష్ట్రలోని రాజకీయ పార్టీల నాయకులు చెపుతున్నారు.

# ముంబయికి మరోసారి ఉగ్రముప్పు

## నగర వ్యాప్తంగా ముందస్తు జాగ్రత్తలు

**ముంబయి, సెప్టెంబరు 28:** దేశ ఆర్థిక రాజధాని ముంబయిలో భయానక పరిస్థితులు నెలకొన్నాయి. ముంబయి మహానగరానికి మరోసారి ఉగ్రముప్పు పొంచి ఉందని కేంద్ర నిఘా వర్గాలు హెచ్చరించాయి. దీనితో అప్రమత్తమైన నగర పోలీసులు ముంబై వ్యాప్తంగాభద్రతను కట్టుదిట్టంచేసారు. ఎక్కడికక్కడ తనిఖీలుచేపట్టారు. రద్దీప్రాంతాలతోపాటు మతపరమైన ప్రాంతాల్లోసైతం పోలీసులు భారీగా మొహరించారు. ఆయా ప్రాంతాల్లో మాక్‌డ్రిల్స్ కూడా నిర్వహించారు. నగరంలోని డిసిపిలు కూడా తమ తమ జోన్లలో భద్రతా ఏర్పాట్లపై అప్రమత్తంగా ఉండాలని కమిషనర్ ఆదేశాలు జారీ చేసారు. ఏవైనా అనుమానాస్పద కార్యకలాపాలు జరుగుతున్నట్లు గుర్తిస్తే ముందు జాగ్రత్త చర్యగా వెంటనే పోలీసులకు సమాచారం అందచేయాలని సూచించారు. అయితే పండుగల సీజన్ నేపథ్యంలో నగరంలో భద్రతను కట్టుదిట్టంచేసినట్లు అధికారులు తెలిపారు.



ఈ నెల 10 రోజుల పాటు గణేశ్ నవరాత్రి ఉత్సవాలు జరుపుకున్న ముంబయి వాసులు ఇపుడు దుర్గాపూజ, దసరా, దీపావళి పండుగలకు సిద్ధం అవుతున్నారు. నవంబరులో మహారాష్ట్ర అసెంబ్లీకి ఎన్నికలు జరిగే అవకాశం ఉండటంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందు జాగ్రత్తగా భద్రతను కట్టుదిట్టం చేసినట్లు పోలీసు ఉన్నతాధికారులు వివరించారు.



# నేరం రుజువయితే మాజీ ప్రిన్సిపాల్‌కు ఉరిశిక్షే

## బెయిల్ నిరాకరించిన సిబిఐ కోర్టు జడ్జి

**కోల్‌కత్తా, సెప్టెంబరు 28:** ఆర్జీకర్ మెడికల్ కళాశాలప్రిన్సిపల్‌పై సిబిఐ నమోదు చేసిన కేసులు విచారణ చేస్తున్న సిబిఐ ప్రత్యేక కోర్టు మాజీ ప్రిన్సిపాల్ సందీప్‌ఘోష్‌కు బెయిల్ నిరాకరించింది. ఆయనపై నమోదయిన అభియోగాలు తీవ్రస్థాయిలో ఉన్నాయని, నేరాలు రుజువయితే ఆయనకు మరణశిక్ష కూడా పడుతుందని న్యాయమూర్తి వ్యాఖ్యలుచేయడంతో ఈకేసు సంచలనంగా మారింది. సిబిఐ ఘోష్‌తోపాటు టాలా పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఒను కూడా అరెస్టుచేసింది. సాక్ష్యాలను తారుమారు చేయడం, ఎఫ్ఐఆర్‌నమోదుచేయడంలో జాప్యం వంటివి చోటుచేసుకున్నాయని, ట్రైనీడాక్టర్ సాక్షాత్తూ ఆసుపత్రిలోనే అత్యాచారానికి గురయి ఆ తర్వాత హత్యకు గురయినా కళాశాల యాజమాన్యం సవ్యరీతిలో కేసును చేపట్టలేదని సిబిఐ చేసిన ఆరోపణలతో కోర్టు ఏకీభవించింది. ఈనెల 25వ తేదీ జారీచేసిన ఈ ఉత్తర్వుల్లో కేసు డైయిరీని పరిశీలిస్తే కేంద్ర దర్యాప్తుసంస్థ చేపట్టిన విచారణ వేగవంతంగానే ఉన్నట్లు విశ్వసించింది. అదనపు చీఫ్ జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ ఎస్ డే గోష్‌కు బెయిల్ నిరాకరించారు. ఈకేసు అత్యంత అరుదైన కేసు అని ఆరోపణలు రుజువయితే నిందితుడికి మరణశిక్ష ఒక్కటే పడుతుందని ఆయన అన్నారు. కోర్టు ఆయనకు బెయిల్‌మంజూరుచేస్తే న్యాయాన్ని పక్కన పెట్టినట్లే అవుతుందని వానయఖ్యానించారు. మరికొందరితోకలిసి నేరానికి పాల్పడితే ప్రధాన నిందితుడితోపాటు నేరం జరిగిన ప్రాంతంలో ఇతరులు కూడా ఉండాల్సిన అవసరం లేదని చెప్పారు. కోర్టు అభిజిత్ మోండల్‌కు కూడా బెయిల్ నిరాకరించింది. సిబిఐ అభ్యర్థనమేరకు మోండల్‌ను, ఘోష్‌ను ఈనెల 30వ తేదీవరకూ జ్యుడిషియల్ కస్టడీకి అనుమతించింది. ఘోష్‌ను తప్పుడు కేసుల్లో ఇరికించారని ఆయన తరపు న్యాయవాది వ్యాఖ్యలుచేసారు. ఈ నేరం చేసారనడానికి ఆయనపై ఎలాంటి ఆధారాలను సేకరించలేకపోయారని, సాక్ష్యాలు తారుమారు చేసేందుకు కుట్రలు చేసారని కల్లబొల్లి ఆరోపణలు సిబిఐ చేస్తోందని వాదించారు.



# ఐఎన్ఎస్ అధ్యక్షుడుగా శ్రేయామ్స్ కుమార్

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 28:** ది ఇండియన్ న్యూస్ పేపర్ సొసైటీ అధ్యక్షుడుగా ఎంవి శ్రేయామ్స్ కుమార్ ఎన్నికయ్యారు. ఆయన మాతృభూమి దినపత్రికకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. న్యూఢిల్లీలోని ఐఎన్ఎస్ భవనంలో 85వ వార్షిక సమావేశం విడియోకాన్ఫరెన్స్‌ద్వారా జరిగింది. ఈ సమావేశంలో 2024-25 సంవత్సరానికి అధ్యక్షుడుగా ఎంవి శ్రేయామ్స్‌కుమార్‌ను ఎన్నుకున్నారు. డిప్యూటీ అధ్యక్షుడుగా వివేక్ గుప్తా, ఉపాధనయక్షుడుగా లోక్‌మత్ ప్రతినిధి కరణ్ రాజేంద్ర దర్డా, అమర్ ఉజాలానుంచి తన్మయ్ మహశ్వరి కోశాధికారిగాను, మేరీపాల్ ప్రధాన కార్యదర్శిగాను ఎన్నికైనట్లు ఇండియన్ న్యూస్ పేపర్ సొసైటీ తెలిపింది. ఇక తెలుగు పత్రికల పరంగా సాక్షి నుంచి కెఆర్‌పి రెడ్డి, ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్ నుంచి వివేక్ గోయెంకా, టెలిగ్రాఫ్ నుంచి అతిదేవ్ సర్కార్, దైనిక్ జాగరణ్‌నుంచి మహేంద్రమోహన్‌గుప్తా, ఈనాడు నుంచి ఐ. వెంకట్, మళయాల మనోరమ నుంచి జయంత్ మెమెన్ మాథ్యూలు కార్యవర్గంలో సభ్యులుగా ఎంపికయ్యారు.



# కేంద్ర ఆర్థికమంత్రిపై కేసు నమోదు చేయాలి: గజానన హెగ్డే

**బెంగళూరు, సెప్టెంబర్ 28:** కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌పై కేసు నమోదుకు చట్టసభ ప్రతినిధుల న్యాయస్థానం బెంగుళూరు తిలక్ నగర్ పోలీసులకు ఉత్తర్వులు జారీ చేసింది. బిజెపికి నిధులు వచ్చేందుకు ఎన్నికల బాండ్ల పేరుతో పలువురు పారిశ్రామికవేత్తలను నిర్మలా సీతారామన్ బెదిరించారని జనాధికార సంఘర్ష పరిషత్తుకు చెందిన ఆదర్శ్ అయ్యర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు దాఖలు చేయటానికి వెళ్లగా, పోలీసులు ఫిర్యాదును తిరస్కరించటంతో ఆయన న్యాయస్థానానికి మొర పెట్టుకున్నారు. విచారణ తర్వాత న్యాయమూర్తి సంతోశ్ గజానన హెగ్డే ఈ కేసుపై ఎఫ్ఐఆర్ నమోదు చేయమని పోలీసులను ఆదేశించారు. అక్టోబర్ 10కి తదుపరి విచారణ వాయిదా వేసినట్లు తెలిపారు.

# కుల్గాంలో ఎన్‌కౌంటర్ ,ఇద్దరు మిలిటెంట్లు హతం

## నలుగురుసైనికులు, అదనపు ఎస్పీకి తీవ్రగాయాలు



**శ్రీనగర్, సెప్టెంబరు 28:** జమ్ముకాశ్మీర్‌లోని కుల్గాం జిల్లాలో భద్రతా దళాలకు మిలిటెంట్లకు మధ్య జరిగిన కాల్పుల్లో ఇద్దరు మిలిటెంట్లు హతమయ్యారు. తొలుత కాల్పులు ప్రారంభించిన వెంటనే నలుగురు సైనికులు, ఒక పోలీస్ అదికారికి తీవ్ర గాయాలయ్యాయని వారిని వెంటనే ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. తెల్లవారుతుండగానే అడిగమ్ దేవ్‌సర్‌కుల్గామ్ ప్రాంతంలో కాల్పులు ప్రారంభించారు. భద్రతా దళాలు ఈప్రాంతంలో గాలింపు చర్యలు చేపట్టారు. ఉగ్రమూకల కదలికలను గుర్తించాయి. దీనితో వెంటనే కాలునపలుప్రారంభించారు. గాలింపు కాస్తా తర్వాత ఎదురుకాల్పులకు దారి తీసింది. సమీపంలో నక్కి ఉన్న ఉగ్రవాదులు వెంటనే కాల్పులుజరిపారు. విచక్షణారహితంగా కాల్పులు జరపడంతో నలుగురు ఆర్మీ సిబ్బంది, పోలీస్ అదనపు ఎస్పీలు గాయపడ్డారు. ఈ కాల్పుల్లో ఇద్దరు మిలిటెంట్లు హతమయ్యారు. ఇద్దరూ కూడా స్థానికులేనని పోలీసులు గుర్తించారు. అవంతిపోరా ప్రాంతంలో పోలీసులు ఆరుగురు అనుమానిత మిలిటెంట్లను అరెస్టుచేయడంతో ఉగ్రవాదులు నక్కి ఉన్నట్లు గుర్తించారు. వారినుంచి అదునాతన పేలుడు సామగ్రి, ఆయుధాలు, ఆయుధ సామగ్రిని స్వాధీనంచేసుకున్నారు. అలాగే మిలిటెంట్ సాహిత్యం కూడా వారినుంచి రాబట్టారు. పాకిస్తాన్‌లోని జైషే ముహ్మద్ సంస్థనుంచి వారికి స్పష్టమైన ఆదేశాలు అందినట్లు మిలిటెంట్లు వెల్లడించారు. స్థానిక యువతకు శిక్షణ ఇచ్చి మనదేశంపైనే దాడులకు పురిగొలుపుతున్నట్లు గుర్తించారు. త్రాల్‌లోని పోలీస్ స్టేషన్‌లో ఈ ఏడుగురిపైనా కేసునమోదు చేసారు. అలాగే ఉగ్రవాదులకు కొంత నగదును కూడా పంపిణీచేసినట్లు తేలింది. ఇప్పటివరకూ ఆరుగురిని అరెస్టుచేసారు. భారీ ఎత్తున ఆయుధాలు ఆయుధ సామగ్రితోపాటు అధునాతన ఐఇడిలు, రిమోట్లు, 30 డిటొనేటర్లు, 17 బ్యాటరీలు 20వేల నగదును కూడా రికవరీ చేసారు.

# భద్రతామండలిలో భారత్ సభ్యత్వ డిమాండ్‌కు పెరుగుతున్న మద్దతు

## తాజాగా భూటాన్, పోర్చుగీస్ ప్రధానుల మద్దతు

**న్యూయార్క్, సెప్టెంబరు 28:** ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో భారత్‌కు శాశ్వతసభ్యత్వం కల్పించాలన్న డిమాండ్‌కు ప్రపంచ దేశాలనుంచి మద్దతు పెరుగుతోంది. సంస్కరణలు రావాలని ప్రవేశపెట్టిన ప్రతిపాదనకు కూడా ప్రపంచదేశాలు మద్దతిచ్చాయి. ఇప్పటికే అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్ దేశాలు భద్రతా మండలిలోసభ్యత్వాన్ని సమర్థించాయి. ఇపుడు కొత్తగా భూటాన్ ప్రధాని త్సేరింగ్ తోబ్గే, పోర్చుగీస్ ప్రధానమంత్రి లూయిస్ మోంటెనెగ్రోలు కూడా మద్దతు ప్రకటించారు. ప్రస్తుతం సమితి భద్రతా మండలిలో కేవలం అమెరికా, బ్రిటన్, చైనా, ఫ్రాన్స్, రష్యా దేశాలుమాత్రమే శాశ్వతసభ్యదేశాలుగా ఉన్నాయి.



వీటికి మాత్రమే ఏ తీర్మానంపైన అయినా వీటో చేసి వీగిపోయేటట్లు చేసే అధికారాలుంటాయి. ఏళ్లతరబడి ఇప్పటికీ భారత్ వివిధ అంతర్జాతీయ వేదికలపై శాశ్వత సభ్యత్వం కల్పించాలని డిమాండ్‌చేస్తూ వచ్చింది. అయితే చైనా ఇందుకు మొదటినుంచి మోకాలొడ్డుతూ వస్తోంది. ఐక్యరాజ్యసమితిలో సమగ్ర సంస్కరణలు రావాలని ప్రస్తుతపరిస్థితులకు అనుగుణంగా సంస్కరణలు అతనయవసపరమని భూటాన్‌ప్రధాని త్సేరింగ్ తోబ్గే అన్నారు. ప్రస్తుత మండలి గతకాలం నాటి అవశేషాలుమాత్రమేనని స్పష్టం చేసారు. దక్షిణాదిప్రపంచం ఇపుడు ఎంతో ఆర్థికవృద్ధితో ఉందని అందుకు అనుగుణంగా భారత్‌కు శాశ్వతసభ్యత్వం అత్యవసరమని వెల్లడించారు. గ్లోబల్ సౌత్ అంటే ఆర్థికంగా అభివృద్ధిచెందుతున్న దేశాలు, పేదరికం, ఆకలిమంటలు ఎక్కువ ఉన్న దేశాలను మండలి గ్లోబల్ సౌత్‌గా చూస్తోంది. ఉత్తరాది దేశాలకంటే ఈ దేశాల్లో ఆర్థికవృద్ధి తక్కువ అన్ననినాదానికి భారత్ చెక్‌పెట్టింది. ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థికవ్యవస్థ ఉన్న దేశంగా మారుతున్న సంగతి తెలిసిందే. తక్కువ ఆర్థికవృద్ధిచెందిన దేశాల కేటగిరీలో ఉన్న దేశాలకు భారత్ చేయూతనిస్తోందని ఆయన అన్నారు. అందువల్లనే భారత్‌కు విధిగా భద్రతా మండలిలో శాశ్వత సభ్యత్వం ఇవ్వాలని సూచించారు. ప్రస్తుతం భద్రతామండలి కూడిక కాలం చెల్లిందని, పోర్చుగీసు ప్రధాని లూయిస్ మోంటెనెగ్రో అన్నారు. మండలిలో సంస్కరణలు అవశ్యమని తాము భావిస్తున్నామన్నారు. కొన్ని దేశాల ప్రాతినిధ్యమే లేదని విధిగా వాటికిసైతం కల్పించాలని కోరారు. బ్రెజిల్, భారత్ లాంటి దేశాలకు కూడా యుఎన్ఎస్‌సిలో శాశ్వత సభ్యత్వం కల్పించాలని సూచించారు. విచక్షణారహితంగా వీటో అధికారాలు వినియోగించడానికి భవిష్యత్తులో తావీయకూడదని ఆయన అభిప్రాయపడ్డారు. దీనివల్ల సమితి సభ్యదేశాల్లో వివాదాలకు తెరతీసినట్లవుతున్నదని ఆయన అన్నారు.

# లెబనాన్ జనం బీరుట్‌ను విడిచివెళ్లాల్సిందే

## ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్స్ హెచ్చరిక

**బీరుట్, సెప్టెంబరు 28:** హెజుబల్లాపై ఇజ్రాయెల్ దాడుల పరంపర కొనసాగుతుంది. ఈ తరుణంలో బీరుట్‌లోని దాహియాతోపాటు పౌరురు ప్రాంత ప్రజలు తమ ఇళ్లను వదిలివెళ్లాలని ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్స్ హెచ్చరించింది. ఈ మేరకు ఎక్స్‌లో ఓ విడియోని పోస్ట్ చేశారు. 'మా యుద్ధం హెజ్‌బొల్లాతో కానీ.. లెబనాన్ ప్రజలతో కాదు. ఇజ్రాయెల్ పౌరులు లక్ష్యంగా హెజ్‌బొల్లా దాదాపు 1,50,000 రాకెట్లు లెబనాన్‌లో ఉంచింది. వాటిల్లో కొన్ని వ్యూహాత్మకంగా పౌరులు నివసించే ప్రాంతాల్లో ఉంచింది. మేము ఆ ప్రాంతాలను నిర్వీర్యం చేయాలని నిర్ణయించుకున్నాం. కాబట్టి ప్రజలు తక్షణమే ఆ ప్రాంతాలను విడిచివెళ్లండి' అని ఐడిఎఫ్ పేర్కొంది. ఇక, ఉత్తర ఇజ్రాయెల్‌లోని పౌరులను హెజ్‌బొల్లా లక్ష్యంగా చేసుకున్నట్లు ఐడిఎఫ్ అధికారి పేర్కొన్నారు. లెబనాన్ నుంచి ప్రయోగించిన రాకెట్‌తో ఆ ప్రాంతం మొత్తం ధ్వంసమైనట్లు వెల్లడించారు. తమ పౌరులను లక్ష్యంగా చేసుకున్న హెజ్‌బొల్లా నుంచి తమ దేశ ప్రజలతోపాటు గాలి, సముద్రాన్ని రక్షించుకుంటామన్నారు. ఇదిలా ఉండగా.. లెబనాన్ రాజధాని బీరుట్‌పై ఇజ్రాయెల్ శుక్రవారం విరుచుకుపడింది. ఈ దాడిలో 300 మంది మృతి చెందినట్లు అక్కడి మీడియా తెలిపింది. ఈ దాడుల్లో హెజ్‌బొల్లా అధిపతి హసన్ నస్రల్లా కూడా మృతి చెందినట్లు సమాచారం. అయితే ఈ విషయాన్ని హెజ్‌బొల్లా వర్గాలు ధ్రువీకరించలేదు.



# ఒకే ఇంట్లో తండ్రి నలుగురు కుమార్తెల అనుమానాస్పద మృతి

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 28:** ఒకే ఇంట్లో నలుగురు కుమార్తెలతో సహా తండ్రి హతుడయి కనిపించడం పోలీసులను విస్మయానికి గురిచేసింది. ఆ వ్యక్తి తన కుమార్తెలను హత్య చేసి ఆ తర్వాత విషం సేవించి ఆత్మహత్యకు పాల్పడి ఉంటాడని పోలీసులు అనుమానిస్తున్నారు. నలుగురి మరణంపై కేసులునమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు. దేశ రాజధాని ఢిల్లీలోని రంగ్‌పురి ప్రాంతంలోని అద్దె ఇంట్లో నివసిస్తున్న ఒక వ్యక్తి ఆతడి నలుగురు కుమార్తెలు సెప్టెంబరు 24నుంచి బయటకు రాలేదు. తలుపులు మూసి ఉన్న ఇంటి నుంచి దుర్వాసన రావడాన్ని భవన యజమాని ముందురోజు గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చాడు. ఇంటివద్దకు చేరుకున్న పోలీసులు ఫైర్ సిబ్బంది సాయంతో తలుపులు తెరిచి లోనికి వెళ్లారు. కార్పెంటర్‌గా పనిచేసే 46 ఏళ్ల హీరాలాల్‌శర్మ ఒక గదిలో ఆతడి కుమార్తెలయిన 26 ఏళ్ల నీతు, 24 ఏళ్ల నిక్కీ, 23 ఏళ్ల నీరూ 20 ఏళ్ల నిధి మరో గదిలో మరణించి ఉండటాన్ని చూసారు. కుమార్తెల నడుము మెడకు ఎర్రటి దారం కట్టి ఉన్నట్లు గమనించారు. అంతేకాకుండా గదిలో మూడు ప్యాకెట్ల విషం, ఐదు గ్లాసులు, అనుమానాస్పద ద్రవంతో కూడిన చెంచా ఆ ఇంట్లో కనిపించాయని పోలీసులు తెలిపారు. ఈ నేపథ్యంలో తండ్రి మొదట ఆడపిల్లలకు విషం ఇచ్చి చంపి ఆ తర్వాత విషం సేవించి ఆత్మహత్యకు పాల్పడి ఉంటాడని అనుమానిస్తున్నారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఏడాది కిందటే కేన్సర్‌తో భార్య చనిపోవడంతో హీరాలాల్ అప్పటినుంచి కుటుంబాన్ని సరిగ్గా పట్టించుకోవడం లేదని పొరుగువారు పోలీసులకు తెలిపారు. అనారోగ్యంతో ఉన్న కుమార్తెలకు చికిత్సకోసం ఆసుపత్రుల చుట్టూ ఆతడు తిరిగినట్లు బంధువులు చెప్పారు. ఈ నేపథ్యంలో నలుగురి మరణాలకు కారణాలపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.





## విండ్రా ఆసుపత్రి ఎదుట ఆందోళన

**వైద్యుల నిర్లక్ష్యం కారణంగానే రోగిని మృతిచెందాడని రోగి బంధువులు ఆరోపణ**

ఆరిలోవ, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త

ఆరిలోవ హెల్త్‌సిటీ ప్రాంగణంలో ఉన్న విండ్రా ఆసుపత్రిలో గందరగోళం నెలకొంది. వివరాల్లోకి వెళ్తే జామీ మండలం, కొత్త బీసింగి నుండి అల్లి నర్సినాయుడు (42) అనే క్యాన్సర్ రోగి ఈ నెల 19వ తేదీన హెల్త్‌సిటీలో ఉన్న విండ్రా ఆసుపత్రిలో చేరారు. 21వ తేదీన ఆగ్యేశ్రీ ద్వారా ఆయనకు శస్త్రచికిత్స చేశారు వైద్యులు. అయితే అప్పటి నుండి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నర్సినాయుడు శుక్రవారం మృతిచెందారు. దీంతో మృతుడు కుటుంబసభ్యులు, బంధువులు ఆసుపత్రిలో వైద్యులు నిర్లక్ష్యం కారణంగానే అతను మృతిచెందారని ఆసుపత్రి ఎదుట ఆందోళన చేపట్టారు. ఆసుపత్రి ఎదుట గందరగోళం పరిస్థితి ఏర్పడి ఉద్రిక్త వాతావరణం నెలకొనడంతో ఆరిలోవ పోలీసులు రంగంలోకి దిగి సమస్యను సర్దుమనిగించే ప్రయత్నం చేశారు. అయిన సమస్య కొలిక్కి రాకపోవడంతో మృతుడు కుటుంబ సభ్యులు నర్సినాయుడు మృతదేహాన్ని వారి గ్రామానికి తీసుకువెళ్ళిపోయారు.



## ఆదర్శనగర్ ఫిషర్మెన్ కోలనీ పట్టణ ఆరోగ్య కేంద్రములను సందర్శన

**జిల్లా ఆరోగ్య శాఖాధికారి డా.పి జగదీశ్వరరావు**

మధురవాడ, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త

జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి ఆదర్శనగర్ ఫిషర్మెన్ కోలనీ విద్యుత్ నగర్ పట్టణ ఆరోగ్య కేంద్రములను సందర్శించి అక్కడ జరుగుతున్న డ్రైడే ఫ్రైడే కార్యక్రమాన్ని సందర్శించారు. అక్కడ జరుగుతున్న అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాల గురించి సమీక్ష చేశారు. ఆర్‌సిహెచ్ బ్యాక్ లాగ్స్ లేకుండా చూసుకోవాలని అడల్ట్ బిసిజి వాక్సినేషన్ ఎంసిహెచ్ సేవలు మొదలగు వాటిపై సూచనలు చేశారు. సిబ్బంది సమయపాలన పాటించాలని ఎఫార్ఎస్ హాజరు విధిగా వేయాలని ఆదేశించారు. అభయాప్ శతశాతం సాధించాలని ఆధార్ నెంబర్ లేనిచో సంబంధిత ఆశా కార్యకర్తతో గృహసందర్శన చేసి అభయాప్ అప్లోడ్ చేయాలి ప్రతీ గృహమును సందర్శించి ఎక్కడైనా ఫీవర్ డెంగ్యు కేసులు ఉన్నవో లేవో కనుక్కుని తక్షణ చర్యలు తీసుకొనవలెను అక్కడ చుట్టుప్రక్కల యాంటీ లార్వల్ ఆపరేషన్స్ జరిగాయో లేదో తెలుసుకుని అక్కడ ప్రజలకు అవగాహన కలుగ చేశారు. డ్రైడే ఫ్రైడే ప్రాముఖ్యతను తెలియజేస్తూ ఆ ప్రాంతంలో లార్వా అధికంగా వారికి ఆదేశించారు. ఈసందర్భంలో పట్టణ ఆరోగ్య కేంద్ర వైద్యులు ఆరోగ్యసిబ్బంది నాగభూషణం ఎంపిహెచ్ఈఓ పాల్గొన్నారు.



## సన్ ఇంటర్నేషనల్ ఇనిస్టిట్యూట్‌కు రాష్ట్రస్థాయి అవార్డుకు ఎంపిక

జగదాంబ, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త

ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా జరిగిన రాష్ట్రస్థాయి కార్యక్రమంలో నగరానికి చెందిన సన్ ఇంటర్నేషనల్ ఇనిస్టిట్యూట్‌కు ఉత్తమ పర్యాటక విద్యాసంస్థగా ఆ రాష్ట్రస్థాయి అవార్డుకు ఎంపికైంది. ఈ మేరకు రాష్ట్ర పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేష్‌చేతుల మీదుగా సన్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ ఆకాశాన్ని అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గడిచిన 20 ఏళ్ళుగా విశాఖపట్నం, హైదరాబాద్‌ప్రాంతాల్లోని ఎంతో మంది విద్యారులకు ఉపాధిమార్గం తీర్చిదిద్దామని తెలిపారు. చదువుతోపాటు సాంస్కృతిక కళలు, క్రీడ సాంప్రదాయ పండుగల విధానం తదితర అంశాల్లో కూడా విద్యార్థులకు దగ్గర చేసేమాన్నారు. భవిష్యత్తులో సైతం ఇదే తరహా విధానాన్ని పాటిస్తూ మరింత ముందుకు వెళ్తామన్నారు. ప్రపంచపర్యాటక దినోత్సవం సందర్భంగా సిఎం చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్‌కళ్యాణ్, రాష్ట్ర పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేష్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేస్తున్నామని, ఈ అవార్డు తమకు మరింత బాధ్యతను పెంచిందన్నారు.



## బుల్లయ్య కళాశాలలో రక్తదాన శిబిరం

ఆరిలోవ, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త

డాక్టర్ లంకపల్లి బుల్లయ్య కళాశాల పూర్వ అధ్యక్షులు వి.బి.వి రెడ్డి శత జయంతి వేడుకలను శుక్రవారం కళాశాల యాజమాన్యం, సిబ్బంది విద్యార్థులు అందరు కలిసి ఘనంగా నిర్వహించారు. శత జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ రక్తదాన శిబిరంలో ఎంతో ఉత్సాహంగా కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం, సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరై రక్తదానం చేశారు. అనంతరం శత జయంతి ఉత్సవాల సమావేశంలో పాల్గొన్న పలువురు వక్తలు వి.బి.వి రెడ్డి కళాశాల అభివృద్ధికి చేసిన కృషిని, అందించిన సేవలను ప్రశంసించారు. ఆయన గొప్ప వ్యాపారవేత్తగా గుర్తింపు పొందుటయే కాక సేవా తత్పరత కలిగిన సేవాపరాయణులు, పేద కుటుంబాల నుండి వచ్చిన ప్రతిభావంతులైన ఎందరో విద్యార్థులకు స్కాలర్‌షిప్పులు ద్వారా ఆర్థిక సహాయం అందించారన్నారు.



## 22 ఏళ్ళ యువకుడు బలవర్మరణం

జ్ఞానాపురం, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త

జ్ఞానాపురం శోకసంద్రమైంది. 22 ఏళ్ళ యువకుడు అర్ధాంతరంగా మృతి చెందిన సంఘటన యువతను కలచివేసింది. శనివారం తెల్లవారుజామున జరిగిన సంఘటనతో 41వ వార్డు జ్ఞానాపురం నినాదాలతో దద్దరిల్లింది. ప్రేమ విఫలమే కారణమా ... మరేదైనా అంతర్గత సమస్యలతో 22 ఏళ్ళ సుధ ఆదివేనుకుని మరణించాడా అనేది కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఎంతో ఉత్సాహంగా ఉండే సుధ అనే యువకుడు మరణ వార్త స్థానికులను కలచివేసింది. కంచరపాలెం పోలీసులు మృతుని దేహాన్ని కెజిహెచ్ మార్చురీకి తరలించారు. శనివారం సాయంత్రం మృతదేహం జ్ఞానాపురం తీసుకురావడంతో వందలాది మంది స్థానికులు జ్ఞానాపురం ప్రధాన రహదారిమీదకొచ్చి సుధ మృతదేహాన్ని చూశారు. అనంతరం కాన్వెంట్ జంక్షన్ స్మశానవాటికలో ఖనం చేశారు కెజిహెచ్ నుండి జ్ఞానాపురం అక్కడ నుంచి స్మశానం వరకు భారీగా యువత ర్యాలీ తీశారు. కొడుకును పట్టుకుని తల్లిదండ్రులు శోకసంద్రమయ్యారు. మృతుని కుటుంబాన్ని జనసేన పార్టీ నేతలు పరామర్శించారు. జనసేన వార్డు అధ్యక్షులు అంతోనీశేఖర్, సత్యవతిలతో పాటు టిడిపి నాయకులు అంజలి మధు, రవి, రాజగోపాల్ పాల్గొన్నారు.



## మహాత్మాగాంధీ క్యాన్సర్ హాస్పిటల్ అండ్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్‌కు ప్రపంచస్థాయి పురస్కారం

జగదాంబ, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త


ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 4న ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం నిర్వహిస్తుంటారు. విశ్వవ్యాప్తంగా సంబంధిత సంస్థలు క్యాన్సర్‌పట్ల అవగాహన కలిగించే ప్రచార కార్యక్రమాలు చేపడతారు. ఈ ఏడాది ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం 2024 'క్లోజ్ ది కేర్ గ్యాప్' అనే నినాదంతో నిర్వహించారు. మహాత్మాగాంధీ క్యాన్సర్ హాస్పిటల్ అండ్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ ప్రపంచ వ్యాప్తంగా టాప్-3లో గుర్తింపు పొందింది. జెనీవాలో నిర్వహించిన ప్రపంచ క్యాన్సర్ సదస్సులో ప్రపంచక్యాన్సర్ దినోత్సవ ప్రచారం-2024 పురస్కారాల ఎంపికలో యూనియన్ ఫర్ ఇంటర్నేషనల్ క్యాన్సర్ కంట్రోల్ వరల్డ్ క్యాన్సర్ కాంగ్రెస్-24 జెనీవా వారిచే టాప్3లో గుర్తింపు పొందినందుకు మాకు గర్వంగాను ఉందని మహాత్మాగాంధీక్యాన్సర్ హాస్పిటల్ యాజమాన్యం తెలిపింది. దాసన్న రోజు ల్లో ఆంధ్రప్రదేశ్‌లో మొట్టమొదటి బ్లడ్‌డిజార్డర్స్‌కోసం ప్రత్యేక సంస్థను ఏర్పాటు చేస్తున్నామని, తద్వారా బ్లెసెన్ అండ్ మాలిగ్నెంట్ హెమటాలజీ, సెఅర్‌టి సెల్ థెరపీ ట్రీట్మెంట్లు అందుబాటులోకి తీసుకువచ్చి రోగులందరికీ కే ఉచిత సమగ్ర సంరక్షణను అందిస్తున్నామని డాక్టర్ మురళీకృష్ణ వూనా తెలిపారు.

## విద్యార్థులు మేధాశక్తిని పెంపొందించుకోవాలి : మాజీ విసి ఆచార్య ఉమామహేశ్వరరావు

జగదాంబ, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త



భారత వికాస్ పరిషత్ విశాఖపట్నంశాఖ, రూస్స్ లక్ష్మీబాయి మహిళా శాఖ సంయుక్త ఆధ్వర్యంలో భారత్ కో జానో, గురువందన్ ఛత్రాభినందన్ కార్యక్రమం దొండపర్తి ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్స్‌లో ఘనంగా జరిగింది. ఈకార్యక్రమాన్ని బివిపి ప్రాంత అధ్యక్షుడు వరాహనరసింహస్వామిరావు జ్యోతి వెలిగించి ప్రారంభించారు. సంస్థ చేపట్టిన కార్యక్రమాలను ఆయన ప్రశంసించారు.బహుమతి ప్రధానోత్స వ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఏయూ పూర్వ రిజిస్ట్రార్ వెలగపూడి ఉమామహేశ్వరరావు విద్యార్థులమేధాశక్తిని పెంచుకోవాలని మాట్లాడుతూ మేధోశక్తిని పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు.విద్యార్థులు గురువు ప్రాముఖ్యతను వివరించారు.ఉత్తమ ఉపాధ్యాయులుగా వాగ్దేవి పాఠశాల ఉపాధ్యాయులు, ప్రేమ పాఠశాల ఉపాధ్యా పి.శ్యామలతోపాటు ఉత్తమ విద్యార్థులుగా ముఖ్యఅతిథుల చేతుల మీదుగా సత్కరించారు. ఈకార్యక్రమంలో బివిపి ప్రతినిధులు రమేష్‌చంద్రజైన్, యంవివి సత్య నారాయణ, ఎం.వి.రాజశేఖర్, ఎంఎస్ఎల్ శైలజ, పి.వెంకటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.



## నిమామక పత్రాలు అందజేత

విశాఖపట్నం, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త

యువజన ఉపాధి సేవ ఆధ్వర్యంలో విజెక్స్ డిగ్రీ కళాశాల ద్వారకానగర్ ఆర్టీసీ కాంప్లెక్స్ విశాఖ నందు 3వేల ఉద్యోగాల నియామకం కోసం మెగా జాబ్ మేళా జరిగింది. ధూర్జటి టెక్నాలజీ డిప్లొమెంట్ పార్క్ ఫిపా గ్లర్ అమెజాన్ డి మార్ట్ స్విగ్గీ అరబిందో ఫార్మా డెక్కన్ కెమికల్స్ టాలెంట్ లాడ్ కంపెనీలు పాల్గొన్నాయి. ఐటీ, ఎలక్ట్రానిక్స్ కోర్ ఫార్మా, బీపీఓ లాజిస్టిక్ రంగాలలో నియామకం చేశారు. లాజిస్టిక్స్ రంగాలలో నియామకం చేశారు. ఇన్సూరెన్స్ టెక్నాలజీ లో 50మందికి మిగిలిన రంగాలలో వంద మందికి నియామక పత్రాలు దామోదర్ 7416198496, రవి 6301509554 జాబ్ మేళాలో ఎంపికైన వివిధ సంస్థలు చెందిన ప్రతినిధుల ద్వారా నియామక పత్రాలను వేసుకొంటానే అందించారు.

## బీజేపీ పార్టీ కార్యాలయంలో ఖాదీ సంత ఏర్పాటుకు సన్నాహక సమావేశం

విశాఖపట్నం, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త



ప్రధాని నరేంద్రమోదీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని సెప్టెంబర్ 17నుంచి అక్టోబర్ 2వరకు నిర్వహిస్తున్న సేవాపక్షోత్సవాల్లో భాగంగా అక్టోబర్ 2 మహాత్మ గాంధీ జయంతి సందర్భంగా బాపూజీ అభిలాషించిన స్వచ్ఛ భారత్, వేదేశ, ఖాదీ, చేతి కళల సమృద్ధిపై ప్రజల్లో అవగాహన కలిపించి చేనేతకారులను హస్తకళాకారులను సెంద్రియ ఉత్పత్తులు స్థానిక వస్తువుల ఖద్దరు, నూలు వస్త్రాలను ప్రోత్సహించడానికి బుధవారం విశాఖలోని రిలాన్స్ పే కాలనీలో గల బిజెపి జిల్లా కార్యాలయంలో ఖాదీ సంతను ఏర్పాటు చేయనున్న సన్నాహక సమావేశం బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పివిఎన్ మాధవ్ బీజేపీ విశాఖ పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు రవీంద్ర సమక్షంలో జరిగింది. మహిళలకు విధివ్యాపారులకు, వృద్ధులకు వివిధ వర్గాల ప్రజల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వ అమలుచేస్తున్న పథకాల గూర్చి లబ్ధిదారులకు తెలియచేయడం, సామూహిక సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో రాష్ట్రకోశాధికారి ఎం నాగేంద్ర పార్వతిపురం జిల్లా ఇంఛార్జి ఎస్‌వియస్ ప్రకాష్‌రెడ్డి బిజెపి శ్రీకాకుళం ఇంఛార్జి విజయానంద రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## అపోలో హాస్పిటల్ ఆధ్వర్యంలో గుండె జబ్బులపై బీచ్ రోడ్డులో వాక్‌థాన్

విశాఖపట్నం, సెప్టెంబర్ 28, ప్రభావార్త

అపోలో హాస్పిటల్ ఆధ్వర్యంలో వరల్డ్ హార్ట్ డేను పురస్కరించుకొని గుండె జబ్బులపై విశాఖ లోని బీచ్ రరోడ్డులో వాక్‌థాన్ నిర్వహించారు ఈ వాక్‌థాన్ కాళీమాత ఆలయం నుంచి వైఎంసీఏ వరకు జరిగింది. ఇందులో ప్రఖ్యాత కార్డియాలజిస్టులు కార్డియోథోరాసిక్ సర్జన్లు డాక్టర్ డీకే బారుహ్ డా.ఎన్ రూ పాణిగ్రాహి డా.శశాంక్ సీ డాక్టర్ చక్రధర్ పీ అపోలో సిఓఓ డా. రామచంద్ర తదితరులు పాల్గొన్నారు. వీరితో పాటు ఇతర నిపుణులు వైద్యులు రెండు వేల మందికి పైగా కార్పొరేట్ ఉద్యోగులు ఆరోగ్య స్పృహ కలిగిన వారు ఈ వాక్‌థాన్‌లో నడిచారు. అపోలో హాస్స్ సీనియర్ కన్సల్టెంట్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ డా. డీకే బారుహ్ మాట్లాడుతూ భారతదేశం యువతలో గుండె పాటు మర ణాలు ఎక్కువగా ఉన్నాయన్నారు పాశ్చాత్య జనాభా కంటే దశాబ్దం ముందే కరోనరీ ఆర్టరీ డిసీజ్ భారతీయులలో అభివృద్ధి చెందుతుం దన్నారు. సాధారణ వ్యాయామం వారంలో 5రోజులు రోజువారీ 30నుంచి 45నిమిషాల నడక లేదా వారంలో 3రోజులు అధికంగా వ్యాయామం చేయాలన్నారు. అధిక ఉప్పు అధిక చక్కెర హానికరమన్నారు. ప్యాక్ చేసిన ఆహారానికి దూరంగా ఉండాలన్నారు. రెడ్ మీట్, ప్రాసెస్ చేసిన మాసంతో ప్రమాదకరం అన్నారు.



## నరసింహానగర్ పట్టణ ఆరోగ్య కేంద్రం సందర్శన

**-జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.పి జగదీశ్వరరావు**

మధురవాడ, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త

నరసింహాగన్ పట్టణ ఆరోగ్య శాఖాధికారి నరసింహానగర్ పట్టణ ఆరోగ్య కేంద్రము ను సందర్శించి అక్కడ జరుగుతున్న అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాల గురించి సమీక్ష చేశారు. ఆర్‌సిహెచ బ్యాక్ లాగ్స్ లేకుండా చూసుకోవాలని అడల్ట్ బిసిజి వాక్సినేషన్ ఎంసిహెచ్ సేవలు మొదలగు వాటిపై మొదలగు వాటిపై సూచనలు చేశారు సిబ్బంది సమయపాలన పాటించాలని ఎఫార్ఎస్ హాజరు విధిగా వేయాలని ఆదేశించారు. అభయాప్ శతశాతం సాదించాలని ఆధార్ నెంబర్ లేనిచో సంబంధిత ఆశా కార్యకర్తతో గృహ సందర్శనచేసి అభయాప్ అప్లోడ్ చేయాలి ప్రతీ గృహమును సందర్శించి ఎక్కడైనా ఫీవర్ డెంగ్యు కేసులు ఉన్నవో లేవో కనుక్కుని తక్షణ చర్యలు తీసుకొనవలెను అక్కడ చుట్టుప్రక్కల యాంటీ లార్వల్ ఆపరేషన్స్ జరిగాయో లేదో తెలుసుకుని అక్కడ ప్రజలకు అవగాహన కలుగ చేశారు. లీవ్ రిజిస్టరు మూవ్మెంట రిజిస్టర్ మెయింటెన్ చేయాలని, ఎనిమిమా మీద ఎన్ఎంఎస్ ఆశా కార్యకర్తలు సూపర్ వైజర్స్‌ను లబ్ధిదారులను గుర్తించి ప్రతీ గర్భణీకు ఐరన్ మాత్రలు అందజేయాలని తెలియజేశారు. బి నాగేశ్వరరావు డెమో పట్టణ ఆరోగ్య కేంద్ర వైద్యులు ఆరోగ్య సిబ్బంది నాగభూషణం ఎంపిహెచ్ఈఓ పాల్గొన్నారు.

## ఇకపై ఎంజిఎం పేరుతో సెవెన్‌హిల్స్ అధునాతన సేవలు

విశాఖపట్నం, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త

ప్రముఖ ఆరోగ్య సంరక్షణ సంస్థల్లో ఒకటైన ఎంజిఎం హెల్త్‌కేర్ సేవలు వినియోగిస్తూ ఎంజిఎం సెవెన్ హిల్స్ హాస్పిటల్‌గా సేవలందించనున్నట్టు ఎంజిఎం హెల్త్‌కేర్ డైరెక్టర్ డాక్టర్ ప్రశాంత రాజగోపాలన్ తెలిపారు. రాజగోపాలన్‌తోపాటు వింగ్‌కమాండర్ సిఇఒ ఎంకె బోస్ సమక్షంలో నూతన లోగోని ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ డూయింగ్ మోర్ బెటర్ అనే నినాదంతో సెవెన్‌హిల్స్ హాస్పిటల్ వారసత్వాన్ని కొనసాగించేందుకు ఎంజిఎం హెల్త్‌కేర్‌గా నామ కరణం జరిగిందన్నారు. దశాబ్దాలుగా విశాఖలో సేవలందిస్తు్న సెవెన్ హిల్స్ సంస్థ స్ఫూర్తిని పాటిస్తూ ఎంజిఎం నైపుణ్యంతో అధునాతన చికిత్సలు ఆధునిక వైద్య సాంకతిక విధానంతో మెరుగుపరచడమే లక్ష్యంగా ముందుకు వేళ్తున్నామన్నారు. పునర్వ్యవస్తీకరించిన జిఎం సెవెన్ హిల్స్ అధునాతన క్రిటికల్‌కేర్ యూనిట్లు, ఇంటెన్సివ్‌కేర్ యూనిట్లుతోపాటు మాడ్యులర్ ఆపరేషన్ థియేర్లు కలిగి ఉన్నాయన్నారు. అలాగే వందమందిక పైగా వైద్యులు 700 మంది ఆరోగ్య సంరక్షణ నిపుణులతో సేవలలో క్లిష్టమైన వ్యై పరిస్థితులను సైతంఅధిగమించి సమగ్రమైన సంరక్షణ సేవలో అందిస్తుందని తెలిపారు.

## వేడుకగా పందిరిరాట మహోత్సవం

జగదాంబ, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త

రైల్వే న్యూకాలనీ సుబ్బలక్ష్మీనగర్ చింతామణి గణపతి దేవాలయంకమిటి ఆధ్వర్యంలో లయ ముఖ ద్వారం ముందు ఆలయ అర్చకులు శైవ ఆగమ సాంప్రదాయంలో పందిరిరాట ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆలయ అధ్యక్షులు సివిఎస్ఎల్ రాజు, వసంతలక్ష్మి దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి కటాక్షం అందరిపైనా ఉండాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎంవిరాజశేఖర్, మళ శ్రీనుదంపతులు,తనానాజీ, చరణ్‌కుమార్ స్థానికులు పాల్గొన్నారు.



## అనకాపల్లి స్పెషల్ బ్రాంచ్ టు సర్కిల్ ఇన్స్పెక్టర్ టి లక్ష్మీకి అభినందనలు

అగనంపూడి, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఇటీవల స్పెషల్ బ్రాంచ్ టు సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా బాధితులలో తీసుకున్న టి లక్ష్మీని ఏడిసి చైర్మన్ బలిరెడ్డి సత్య నారాయణ కూటమి నాయకులు కలిసి దువాల్వా కప్పి బోకే అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. టి లక్ష్మీ మాట్లాడుతూ నేను 2003లో ఎస్సైగా శ్రీకాకుళం లో చేరి 2012లో ఇన్స్పెక్టర్‌గా పదోన్నతి పొంది సిఐడి స్టీల్ ప్లాంట్ ట్రాఫిక్ విభాగంలో దువ్వాడ శాంతిభద్ర విభాగంలో అనకాపల్లి దిశ పోలీస్ స్టేషన్ పనిచేసే స్పెషల్ బ్రాంచక్ష్ టులో సిఐగా పదవి బాధ్యతలు తీసుకోవడం జరిగిందని సమాజంలో ప్రజలు ప్రశాంతి వాతావరణంలో జనజీవను సాగించడానికి పోలీస్ శాఖలో ఉన్నత అధికా రులు ఆదేశాలు మేరకు వీధి నిర్వహణలో సేవ చేస్తున్నామని గత పోలీసు స్టేషన్‌లో సహాయ సహకారంలో జనజీవనను సాగించడానికి ఉన్నతాదికారులు ఆదేశాలు మేరకు విథీ నిర్వహణలో సేవా చేస్తున్నామని అన్నారు. బలిరెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ టి లక్ష్మీ ట్రాఫిక్‌లో శాంతి పద్ధతుల విభా గంలో దశ పోలీస్ స్టేషన్లో ఆపదలో ఉన్న ప్రజలకు చట్టపరంగా న్యాయం చేసే వారిని ముఖ్యంగా మహిళల విషయంలో శ్రద్ధ తీసుకుని వాళ్లకు న్యాయం చేసే వారిని అన్నారు. అగపనంపూడి ఏరియా టీడీపీ నాయకులు వడ్డాది శ్రీనివాసరావు బండారు చందు జనసేన పార్టీ నాయకులు బుదిరెడ్డి అప్పా రావు, వీరమహిళ నాయకులు పట్టా పైరత్నం కొండయ్యవలస ఎంపిపి పాఠశాల పేరెంట్స్ కమిటీ సభ్యురాలు గోపిశెట్టి పద్మ పాల్గొన్నారు.



## శరవేగంగా అభివృద్ధి పనులతో దూసుకుపోతున్న 90వ వార్డు

జగదాంబ, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త

90వ వార్డులోని బుచ్చిరాజుపాలెం మెయిన్‌రద్దు విశాఖ డైరీ పార్లర్ నుండి గాంధీనగర్ రైల్వేగెడ్డ వరకు ఉన్న సిసి డ్రైన్‌లు గుంతలుపడి శిథిలావస్థకు చేరుకోవడంతో సమస్యను గాంధీనగర్ రెసిడెన్సియల్ వెల్ఫేర్ అసోసియేషన్,స్థానిక ప్రజలు సమస్యను 90వ వార్డు కార్పొరేటర్ బొమ్మిడిరమణ దృష్టికి తీసకురాగా వెంటనే స్పందించి పశ్చిమనియోజకవర్గం ఎమ్మెల్యే గణబాబు సూచనమేరకు 19.35 లక్షల జివిఎంసి వార్డు అభివృద్ధి నిధులు మంజూరు చేయించడమే కాకుండా నేడు జివిఎంసి పబ్లిక్ వర్క్స్ విభాగం ఎఇ వెంకటలక్ష్మితో కలిసి కార్పొరేటర్ బొమ్మిడి వెంకటరమణ శంఖుస్థాపన చేసారు. ఈకార్యక్రమంలో జివిఎంసి పబ్లిక్ వర్క్స్ ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ వార్డు అధ్యక్షులు యలమంచిలి ప్రసాద్, మాజీ కార్పొరేటర్ మల్ల అప్పారావు,విశాఖజిల్లా పార్లమెంట్ ఉపాధ్యక్షులు నరవపైడిరాజు, రామబాలభక ఉత్సఘం అధ్యక్షుడు పురెడ్డి పైరెడ్డి, సీనియర్ నాయకులు పిల్లల మాణిక్యం, గవర వీధి ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఒప్పో ఇండియా ఈ పండుగ సీజన్‌ను ప్రత్యేకంగా రెనో 12ప్రో

**-మల్హోత్రా లిమిటెడ్ ఎడిషన్‌ను పరిచయం చేసింది**

విశాఖపట్నం, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త


ఈపండుగ సీజన్ ఒప్పో ఇండియా ఒప్పో రెనో 12 ప్రో 5జి మనీష్ మల్హోత్రా లిమిటెడ్ ఎడిషన్ ను ఆవిష్కరించింది. భారతదేశపు శక్తివంతమైన సంస్కృతిని సంప్రదాయాలను ఆచరించుకునేందుకు సరైన స్మార్ట్‌ఫోన్ వరల్డ్ కలెక్షన్ నుంచి ప్రేరణ పొందిన ఈ ప్రత్యేక ఎడిషన్ సొగసైన బ్లాక్ బ్యాక్‌డ్రాప్‌లో క్లిష్టమైన గోల్డ్ ఫిలిగ్రీ పూల ఎంబ్రాయిడరీతో భారతీయ డిజైన్ వారసత్వం సంపదను ప్రతిబింబిస్తుంది. స్మార్ట్‌ఫోన్ బాడీ గ్రాఫిక్స్ భారతదేశంలోని గొప్ప కళాత్మక సంప్రదాయాల నుంచి తీసుకున్నారు. ముఖ్యంగా మొఘల్ కళ పూల మూలాంశాలు రాజస్థాన్ ఉత్తర ప్రదేశ్ వంటి ప్రాంతాల నుంచి క్లిష్టమైన ఎంబ్రాయిడరీ పద్ధతులు ఉందులో ఉన్నాయి. ఇవన్ని భారతీయ వేడుకల్లో కనిపించే కీలక అంశాలు నలుపు రంగు కలకాలం అందాన్ని బహుముఖ ప్రజ్ఞాన సూచిస్తుడగా బంగారం విలాసానికి గొప్పతనానికి ప్రతీక, భారతీయ వేడుకలకు సంబంధించిన ఐశ్వర్యం ఉత్సవాలను ఇది ప్రేరేపిస్తుంది.



## నృత్య వైవిధ్యం వెల్లివిరిసింది-మేనుపులకింపచేసిన భారతీయ సంప్రదాయ నృత్యాలు

జగదాంబ, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త

నృత్య వైవిద్యం వెల్లివిరిసింది, గీటురాయిలాంటి భారతీయ సంప్రదాయ నృత్యాల వైభవం మేనుపులకింపచేసింది. నటరాజ్ మ్యూజిక్ అండ్ డ్యాన్స్ అకాడెమి (ఎన్ఎండిఎ) వ్యవస్థాపక అధ్యక్షుడు బిత్తిన విక్రమ్ కుమార్‌గౌడ్ ఆధ్వర్యంలో కళాభారతి ఆడిటోరియంలో మూడురోజుల వైశాఖి నృత్యోత్సవ్ అంగరంగవైభవంగా ప్రారంభమయ్యింది. ఈ 16వ అఖిల భారత శాస్త్రీయ నృత్యోత్సవాన్ని ఆదాయపన్నుల శాఖిన్వెస్టిగేషన్ విభాగ సహాయ సంచాలకులు శంకర్‌పాండే, సూదగాని రవిశంకర్‌నారాయణ్ దంపతులు,రైటర్స్ అకాడెమి చైర్మన్ వివిరమణమూర్తి, వీఎండిఏ అధ్యక్షులు ఎమ్మెస్సెన్‌రాజు జ్యోతి వెలిగించి ప్రదర్శనలకులాంఛనంగా శ్రీకారం చుట్టారు. న్యూఢిల్లీకి చెదిన ప్రసిద్ధ భరతనాట్య నిపుణురాలు, పద్మశ్రీ అవార్డుగ్రహీత ప్రతిభా ప్రహ్లాద్ అద్భుత భరతనాట్య ప్రదర్శనతో ఈ ఏడాదిఉత్సవాలు మొదలయ్యాయి. సంప్రదాయ భరతనాట్య కచేరీకి అనుంధానం చేస్తూ మహాగణపతిం..సంగీతం విన్పించాక, రాగీలిక, తాళమాలికలో స్వీయనృత్యపరికల్పన చేసిన ఓంకారిణి..అంశంలో దుర్గాదేవి నిరుపమానక్తి సామర్థ్యాల అభినయించడంతో ప్రతిభా ప్రహ్లాద్ నాట్య ప్రదర్శనలకు తెరతీశారు.



## గుండెపోటు బారిన యువత.. అనారోగ్యకర జీవనశైలే కారణం

**అపోలో సీనియర్ కార్డియాలజిస్ట్ డా.ఎన్ కే.పాణిగ్రాహి**

ఆరిలోవ, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త

యువత అధికంగా గుండెపోటు బారిన పడుతున్నారని, అనారోగ్యకర జీవనశైలే కారణమని అపోలో హాస్పటల్స్ సీనియర్ కన్సల్టెంట్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ ఎన్ కే పాణిగ్రాహి తెలిపారు. ప్రపంచ హృదయ దినోత్సవం సందర్భంగా ఆయన విలేఖర్లతో మాట్లాడుతూ భారతదేశంలో యువ జనాభా అధికంగా ఉందని, ఈ జనాభాలో 65% మంది 45 ఏళ్ల లోపు వారేనన్నారు. ఒక అధ్యయనంలో ప్రకారం.. 18 నుంచి 44 ఏళ్ల మధ్య ఉన్న యువకుల్లో 19.2% మంది తీవ్రమైన గుండెపోటుకు గురవుతున్నారని, 30 ఏళ్ల ఉన్న వారు 2 నుండి 6% మధ్య ఉన్నారన్నారు. 49% మందికి ఫ్యామిలిలో సీఎడీ చరిత్ర, 43శాతం మందికి పొగతాగే అలవాటు, 35శాతం మందికి మధుమేహం, 34 శాతం మందికి హైపర్‌టెన్షన్, 24శాతం మందికి స్థూలకాయం ఉన్నట్లు గుర్తించామన్నారు. యువత ధూమ పానం, మద్యపానం విడనాడాలని, జంక్‌ఫుడ్స్, కూల్ డ్రింక్స్‌కు దూరంగా ఉండాలన్నారు. నిరంతర వ్యాయామం చేయాలన్నారు. స్మార్ట్ ఫోన్లు, కంప్యూటర్లు ఎక్కువ గంటలు గడపడం తగ్గించాలని తెలిపారు. ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. లక్షణా లను బట్టి ముందుగా గుర్తించడం, జీవనశైలిలో మార్పులతో గుండె వ్యాధులు నియంత్రించవచ్చున్నారు.

## ఛార్జింగ్ పాయింట్‌ల ఇన్‌స్టాలేషన్‌తో ఈవీ వాహనదారులకు మేలు

అల్లిపురం, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త

పెద్ద ఎత్తున ఏర్పాటు అవుతున్న చార్జింగ్ పాయింట్లతో ఈవీ వాహనదారులకు ఉపయుక్తంగా నిలుస్తుందని నిర్వాహకులు చెప్పారు. రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ డైరెక్టర్ అనంత్‌ముఖేష్ అంబానీ బీపీ సీఈఓ ముర్రే ఆచిన్‌క్లోస్ ఆయా సంస్థల ఇందనాలు మొబిలిటీ జాయింట్ వెంచర్ జియో బీపీ 500వ పల్స ఈవీ ఛార్జింగ్ స్టేషన్‌ను ప్రారంభించారు. ఈవీ ఛార్జింగ్ స్టేషన్‌ల నెట్‌వర్క్‌ను వేగవంతమైన వేగంతో విస్తరించిందన్నారు. కేవలం ఒక సంవత్సరంలోనే 1,300నుంచి 5వేలు వరకవు పెరిగిందని దానిఈవీఛార్జింగ్ నెట్‌వర్క్‌లో 95శాతం ఫాస్ట్ చార్జిగ్ స్టేషన్‌లతో కూడిన దన్నారు. దేశంలోనే అత్యంత విశ్వసనీయమైన ఛార్జింగ్ నెట్‌వర్క్‌గా స్థాపనకు సాటిలేని పరిశ్రమ ప్రధాన సమయమైన 96శాతంతో హైస్పీడ్ఎలక్ట్రాన్ లను అందించడానికి సిద్ధంగా ఉందన్నారు.

## బ్రిటానియా 50-50 చీఫ్ సెలక్టర్ ప్రచారం

ఆరిలోవ, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త

స్నాక్ ప్రియులను ఈ సరికొత్త బ్రిటానియా 50-50 చీఫ్ సెలక్టర్ ప్రచారంలో పాల్గొనల్సిందిగా వినియోగదారులను ఆహ్వానిస్తోందని దీనిలో భాగంగా మీరు ఇప్పుడు వినియోగిస్తున్న బ్రిటానియా బిస్కట్‌ను ఇప్పటికంటే భిన్నంగా గొప్పగా డిజైన్ చేసే అవకాశం లభిస్తుందని మీడియా ప్రతినిధి తెలిపారు. ఇందుకోసం ప్రముఖ క్రికెటర్ రవిశాస్త్రితో ఒక ప్రచార చిత్రం రూపొందించిందని ఈ ప్రచార చిత్రంలో హై-టెక్ ల్యాబ్‌లో తదుపరి బిస్కట్ ఆకృతిపై శాస్త్ర వేత్తలతో మేధోమధనం చేస్తున్న రవిశాస్త్రిని డిజిటల్ అవతారంలో చూడవచ్చున్నారు. ఈ సందర్భంగా అమిత్ దోషి మాట్లాడుతూ బ్రిటానియాలో వినియోగదారుల శక్తిని విశ్వసిస్తామని, వారితో మాకున్న అనుబంధాన్ని మరింత లోతులకు తీసుకెళ్లేందుకు తదుపరి బిస్కట్ ఆకృతి డిజైన్‌లోవినియోగదారులకు అవకాశం కల్పిస్తున్నమన్నారు.

## జియో ఫిజిక్స్‌లో మాధ్యూస్‌కి డాక్టరేట్

విశాఖపట్నం, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త

ఏయూ జియో ఫిజిక్స్ విభాగ పరిశోధక విద్యార్థి జివి మాథ్యూస్ కి ఏయూ డాక్టరేట్ లభించింది. స్టడీ ఆఫ్ నేచురల్ అండ్ ఆన్త్రోపాజనిక్ ఇంపాక్ట్ ఆన్ గ్రౌండ్ వాటర్ లెవెల్స్ ఇన్ విశాఖ జిల్లా ఆంధ్రప్రదేశ్ ఇండియా ఫర్ పాజిబుల్ ప్రిడిక్షన్ యూజింగ్ ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ అనే అంశంపై చేసిన పరిశోధనలకు గానూ ఆయన డాక్టరేట్ పొందారు. డాక్టర్ జివి మాథ్యూస్ తన డాక్టరల్ పరిశోధన కోసం వివాఖ చుట్టుపక్కల భూగర్భజల స్థాయిలను అధ్యయనం చేశారు. ఆధునాతన గణాంక పద్దతులను ఉపయోగించి 2002 నుంఇచ 2021వరకు డేటాను విశ్లేషించారు. 70శాతం భూగ్భజల మార్పులు సౌర, ఈఎన్ఎస్ఓ ప్ర క్రియలో ముడిపడి ఉన్నాయని అతని పరిశోధనలు చూపాయి. 95శాతం ఖచ్చితత్వంతో భూగర్భజల స్థాయిలను అంచనా వేయడానికి ఆర్టిఫిషియల్ న్యూరల్ నెట్‌వర్క్ మోడల్‌ను ఉపయోగించారు. ఈ అధ్యయనాన్ని ఏయూ జియో ఫిజిక్స్ విభాగ ప్రొఫెసర్ఎస్ కె బేగం, హైదరాబాద్ ఎన్జీఆర్ఐ సిఎస్ఐఆర్ ఎన్విరాన్‌మెంటల్ సిస్మాలజీ విభాగం డాక్టర్ రాజేష్ రేకపల్లి పర్యవేక్షణలో చేశారు.

## 'బిగ్ ఫాంటసీస్'ని ప్రారంభించిన ఐటిసి సన్‌ఫీస్ట్ డార్క్ ఫాంటసీ

ఆరిలోవ, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త

'బిగ్ ఫాంటసీస్' గివ్ వింగ్స్ టు యువర్ ఇమాజినేషన్ (మీ కలలు మీ ఉహాలకు రెక్కలు తొడగండి) అనే కార్యక్రమాన్ని ఐటిసి సన్‌ఫీస్ట్ డార్క్ కార్యక్రమాన్ని నిర్వహించింది. కార్యక్రమంలో మందిరా బేడి, ప్రకాశరావు, డాక్టర్ మేఘా మహాజన్, రెవ.రోహన్ డి అల్మేడా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఐటిసి లిమిటెడ్, బిస్కెట్స్ అండ్ కేక్స్ క్లస్టర్, ఫుడ్స్ డివిజన్ హెడ్ అలీ హారిస్ షేర్ మాట్లాడుతూ ఈ కార్యక్రమంతో, సాంకేతికతతో కళను మిళితం చేయడం ద్వారా పిల్లలలో సృజనాత్మకత ఉహాశక్తిని పెంపొందించటం బ్రాండ్ యొక్క లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో అంతరిక్ష పరిశోదన, విద్యారంగం, మనస్తత్వశాస్త్రం సృజనాత్మక కళల రంగాలకు చెందిన ప్రముఖులతో ఇంపార్టెన్స్ ఆఫ్ ఇగ్నైటింగ్ ఏ చైల్డ్స్ ఇమాజినేషన్ అనే అంశంపై వివరణాత్మక ప్యానెల్ చర్చ జరిగిందన్నారు.


**కెనరా బ్యాంక్ Canara Bank** (భారత ప్రభుత్వరంగ సంస్థ) సిండికేట్ Syndicate

ప్రాంతీయ కార్యాలయం, విశాఖపట్నం-I
డి. నెం.9-29-15/7, పద్మావతి టవర్స్, బాలాజీనగర్, సిరిపురం, విశాఖపట్నం-530003

**సెక్షన్ 13(4) స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (చట్టం 54, 2002) ప్రకారం కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్షన్ 13 (12) కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని 3వ నిబంధన ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగించి ఋణగ్రహీత/హామీదారు: **1) శ్రీమతి జుబేదా బేగం, భర్త: మస్తాన్ వలీ, 2) శ్రీ మస్తాన్ వలీ షేక్, తండ్రి: షేక్ మస్తాన్ మరియు 3) శ్రీ సత్తి సోమి రెడ్డి, తండ్రి: వీరా రెడ్డి సత్తి** వారిని నోటీసులో ఉదహరించబడిన బకాయి సొమ్ము **రూ.12,19,000/- (అక్షరాల పన్నెండు లక్షల పంతొమ్మిది వేల రూపాయలు)** మొత్తంను నోటీస్ అందిన తేది నుండి 60 రోజుల లోపు చెల్లించవలసినదిగా కోరుతూ తేది **13.02.2024**న డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.

ఋణగ్రహీత సదరు బకాయిసొమ్మును చెల్లించుటలో విఫలమైనందున, దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని సెక్షన్ 13(4) కు అనుబంధమైన సదరు రూల్ 8 & 9 ప్రకారము సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ దిగువ ఆస్తిని **24.09.2024 వ తేదీన స్వాధీనపరచుకున్నారని** ఋణగ్రహీత మరియు ప్రజానీకమునకు తెలియజేయడమైనది.

ప్రత్యేకముగా ఋణగ్రహీత మరియు యావన్మంది ప్రజానీకమును హెచ్చరించునది ఏమనగా ఈ ఆస్తి విషయమై ఎవ్వరూ ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఒకవేళ లావాదేవీలు జరిపిన అవి **కెనరా బ్యాంక్, కూర్మన్నపాలెం బ్రాంచ్** వారికి చెల్లించవలిసిన బకాయి **రూ.12,19,000/- (అక్షరాల పన్నెండు లక్షల పంతొమ్మిది వేల రూపాయలు)** + వడ్డీ మరియు కలిపి మొత్తమునకు లోబడివుంటాయి. సెక్షన్ 13(8) చట్ట ప్రకారము ఋణగ్రహీత'లు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరని సూచించడమైనది.

**స్థిరాస్తి వివరములు:**

విశాఖపట్నం, గాజువాక ఎస్ఆర్ఒ, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్, కూర్మన్నపాలెం రెవెన్యూ గ్రామం, డోర్ నెం: 31-17-7/5, జిరాయతీ పట్టా నెం. 2515, ఎస్.నెం. 118/2, ప్లాట్ నెం 30 నందు మొత్తం 257.27 చ॥గ॥ విస్తీర్ణంలో అవిభాజ్యపు మరియు అనిర్దేశపు 1/6వ వాటా 42.87 చ॥గ॥ లేదా 35.844 చ॥మీ॥ స్థలంతో "శ్రీ సూర్య నిలయం" రెండవ అంతస్తులో 900 చ॥అ॥ ప్లింత్ ఏరియా గల **ఫ్లాట్ నెం.S-1. హద్దులు:** తూర్పు: షేక్ ఇమామ్‌కు చెందిన ఆస్తి, దక్షిణం: తోలేటి వీరాచారికు చెందిన ఆస్తి, పడమర: 15 అ॥ వెడల్పు రోడ్డు, ఉత్తరం: ఫ్లాట్ నెం. 29.

**తేది: 24-09-2024, ప్రదేశం: విశాఖపట్నం** **సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్**

**కెనరా బ్యాంక్ Canara Bank** (భారత ప్రభుత్వరంగ సంస్థ) సిండికేట్ Syndicate

ప్రాంతీయ కార్యాలయం-I, విశాఖపట్నం
9-29-15/7, పద్మావతి టవర్స్, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం-530003

**ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు సెక్షన్ 13(8) క్రింద**

**REDEMPTION NOTICE**

టు:
(1) **శ్రీ చంద్రశేఖర్ వర్మ చిప్పల, తండ్రి: చిప్పల వీరరాజు,** డి.నెం. 5-42, చీమలాపల్లి, వార్డు నెం 70, చీమలాపల్లి, పోర్లుపాలెం, విశాఖపట్నం-530047 (ఋణగ్రహీత).
(2) **శ్రీ మీసాల దుర్గాప్రసాద్, తండ్రి: ఎమ్. చంద్రరావు,** డి.నెం. 50-50-27/5, బాబ్జి హిల్స్, గురుద్వార, విశాఖపట్నం-530013 (హామీదారు).

డియర్ సర్/మేడమ్,

**విషయం: సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని 8(6) నిబంధలనలతో చదవబడు సర్ఫేసి చట్టం, 2002 సెక్షన్ 13(8) క్రింద తిరిగి పొందు హక్కు ఉపయోగించుకోవాల్సిందిగా కోరుతూ 30 రోజుల ప్రకటన.**

గౌరవనీయ డెట్స్ రికవరీ అప్పిలేట్ ట్రిబ్యునల్, కలకత్తా వారు నిర్దేశించిన 8(6) రూల్ ప్రకారం అధీకృత అధికారి తదుపరి అమ్మకం కొరకు 30 రోజుల నోటీసును జారీ చేయవలసి ఉంటుంది మరియు ఆ తరువాత రూల్ 9(1) ప్రకారం 15 రోజుల నోటీసు జారీ చేయడం జరుగుతుంది.

లోను అకౌంట్ **1) శ్రీ చంద్రశేఖర్ వర్మ చిప్పల మరియు శ్రీ మీసాల దుర్గాప్రసాద్** వారిని బకాయి **రూ.12,25,798.72/- (అక్షరాల పన్నెండు లక్షల ఇరవై ఐదు వేల ఏడు వందల తొంభై ఎనిమిది రూపాయలు మరియు డబ్బై రెండు పైసలు)** మరియు వడ్డీతో కలిపి మొత్తం చెల్లించవలసినదిగా కోరుతూ **కెనరా బ్యాంక్** అధీకృత అధికారి **తేది 18-05-2024**న **డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.**

పైన తెలిపిన డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో మీరు విఫలమైనందున **కెనరా బ్యాంక్** యొక్క అధీకృత అధికారి **తేది. 23-09-2024** న మీ సెక్యూర్డ్ ఆస్తులను లాంఛనాత్మక **స్వాధీనం తీసుకున్నారు** మరియు చట్ట ప్రకారం సదరు స్వాధీనత నోటీసును **వార్త** (తెలుగు) & **ది న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్** (ఇంగ్లీష్) వార్తాపత్రికలలో తేది.25-09-2024న ప్రచురించడమైనది.

ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా మీరు తేది. 18.05.2024 నాటి డిమాండ్ నోటీసులో పేర్కొన్న బకాయి **రూ.12,25,798.72/- (అక్షరాల పన్నెండు లక్షల ఇరవై ఐదు వేల ఏడు వందల తొంభై ఎనిమిది రూపాయలు మరియు డబ్బై రెండు పైసలు)** + వడ్డీ, ఖర్చులు మరియు ఛార్జీలు కలిపి మొత్తంను చెల్లించి బ్యాంకు వారు స్వాధీనం చేసుకున్న మీ ఆస్తులను విడిపించుకొనుటకు ఆఖరి మరియు చివరి అవకాశం ఇవ్వబడినది. ఒకవేళ మీరు చెల్లించుటలో విఫలమైనట్లయితే, దిగువ వివరించిన ఏదేని విధానాల ద్వారా అమ్మకం జరుపుటకు దినపత్రికలో అమ్మకం ప్రకటన ప్రచురితమవుతుంది. (ఎ) ఇటువంటి సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయువారినుండి లేదా సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయు ఆసక్తి గల వారినుండి కొటేషన్లు ఆహ్వానించుట లేదా (బి) ప్రజలనుండి టెండరు ఆహ్వానించుట లేదా సి) ఇ-వేలం పద్ధతిలో బహిరంగ వేలంను నిర్వహించుట లేదా (డి) ప్రైవేట్ ట్రీటీ. దిన పత్రికలలో అమ్మకం ప్రకటన ప్రచురణ తేదీకి ముందుగా సర్ఫేసి చట్టం యొక్క సెక్షన్ 13(8) ప్రకారం మీరు మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనే హక్కు కలిగి ఉంటారు, ఒకవేళ విఫలమైనచో సెక్షన్ 13(8) ప్రకారం ఆస్తిని విడిపించుకొనే హక్కును కోల్పోవుదురు.

చట్టం నందు / అమలులోనున్న ఏదైన ఇతర న్యాయ పరిధిలో బ్యాంకునకు ఎలాంటి ఇతర హక్కులకు భంగం వాటిల్లకుండా లేకుండా ఈ నోటీసు జారీ చేయడమైనది.

**స్థిరాస్తి వివరములు**

గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ మరియు విశాఖపట్నం రిజిస్ట్రేషన్ జిల్లా, విశాఖపట్నం, గోపాలపట్నం సబ్ రిజిస్ట్రార్ ఆఫీసు, వేపగుంట, చీమలాపల్లి గ్రామం, డి. నెం. 6-56, అసెస్మెంట్ నెం. 100009/81084, సర్వీస్ కనెక్షన్ నెం. 11136-72273 000363, 11136-72273 000421, ఎస్.నెం. 24/3C, L.R.C Field Sketch ప్రకారం ఎస్.నెం.24/1 భాగం నందు మొత్తం 170 చ॥గ॥ లేదా 142.142 చ॥మీ॥ స్థలంతో అందులోని గ్రౌండ్ ఫ్లోర్ 340 చ॥అ॥ ప్లింత్ ఏరియా మరియు మొదటి అంతస్తు 340 చ॥అ॥ ప్లింత్ ఏరియా కలిగిన **ఆర్‌సిసి రెసిడెన్షియల్ బిల్డింగ్ మరియు** గ్రౌండ్ ఫ్లోర్‌లో 280 చ॥అ॥ ప్లింత్ ఏరియా గల ఆర్‌సిసి షీట్స్ షాప్స్. **హద్దులు:** తూర్పు: 30 అ॥ వెడల్పు రోడ్డు, దక్షిణం: చింతల అగ్రహారం రోడ్డుకు దారి, పడమర: శ్రీమతి నడిగట్ల కమల కుమారి స్థలం, ఉత్తరం: ఎక్కల రామకృష్ణ స్థలం. **టైటిల్ హోల్డర్: శ్రీ చంద్రశేఖర్ వర్మ చిప్పల.**

**తేది: 25.09.2024** **సం/- అధీకృత అధికారి**
**ప్రదేశం: విశాఖపట్నం** **కెనరా బ్యాంక్**

**కెనరా బ్యాంక్ Canara Bank** (భారత ప్రభుత్వరంగ సంస్థ) సిండికేట్ Syndicate

ప్రాంతీయ కార్యాలయం, విశాఖపట్నం-I
డి.నెం.9-29-15/7, పద్మావతి టవర్స్, బాలాజీనగర్, సిరిపురం, విశాఖపట్నం-530003. ఫోన్: 8331036926

**స్థిరాస్తులు అమ్మకానికి వేలం అమ్మకం ప్రకటన**

**సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని 8(6) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం ప్రకటన.**

సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన **కెనరా బ్యాంక్ విశాఖపట్నం చినవాల్తేరు బ్రాంచ్ వారికి ఋణగ్రహీతలు: (1) శ్రీ కాకినాడ గంగరాజు, తండ్రి: గూడెపు రాజులు, (2) శ్రీ నరగడ రమణ, తండ్రి: నరగడ అప్పలకొండ** గార్లు తేది 02-04-2024 నాటికి చెల్లించవలసిన బకాయి **రూ.25,59,236.76/- (అక్షరాల ఇరవై ఐదు లక్షల యాభై తొమ్మిది వేల రెండు వందల ముప్పై ఆరు రూపాయలు మరియు డబ్బై ఆరు పైసలు)** + వడ్డీను కలిపి మొత్తంను రాబట్టుకొనుటకు రీజనల్ ఆఫీస్-I, కెనరా బ్యాంక్, విశాఖపట్నం అధీకృత అధికారిచే నిర్మాణాత్మక/భౌతిక స్వాధీనం చేసుకున్న, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టిన దిగువ వివరించిన స్థిరాస్తిని **తేది 30-10-2024** న "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" అనే ప్రాతిపదికన విక్రయించబడునని ప్రజానీకానికి మరియు ముఖ్యంగా పైన తెలిపిన ఋణగ్రహీత & హామీదారులకు తెలియజేయడమైనది.

**ఇ-వేలం తేది & సమయం: 30.10.2024 మ॥ 12:00 గం.ల నుండి మ॥ 01:00 గం.ల వరకు**
**(అమ్మకం ముగిసేవరకు ప్రతి 5 నిమిషముల వ్యవధిలో అపరిమిత పొడిగింపుతో)**
రిజర్వు ధరలో 10% ధరావత్తు సొమ్మును ఆర్.టి.జి.ఎస్/నెఫ్ట్/ఫండ్ ట్రాన్స్‌ఫర్ ద్వారా కెనరాబ్యాంక్, చినవాల్తేరు బ్రాంచ్ వారి ఖాతా నెం. 209272434, ఐ.ఎఫ్.ఎస్.సి కోడ్: CNRB0013582కు తేది: 28.10.2024, సా॥ 5.00 గం.ల లోపుగా చెల్లించవలెను

ఒకవేళ ఎన్‌కంబ్రెన్స్‌లు ఏమైనా ఉన్నచో వాటితో కలిపి స్థిరాస్తి వివరములు:

గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, మధురవాడ రిజిస్ట్రేషన్ సబ్-జిల్లా, రేసపువానిపాలెం గ్రామం, ఎస్. నెం. 57/3, మున్సిపల్ అసెస్మెంట్ నెం. 100003/30499, వాటర్ అసెస్మెంట్ నెం. 47000/447, ఎలక్ట్రిసిటీ సర్వీస్ నెం. 295531, డోర్ నెం. 52-4-12/1, **మొత్తం 58.66 చ॥గ॥ లేదా 49.04 చ॥మీ॥ స్థలంతో అందులోని గ్రౌండ్‌ఫ్లోర్ 300 చ॥అ॥ ప్లింత్ ఏరియా, 1వ అంతస్తు 300 చ॥అ॥ ప్లింత్ ఏరియా కలిగిన ఆర్‌సిసి శ్లాబ్ ఇల్లు. హద్దులు:** తూర్పు: ఈ ఆస్తికి మరియు పిలకా రాగిణికి మధ్య ఉమ్మడి గోడ, దక్షిణం: సిసి లేన్, పడమర: దండు రాజశేఖర్ రెడ్డి ఇల్లు, ఉత్తరం: మున్సిపల్ రోడ్డు, కొలతలు: తూర్పు: 12'.0" లేదా 3.65 మీ॥, దక్షిణం: 44'.0" లేదా 13.41 మీ॥, పడమర: 12'.0" లేదా 3.65 మీ॥, ఉత్తరం: 44'.0" లేదా 13.41 మీ॥.

**రిజర్వు ధర: రూ. 39,83,000/-** **ధరావత్తు సొమ్ము: రూ. 3,98,300/-**

అమ్మకానికి సంబంధించిన సవివరమైన నియమ నిబంధనల కొరకు కెనరా బ్యాంక్ వెబ్‌సైట్ www.canarabank.com లో ఏర్పాటు చేసిన "ఇ-వేలం" లింక్‌ను రిఫర్ చేయండి లేదా కెనరా బ్యాంక్, చినవాల్తేరు బ్రాంచ్, మేనేజర్ గారిని ఆఫీసు పనివేళలలో సంప్రదించగలరు. ఫోన్ నెం: 9440905111/8331019134.

ఇ-వేలం విధానం కొరకు సర్వీసు ప్రొవైడర్‌ను సంప్రదించండి: మెస్సర్స్ పిఎస్‌బి అలయన్స్ (Ebkray), వెబ్‌పోర్టల్ https://ebkray.in హెల్ప్‌డెస్క్: 8291220220, ఇ-మెయిల్: support.ebkray@psballiance.com

**తేది: 26.09.2024, ప్రదేశం: విశాఖపట్నం** **సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్**

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
వార్త
ఆదివారం, 29 సెప్టెంబరు, 2024





### వరద బాధితుల సహాయార్థం
# సిఎంఆర్ భారీ విరాళం
**సిఎం చంద్రబాబుకు రూ.50లక్షల చెక్కును అందజేత**

విశాఖపట్నం, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త

అపత్కాలంలో అన్నివిధాలా ఆదుకుంటున్న సిఎంఆర్ సంస్థ మరో బృహత్ కార్యక్రమానికి ముందుకు వచ్చింది. విజయవాడను అతలాకుతలం చేసిన బుడమేరు వరదబాధితుల్ని ఆదుకునేందుకు మరోమారు సిఎంఆర్ సం సథ్ సిద్ధమైంది వరదబాదితుల్ని ఆదుకునేందుకు రూ.50లక్షల సాయం ప్రక టించింది. సిఎంఆర్ ఫౌండర్ చైర్మన్ మావూరి వెంకటరమణ సిఎంరిలీఫ్ ఫండ్‌కు అందజేశారు. విజయవాడలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి 50లక్షల రూపాయల చెక్కు అందజేసి జ్ఞాపికను కూడా అందజేశారు.

### శ్రీవెంకటేశ్వర స్వామి
# చంద్రబాబుకు సద్బుద్ధి ప్రసాదించాలి
**సీబిఐ విచారణ జరపాలి**




విశాఖపట్నం, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త

డైవర్షన్ రాజకీయాల కోసమే చంద్రబాబు లడ్డూ రాజకీయాలు చేస్తూన్నారని మాజీమంత్రి ,వైసీపీ నగరఅధ్యక్షుడు గుడివాడ అమర్‌నాథ్ అన్నారు. శనివారం బుషజకొండ వద్ద గల శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వైసీపీ నాయకులు మాట్లాడుతూ టీటీడీ నిర్మించిన వేంకటేశ్వరస్వామి దేవాలయం గత ప్రభుత్వం లో నిర్మించిన ఆలయం దర్శించుకోవటానికి వచ్చామని తెలిపారు. వేంకటేశ్వరస్వామిని ఒకటే కోరుకున్నామని స్వామి వారిని రాజకీలయ కోసం వాడుకుంటున్నారని ఆయనకు బుద్ధి వచ్చేలా బుద్ది ప్రసాదించమని కోరుకుంటూన్నమని తెలిపారు. ఇది రాజకీయల కోసం మాట్లాడే సమయం కాదని ఇంకా నాలుగున్నర సంత్సరాలు ఉన్నాయని చెప్పారు. ప్రజలు మనోభావాలతో వేంకటేశ్వరస్వామి ఎంతో పవిత్రమైన లడ్డూ మిగతా 11లో

### ఉక్కు కాంట్రాక్ట్ కార్మికుల తొలగింపుపై
# తొలగిన ప్రతిష్టంభన
**సీఎం చొరవతో సద్దుమణిగిన ఆందోళన -యధావిధిగా విధులకు హాజరు**


11లో

### సన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టూరిజం మ్యానేజ్మెంట్‌కి
# రాష్ట్ర ఉత్తమ పర్యాటక విద్యాసంస్థగా గుర్తింపు



6లో


# ఉక్కు పిడికిలి బిగిద్దాం..


11లో

స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా అక్టోబర్ 2న భారీ ర్యాలీ -విజయవంతం చేయాలని ఉత్తరాంధ్ర ప్రజా సంస్థ కన్వీనర్ వీవీ రమణమూర్తి -ప్రజాసంఘాల వినతి

# ది బెస్ట్ ఇన్ బౌండ్ టూర్ ఆపరేటర్.. హాలిడే వరల్డ్
**పర్యాటక మంత్రి దుర్గేష్ చేతుల మీదుగా పురస్కారం -అందుకున్న విజయ్‌మోహన్**


11లో

### భారత్‌దర్శన్‌లో భాగంగా 15 మంది
# ట్రైనీ పోలీసుల బృందం పోర్టులో పర్యటన


11లో

# సీఎం రిలీఫ్ ఫండ్‌కు రూ.25లక్షలు
**గంటాకు చెక్ అందించిన ఫిల్మ్ నగర్ సొసైటీ**


11లో

### తిరుమలలో జరిగిన ఘోరాలు అపచారాలు
# అవినీతి కార్యక్రమాలు అన్నీ ఇన్నీ కావు
**టీడీపీ రాష్ట్ర కార్యానిర్వాహక కార్యదర్శి బుద్ద నాగజగదీష్**




అనకాపల్లి, సెప్టెంబర్28, ప్రభాతవార్త

తిరుమలలో జరిగిన ఘోరాలు అపచారాలు అవినీతి కార్య క్రమాలు అన్ని ఇన్ని కావని మహేనేత రాజశేఖర్‌రెడ్డి హేయాంలో జరిగిన అపచారాలకు మించిన స్థాయిలో జగన్‌రెడ్డి అండ్ కో కార్యక్రమాలు జరిగాయిని మాజీ సభ్యులు టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి బుద్ధ నాగజగదీష్ జగన్ రెడ్డిపై విరుచుకుపడ్డారు. నిన్న తిరుమలలో స్వామి వారి దర్శించుకునేందుకు వెళ్లేందుకు నిర్ణయించుకొని ర్దుద చేసుకుని విలేకరుల సమావేశంలో మతం మానవత్వం గురించి మాట్లాడుతుంటే దెయ్యాల వేదాల వల్లించిన చందంగా ఉందని నాగ జగదీష్ అన్నారు. అధికారాన్ని అడ్డం పెట్టుకొని ముఖ్యమంత్రి హోదాలో తిరుమలలో నిబంధనలను తుంగలో తొక్కి స్వామివారికి పట్టువస్త్రాలు సతీసమేతంగా ఇవ్వవలసిన సాంప్రదాయాన్ని మంటగలిపి, అన్య మతస్తులు స్వామివారి దర్శించుకునే డిక్లరేషన్ ఇవ్వకుండా అధికార యంత్రాంగం పై హుకుం జారీ చేసి స్వామి వారి దర్శనానికి వెళ్లే వారిని అన్నారు. భారత దేశంలో గొప్ప వ్యక్తులలో రాష్ట్రపతి చేసిన అబ్దుల్‌కలాం ముస్లిం మతస్థుడైనప్పటికీ స్వామి వారికి డిక్లరేషన్ ఇచ్చి స్వామిపై నమ్మకంతో దర్శించుకున్నారని కాంగ్రెస్ అధినేత సోనియా గాంధీ జమ్మూ కాశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి ఫారుక్ అబ్దుల్లా స్వామి వారిని డిక్లరేషన్ ఇచ్చి వెళ్లారని వారి కంటే గొప్ప వ్యక్తిగా జగన్‌రెడ్డి ఊహించుకొని కులం మతం మానవత్వం గొప్ప గొప్ప పదాలు చెప్తున్నారని తాను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మానవత్వం మరిచిపోయి రాజధానికి భూములు ఇచ్చిన రైతులను మహిళలను పోలీసులతో నానా హింసలు పెట్టి ఎస్సీఎస్టీ కేసులు పెట్టి వేధించిన విషయం మరిచిపోయారని భగవంతునిపై నమ్మకంతో అమరావతి రైతులు స్వామి వారి దగ్గరికి కనకదుర్గమ్మ దర్శనానికి వెళ్ళ నివ్వకుండా వారిని వేదించిన విషయం మర్చిపెయారని దళితలపై ప్రేమతో మాట్లాడుతూ సంక్షేమ పధకాలు మిగతా 11లో

# ఘనంగా కేవీఆర్ జన్మదిన వేడుకలు


11లో


### ముఖ్యమంత్రి చంద్రబాబుతో
# లులు గ్రూప్ చైర్మన్ ఎం.ఎ.యూసుఫ్ ఆలీ భేటీ


11లో

రాష్ట్రంలో పెట్టుబడులకు లులు గ్రూప్ ఆసక్తి -వైజాగ్, విజయవాడ, తిరుపతిలలో పెట్టుబడులపై చర్చ

# అంటువ్యాధులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

**మురికి నీరు నిల్వ ఉండకూడదు..**

**పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి...డిప్యూటీ డి యం అండ్ యాచ్. ఓ. పుల్లయ్య.**



ఎటపాక, సెప్టెంబర్, 28, ప్రభాతవార్త

అంటు వ్యాధులు రాకుండా గ్రామస్తులు తగు జాగ్రత్తలు తీసుకోవాలి అని చింతూరు డిప్యూటీ డి యం అండ్ యచ్.ఓ డాక్టర్ పుల్లయ్య అన్నారు. మండల పరిధిలోని ఎటపాక గ్రామం లో ని ఇళ్లను సందర్శించి ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి అని అలాగే మురికి నీరు నిల్వ లేకుండా చూసుకోవాలి అని గ్రామస్తులకు సూచించారు.వ్యక్తి గత పరిశుభ్రత కూడా చాలా అవసరం అని పేర్కొన్నారు.విష జ్వరాలు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి అని అన్నారు.దోమల భారిన పడకుండా దోమ తెరలు వాడాలి అని తెలిపారు. అనంతరం విజిట్స్ రికార్డ్స్ ను పరిశీలించారు. ఈ కార్యక్రమం లో గంగరాజు,ఏ.ఎన్.యం.లు, ఆశ లు వర్కర్లు తదితరులు ఉన్నారు .

## ఘనంగా గుర్రం జాషువా జయంతి వేడుకలు



నక్కపల్లి, సెప్టెంబర్, 28, ప్రభాతవార్త

నక్కపల్లి మండలం పెదబోదుగల్లం హైస్కూలులో శనివారం నవయుగ కవి చక్రవర్తి గుర్రం జాషువా జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు .ముందుగా హెచ్.ఎమ్.చోడిశెట్టి సత్యనారాయణ కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ జాషువా చిత్రపటానికి పూలమాలతో నివాళులర్పించి తెలుగు సాహిత్యంలోజాషువా చేసిన కృషిని వివరించారు.జాషువా సామాజిక దృక్పధంతో రచనలు చేశారన్నారు.తెలుగు ఉపాధ్యాయుడు ఎన్.వి.ఎస్.ఆచార్యులు మాట్లాడుతూ సమాజంలో మూఢాచారాలపై తన రచనలద్వారా నిరసించి చైతన్యం కలిగించిన గొప్ప దార్శనిక కవి జాషువా అన్నారు.తెలుగు సాహితీలోకంలో ఆయనొక దిగ్గజ కవి అన్నారు.ఆయనకున్న తన అపారమైన జ్ఞానంతో చేసిన రచనలు నేడు సామాజిక జీవనంలో అందరికీ ఆదర్శనీయంగా నిలిచాయన్నారు.ఆయన రాసిన గబ్బిలం ప్రజల్లో విశేషాదరణ పొందిందన్నారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు ఎస్.ఫల్గుణరావు, ఎ.వి.ఎల్.ఎన్.ఎన్.కుమారి, చిన్నారావు, శ్రీదేవి, రమేష్ బాబు తదితరులు జాషువా చేసిన సేవలను విద్యార్థులకు వివరించారు.



## మోతుగూడెం ఎస్ఐగా శివనారాయణ

మోతుగూడెం, సెప్టెంబర్, 28, ప్రభాతవార్త

చింతూరు సర్కిల్ మోతుగూడెం పోలీస్ స్టేషను సబ్ ఇన్స్పెక్టర్ గా శివనారాయణ ను నియమిస్తు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉత్తర్వులు జారిచేయటంతో శుక్రవారం నాడు ఆయన బాధ్యతలు చేపట్టారు.16 నెలల పాటు ఇక్కడ విదినిర్వహణ అందించిన బి.గోపాలరావు ను అరకు పోలీస్ స్టెషన్ కు బదిలి చేసారు.ఈ సందర్భంగా ఏఎస్సైలు సూర్యనారాయణ రాజేశ్వరరావు రైటర్ రవిచంద్ర కానిస్టేబుల్ శ్రీను తదితరులు భాద్యతలు చేపట్టిన ఎస్సై కు శుభాకాంక్షలు తెలియజేశారు

## అడవికి తల్లి లాంటిది అటవీశాఖ అధికారి మోహిని విజయలక్ష్మి

**- ఆమె బదిలి పర్యావరణ ప్రేమికులకు కంటతడి**



వి.ఆర్.పురం, సెప్టెంబర్, 28, ప్రభాతవార్త

వి.ఆర్.పురం ఇన్ చార్జి అటవి శాఖ అధికారి పి.మోహిని విజయలక్ష్మి శనివారం ఏలూరు వైల్డ్ లైఫ్ విభాగానికి బదిలీ అయ్యారు. ఆమె స్థానంలో ఫోక్సోపేట ఎఫ్.ఆర్. ఒ ఎం.కరుణాకర్ వి.ఆర్.పురం అటవిశాఖ అధికారిగా అక్టోబర్ 4.న బాధ్యతలు చేపట్టనున్నట్లు తెలిసింది. కృష్ణా జిల్లా, తిరువూరు కు చెందిన మోహిని విజయలక్ష్మి 2005.లో నూజివీడు అటవిశాఖ కార్యాలయంలో ఫారెస్టర్ గా ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. పదోన్నతి పై 2019 సెప్టెంబర్ 9.న కూనవరం అటవిశాఖ అధికారిగా బాధ్యతలు చేపట్టారు. విధి నిర్వహణ పట్ల ఎంతో అంకితభావంతో పనిచేస్తుందని పేరున్న ఆమెకు, వి.ఆర్.పురం అటవిశాఖ అధికారిగా ఉన్నత స్థాయి అధికారులు గత 4.నెలల క్రితం అదనపు బాధ్యతలు అప్పగించారు.సాధారణ బదిలిలో భాగంగా ఆమె ఇక్కడి నుండి ఏలూరుకు బదిలి అయ్యారు.

**రాజకీయ నేతల ఒత్తిళ్ళకు తలొగ్గని అధికారి.......**

అటవిశాఖ అధికారి మోహిని విజయలక్ష్మి తను ఈ ప్రాంతంలో పనిచేసిన 5.ఏళ్ళ కాలంలో కల్పస్మగ్లర్లకు కంటి మీద కునుకు లేకుండా చేశారు. దీంతో ఆమె పై ప్రధాన రాజకీయ పార్టీల నేతలు ఎన్నో ఫిర్యాదులు చేశారు. ఒక దశలో ఆమె అద్దెకు ఉంటున్న ఇల్లు సైతం ఖాళీ చేపించారు. అయినా ఆమె రాజకీయ నాయకుల ఒత్తిళ్ళకు తలొగ్గలేదు. విధి నిర్వాహణలో ఆమె నిజాయితీని గ్రహించిన సహచర అధికారులు, సిబ్బంది ఆమెకు బాసటగా నిలిచారు. ఉన్నత స్థాయి అధికారులు సైతం ఆమె పై ఎన్ని ఫిర్యాదులు అందినా, విధి నిర్వహణ పట్ల ఆమె నిజాయితి, నిడాంభరతను గుర్తించి ఆమెకు అండగా నిలిచారు.

**అడవిలోని చెట్లకు ఆమె రక్షణ కవచం.......**

తన పిల్లలను తల్లి సంరక్షించుకున్నట్లే, అడవిని తల్లిలా సంరక్షించేదని, ఎఫ్.ఆర్.ఒ మోహిని విజయలక్ష్మికి ఈ ప్రాంతంలో పేరుంది. ప్రతికూల పరిస్థితుల్లో సైతం ఆమె అడవిలోని చెట్లకు ఆమె రక్షణ కవచంలా నిలుచున్నారు. ఆమె బదిలి కల్పస్మగ్లర్లకు ఆనంధం కలిగించే అంశమే అయినప్పటికీ, పర్యావరణ ప్రేమికులకు మాత్రం కంటతడి పెట్టిస్తుందని చెప్పటంలో ఎలాంటి సందేహం లేదు.

**మోహిని విజయలక్ష్మిని ఆదర్శంగా తీసుకొని పనిచేయాలి......**

ఎఫ్.ఆర్.ఒ మోహిని విజయలక్ష్మిని ఆదర్శంగా తీసుకొని ఇతర అధికారులు పనిచేయాల్సిన అవసరం ఉందని, వి.ఆర్.పురం మాజీ జెడ్.పి.టి.సి సభ్యులు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ముత్యాల రామారావు, తెలుగు యువత రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి బొర్రా నరేష్ లు అన్నారు. శనివారం వి.ఆర్.పురం అటవిశాఖ కార్యాలయంలో మోహిని విజయలక్ష్మిని వారు శాలువా కప్పి సన్మానించారు. ఆమె సేవలను కొనియాడారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు ముత్యాల సిద్దు, అది, శేఖర్, సత్యనారాయణ, శివ, స్దానిక అటవిశాఖ సిబ్బంది, జూనియర్ అసిస్టెంట్ కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వమైనా కుంటుపడ్డ

# రహదారి నిర్మాణాన్ని పూర్తి చేయాలి

వి.ఆర్.పురం, సెప్టెంబర్, 28, ప్రభాతవార్త




గత వైసిపి ప్రభుత్వ హయాంలో తవ్వి వదిలేసిన రోడ్డు నిర్మాణాన్ని, కూటమి ప్రభుత్వం అయినా పూర్తి చేసి, మారుమూల గ్రామాల గిరిజన ప్రజలకు రహదారి సౌకర్యం కల్పించాలని, గిరిజన సంఘం జిల్లా నాయకులు పులి సంతోష్ కుమార్,సిపిఎం మండల కార్యాదర్శి సోయం చిన్నబాబులు విజ్ఞప్తి చేశారు. శనివారం తెల్లవారిగూడెం గ్రామంలో సవలం మారయ్య అధ్యక్షతన సిపిఎం శాఖ మహాసభ జరిగింది. కార్యక్రమంలో సంతోష్ కుమార్, చిన్నబాబులు పాల్గొని మాట్లాడారు. మండలంలోని పెద్దమట్టపల్లి గ్రామం నుండి తెల్లవారిగూడెం మీదుగా, చింతూరు మండలంలోని నరసింగపేట గ్రామం వరకు వైసిపి ప్రభుత్వ హయాంలో రోడ్డు మంజూరైందన్నారు. 2019.వైసిపి ప్రభుత్వం ఏర్పడిన తొలి నాళ్ళలో అప్పటి ఎమ్మెల్యే, ఎం.ఎల్.సి సంభందిత రోడ్డుకు శంకుస్థాపన చేసి, తవ్వి వదిలేశారని ఆరోపించారు. అదే విధంగా తెల్లవారిగూడెం గ్రామానికి త్రీఫేస్ విద్యుత్ లైన్ సౌకర్యం కల్పించాలని వారు కోరారు. మహాసభలో గ్రామ శాఖ నూతన కార్యాదర్శిగా కార్యదర్శి తెల్లం కన్నారావు ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు కమ్మ చిచ్చు సత్యనారాయణ, తెల్లం కన్నమ్మ, సోడి రాజయ్య, వేటి చంద్రరావు, సోడి బుల్లెమ్మ పాల్గొన్నారు.

# కాఫీ దిగుబడులు పెంచడానికి చర్యలు

**గిరిజన సంక్షేమశాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి కె.కన్నబాబు**

పాడేరు, సెప్టెంబర్, 28, ప్రభాతవార్త



గిరిజన రైతులు సాగు చేస్తున్న కాఫీ మిరియాలు దిగుబడులు పెంచడానికి చర్యలు చేపడుతున్నామని గిరిజన సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి కె. కన్నబాబు అన్నారు. శనివారం మోదపల్లి గ్రామ వద్ద కాఫీ తోటలను పరిశీలించారు. కాఫీ రైతు కొర్ర వెంకటరావు తో మాట్లాడి కాఫీ,మిరియాలు సాగు పై ఏడాదికి వస్తున్న ఆదాయ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ కార్యదర్శిమాట్లాడుతూ ఆర్గానిక్ పద్ధతులతో సాగు చేస్తున్న అరుకు కాఫీకి అంతర్జాతీయ ఖ్యాతి లభించిందని చెప్పారు. కాఫీ రైతులు బేబీ పల్పర్లు, టార్పర్లు, టార్పాలిన్లు మంజూరు చేయాలని కోరగా సానుకూలంగా స్పందించారు. అనంతరం కందమామిడి ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలను సందర్శించారు. ఆశ్రమ పాఠశాలలో చర్మవ్యాధుల వైద్య శిబిరాన్ని సందర్శించారు. చర్మవ్యాధులతో బాధపడుతున్న విద్యార్థులకు సబ్బులు, మందులు పంపిణీ చేశారు. 9వ తరగతి క్లాస్ రూమ్ లో సందర్శించి విద్యా ప్రమాణాలను పరిశీలించారు. మరుగుదొడ్లను వంటగదిని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆ తర్వాత పాడేరు వి.డి.వి. కె. కేంద్రాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి వి. అభిషేక్, ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి వి.ఎస్ ప్రభాకర్, పీహెచ్ఓ ఎన్.అశోక్, గిరిజన సంక్షేమ శాఖ ఈ ఈ డివిఆర్ఎం.రాజు, డిఆర్డిఏ పిడి మురళి, ఏ ఈ దుర్గాప్రసాద్, కాఫీ బోర్డు డిడి ఎస్. రమేష్, గిరిజన సంక్షేమ శాఖ ఇన్చార్జి డిడి ఎల్. రజిని కాఫీ ఏఈఓ అప్పలనాయుడు పలువురు కాఫీ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

కశింకోట సెప్టెంబర్, 28, ప్రభాతవార్త



మండలంలోని ఎన్జీ పాలెం పాల కేంద్రం వద్ద శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందాడు. కసింకోట కసింకోట సీఐ అల్లు స్వామినాయుడు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. ఎలమంచిలి మండలం సైకిల్ల పాలెం గ్రామానికి చెందిన పెంటకోట సాయి (23) ద్విచక్ర వాహనంపై తాళ్లపాలెం నుండి ఎలమంచిలి వైపు వెళుతుండగా ఎన్జీపాలెం వద్ద లారీ నెంబర్ ఓ డి 33 ఏబి 4147 నెంబర్ గల లారీ ద్వి చక్రవాహనాన్ని వెనుక నుండి బలంగా ఢీకొనడంతో సాయి అ క్కడకక్కడే మృతి చెందాడు. మృతుడు సాయికి తండ్రి మాణిక్యం తల్లి పార్వతి ఒక సోదరి ఉన్నారు. సాయి మృతదేహాన్ని కశింకోట పోలీసులు ఎన్టీఆర్ ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. ఒక్కగానొక్క కుమారుడు రోడ్డు ప్రమాదంలో మరణించడంతో మృతుడు తల్లిదండ్రులు కన్నీరు మున్నీరయ్యారు. కశింకోట ఎస్సై మనోజ్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మన ఇల్లు - మన గౌరవంపై ఇరడాపల్లి గ్రామంలో అవగాహన

పాడేరు, సెప్టెంబర్, 28, ప్రభాతవార్త



పాడేరు మండలం ఇరడాపల్లి సచివాలయంలో మన ఇల్లు - మన గౌరవం కార్యక్రమం స్థానిక సర్పంచ్ గల్లెలి అస్విజ ఆద్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ గల్లెలి అస్విజ, ఎంపీటీసీ ముదిలి సుబ్బమ్మ లు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పిఎంజిఎవై గ్రామీణ, పీఎం జన్మన్ ద్వారా అమలు జరుగుతున్న ఇల్లులు లబ్ధి పొందిన ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలనీ వారు కోరారు. పదకాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో వై సి పీ యూత్ నాయకులు గల్లెలి లింగమూర్తి, ముదిలి సత్యనారాయణ,కించురు సర్పంచ్ వంతల రాంబాబు,పంచాయతీ సెక్రటరీ,వార్డ్ నంబర్స్,గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రశస్త యాప్‌పై అవగాహన



నక్కపల్లి, సెప్టెంబర్, 28, ప్రభాతవార్త

మండలంలోని గొడిచర్ల ఉన్నత పాఠశాలలో పాఠశాల విద్యను అభ్యసస్తున్న విద్యార్థులకు ఎటువంటి లోపాలు ఉన్నాయో తెలుసుకోవడం కొరకు ఎన్సీఈఆర్టీ రూపొందించిన ప్రశస్త్ యాప్ ను పాఠశాల ప్రధానోపాధ్యాయులతో పాటు మండలంలో ఉపాధ్యాయులు అందరూ రిజిస్టర్ అయ్యి విద్యార్థులకు స్క్రీనింగ్ చేయడం జరిగింది. ఈ మేరకు ఎంఈఓ 2 వేమగిరి నూకరాజు పాఠశాల గొడిచెర్ల ప్రత్యేక ఉపాధ్యాయురాలు, దేవవరం ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పరిశీలన చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులందరూ యాప్ డౌన్లోడ్ చేసి విద్యార్థులు యాడ్ చేసుకుని స్క్రీనింగ్ చేయడం జరిగింది.

# జిల్లాస్థాయి షటిల్ బ్యాడ్మింటన్‌కు గురుకుల విద్యార్థి...!

కొయ్యూరు, సెప్టెంబర్, 28, ప్రభాతవార్త




జిల్లాస్థాయి షటిల్ బ్యాడ్మింటన్ పోటీలకు కొయ్యూరు గురుకుల పాఠశాల 9వ తరగతి విద్యార్థి జె.మోహిత్ ఎంపికయ్యారు. ఈనెల 27న పాడేరు లో నిర్వహించిన సెలక్షన్స్ కు పాఠశాల నుండి ఐదుగురు విద్యార్థులు వివిధ క్రీడలకు సంబంధించి పాల్గొనగా, షటిల్ బ్యాడ్మింటన్ కు ఈ ఒక్క విద్యార్థి మాత్రమే ఎంపికయ్యారు. కాగా ఎంపికైన విద్యార్థి మోహిత్, పిడి కె.శివాజీ, పిఈటి పి.లక్ష్మణరావులను పాఠశాల ప్రిన్సిపాల్ టివీఎం మోహన్, పలువురు పాఠశాల ఉపాధ్యాయులు అభినందిస్తున్నారు.





## ఉద్దండపురంలో స్వచ్ఛత సేవ హే

నక్కపల్లి, సెప్టెంబర్, 28, ప్రభాతవార్త

మండలంలోని మండలం ఉద్దండపురం గ్రామ పంచాయతీ పరిధిలోని చెత్త నుండి సంపద తయారీ కేంద్రం నందు స్వచ్చతా సేవ హా కార్యక్రమం లో భాగంగా వానపాములు (వర్మీ ) విడిచి పెట్టడం జరిగింది. ఈ కార్యక్రమం నందు ఎంపీడీఓ దెందుకూరు సీతారామరాజు, పిఓపిఆర్డి సత్యనారాయణ ,సర్పంచ్ పొడగట్ల వెంకటేశ్వరరావు, టిడిపి నాయకులు రమణ ,జనసేన నాయకులు శ్యాము తో పాటు పలువురు గ్రామ పెద్దలు, కార్యదర్శి, సచివాలయం సిబ్బంది, గ్రీన్ అంబాస్సిడెర్స్ పాల్గొన్నారు,

## బోడపాటి పాదయాత్రలో కలిసిన పలువురు అధికారులు, నాయకులు

నక్కపల్లి, సెప్టెంబర్, 28, ప్రభాతవార్త



తిరుమల పవిత్రతను కాపాడే కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేపట్టిన దీక్షకు మద్దతుగా రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్ బోడపాటి శివ దత్తు నిర్వహించిన పాదయాత్రలో భాగంగా మార్గమధ్యమైన ఉద్దండపురం వద్ద ఆయనను మండలానికి చెందిన పలువురు అధికారులు టిడిపి నాయకులు, జనసేన నాయకులు కలసి అభినందనలు తెలిపారు. తెలిపిన వారిలో ఎండిఓ దెందుకూరు సీతారామరాజు, ఈవోపీఆర్డి సత్యనారాయణ, పివిపి రాజశేఖర్, ఉప్మాక దేవస్థానం మాజీ చైర్మన్ కొప్పిశెట్టి బుజ్జి ,జగదీష్ ,గ్రామ సర్పంచ్ పొడగట్ల వెంకటేశ్వరరావు, టిడిపి, జనసేన నాయకులు తుమ్మల శ్యామ్ కిషోర్, వెంకటరమణ తదితరులు ఉన్నారు.



# పాత నేరస్తుడు అరెస్టు..

నక్కపల్లి, సెప్టెంబర్, 28, ప్రభాతవార్త

గంజాయి కేసులో నిందితుడిగా ఉన్న వ్యక్తి తప్పించుకుని తిరుగుతుండగా మండలం అడ్డరోడ్డు వద్ద సిఐ కే. కుమార్ స్వామికి వచ్చిన సమాచారం మేరకు నక్కపల్లి ఎస్ఐ సన్నీ బాబు ఆధ్వర్యంలో పట్టుకున్నారు. ఈ మేరకు సీఐ కే. కుమార్ స్వామి స్థానిక విలేకరులతో మాట్లాడుతూ 2023 వ సంవత్సరంలో రోలుగుంట మండలం బిబి పట్నం చెందిన ఆదిరాజు నాయుడు గంజాయి కేసులో నిందితుడు, అప్పటినుంచి పోలీసులు కంట పడకుండా తప్పించుకొని తిరుగుతుండగా శనివారం ఉదయం అడ్డరోడ్డు వద్ద తప్పించుకోవడానికి ప్రయత్నించగా పోలీసులకు దొరకడని చెప్పారు. ఈ మేరకు ఆదిరాజు నాయుడు ను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించామని సీఐ కే కుమార్ స్వామి తెలిపారు.

# ప్రతి జన్మదినం నింపాలి పదిమందికి సంతోషం...!

## పుట్టినరోజున నిత్యవసర సరుకులు అందించిన పంచాయతీసెక్రటరీ

కొయ్యూరు, సెప్టెంబర్, 28, ప్రభాతవార్త




పుట్టినరోజు పేరుతో రూ. వేలకు వేలు ఖర్చు చేస్తూ, మందుపార్టీలతో, డీజే డాన్సులతో హంగామా చేసే వ్యక్తులు ఉన్న ఈ రోజుల్లో, తన పుట్టినరోజు కొంతమంది నిరుపేదల కైనా సంతోషం నింపాలన్న ఓ మంచి ఉద్దేశంతో కొంతమంది నిరుపేదలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేసి పుట్టినరోజు జరుపుకున్న ఆ పంచాయతీ కార్యదర్శి నిజంగా అభినందనీయుడే. మండలంలోని అంతాడ పంచాయతీ బంగారంపేట-1 పంచాయతీ కార్యదర్శి గా ఉన్నటువంటి, పిఎస్పీకే ట్రస్ట్ అడ్మిన్ కురుజు ప్రసాద్ తన పుట్టినరోజు వేడుకలను భిన్నంగా జరుపుకున్నారు. జన్మదిన వేడుకల్లో భాగంగా, అంతాడ, బంగారంపేట పంచాయతీ పరిధిలో గ్రామాలన్నింటిలో ప్రతి గ్రామానికి కనీసం ఇద్దరు ముగ్గురు, వృద్ధులు, వికలాంగులు, ఒంటరి మహిళలు, ఆర్థికంగా వెనకబడి ఉన్న కుటుంబాలలో 50 మంది కుటుంబ సభ్యులకు నిత్యవసర సరుకులను పిఎస్పీకే ట్రస్ట్ బ్యాగులతో ప్యాక్ చేసి పంపిణీ చేసారు. నిరుపేదల కళ్ళల్లో ఎంతో కొంత ఆనందం చూడాలన్న సదుద్దేశంతో పుట్టినరోజు వేడుకలను వినూత్నంగా జరుపుకున్న పంచాయతీ కార్యదర్శి కురుజు ప్రసాద్ ను పలువురు అభినందనలతో ముంచెత్తుతున్నారు.

## నూతన జిల్లా అధ్యక్షులు కలిసిన సోషల్ మీడియా కన్వీనర్ నరసింగరావు

దుంబ్రిగుడ రూరల్ సెప్టెంబర్, 28, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా నూతనంగా నియమితులైన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పాడేరు ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు ని శనివారం చింతపల్లి కాఫీ గెస్ట్ హౌస్ లో అరకు నియోజకవర్గ వైసిపి సోషల్ మీడియా కన్వీనర్ పాంగి నరసింగరావు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛమంద చేసి సాలువతో సత్కరించారు. పార్టీ బలోపేతం కోసం మీతో పాటు కృషి చేయటానికి సిద్ధంగా ఉన్నామని నర్సింగరావు అన్నారు.

# 'బాబు' పాపాలు ప్రక్షాళన కావాలి దేవా...!

## గ్రామాల్లోని ఆలయాల్లో వైసీపీ నేతల ప్రత్యేక పూజలు



కొయ్యూరు, సెప్టెంబర్, 28, ప్రభాతవార్త

రాజకీయ లబ్ధి కోసం తిరుపతి లడ్డుపై అసత్య ప్రచారం చేసిన సీఎం చంద్రబాబు పాపాలు ప్రక్షాళన కావాలంటూ గ్రామాల్లోని దేవాలయాల్లో వైసీపీ నేతలు శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. తిరుపతి శ్రీవారి లడ్డు కల్తీ అయ్యిందంటూ అసత్యపు ప్రచారం చేసి కోట్లాదిమంది భక్తుల మనోభావాలను కించపరిచే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించిన వ్యాఖ్యలకుగాను చంద్రబాబు నాయుడు చేసిన పాపాన్ని ప్రక్షాళన చేసేందుకు వైయస్సార్ పార్టీ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వైసీపీ నేతలు ఈ పూజలు నిర్వహించారు. ఇందులో భాగంగా మండలంలోని, గోపవరం గ్రామంలో కనక దుర్గమ్మ తల్లి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సంద్భంగా పలువురు మండల వైఎస్ఆర్ సిపి నేతలు మాట్లాడుతూ టీటీడీ పేరు ప్రఖ్యాతలను,లడ్డు పవిత్రతను, చంద్రబాబు అపవిత్రం చేశారని,రాజకీయ దుర్బుద్ధితో చంద్రబాబు అబద్దాలు ఆడుతున్నారన్నారు. తిరుమలలో అనేకసార్లు పట్టు వస్త్రాలు సమర్పించిన మాజీ సీఎం జగన్ ను డిక్లరేషన్ అడిగి రాజకీయం చేస్తూ దర్శనానికి అడ్డుపట్టడం తప్పు అన్నారు. భక్తుల మనోభావాలతో రాజకీయం చేయటం చాలా బాధాకరం అని,భగవంతుడు ఎప్పటికీ క్షమించడన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ అప్పన వెంకటరమణ,జిల్లా ప్రధాన కార్యదర్శి గాడి సత్యనారాయణ, మండల సచివాలయం కన్వీనర్ బండి సుధాకర్,కొమ్మిక సర్పంచ్ సెగ్గే సూరిబాబు,గంటిమల్ల చిన్ని, వార్డు మెంబర్ గంటిమళ్ళ రవణమ్మ పాల్గొన్నారు.


# పాడేరు డిగ్రీ విద్యార్థులతో స్వచ్ఛతా హీ సేవా ర్యాలీ

పాడేరు, సెప్టెంబర్, 28, ప్రభాతవార్త




పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల లలో భారత ప్రభుత్వం కేంద్ర యువజన వ్యవహారాలు %డ% క్రీడలు మంత్రిత్వ శాఖ నెహ్రూ యువ కేంద్రం మరియు జాతీయ సేవా పథకం ఎన్ఎస్ఎస్ వారి ఆధ్వర్యంలో శనివారం కళాశాలలో స్వచ్చ తా హీ సేవలో భాగంగా " ప్లాస్టిక్ నిర్మూలన పై అవగాహన సదస్సుబిర్యాలీని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వనము చిట్టి అబ్బాయ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ యువత ప్లాస్టిక్ రహిత భారతదేశం గా మార్చాలని ఎన్ఎస్-ఎస్ వాలంటీర్లు మీ యొక్క దత్తత గ్రామాల్లో ప్రజలలో ప్లాస్టిక్ నివారణ పై అవగాహన కల్పించాలన్నారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పిఎన్ రసూల్ మాట్లాడుతూ దేశంలో ప్లాస్టిక్ ను నిర్మూలించి యువతీ యువకులు పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఇందిరా గాంధీ జాతీయ సేవా పథకం రాష్ట్రపతి అవార్డు గ్రహీత ఆర్ లీలా ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశంలో ఉన్న యువతీ యువకులు మై భారత్ స్వచ్ఛభారత్ దిశగా అడుగులు వేయాలన్నారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ వి రమేష్ బాబు డాక్టర్ డి గణేష్ జి దామోదర్ జి గౌరీ శంకర్రావు మాట్లాడుతూ ఈరోజు కళాశాలలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లుచే సుమారు 88 కేజీల ప్లాస్టిక్ ను సేకరించడం జరిగింది . అలాగే ప్లాస్టిక్ నిర్మూలన పై అవగాహన ర్యాలీ మరియు స్వచ్ఛభారత ప్రతిజ్ఞను విద్యార్థినీ విద్యార్థులచే చేయించారు.మై భారత్ స్వచ్ఛభారత్ అని ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ర్యాలీలో నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి : ఎస్ఐ చిన్నబాబు



రాజవొమ్మంగి సెప్టెంబర్, 28, ప్రభాతవార్త

యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని జడ్డంగి ఎస్.ఐ. చిన్నబాబు గిరిజన యువకులకు సూచించారు. శనివారం జడ్డంగి పంచాయితీ చిన్నయ్యపాలెం. గ్రామంలో యువకులకు వాలీబాల్ కిట్లను ఎస్.ఐ పంపిణీ చేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఎస్.ఐ మాట్లాడుతూ యువకులు గంజాయి, సారా మత్తు పదార్థాలు జోలికి వెళ్లవద్దని అన్నారు. గంజాయి సాగుచేసినా, అమ్మడం, రవాణా చేయడం నేరమని అన్నారు. అలా పట్టుబడి జైలుకు వెళ్లడం వలన కుటుంబం చిన్నాభిన్నం అవుతుందని వివరించారు. గంజాయి సమాచారం ఉంటే టోల్ ఫ్రీ నెంబరుకు ఫోన్ చేసి తెలుపవచ్చునని అన్నారు. సమాచారాన్ని చెప్పే వ్యక్తులు వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని, ప్రోత్సాహం కూడా ఇస్తారన్నారు. యువకులు ఖాళీ సమయాల్లో క్రీడలపై దృష్టి సారించాలన్నారు. క్రీడలు శరీర ఆరోగ్యంతో బాటు వివిధ ఉద్యోగాల్లో ఎంపికకు దోహదపడతాయని ఎస్.ఐ అన్నారు..ఈకార్యక్రమంలో ఎస్.ఐ చిన్నబాబు, కానిస్టేబుల్ ప్రసాద్ రెడ్డి, యువకులు పాల్గొన్నారు.

## దసరాకు నెల్లిమెట్లలో కుంకుమ పూజపై సమావేశం

రాజవొమ్మంగి సెప్టెంబర్, 28, ప్రభాతవార్త



దసరా పండుగ సందర్భంగా నెల్లిమెట్ల గ్రామంలో దుర్గాష్టమికి కుంకుమ పూజలు చేయడానికి సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం సమావేశం జరిగింది. ఈసందర్భంగా డివిజన్ ధర్మ ప్రచారక్ చలుమర్తి విశ్వనాద్ రెడ్డి మాట్లాడుతూ వనవాసీ కళ్యాణ్ ఆశ్రమమ్ ధర్మ రక్షాసమితి రాజమండ్రి కార్యకర్తలు సహకారంతో అక్టోబర్ 4వ తేదీ శుక్రవారం కుంకుమ పూజలు జరుగుతాయని అన్నారు. మండల బిజెపి అధ్యక్షులు తాము సూరిబాబు మాట్లాడుతూ అన్ని గ్రామాలకు చెందిన వారంతా ఈపూజల్లో పాల్గొనవచ్చునని అన్నారు. ఈకార్యక్రమంలో మండల బిజెపి పార్టీ అధ్యక్షులు తాము సూరిబాబు, సమరసత సేవా ఫౌండేషన్ ధర్మ ప్రచారకర్త చలుమర్తి విశ్వనాద్ రెడ్డి, కార్యకర్తలు చోడి శివకృష్ణ, బంధం అనిల్ కుమార్, స్థానికులు పాల్గొన్నారు..

# లబ్బర్తిలో మన ఇల్లు మన గౌరవ కార్యక్రమం

రాజవొమ్మంగి సెప్టెంబర్, 28, ప్రభాతవార్త



లబ్బర్తి సచివాలయంలో ప్రత్యేకాధికారి టి.సూరయ్య రెడ్డి ఆధ్వర్యంలో సర్పంచులు మిరియాల సత్యవతి, మిరియాల గనిలక్ష్మి అధ్యక్షతన మన ఇల్లు మన గౌరవం కార్యక్రమం గ్రామసభను నిర్వహించారు. ఈసందర్భంగా రాజవొమ్మంగి ఎంపిపి గోము వెంకటలక్ష్మి మాట్లాడుతూ 2017 - 18 సం. ప్రభుత్వ గృహ నిర్మాణ ప్రోత్సాహాన్ని పెంచి లబ్ధిదారులకు చేయూత ను అందించాలన్నారు. ఈకార్యక్రమంలో ఎంపిపి గోము వెంకటలక్ష్మి, సర్పంచులు మిరియాల సత్యవతి, మిరియాల గనలక్ష్మి, ప్రత్యేకాధికారి సూరయ్య రెడ్డి, మండల బిజెపి అధ్యక్షులు తాము సూరిబాబు, టిడిపి నాయకులు సురేష్, సోమినాయుడు, పంచాయితీ కార్యదర్శి వంశీ కృష్ణారెడ్డి, ఇంజనీరింగ్ అసిస్టెంట్ శ్రీకాంత్, సచివాలయ సిబ్బంది, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు పకడ్బందీ చర్యలు

## జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్

అనకాపల్లి, సెప్టెంబర్, 28, ప్రభాతవార్త



జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం అనకాపల్లి కలెక్టరేట్లోని సమావేశ హాల్లో జిల్లాస్థాయి రోడ్ సేఫ్టీ కమిటీ సమావేశాన్ని ఆమె నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించాలన్నారు. బ్లాక్ స్పాట్లలో లైటింగ్, బోర్డ్, సిగ్నల్ లాంటివి ఏర్పాటు చేయడం జరిగిందని ఇంకను ఎక్కడైనా చేయవలసిన అవసరముంటే ఇందుకోసం ప్రతిపాదనలు పంపించాలన్నారు. ప్రమాదాలు జరిగే చోట ఇక్కడ ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని తెలపాలని, సైన్ బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. సీసీ కెమెరాలు పని చేసేలా చర్యలు తీసుకోవాలని, దాని ఫీడ్ పోలీస్ కి అవసరం అయినప్పుడు ఇవ్వాలని తెలిపారు. జాతీయ రహదారులపై ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని, వాటిని అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. నేషనల్ హైవేఅధికారులు, ట్రాన్స్పోర్ట్ అధికారులు మరియు ఆర్ అండ్ బి అధికారులతో కలిసి లంకెలపాలెం, నక్కపల్లి జంక్షన్ లను జాయింట్ ఇన్స్పెక్షన్ చేయమని ఆదేశించారు. జిల్లా రవాణా అధికారి మనోహర్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలను ఎక్కువ జరుగుతున్న రోడ్లను జాయింట్ ఇన్స్పెక్షన్ చేసి నివేదిక అందిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా రవాణా అధికారి మనోహర్, పి డి ఆర్ డి ఏ సచిదేవి, జిల్లా పరిశ్రమల అధికారి శ్రీధర్, పోలీస్ డిపార్ట్మెంట్, నేషనల్ హైవే అధికారులు పాల్గొన్నారు.

## ఉపమాక వెంకటేశ్వరస్వామి ఆలయంలో
# వైయస్సార్సీపి నాయకులు ప్రత్యేక పూజలు..


నక్కపల్లి, సెప్టెంబర్, 28, ప్రభాతవార్త




తిరుమల పవిత్రతను, స్వామివారి ప్రసాదం విశిష్టతను, వెంకటేశ్వరస్వామి వైభవాన్ని, టీటీడీ పేరు ప్రఖ్యాతులను, వేంకటేశ్వరస్వామి ప్రసాదమైన లడ్డూ పవిత్రతను, రాజకీయ దుర్బుద్ధితో, కావాలని అబద్ధాలాడి, జంతువుల కొవ్వుతో కల్తీ జరగనిది జరిగినట్టుగా, ఆ కల్తీ ప్రసాదాన్ని భక్తులు తిన్నట్టుగా, అసత్య ప్రచారాన్ని ఖండిస్తూ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపుమేరకు పాయకరావుపేట నియోజకవర్గంలో వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు మాజీ ఎమ్మెల్యే కంబాల జోగుల ఆధ్వర్యంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముఖ్యమంత్రి హోదాలో ఉన్న తిరుమలను, తిరుమల లడ్డూను, వేంకటేశ్వరస్వామి విశిష్టతను అపవిత్రం చేసినందుకు, చంద్రబాబు నాయుడు చేసిన పాపాన్ని ప్రక్షాళన చేసేందుకు ప్రయత్నించడం దారుణమని మాజీ ఎమ్మెల్యే కంబాల జోగులు అన్నారు. ముందుగా ఆలయంలో ప్రదక్షిణ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. రాష్ట్ర కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ వీసం రామకృష్ణ, పార్టీ జిల్లా నాయకులు చిక్కాల రామారావు మాట్లాడుతూ అధికారంలోకి వచ్చి కూటమి ప్రభుత్వం దాదాపు 120 రోజులు కావస్తుంది అటువంటిది ఇటువంటి సంఘటన జరిగితే గత ప్రభుత్వం పైన అభాండాలు మోపడం దారుణమని, ఇది చంద్రబాబుకు మొదటి నుండి వచ్చిన లక్షణం అని ఎవరు ఈ పాపానికి ఒడికట్టుకున్నారో వెంకటేశ్వర స్వామి చూస్తున్నారని వారన్నారు. ఈ పూజా కార్యక్రమాల్లో జడ్పిటిసి గోశల కాసులమ్మ మండల పార్టీ అధ్యక్షులు సీరం నరసింహమూర్తి, బొలిశెట్టి గోవిందు, ఎలమంచిలి తాతబాబు, లోడగల చంద్రరావు, జనపరెడ్డి శేషారత్నం ,గొర్ల బాబురావు, ధనిశెట్టి బాబురావు, కొల్లాటి బుజ్జి, జగతా శ్రీను, కన్నా, గంట తిరుపతిరావు, తల్లా భార్గవ్, గొడుగుల బంగార్రాజు, సూరకాసుల గోవిందు ,సిద్ధ బత్తుల నూకతాత, మన బాల తాతారావు, గొర్ల గోవిందు, పలువురు సర్పంచులు, ఎంపిటీసీలు నియోజవర్గం చెందిన నాయకులు పాల్గొన్నారు.

## కూటమి నేతలతో 'స్వర్ణాంధ్ర 2047' పోస్టర్ ఆవిష్కరణ

కొయ్యూరు, సెప్టెంబర్, 28, ప్రభాతవార్త



మండలంలోని కొయ్యూరులో స్వర్ణాంధ్ర 2047 పోస్టర్ ను కూటమినేతలు టిడిపి మండల ప్రధాన కార్యదర్శి తోట దొరబాబు. సర్పంచ్ మాకాడ బాలరాజు. బిజెపి నేత మేడిబోయిన చక్ర రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ- ప్రజలసంక్షేమ అవసరాలు తీర్చడం, రాష్ట్ర అభివృద్ధిని సరైన గాడిలో పెట్టడానికి యువతను తీర్చి దిద్దడంతో పాటు విద్య ఆరోగ్యంతో పాటు బంగారు స్వర్ణాంధ్రప్రదేశ్ సాధించడమే దీని ప్రధానలక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, మండల తెలుగు యువత ప్రధాన కార్యదర్శి వజ్రపు వెంకటరమణ, మొట్టడం వీరయ్యదొర తదితరులు పాల్గొన్నారు.

## మన ఇల్లు - మన గౌరవంపై గృహ నిర్మాణశాఖ అవగాహన సదస్సు

వి.ఆర్.పురం, సెప్టెంబర్, 28, ప్రభాతవార్త



మండలంలోని కుందులూరు, ములకనపల్లి, పెద్దమ్మట్టపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని గ్రామాలతోపాటుగా, జీడిగుప్ప గ్రామ పంచాయతీ పరిధిలోని దారపల్లి గ్రామంలో శనివారం గృహ నిర్మాణ శాఖ ఇంజనీరింగ్ అధికారులు మన ఇల్లు - మన గౌరవం పై లబ్ధిదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గృహ నిర్మాణ శాఖ ఇన్స్పెక్టర్ కాశీ రాజు మాట్లాడారు. ప్రధాన మంత్రి అవాస గ్రామీణ్ యోజన 2021-22 పథకం క్రింద గత ప్రభుత్వంలో మంజూరైన ఇళ్ళకు 2025 మార్చి 31.లోగా పూర్తి బిల్లులు వస్తాయన్నారు. ఈ అవకాశాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో పెద్దమట్టపల్లి సర్పంచ్ వెట్టి లక్ష్మి, గృహనిర్మాణ శాఖ సిబ్బంది, పంచాయతీ రాజ్ సిబ్బంది, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## టీ.టీ.డీ లడ్డుపై కూటమి ప్రభుత్వం చంద్రబాబు నాయుడు
# అసత్య ప్రచారాలు మానుకోవాలి

-అల్లూరి జిల్లా అధ్యక్షులు పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజు:

పాడేరు, సెప్టెంబర్, 28, ప్రభాతవార్త



తిరుమల తిరుపతి శ్రీవారి లడ్డు కల్తీ అయ్యిందంటూ అసత్యపు ప్రచారం చేసి కోట్లాదిమంది భక్తుల మనోభావాలను కించపరిచే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించిన వ్యాఖ్యలకు గాను చంద్రబాబు చేసిన వాఖ్యలను ప్రక్షాళన చేసేందుకు వైయస్సార్ పార్టీ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు గిరిజనుల ఆరాధ్య దేవత పాడేరు శ్రీ.శ్రీ.శ్రీ మోదకొండమ్మ అమ్మవారు ఆలయంలో శాసన సభ్యులు, అల్లూరి జిల్లా అధ్యక్షులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు , ఎమ్మెల్సీ డా..కుంభ రవిబాబు మాజీ శాసన సభ్యురాలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, వైఎస్ఆర్ సీపీ నాయకులు పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు శనివారం నిర్వహించారు. శాసన సభ్యులు మాట్లాడుతూ టీటీడీ పేరు ప్రఖ్యాతలను,లడ్డు పవిత్రతను, చంద్రబాబు అపవిత్రం చేశారని,రాజకీయ దురబుద్ధితో చంద్రబాబు అబద్దాలు ఆడుతున్నారు. తిరుమలలో అనేకసార్లు పట్టు వస్త్రాలు సమర్పించిన మాజీ సీఎం జగన్ కు డిక్లరేషన్ అడిగి రాజకీయం చేస్తూ దర్శనానికి అడ్డుపట్టడం తప్పు అని, భక్తుల మనోభావాలతో రాజకీయం చేయటం చాలా బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సీధరి రాంబాబు, జి.కె వీధి జెడ్పీటీసీ కిముడు శివ రత్నం, జిల్లా కార్యదర్శి సీధరి మంగ్లన్న దొర, ఎస్టీ సెల్ కార్యదర్శి కిల్లు కోటి బాబు, ఎంపిటీసీలు సర్పంచులు సీనియర్ తదితరులు పాల్గొన్నారు,

# అట్టహాసంగా కాలనీలో అధికారుల పర్యటనలు లబ్ధిదారులకు అవగాహన

నక్కపల్లి, సెప్టెంబర్, 28, ప్రభాతవార్త




రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా నిర్వహించిన మన ఇల్లు మన గౌరవం కార్యక్రమంలో భాగంగా మండలంలోని అన్ని సచివాలయాలు పరిధిలో శనివారం నిర్వహించిన లబ్ధిదారులకు అవగాహన కార్యక్రమం అట్టహాసంగా నిర్వహించారు. మండల పరిషత్ ప్రత్యేక అధికారి ప్రభాకర్, ఆధ్వర్యంలో ఎండిఓ దెందుకూరు సీతారామరాజు, తాసిల్దార్ అంబేద్కర్, ఈవోపీఆర్డి సత్యనారాయణ ఎంఈఓ లు నరేష్ ,యామిగిరి నూకరాజు, వీరితో పాటు మండల స్థాయి అధికారులు బృందం, టిడిపి మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ ఉపమాక దేవస్థానం మాజీ చైర్మన్ కొప్పిశెట్టిబుజ్జి తో పాటు పలువురు నాయకులు సంయుక్తంగా కలిసి నూతనంగా నిర్మించిన కాలనీలో విస్తృతంగా పర్యటించారు. ఈ మేరకు కట్టుకున్న వారి బిల్లులు కాకపోయినా కట్టుకోవాల్సిన లబ్ధిదారులకు బిల్లులు చెల్లించాల్సి ఉన్న మిగతా రహదారులు సౌకర్యాలు విషయమై ప్రభుత్వం పూర్తిస్థాయిలో భరోసాగా ఉంటదని, ఈ అవగాహన కార్యక్రమంలో వారికి వివరించారు. మండలంలోని 22 సచివాలయాలు పరిధిలో ఉన్న అన్ని కాలనీలో ఆయా నాయకులు అధికారులు కలిసి సందర్శించి వారికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అద్దూరి భూషణం, అల్లాడ తాతారావు, కోసూరు శీను, దేవవరపు లోవరాజు, కొప్పిశెట్టి వీరబాబు ,ఈవో పివి రాజశేఖర్ సచివాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# చాపరాయిలో దింసా నృత్యంతో సందడి

డుంబ్రిగుడ రూరల్ సెప్టెంబర్, 28, ప్రభాతవార్త



ప్రముఖ పర్యాటక కేంద్రం చాపరాయి జలపాతం వద్ద గిరిజన ఆచార సాంప్రదాయాల ప్రకారం దింసా నృత్యాన్ని ఎంతో సందడి చేస్తున్నారు. మైదాన ప్రాంతం నుంచి వచ్చిన పర్యటకులు గిరిజనుల ఆచర వ్యవహారాలతో ఆడుతున్న దింసా ను పర్యాటకులను ఎంతో ఆకట్టుకుంటున్నాయి. వీరితోపాటు వచ్చిన పర్యాటకులు కూడా దింసను ఆడుతూ సందడి చేస్తున్నారు. శనివారం మైదానం ప్రాంతం నుంచి వచ్చిన పర్యటకులు దింసాని వాడుతూ ఉల్లాసంగా గడపారు.

## మన ఇల్లు...మన గౌరవం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్

అనకాపల్లి, సెప్టెంబర్, 28, ప్రభాతవార్త



అనకాపల్లి మండల%శీ%, మారేడుపూడి లేఅవుట్ లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మన ఇల్లు మన గౌరవం కార్యక్రమంలో శనివారం జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ అక్కడికి వచ్చిన లబ్ధిదారులకు కార్యక్రమంపై అవగాహన కల్పించారు. లబ్ధిదారులు తమ సమస్యలను ఆమె దృష్టికి తీసుకెళ్లారు. నీరు, వీధిలైట్లు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. విద్యుత్ మోటారు పనిచేయకపోవడం వలన నీరు అందడం లేదని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకుని వచ్చారు. పైన తెలిపిన కారణాల దృష్ట్యా తాము ఇల్లు కట్టుకోలేకపోతున్నామని తెలిపారు. వెంటనే జిల్లా కలెక్టర్ స్పందించి సంబంధిత అధికారులకు సమస్యలను ఒక వారం లో పరిష్కరించమని ఆదేశించారు. లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాస్‌రావు, రెవెన్యూ డివిజన్ అధికారి చిన్నికృష్ణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## త్వరలో పేసా ఎన్నికలు : ధారెల సర్పంచ్ పాండు రంగ స్వామి

పాడేరు, సెప్టెంబర్, 28, ప్రభాతవార్త





అల్లూరి జిల్లా పేసా చట్టం మీద జాతీయ స్థాయి కాన్ఫరెన్స్ డిల్లి అంబేద్కర్ భవన్ లో జరిగిన కార్యక్రమానికి ధారేల సర్పంచ్ పాండు రంగ స్వామి,బాకూరు సర్పంచ్ వెంకట రమణ రాజు పెదలబుడు సర్పంచ్ దాసుబాబు, పాడేరు సర్పంచ్ కొట్టగుల్లి ఉషారాణి ,సర్పంచ్ రామకృష్ణ చింతపల్లి ఎంపిపి కోరభు అనుష దేవి, చింతపల్లి సర్పంచ్ లలిత, తదితరులు ఈ సదస్సులో పాల్గొన్నారు.ఏజెన్సీ తిరుగు ప్రయాణం అనంతరం ఈ సందర్భంగా స్థానిక విలేకరులతో సర్పంచ్ పాండు రంగ స్వామి మాట్లాడుతూ పీసా చట్టం 1996 లో కేంద్ర ప్రభుత్వం తెచ్చినన్నదని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 1998 లో అమలు చేసిందని 2021 లో నియమాలు వచ్చాయని దీనికి పీసా గ్రామసభ అధ్యక్షులుగా ఉంటారన్నారు.అలాగే కార్యదర్శి ఎన్నుకోవాల్సి ఉంటుందని ,2013 సంవత్సరంలో పీసా గ్రామాలు ఏవి అనేది ప్రకటన చేశారని అయితే 2014 సంవత్సరం లో పీసా ఎన్నికలు జరిగాయని పీసా ఎన్నిక 5 సంవత్సరాలు చెల్లుబాటు అవుతుందని గ్రామ సభ రూల్ 4 రూల్ 10 ప్రకారం ఏ పని చేయాలన్నా గ్రామ సభ తీర్మానం తప్పనిసరి అని 1994 పంచాయితీ రాజ్ వ్యవస్థ వచ్చిన తర్వాత 1996 లో పీసా పంచయత్ రాజ్ ఎక్సటెన్షన్ ఇన్ షెడ్యూల్ ఏరియ ఏర్పాటు చేసి నాటి ప్రభుత్వం భురియా కమిటీ నివేదిక కోరిందన్నారు. అయితే మైనింగ్ ఉన్న గ్రామాల్లో పూర్తి స్థాయిగా చట్టాలు అమలు జరగడం లేదని 2014 తర్వాత ఎక్కడ పీసా ఎన్నికలు జరగలేదని ఇప్పటికైనా జరిపించాలని పంచాయితీరాజ్ డిప్యూటీ డైరెక్టర్ చైతన్య కృష్ణ ను కోరామని ధారేల సర్పంచ్ పాండు రంగ స్వామి బకూరు సర్పంచ్ వెంకటరమణ రాజు అన్నారు.

# కొమ్మికలో 'మన ఇల్లు-మన గౌరవం'

కొయ్యూరు, సెప్టెంబర్, 28, ప్రభాతవార్త



మండలంలోని కొమ్మిక సచివాలయంలో పంచాయితీ కార్యదర్శి ఆర్పీ నాయుడు, సచివాలయ కార్యదర్శి సుర్ల వెంకటేశ్వర్లు, పంచాయితీ ఎన్డీఏ కూటమి నాయకుల ఆధ్వర్యంలో శనివారం 'మన ఇల్లు-మన గౌరవం' కార్యక్రమం నిర్వహించారు. అక్టోబర్ నెలాఖరులోగా పిఎంఎవై (ప్రధానమంత్రి ఆవాస్ యోజన), పిఎం జన్ మన్ ఇళ్లను త్వరితగతిన పూర్తి చేయాలని, 2047 కల్లా దేశాన్ని వికసిత్ భారత్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రప్రదేశ్ సాధించడమే లక్ష్యంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని పంచాయితీ సెక్రటరీ ఆర్పీ నాయుడు అన్నారు. ఇళ్ళు లేని పేదవాళ్ళు ఉండకూడదనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్ వెంకట్ మాట్లాడుతూ .. 2016 నుంచి 2022 పెండింగ్లో ఉన్న ఇళ్ళు అక్టోబర్ నెలాఖరులోగా పూర్తి చేయాలని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినట్లు పంచాయితీ లబ్ధిదారులకు, ప్రజలకు సూచించారు. వెంటనే దశల వారీగా ఇళ్ళ నిర్మాణాలు పూర్తి చేస్తే, ప్రభుత్వం బిల్లులు మంజూరు చేస్తుందని అన్నారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది నాగేష్, జగదీష్, ఈశ్వర్, కన్యాకుమారి, హేమ, జేపి, ఎన్డీఏ కూటమి నాయకులు లోచల రాంబాబు, గాలి చిన్నారావు, మాతె గణేష్, బొందుల రమేష్, నేతల దేవత, వరలక్ష్మి, పంచాయితీ ప్రజలు, హౌసింగ్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

# భారీ అన్న సమారాధనను ప్రారంభించిన బుద్ధ

అనకాపల్లి, సెప్టెంబర్, 28, ప్రభాతవార్త



మండలంలోని వెంకుపాలెం గ్రామంలో వినాయక నవ రాత్రుల సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు ఆధ్వర్యంలో శ్రీ సిద్ధి వినాయక సేవా సంఘం, సెలబ్రేట్స్ బాయ్స్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారీ అన్న సమారాధన కార్యక్రమాన్ని శాసనమండలి మాజీ సభ్యులు బుద్ధ నాగ జగదీష్ ప్రారంభించారు. నాగ జగదీష్ మాట్లాడుతూ ప్రతి ఏటా గణపతి నవరాత్ర మహోత్సవ సందర్భంగా రైతాంగం యువతీ యువకులు గణపతి ఉత్సవాలు నిర్వహిస్తూ ఈ ప్రాంత ప్రజలకు భారీ ఎత్తున ప్రతి ఏటా అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించడం గొప్ప విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రచార కార్యదర్శి కాండ్రేగుల సత్యనారాయణ, వెంకుపాలెం టిడిపి నాయకులు దొడ్డి సూరిబాబు, ఆడారి నారాయణరావు, మల్ల కన్నుమనాయుడు, బొడ్డేడ ఉదయ భాస్కర్, పోలమరశెట్టి అప్పలస్వామి నాయుడు, బుద్ధ శంకర్రావు, దాడి సత్యనారాయణ, ఆడారి గణేష్ సెలబ్రిటీ బాయ్స్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# 30న జరిగే శిక్షణకు హాజరు కావాలి

డుంబ్రిగుడ రూరల్ సెప్టెంబర్, 28, ప్రభాతవార్త

అరకులోయ నియోకవర్గ కేంద్రంలో ఈనెల 30న శిక్షణకు హాజరు కావాలని తెదేపా మండల అధ్యక్షుడు తుడుము సుబ్బారావు తెలిపారు. బూత్, యూనిట్ ఇన్చార్జిలకు ప్రత్యేకంగా శిక్షణ ఉంటుందన్నారు. ప్రజలతో మమేకమై కూటమి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమాలను ప్రజల చెంతకు చేరే విధంగా చర్యలు చేపట్టాల్సి ఉంటుందన్నారు. నియోకవర్గ కేంద్రంగా జరిగే శిక్షణలో బూత్, యూనిట్ ఇన్చార్జిలతోపాటు ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు విధిగా హాజరు కావాలని ఆయన కోరారు.

# ఘనంగా పంచాయతీ శాఖా మహాసభ

డుంబ్రిగుడ రూరల్ సెప్టెంబర్, 28, ప్రభాతవార్త



పంచాయతీ శాఖా మహా సభ ఘనంగా జరిగింది. ముందుగా పార్టీ జెండాను ఆవిష్కరించారు. తర్వాత సిపిఎం పార్టీ జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి గారికి నివాళులు అర్పించారు.మహా సభలో అనేక స్థానిక సమస్యలపై చర్చించడం జరిగిందని సిపిఎం మండల నాయకులు గసభ మాజీ సర్పంచ్ తెలిపారు.శాఖా మహా సభకు సిపిఎం పార్టీ అల్లూరి సీతారామరాజు జిల్లా పార్టీ కార్యదర్శి వర్గ సభ్యులు వి.ఉమ మహేశ్వరరావు గారు అలాగే డుంబ్రిగుడ మండల కార్యదర్శి ఎస్బీ. పోతురాజు గారు హాజరయ్యారు.సమావేశంలో ముఖ్యంగా రోడ్లు, మంచి నీరు, అలాగే కొండ పోడు పట్టాలు కోసం పోరాటం సాగించాలని తీర్మానం చేశారు.గత ప్రభుత్వ హాయంలో అసంపూర్తిగా పనులు చేసి నిర్మాణానికి నోచుకోని మొర్రిగుడ గ్రామానికి తారు రోడ్డు కోసం ఉద్యమించాలని చర్చించారు.అలాగే చిమిలిగుడ, గరిడేలు, కుసుమ కెంద గ్రామానికి తారు రోడ్డు మంజూరుకై ఉద్యమించాలని,కాఫీ రైతులకు బకాయి సొమ్ము, కాఫీ పల్పర్ మిషన్లు, మిర్యాలు నిచ్చెనలు ప్రభుత్వం మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.అనంతరం శాఖా కార్యదర్శిగా పాంగి. సత్యనారాయణ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## మూడు రోజుల్లో దుకాణాలు తొలగించాలని నోటీసులు

డుంబ్రిగుడ రూరల్ సెప్టెంబర్, 28, ప్రభాతవార్త



జాతీయ రహదారికి ఆనుకుని దుకాణాలు నిర్మించున్న లబ్ధిదారులు మూడు రోజుల్లో తొలగించుకోవాలని జాతీయ రహదారి అధికారుల మండల కేంద్రం డుంబ్రిగుడలో దుకాణదారులకు నోటీసులను జారీ చేశారు. దుకాణదారులు నష్టపోయిన ఆస్తి నష్టానికి జాతీయ రహదారి విభాగ అధికారులు సర్వేను నిర్వహించి నష్ట పరిహారాన్ని చెల్లించారు. రహదారి నిర్మాణ పనుల్లో భాగంగా మిగిలిన స్థలాల్లో దుకాణదారులు హద్దుమీరి నిర్మాణాలు చేపట్టడంతో సంబంధిత అధికారులు రెవెన్యూ యంత్రాంగానికి నివేదికలు అందజేశారు. పనులు పూర్తి చేయకుండనే నిర్దేశించిన స్థలాల్లో దుకాణదారులు నిర్మాణ పనులు చేపట్టడంతో సంబంధిత అధికారులు మూడు రోజుల్లో తొలగించుకోవాలని రెవెన్యూ అధికారులతో నోటీసులు జారీ చేశారు.

## సీతారామస్వామి ఆలయంలో వైసిపి నేతల ప్రత్యేక పూజలు

వి.ఆర్.పురం, సెప్టెంబర్, 28, ప్రభాతవార్త



మండలంలోని శ్రీరామగిరి గ్రామంలోగల రెండవ భద్రాద్రి రాముడిగా పేరొందిన, శ్రీ సుందర సీతారామచంద్ర స్వామి వారి ఆలయంలో శనివారం వైసిపి నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గత వైసిపి ప్రభుత్వ హయాంలో తిరుపతి లడ్డు అప పవిత్రమైందనే ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో, వైసిపి అధినేత వైఎస్ జగన్ ఇచ్చిన పిలుపు మేరకు ఆ పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆలయాన్ని శుద్ధి చేసి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల కన్వినర్ మాదిరెడ్డి సత్తిబాబు, ఎస్సి సెల్ రాష్ట్ర కార్యాదర్శి మాచర్ల గంగయ్యలు మాట్లాడారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేక, తిరుపతి లడ్డు ప్రసాదాన్ని తెరపైకి తెచ్చిందని వారు ఆరోపించారు. కార్యక్రమంలో వైఎస్ ఎంపిపి ముత్యాల భవాని, రేఖపల్లి ఎంపిటిసి బంధం విజయలక్ష్మి, సర్పంచ్ లు పిట్టా రామారావు, సోడి నరసమ్మ, వద్దాణపు శారద, వైసిపి నాయకులు బొడ్డు సత్యనారాయణ, చిక్కాల బాలు, రేవు బాలరాజు, ముంజుపు రాము,పెట్టా భద్రారావు తదితర నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## మన ఇల్లు.. మన గౌరవం..
### గృహ లబ్ధిదారులతో.. ప్రత్యేక అధికారి మోహన్ రావు

గొలుగొండ సెప్టెంబర్, 28 ప్రభాతవార్త



ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా మండలంలో నిర్మాణంలో ఉన్న ఇళ్లను మండల ప్రత్యేక అధికారి మోహన్ రావు పరిశీలించారు. చీడిగుమ్మల, గొలుగొండ లో నిర్మించుకున్న ఇళ్ల వద్ద లబ్ధిదారులతో జడ్పిటిసి సుర్ల వెంకటగిరి బాబుతో కలిసి సమావేశమై గృహ నిర్మాణా స్థితిగతులపై ఆరా తీశారు. మండలంలో 1480 ఇల్లు మంజూరు కాగా వీటిలో ఇప్పటివరకు 660 ఇల్లు నిర్మాణం పూర్తి చేసుకున్నయని 400 ఇల్లు ప్రారంభమే కాలేదని అధికారులు తెలిపారు. మరో 400 ఇల్లు వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్నాయని ప్రత్యేక అధికారికి వివరించారు. 27 గ్రామపంచాయతీలో ఇల్లు నిర్మాణాలపై పంచాయతీలు వద్ద పంచాయతీ కార్యదర్శులు లభ్యదారులతో సమావేశం నిర్వహించి తదుపరి కార్యాచరణ పై లబ్ధిదారులతో చర్చించారు. కొన్ని పంచాయితీల్లో, ఉదయం మరికొన్ని పంచాయతీల్లో మధ్యాహ్నం సమావేశాలు జరిపి మౌలిక వసతులు నిర్మాణాలకు కావలసిన తదుపరి చెల్లింపులు పై లబ్ధిదారులకు వివరించారు. ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ ఫణి, సర్పంచులు చిన్నబ్బాయి, ఉప సర్పంచ్ కామిరెడ్డి సత్యనారాయణ, గ్రామ టిడిపి నాయకులు,పంచాయతీ ప్రత్యేక అధికారి మండల ఏవో సుధారాణి, గృహ నిర్మాణ శాఖ సహాయ సిబ్బంది, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## భగత్‌సింగ్ ఆశయాలతో విద్యార్థులు ముందుకు సాగాలి
### భగత్ సింగ్ కు ఎస్ఎఫ్ఐ అల్లూరి జిల్లా కమిటీ ఘన నివాళులు:

పాడేరు, సెప్టెంబర్, 28, ప్రభాతవార్త



రష్యాలో మాదిరిగా భారత దేశంలో కూడా సోషలిస్టు రాజ్యం, సమ సమాజం ఏర్పడాలని భగత్ సింగ్ ఆనాడే అన్నారు.శనివారం రోజున భగత్ సింగ్ 117 వ జయంతి సందర్భంగా పాడేరు కేంద్రంలో భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కె. కార్తీక్ శ్రీను, పి. జీవన్ కృష్ణ మాట్లాడుతూ దేశంలో సోషలిస్టు వ్యవస్థ ద్వారానే ప్రజలు సమాన హక్కులను పొందుతారని గాఢంగా విశ్వసించిన పోరాటయోధుడు భగత్ సింగ్ అని అన్నారు. పిన్న వయసులోనే స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొన్న వ్యక్తి భగత్ సింగ్ అని అన్నారు అందుకే భగత్ సింగ్ ను ప్రతి ఒక్క యువతవిద్యార్థులు అందరూ కూడా స్ఫూర్తిగా తీసుకొని ఆయన ఆశయం కోసం పాటుపడాలని అన్నారు. భగత్ సింగ్ స్ఫూర్తితో విద్యార్థులు తమ సమస్యలు పరిష్కారం కోసం పోరాటం చేయాలనీ,భగత్ సింగ్ ఆశయంతో నిరుద్యోగ యువత ఉద్యోగాలు కోసం, నూతన విద్యా విధానం రద్దుకై, ధరలు కనుక్కున్నంగా మెస్,కాస్మోటిక్ చార్జీలు పెంచుటకు, విద్యా సంస్థలలో పూర్తి స్థాయి అధ్యాపకులను నియమించుటకు, పోరాటం చేయాలనీ అప్పుడే భగత్ సింగ్ కి నిజమైన నివాళులు అన్ని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపధ్యక్షులు పి. చిన్నారావు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందుకూరుపేట రామాలయంలో శుద్ధి పూజలు

దేవీపట్నం, సెప్టెంబర్, 28, ప్రభాతవార్త



మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు దేవీపట్నం ఎంపీపీ కుం జం మురళి మాట్లాడుతూ తిరపతి లడ్డు అప్పటి వైఎస్ఆర్ ప్రభుత్వం అపవిత్రం చేసిందని కూటమి ప్రభుత్వం లేనిపోని ఆరోపణలు చేయడం దేవీపట్నం మండలం ఇందుకూరుపేటలో రామాలయాన్ని శుద్ధిచేసి పూజలు నిర్వహించామన్నారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీపీ కుం జం మురళి జడ్పిటిసి శిరసం సత్యవేణి పెద్ద బ్లు ఏ ఎస్ ఆర్ జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కొందుల బ్రహ్మాజీరావు కట్ట సత్యనారాయణ గారపాటి మురళీకృష్ణ స్థానిక సర్పంచ్ కారం కృష్ణ బాబు కలం శ్రీనివాస్ ధర కోమలి ప్రసాద్ కోసి లక్ష్మణ్ ధర బందారు శివరామకృష్ణ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# కశింకోటలో ఉచిత క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు

కశింకోట సెప్టెంబర్, 28, ప్రభాతవార్త



కసింకోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని సచివాలయం -3 హెల్త్ వెల్నెస్ సెంటర్ పెద్ద గుమ్మం నందు హోమీ బాబా క్యాన్సర్ హాస్పిటల్ అగనంపూడి బృందం వారిచే ఉచితక్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు జరిపారు. రొమ్ము క్యాన్సర్, గర్భాశయ ముఖద్వారా క్యాన్సర్, మరియు నోటి క్యాన్సర్, ఈ మూడు విభాగాల యందు 36 మందికి నిర్ధారణ పరీక్షలు చేశారు, వీటిలో పురుషులు 8 మంది, స్త్రీలు 28మంది కీ స్క్రీనింగ్ చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో కసింకోట ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ యశోద, ఎం ఎల్ హెచ్ పి దుర్గా,ఏఎన్ఎం నిర్మల, ఆశాలు హోమియో బాబా క్యాన్సర్ హాస్పిటల్ బృందం డాక్టర్లు నమిత, హరిప్రియ, వైద్య బృందం పాల్గొన్నారు

## ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా
# అధికారులు పనిచేయాలి

### స్వర్ణ ఆంధ్రప్రదేశ్ 2047 గోడపత్రికను ఆవిష్కరించిన ప్రత్యేక అధికారి మోహనరావు

గొలుగొండ సెప్టెంబర్, 28 ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం పంచాయతీరాజ్ సిబ్బంది పనిచేయాలని మండల ప్రత్యేక అధికారి మోహనరావు అన్నారు. గృహ నిర్మాణాలపై మండల పరిషత్ కార్యాలయంలో అంగన్వాడి సిడిపివో శ్రీ గౌరీ పంచాయతీ కార్యదర్శుల తో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో స్వర్ణాంధ్రప్రదేశ్ 2047 లక్ష్యాలను నిర్దేశించిన గోడ పత్రికను అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలపై వేగవంతమైన ప్రణాళికతో ముందుకు సాగుతుందని అందుకు అనుగుణంగానే పంచాయతీ కార్యదర్శులు పని చేయాలన్నారు. గృహ లబ్ధిదారులకు మౌలిక వసతులు కల్పనలో, గృహ నిర్మాణంలో అందించాల్సిన మెటీరియల్ సకాలంలో అందేలా చూడాలన్నారు. విద్యుత్ సౌకర్యం కల్పించాలని కొత్తగా నిర్మించుకుంటున్న కాలనీలో అన్ని సౌకర్యాలు ఉంటేనే లబ్ధిదారులు సంతోషిస్తారు అన్నారు. కార్యక్రమంలో హౌసింగ్ డిఈ ఫణి, తాహశీల్దార్ శ్రీనివాసరావు, మండల పరిషత్ ఏవో సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు

# నర్సీపట్నం ఆర్‌డిఓగా వివి.రమణ బాధ్యతల స్వీకరణ

నర్సీపట్నం సెప్టెంబర్, 28, ప్రభాతవార్త



నర్సీపట్నం నూతన రెవెన్యూ డివిజన్ అధికారిగా వివి.రమణ శనివారం బాధ్యతలు చేపట్టారు. ఆయన పాలకొండ ఆర్డీవోగా పనిచేసి నర్సీపట్నం బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఆయనకు కార్యాలయపు పరిపాలన అధికారి సూర్యనారాయణ, రెవిన్యూ సిబ్బంది స్వాగతం పలికారు.ఈయన గతంలో నర్సీపట్నం తాసిల్దార్ గా పని చేశారు . ఈ సందర్భంగా ఆర్డీవో వివి రమణ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలకు ప్రాధాన్యత ఇస్తూ రెవెన్యూ సమస్యలు త్వరగా పరిష్కరించే విధంగా చూస్తానని అన్నారు.

## పశువైద్యసేవల్లో స్వచ్ఛంద శిక్షణ పొందుతున్న గిరిజన విద్యార్థినులు



రాజవొమ్మంగి సెప్టెంబర్, 28, ప్రభాతవార్త

పశువైద్యానికి సంబంధించి రెండు సంవత్సరాలు పాటు డైరీ సైన్స్ చదువు పూర్తి చేసుకొని పశు వైద్య సేవల్లో ప్రాథమిక వైద్యాన్ని స్వచ్ఛందంగా ఐదుగురు గిరిజన విద్యార్థినులు శిక్షణను పొందుతున్నారు. జడ్డంగి పశు వైద్యశాల వద్ద రాజవొమ్మంగి పశు వైద్యాధికారి డా.తరుణ్ కుమార్ సూచనలతో లైవ్ స్టాక్అసిస్టెంట్ అనుసూరి లక్ష్మణరావు శిక్షణను ఇస్తున్నారు. పశువుల్లో కృత్రిమ గర్భధారణ, కాళ్ళు పట్టడం, శరీరం పుండ్లు పడినప్పుడు శుభ్రం చేయడం, కోళ్ళు, మేకలు, గొర్రెలకు వచ్చే వ్యాధుల నివారణకు చేయాల్సిన వైద్య సేవలపై శిక్షణ పొందుతున్నారు. వైద్యసేవల్లో చేసే పద్ధతిని జడ్డంగి సచివాలయ పశువైద్య సహాయకులు గండి రమణమ్మ శిక్షణలో వివరిస్తున్నారు. పాలిటెక్నిక్ లో పశువైద్య కోర్సులో రెండు సంవత్సరాలు పూర్తి చేసినట్లు ఈకా సాయిసుప్రియ అన్నారు. మడకం జానకి, చేపా శ్యామలలు డైరీ సైన్స్ చదువుని పూర్తి చేశామని తెలిపారు. ఈకార్యక్రమంలో అనుసూరి లక్ష్మణరావు, గండి రమణమ్మ, మడకం జానకి, ఈకా సాయి సుప్రియ, చేపా శ్యామల, మోడిద శుభశ్రీ, కలుమల నరసమ్మ పాల్గొన్నారు

## ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో భగత్‌సింగ్‌కు ఘన నివాళి

పాడేరు, సెప్టెంబర్, 28, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు మదర్ జూనియర్ కాలేజీలో బుధవారం అఖిల భారత విద్యార్థి సమాఖ్య ( ఏఐఎస్ఎఫ్) జిల్లా కన్వీనర్ కె. రాజశేఖర్ ఆధ్వర్యంలో విద్యార్థులు భగత్ సింగ్ 117వ జయంతి వేడుకలు ఘనంగా శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగాభగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. భగత్సింగ్ ఆశయాలను గుర్తు చేస్తూ వారు ఇచ్చిన గొప్ప కీర్తిని విద్యార్థులు మరవకూడదని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు తనీష్,విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## అభివృద్ధి బాటలో గౌరీ పీఏసీఎస్



అనకాపల్లి, సెప్టెంబర్, 28, ప్రభాతవార్త

శ్రీ గౌరీ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అభివృద్ధి బాటలో పయనించడం వెనుక సంఘ సభ్యుల కృషి ఎంతో ఉందని సంఘం అధికారి డీఏవీ రామారావు అన్నారు. శనివారం సంఘం మహాజన సభ ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన సంఘాన్ని ప్రతి రైతు కూడా మా కుటుంబం అని భావించి పూర్తి సహాయ సహకారాలు అందించి అభివృద్ధి బాటలో నడిపించడం చాలా అభినందనీయమని అన్నారు. సంఘం స్థాపించిన నాటి నుండి నేటి వరకు సంఘ అభివృద్ధి లో నడుచుటకు సంఘ పెద్దలు, మాజీ చైర్మన్లు, మాజీ డైరెక్టర్లు, సంఘ సభ్యులు సహాయ సహకారాలతో అభివృద్ధి బాటలో నడుస్తుందని అన్నారు. 2023 -2024 సంవత్సరానికి గాను సంఘ సెంబర్లకు 7.5 శాతం డివిడెంట్ ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు విల్లూరు రాము, కెవి సూర్యనారాయణ, విల్లూరి శివసూరి, కొణతల రామ సూర్యనారాయణ,సంస్థ కార్యదర్శి, ప్రసాదు, సిబ్బంది, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## “బోడపాటి శివ దత్తు” పాదయాత్రకు విశేష స్పందన..

### అడుగడుగున నీరాజనాలు...

### తరలివచ్చిన జనసేన కార్యకర్తలు..










నక్కపల్లి, సెప్టెంబర్, 28, ప్రభాతవార్త


మన మతాన్ని ప్రేమిస్తూ పర మతాన్ని గౌరవించాలి అనే పవన్ కళ్యాణ్ సిద్ధాంతంతో ఏకీభవిస్తూ సివిల్ సప్లై కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ బోడపాటి శివ దత్తు శనివారం ఉదయం చేపట్టిన పాదయాత్రకు కూటమి నాయకులు ప్రజల నుండి విశేష స్పందన లభించింది. ముందుగా పాయకరావుపేట పాండురంగ స్వామి దేవస్థానంలో పూజలు నిర్వహించిన శివ దత్తు జాతీయ రహదారి పాయకరావుపేట మండలం నామవరం నక్కపల్లి మండలం దేవవరం ఒడ్డిమెట్ట గుడిసెల్లో ఉద్దండ పురం చేపూరు కాగిత న్యాయం పూడి వెదుళ్ళ పాలెం మన బాలాజీపాలెం జంక్షన్ మీదుగా మీదుగా నక్కపల్లి కలుపుకుని 20 కిలోమీటర్లు పాదయాత్ర నడుస్తూ ఉపమాక వెంకటేశ్వర స్వామి ఆలయానికి వందలాదిమంది జనసేన కూటమి కార్యకర్తల నడుమ చేరుకున్నారు. శివ దత్తు అడుగడుగున జనసేన కార్యకర్తలు కూటమి కార్యకర్తలు నాయకులు స్వాగతం పలికి అభినందించారు. ఉపమాక చేరుకున్న ఆయనకు టిడిపి నాయకులు మాజీ దేవస్థానం చైర్మన్ కొప్పిశెట్టి బుజ్జి తోపాటు కొప్పిశెట్టి జగదీష్ ,వాసు, జనసేన నాయకులు సేనాపతి బాబూరావు, బిజెపి నాయకులు పోల్నాటి నానాజీ ,కోసూరు శ్రీను, వలువురు కూటమి నాయకులు స్వాగతం పలికారు. శివ దత్తు ఉపమాక దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దీక్షలో ఉన్న పవన్ కళ్యాణ్ ఆరోగ్యం బాగుండాలని పవిత్రతను కాపాడాలని పూజలు చేశారు. శివ దత్తు పాదయాత్రలో అనేకమంది ప్రజలు ఎదురై వారి యొక్క పలు సమస్యలను ఆయన దృష్టికి వచ్చారు. ఆయనతోపాటు పాదయాత్రలో జనసేన పార్టీ రాష్ట్ర నాయకులు, జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ తోట నగేష్ పాయకరావుపేట తో పాటు నక్కపల్లి లో కొంత దూరం నడిచారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పెద్దిరెడ్డి చిట్టిబాబు, జనసేన పార్టీ నాయకులు ఆకేటి గోవిందరావు, కురందాసు అప్పలరాజు, పిక్కి స్వామి, పాము గణేష్ , ఎలమంచిలి రాంబాబు, దవలసింగి రాజా, బంగారి రాజు, అర్జిల్లి శ్రీను, ఎలిపల్లి చిన్నా, చేపల మాధవ, తులసి, సుంకర సాయి, యజ్జల నాగరాజు, సూర్య, రామ తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణాంధ్ర మండలస్థాయి పోటీలు

రాజవొమ్మంగి సెప్టెంబర్, 28, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కార్యక్రమం స్వర్ణాంధ్ర. 1947లో భాగంగా రాజవొమ్మంగి ఆశ్రమోన్నత పాఠశాలలో విద్యార్థినీ, విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వం, క్విజ్ పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారి కె.సత్యనారాయణ దొర, ముఖ్యఅతిథిగా ఎంపీడీవో యాదగిరీశ్వరరావు పాల్గొన్నారు. వ్యాసరచన, వక్తృత్వం, క్విజ్ పోటీలను హెచ్.ఎం దినకర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విజేతలైన విద్యార్థులను జిల్లా స్థాయి పోటీలకు పంపించడం జరుగుతుందని యం.ఇ.ఓ కె.వి.వి.సత్యనారాయణ దొర అన్నారు. మండల స్థాయిలో ఎంపికైన వారి వివరాలను ముఖ్య అతిథి ఎంపీడీఓ ఎల్ యాదగిరీశ్వరరావు వెల్లడించారు. వ్యాసరచనలో సి.హెచ్ .కాంచన సిరి, (జడ్పీ హైస్కూల్, రాజవొమ్మంగి), సిహెచ్.శేఖర్ బాబు (ఆశ్రమోన్నత పాఠశాల రాజవొమ్మంగి), ఎం జెర్సీకా రాణి, ( సింగంపల్లి బాలికోన్నత ఆశ్రమ పాఠశాల) వక్తృత్వం లో బి. కళాంజలి, (ఆశ్రమోన్నత పాఠశాల ,రాజవొమ్మంగి), వై. భువనేశ్వరి ( గిరిజన సంక్షేమ బాలికోన్నత ఆశ్రమ పాఠశాల, రాజవొమ్మంగి), ఎ. మౌళి (జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల, రాజవొమ్మంగి), క్విజ్ పోటీలో రాజవొమ్మంగి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల నుండి ఎం. ప్రశాంతి, వై. గుణశేఖర్ ,పి.తనూశ్రీ ఎంపికైనారు .ఎ.పి.గిరిజన సంక్షేమ గురుకుల బాలికోన్నత పాఠశాల నుండి ఎ.సమీరా, కె అక్షయ, ఎ.శ్రావణి, సింగంపల్లి గిరిజన సంక్షేమ బాలికోన్నత ఆశ్రమ పాఠశాల నుండి వై.కావ్యశ్రీ, వి. సిరి మహాలక్ష్మి, సిహెచ్ లోకేశ్వరి ఎంపిక కావడం జరిగింది. ఈకార్యక్రమంలో యం ఇ ఓ -2,టి సూరయ్యరెడ్డి, శాంతిపాప, అప్పారావు, ఉదయ్, ప్రసాద్ రెడ్డి, ఎన్.వి.ఎల్.దేవి, చిన్ని కుమారి, భవాని, సత్తిబాబు, బాపన్నదొర, శ్రీను, దుర్గాప్రసాద్, లోవ కుమార్, సీఆర్పీలు, శ్రీను, సతీష్, విష్ణు, ఆదినారాయణ, మంగరాజు , ఈపోటీల్లో 12 ఉన్నత పాఠశాలల నుండి 60 మంది విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.



## రహదారి రంధ్రం పూడ్చిన జనసేన నాయకులు

నక్కపల్లి, సెప్టెంబర్, 28, ప్రభాతవార్త

మండలంలోని రాజయ్యపేట నుంచి నక్కపల్లి వెళ్ళన ధారి కల్వర్టు పాడైన విషయాన్ని తెలుసుకున్న జనసేన నాయకులు వాటికి మరమ్మతులు చేపట్టారు. కురిసిన భారీ వర్షాలకు పాడిన రహదారి విషయం తెలిసినదే ..!కూలి రంధ్రం పడి రాకపోకలకు ఇబ్బంది పడిన విషయాన్ని తెలుసుకున్న జనసేన పార్టీ జిల్లా నాయకులు పీక్కి స్వామి తాత్కాలికంగా దానిని పూడ్చే పని చేపట్టారు.

## అన్ని పంచాయితీల్లోనూ జరిగిన మన ఇల్లు..మన గౌరవం..

### ఎంపీడీఓ ఎల్. యాదగిరేశ్వరరావు

రాజవొమ్మంగి సెప్టెంబర్, 28, ప్రభాతవార్త

శనివారం మండలంలో గల అన్ని పంచాయితీల్లో మన ఇల్లు మన గౌరవం అనే కార్యక్రమం జరిగిందని ఎంపీడీఓ లోకుల యాదగిరేశ్వరరావు తెలిపారు.ప్రతి గ్రామ పంచాయతీ నందు పి.ఎం. ఏ. వై. గ్రామీణ పథకంలో గృహాలు మంజూరైన లబ్ధిదారులతో జరిగిన గ్రామసభలో మార్చి నెలాఖరుకు గృహాలను పూర్తిచేసుకోవాలని అధికారులు వివరించారని అన్నారు. సచివాలయ మండల స్థాయి స్పెషల్ ఆఫీసర్లు, హౌసింగ్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది ప్రజా ప్రతినిధులు అందరూ పాల్గొన్నారు.

## చెరకు రైతుల సమస్యల పరిష్కారానికి కృషి

### వచ్చే సీజన్లో చెరకు మద్దతు ధర రూ.3,151 : జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్

అనకాపల్లి, సెప్టెంబర్, 28, ప్రభాతవార్త



చెరకు రైతుల సమస్యలు పరిష్కరించే దిశగా కృషి చేస్తానని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ అన్నారు. శనివారం మధ్యాహ్నం చోడవరంలో గోవాడ సుగర్స్ మహాజన సభ ఆమె అధ్యక్షతన జరిగింది. మహాజన సభ లో జిల్లా కలెక్టర్, ఫ్యాక్టరీ పర్సన్ ఇన్చార్జి విజయ కృష్ణన్ చెరకు రైతుల బకాయిలు, కార్మికుల జీతాలు, క్రషింగ్ సీజన్ లో చేపట్టవలసిన పలు అంశాలపై చర్చించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ స్థానిక ప్రజా ప్రతినిధులు, చెరకు రైతుల నుండి వచ్చిన సూచనలు సలహాలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. త్వరలోనే ఆల్ పార్టీ మీటింగ్ పెట్టి చర్చించి సమస్యలు పరిష్కరిస్తామన్నారు. వచ్చే సీజన్ కు చెరకు మద్దతు ధర టన్నుకు 3,151 చెల్లిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చోడవరం ఎమ్మెల్యే కెఎస్ ఎన్ రాజు, రాష్ట్ర హౌసింగ్ బోర్డ్ చైర్మన్, టిడిపి జిల్లా అధ్యక్షులు బత్తుల తాతయ్య బాబు, మాజీ శాసనసభ్యులు కరణం ధర్మశ్రీ, మాజీ డిప్యూటీ సీఎం బూడి ముత్యాల నాయుడు, జనసేన నియోజకవర్గ ఇన్చార్జ్ పి.వీ.ఎస్ .ఎన్. రాజు, సి డి సి చైర్మన్ సుంకర శ్రీనివాసరావు, ఆర్డీవో చిన్నికృష్ణ, ఫ్యాక్టరీ ఎండి సన్యాసినాయుడు, షుగర్ ఫ్యాక్టరీ వర్కర్స్ యూనియన్ నాయకులు శరగడం రామునాయుడు, అధికారులు , చెరకు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రాజయ్య పేటలో మన ఇల్లు- మన గౌరవం

నక్కపల్లి, సెప్టెంబర్, 28, ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించిన కాలనీలో నిర్వహించిన మన ఇల్లు- మన గౌరవం కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు .ఇంటింటికి వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం కాలనీల విషయంలో చేపట్టి అనేకమైన కార్యక్రమాలను వారికి వివరిస్తూ భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పిక్కి అప్పలనర్స , , ఏపీవో భాగ్యలత , సచివాలయం ఇంజనీరింగ్ అసిస్టెంట్ మహేష్ , రాజయ్య పేట టిడిపి గ్రామ శాఖ అధ్యక్షులు పిక్కి గంగరాజు, సొసైటీ అధ్యక్షులు పిక్కి కోదండరావు, ఐటిడిపి మడదా రాంబాబు, ఐటిడిపి ఇంచార్జ్ కారే తాతాజీ, జనసేన నాయకులు పిక్కి స్వామి, గోపి, విఆర్పి మైలపల్లి సత్తిబాబు, పిక్కి రమణ, తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## జీకేవీధిలో ఘనంగా మన ఇల్లు-మన గౌరవం ప్రత్యేక కార్యక్రమం

### మంజూరులో ఉన్న గృహాలను వేగవంతంగా పూర్తి చేయాలి :గృహ నిర్మాణశాఖ అధికారి సెగ్గే సూరిబాబు






గూడెం కొత్తవీధి, సెప్టెంబర్, 28, ప్రభాతవార్త

మండలంలో మంజూరులో ఉన్నటువంటి గృహాల నిర్మాణాలు వేగవంతంగా పూర్తి చేయాలని జీకేవీది గృహ నిర్మాణ శాఖ అధికారి సెగ్గే సూరిబాబు అన్నారు. శనివారం మండల కేంద్రంలో సర్పంచ్ సుభద్ర సమక్షంలో ఎంపీడీవో ఉమామహేశ్వరరావు అధ్యక్షతన మన ఇల్లు మన గౌరవం ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు గృహ నిర్మాణ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన సదస్సులు నిర్వహించడం జరుగుతుందని 2016 నుంచి మంజూరులో ఉండి పూర్తికాని గృహాల నిర్మాణాలను మార్చి 2025 లోగా వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. లేనిపక్షంలో ప్రభుత్వం నుంచి నిధులు జమ కావని సూచించారు. ప్రభుత్వం ఇచ్చిన నిబంధనలకు అనుగుణంగా గృహాల నిర్మాణం చేపట్టాలని ఎప్పటికప్పుడు అధికారుల పర్యవేక్షణ ఉంటుందన్నారు. గృహాల నిర్మాణాన్ని బట్టి దసలవారీగా నగదు జమ చేయబడుతుందని సొంతింటి కల సాకారానికి ఇది సువర్ణ అవకాశమని ప్రతి లబ్ధిదారుడు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎంపీడీవో ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ మండలంలో 2016 నుంచి మంజూరైన 234 గృహాలను పూర్తి చేసేందుకు అధికారులు ఆదేశాలు జారీ చేశారని నిర్మాణాలు పూర్తి చేసిన గృహాలకు దసల వారిగా నగదు జమవుతుందని తెలిపారు. కూటమి ప్రభుత్వం ప్రజల పక్షాన నిలబడి సువర్ణ అవకాశాన్ని అందించడం గర్వకారణమని పేదోడి సొంతింటి కల సాకారానికి శ్రీకారం చుట్టడం అభినందనీయమని కూటమి నాయకులన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కొర్ర సుభద్ర, ఎంపీటీసీ రీమల రాజేశ్వరి, రాష్ట్ర ఎస్టీ సెల్ కార్య నిర్వాహక కార్యదర్శి కొర్ర బలరాం, భాజపా మండల అధ్యక్షుడు జోగిరాజు,జనసేన పార్టీ అరకు పార్లమెంట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గొర్లె వీరవెంకట్, జనసేన మండల ఉపాధ్యక్షులు బత్తుల సిద్ధార్థ మార్క్,టిఎన్ఎస్ఎఫ్ మాజీ కార్యదర్శి కళ్యాణి, ఈవోపీఆర్బీ పాపారావు, గృహ నిర్మాణ శాఖ ఇన్స్పెక్టర్ పడాల్,సచివాలయ సిబ్బంది మరియు గృహ లబ్ధిదారులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నుండి టిడిపిలోకి


## పాడేరు జడ్పిటిసి కిముడు గాయిత్రి దేవి, ఎంపీపీ సోనాయి రత్నకుమారి, వైసిపి సీనియర్ నాయకులు:



పాడేరు, సెప్టెంబర్, 28, ప్రభాతవార్త

రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడి సుమారుగా నాలుగు నెలలు కావొస్తున్న ఈ తరుణంలో వైసిపి కి చెందిన ముఖ్య నాయకులతో పాటు అనేకమంది వైసిపి కార్యకర్తలు ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికి ఆకర్షితులై వలసల బాట పడుతున్నారు. రాష్ట్రంలో అనేకచోట్లవైసిపి మద్దతుదారులై నటువంటి రాజ్యసభ సభ్యులు,ఎంపీలు, ఎమ్మెల్యేలు, కార్పొరేటర్లు, జెడ్పిటిసిలు ఎంపిటిసిలు కూటమి పార్టీల్లో చేరుతున్నారు. శనివారం పాడేరు నియోజకవర్గం వైసిపి కి చెందిన పాడేరు జడ్పిటిసి కిముడు గాయిత్రి దేవి, పాడేరు ఎంపీపీ సోనాయి రత్నకుమారి, సీనియర్ నాయకులు,మాజీ ఎంపీ పీ ఎస్ వి వి రమణ మూర్తి, వైసిపి యువజన నాయకులు కిముడు విశ్వలతో పాటు జిమాడుగుల, చింతపల్లి, జీకే వీధి, మండలాలకు చెందిన ఎంపీటీసీలు స్థానిక టిడిపి ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే ఈశ్వరి ఆధ్వర్యంలో మంగళగిరి తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు సమక్షంలో టిడిపి లో చేరారు. వీరికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వారితో మాట్లాడుతూ పాడేరు నియోజకవర్గం మీ ప్రాంత అభివృద్ధికి కృషి చేయాలని, అలాగే పార్టీన్ని బలోపేతం చేయాలని చంద్రబాబు సూచించారు.

## విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు



ఆనందపురం, సెప్టెంబర్, 28 ప్రభాతవార్త

ఆనందపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు శనివారం మండల స్థాయి వ్యాసరచన, వక్తృత్వ పోటీలను నిర్వహించారు. మండలంలో గల అన్ని యాజమాన్యాల ఉన్నత పాఠశాలల నుంచి ఎంపిక కాబడిన 36 మంది విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలను నిర్వహించారు. ఇక్కడ ప్రతిభ కనబరిచిన వారిని జోనల్, జిల్లా స్థాయి పోటీలకు పంపిస్తారు. వ్యాసరచన పోటీల్లో ప్రథమ స్థానం ఎస్. ఢిల్లీశ్వరి ( కేజీబీవీ ఆనందపురం), ద్వితీయ స్థానం డి.లీలా వర్ధన్( జడ్.పి.హెచ్.ఎస్ ఆనందపురం), తృతీయ స్థానం ఎల్. జోష్ణ( కే జీ బీ వీ ఆనందపురం), అలాగే వక్తృత్వ పోటీలలో ప్రథమ స్థానం బి. లేఖ్య( కే జీ బీ వీ ఆనందపురం), ద్వితీయ స్థానం పి. తేజస్విని( జడ్ పి హెచ్ఎస్ తర్లువాడ), తృతీయ స్థానం టి ప్రవల్లిక,( జడ్ పి హెచ్ ఎస్ బోయపాలెం) విజేతలుగా నిలిచారు. మండల విద్యాశాఖాధికారి కే.గంగరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్ ఛార్జ్ హెచ్ఎం కె .రామకృష్ణ పట్నాయక్, సి అర్పీలు షిణగం శివాజీ, పాలవలస

## వరద ప్రభావిత ప్రాంతాలలో పర్యటించిన వైకాపా నేతలు

### మేమున్నామంటూ భరోసా

### లవ్ అండ్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో బాధితులకు నిత్యవసర సరుకులు ఆర్థిక సహాయం అందజేత

### వరద బాధితుల 'కన్నీటిని' కనికరించని ప్రభుత్వం- సహాయంలోను విఫలం : ఎమ్మెల్సీ కుంభ రవిబాబు, ఎంపీ తనుజారాణి,ఎమ్మెల్యే విశ్వేశ్వరరాజు

### పాల్గొన్న అరకు ఎమ్మెల్యే రేగం మత్యలింగం, ఉమ్మడి జిల్లా జెడ్పి చైర్పర్సన్, మాజీ ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి

గూడెం కొత్తవీధి, సెప్టెంబర్, 28, ప్రభాతవార్త







వరద కష్టాలతో కొట్టుమిట్టాడుతూ కన్నీటి వేదనతో మదన పడుతున్న బాధితులను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలమైందని వైకాపా నేతలు ఎమ్మెల్సీ కుంభ రవిబాబు,ఎంపీ తనుజారాణి,ఎమ్మెల్యే విశ్వేశ్వరరాజు అన్నారు. శనివారం వైకాపా నేతలు ఉమ్మడి విశాఖ జెడ్పీ చైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర, అరకు ఎమ్మెల్యే రేగం మత్యలింగం,పాడేరు మాజీ ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి జిల్లా నాయకులతో జీకేవీది మండలంలో గుమ్మిరేవుల, వాదివాళ్ళు, దారకొండ,సప్పర్ల వరద ప్రభావిత ప్రాంతాలలో పర్యటించారు. పంట పొలాలను సందర్శించి పంటలు కోల్పోయిన రైతులకు భరోసా కల్పిస్తూ మేమున్నామంటూ ధైర్యాన్నిచ్చారు. బాధితులకు లవ్ అండ్ కేర్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులు నగదు అందజేశారు. ఈ సందర్భంగా వైకాపా నేతలు మాట్లాడుతూ ఇంత ఘోర విపత్తు సంభవించి ఇల్లులు కోల్పోయి తీవ్ర ఆస్తినష్టం సంభవించిన ప్రభుత్వం గిరిజనులకు సహాయం అందించడంలో ఆదుకోవడంలో విఫలమైందని మండిపడ్డారు. తూతూ మంత్రంగా హడావిడి చేసి చేతులు దులుపుకున్నారని ఇది కూటమి ప్రభుత్వానికి తగునా అంటూ ప్రశ్నించారు. ఇంత ఘోర విపత్తు తమను కలిసి వేసిందని గతంలో ఇటువంటి విపత్తును గిరిజన ప్రాంతాలలో చూడలేదన్నారు. తీవ్రమైన వరద కారణంగా వాగులు ఉప్పొంగి అనేకమంది సర్వం కోల్పోయారని సుమారు 40 ఎకరాల పంట పొలాలపై ఇసుక మేటలు వేయడంతో పంట పొలాలు పూర్తిగా ధ్వంసం కావడంతో రైతులు పంటలను కోల్పోయారన్నారు. నష్టపోయిన రైతులకు ఎకరాకు 5 లక్షల చొప్పున నష్టపరిహారం అందించాలని వరద ప్రభావం కారణంగా బాధితులు కాబడ్డవారికీ తక్షణమే న్యాయం జరిగేలాగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నేతలు ఎంపీపీలు, జడ్పిటిసిలు, సర్పంచులు, వైయస్సార్సీపి శ్రేణులు పాల్గొన్నారు.

### రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న

## మన ఇల్లు - మన గౌరవం కార్యక్రమం

భీమునిపట్నం, సెప్టెంబర్, 28 ప్రభాతవార్త



భీమునిపట్నం మండలములో గల అమనం గ్రామ పంచాయితీ పరిధిలో “లే-అవుట్” ప్రత్యేక అధికారి మరియు మండల పరిషత్ అభివృద్ధి అధికారి అయిన శ్రీ ఎన్.హనుమంతరావు అద్వర్యం లో గృహ నిర్మాణ లబ్దిదారుఅలతో అవగాహనా సదస్సు నిర్వహించడం జరిగింది. మరియు వారి సమస్యలను తెలుసుకొని త్వరితగతిన పనులు పూర్తీ చేయుటకు సూచనలు ఇవ్వడం జరిగినది. ఇదే విధముగా, చేపలుప్పడ, కాపులుప్పాడ, కే.నగరపాలెం గ్రామ పంచాయితీలలో నిర్వహించిన మన ఇల్లు మన గౌరవం కార్యక్రమము యొక్క అవగాహన సదస్సును లే అవుట్ ప్రత్యేక అధికారి ,పర్యవేక్షక ఇంజినీరు (పం.రా.) ఆద్వర్యం లో నిర్వహించి లబ్దిదారులకు తగు సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమములో గృహ నిర్మాణశాఖ సహాయ ఇంజనీరు శ్రీ హుస్సేన్ పాల్గొన్నారు. మరియు దాకమర్రి గ్రామ పంచాయితీ పరిధిలో జరిగిన అవగాహనా సదస్సు శ్రీ గుండు అప్పలరాజు, విస్తరణ అధికారి (పం.రా మరియు గ్రా.అ) మరియు లే అవుట్ ప్రత్యేక అధికారి వారి ఆధ్వర్యంలో జరిగినది. మన ఇల్లు - మన గౌరవం కార్యక్రమము జే.వి. అగ్రహారం , నిడిగట్టు పంచాయితీలలో పంచాయితీ రాజ్ సహాయ ఇంజినీర్ శ్రీ బి. వెంకటేశ్వర రావు ఆధ్వర్యం లో నిర్వహించడం జరిగింది. ఇదే విధముగా రేఖవానిపాలెం గ్రామ పంచాయితి పరిధిలో నిర్వహించిన గృహనిర్మాణ లబ్దిదారుల అవగాహన సదస్సు లే అవుట్ ప్రత్యేక అధికారి, శ్రీ ఎన్.హనుమంతరావు మండల పరిషత్ అభివృద్ధి అధికారి వారి ఆధ్వర్యంలో నిర్వహించి తగు సలహాలు సూచనలు ఇవ్వడం జరిగినది.

## డీటీగా చేతన్ కుమార్ బాధ్యతల స్వీకరణ



ఆనందపురం, సెప్టెంబర్, 28 ప్రభాతవార్త

ఆనందపురం డిప్యూటీ తహసీల్దార్ (డిటీ) గా చేతన్ కుమార్ శనివారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. ఆయన నగరంలోని మహారాణి పేట తహశీల్దార్ కార్యాలయం నుంచి ఇక్కడకు బదిలీపై వచ్చారు. ఆనందపురంలో పను చేస్తున్న రాజేష్ నగరంలోని చిన గదిలి కార్యాలయానికి బదిలీ అయ్యారు.

## పెద్దిపాలెంలో మనఊరు-మన ఇల్లు కార్యక్రమం



ఆనందపురం, సెప్టెంబర్, 28 ప్రభాతవార్త

ఆనందపురం మండలం పెద్దిపాలెంలో శనివారం కాలనీ లబ్ధిదారుల తో మనఊరు-మనఇల్లు కార్యక్రమం నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శి ఎన్.సంతోష్ కుమార్ మాట్లాడుతూ నిలిచిపోయిన ఇళ్ల నిర్మాణ పనులను పూర్తి చేయాలని లబ్ధిదారులకు సూచించారు. -సచివాలయం ఇంజనీర్ నాగరాజు మాట్లాడుతు లబ్దిదారులకు బిల్లులు సమస్య ఉంటే పరిష్కరిస్తామని చెప్పారు. బి జే పి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఉప్పాడ అప్పారావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఇంటి నిర్మాణం కోసం రూ. 1.80 లక్షల ను అందిస్తోందని రాష్ట్ర ప్రభుత్వం సామాగ్రి సమకూర్చుతోందని చెప్పారు. కూటమి నాయకులు ఎం.చిన్నయ్య పాత్రుడు తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన ఏఐ అటల్ ఫ్యాకల్టీ డెవలప్ మెంట్ ప్రోగ్రాం

ఆనందపురం, సెప్టెంబర్, 28 ప్రభాతవార్త



మండలం లోని సొంట్యాం లో ఉన్న ఎన్ఎస్ఆర్ఐటి ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహిస్తున్న ఏఐ అటల్ ఫ్యాకల్టీ డెవలప్ మెంట్ ప్రోగ్రాం శనివారంతో ముగిసింది. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు ఆర్టిఫీషియల్ ఇంటెల్ జెన్స్ (ఏ ఐ) అనేది సమాజంలో ఒక భాగా మైందని దాని సక్రమంగా వినియోగించుకుంటే అద్భుతాలు సాధించవచ్చని వక్తలు వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి ఎన్.ప్రసాద రాజు, ప్రిన్సిపాల్ ఎస్.శంభు ప్రసాద్, కోఆర్డినేటర్లు ఎస్. శిరీష, రాంకుమార్, విభాగా దిపతులు హాజరయ్యారు.

## తగరపువలస జీవీఎంసీ పరిధిలో మెప్మా అర్బన్ మార్కెట్ స్టాల్స్ ప్రారంభోత్సవం



భీమునిపట్నం, సెప్టెంబర్, 28 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు, పురపాలకశాఖ మాత్యులు పి.నారాయణ ,మిషన్ డైరెక్టర్ మెప్మా వారి ఆదేశానుసారం పీడీ యూసీడీ జీవీఎంసీ వారి ఆదేశానుసారం శనివారం జివిఎంసీ జోన్-1 2వ వార్డ్ పరిధిలో స్వయం సహాయక సంఘ సభ్యులు ద్వారా మెప్మా అర్బన్ మార్కెట్ స్టాల్స్ నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమములో జోన్-1 పరిధిలో గల స్వయం సహాయక సంఘాల సభ్యులు ద్వారా పలురకాల వ్యాపార స్టాల్స్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమములో జోనల్ కమీషనర్ పి.ప్రేమ ప్రసన్న వాణి , ఏపిడి వై.సంతోష్ కుమార్ , %జఉ% లు,రాష్ట్ర తెలుగు దేశం పార్టి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు 1,2,3,4,వార్డుల కూటమి ప్రభుత్వ నాయకులు , ఆర్పీలు ,సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## దివీస్ వారి ఆర్థిక సహాయంతో పుష్కర ఘాట్ ప్రారంభం

భీమునిపట్నం, సెప్టెంబర్, 28 ప్రభాతవార్త





భీమిని పట్నం మండలం చెప్పాడా దివిస్ లేబొరేటరీస్ వారి ఆర్థిక సహాయంతో 12,85,626/-రూపాయలతో టీ నగరపాలెం గ్రామంలో పుష్కర ఘాట్ను మరమ్మత్తులు చేసి ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దివీస్ సి ఎస్ ఆర్ మేనేజర్ డి సురేష్ కుమార్ మాట్లాడుతూ గ్రామస్తుల విజ్ఞప్తి మేరకు 12,85,626 రూపాయలతో మెట్లు ప్రిపేర్, పారాసెట్ వాల్ రిపేర్, పెయింటింగ్స్ లైటింగ్ ఫిక్సింగ్, లైట్స్ ఫిట్టింగ్ బెంచులు బట్టలు మార్చుకునే గదులు మొదలైన వర్కులు చేయడం జరిగిందన్నారు పుష్కర ఘాట్ నిర్మాణం వలన గోస్తనీ నదిలో పుణ్యస్నానాలు కార్తీక మాసం మరియు పండగల టైంలో మా గ్రామస్తులే కాకుండా చుట్టుపక్కల గ్రామస్తుల ప్రజలు కూడా వస్తారని వాళ్లకు కూడా ఉపయోగకరంగా ఉంటుందని వైయస్సార్సీపి నాయకులు పొట్నూరు చంద్రశేఖర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో టి నగరపాలెం మాజీ సర్పంచ్ పి.రాము మాట్లాడుతూ దివీస్ సహాయ సహకారాలు ఎల్లప్పుడూ మా గ్రామ ప్రజలపై ఉండాలని తెలిపారు ఈ కార్యక్రమంలో సి ఎస్ ఆర్ ప్రతినిధులు ఎ.శ్రీనివాస్, పి.శేఖర్ బాబు, గ్రామ వార్డు నెంబర్స్, గ్రామ పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు

## ఉక్కు కాంట్రాక్ట్ కార్మికుల తొలగింపుపై తొలిగిన ప్రతిష్టంభన

గాజువాక, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త

విశాఖ ఉక్కు కర్మాగారంలో 30శాతం మంది కాంట్రెక్టు కార్మికులను తగ్గించాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ఆదశాల మేరకు ఉక్కులో విధులు నిర్వహిస్తున్న 4వేల కాంట్రాక్ట్ కార్మికులను యాజమాన్యం తొలగించింది. విధుల నుంచి తొలగించ పడ్డ ఉక్కు కాంట్రాక్ట్ కార్మికులు స్టీల్‌ప్లాంట్‌మెయిన్‌గేటు బిసి గేట్‌ల వద్ద శనివారం ఆందోళన దిగారు. ఉక్కు కాంట్రాక్ట్ కార్మికులు ఉక్కు కార్మిక సంఘాల నేతలు ఈ విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే టీడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ఎంపీ శ్రీభరత్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకువెళ్ళారు. ముఖ్యమంత్రి కాంట్రాక్ట్ కార్మికుల సమస్యను కేంద్ర ఉక్కు శాఖ మంత్రి హెచ్‌డి కుమారస్వామికి విషయాన్ని తెలియపరిచడంతో కేంద్రం మంత్రి వెంటనే స్పందించి ఉక్కు శాఖ సంయుక్త కార్యదర్శి ద్వారా స్టీల్‌ప్లాంట్ యాజమాన్యానికి కాం ట్రాక్ట్ కార్మికులను విధుల్లోకి తీసుకొమ్మని ఆదేశించడంతో కాంట్రాక్ట్ కార్మికులు విధుల్లోకి హాజర య్యారు. ఇదిలా ఉండగా స్టీల్‌ప్లాంట్ అఖిల పక్ష కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా కార్మిక నేతలు మాట్లాడుతూ ఉక్కు యాజమాన్యం ఏక పక్షంగా 4వేల మంది కాంట్రెక్ట్ కార్మికులను తొలగించడం సరైంది కాదన్నారు. కొత్త కార్మికులను రిక్రూట్ మెంట్ చేసుకునేది పోయి ఉన్న కార్మికులను తొలగించడం తగదన్నారు. ఉక్కు యాజమాన్యం తొందరపాటు చర్యను కార్మిక సంఘాల తప్పుపట్టాయి. ఈ ధర్నాలో కార్మిక సంఘాల నేతలు డి ఆదినారాయణ కెఎస్ఎన్ రావు జె రామకృష్ణ జె అయోధ్యరామ్, యు రామస్వామి, కారు రమణ, ఎం మహాలక్ష్మీ నాయుడు, బి డేవిడ్ వరసాల శ్రీనివాసరావు కె పరంధామయ్య విల్లా రామ్మోహన్‌కుమార్, నమ్మి సింహాద్రి గుమ్మడి నరేంద్ర ఉక్కు నిర్వాసిత నాయకులు పులి వెంకటరమణారెడ్డి, పివి రమణమూర్తి విశాఖ స్టీల్ ప్రాజెక్టు కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి మంత్రి రవి, ఉక్కు నిర్వాసిత నాయకులు కాంట్రాక్ట్ కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ఉక్కు పిడికిలి బిగిద్దాం..

విశాఖపట్నం, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త

స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా అక్టోబర్ 2న జరిగే భారీ ర్యాలీని విజయవంతం చేయాలని ఉత్తరాంధ్ర ప్రజా సంస్థ కన్వీనర్ వివి రమణమూర్తి పిలుపునిచ్చారు. ఉత్తరాంధ్ర ప్రజా సంఘాల నాయకులతో కలిసి శనివారం పౌరగ్రంధాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ప్రజా ఉద్యమ ర్యాలీకి సంబందించిన దూకకుడు పెంచుతున్న సమయంలో ఉత్తరాంధ్ర ప్రజా సంఘాలు ఏకం కావలసిన సమయం ఆసన్నమైందన్నారు. విజయనగరం , శ్రీకాకుళం, విశాఖ జిల్లాల ప్రజా సంఘాలన్నీ కలిసి మహా ఉద్యమంలా డాబాగార్డెన్స్‌లోని అంబేద్కర్ విగ్రహం నుంచి జీవీఎంసీ గాంధీ విగ్రహం వరకు పెద్ద ఎత్తున ర్యాలీ ఉదయం 9గంటల కు ప్రారంబమవుతుందని తెలిపారు. అనంతరం జివిఎంసీ గాంధీ విగ్రహం వద్ద తదుపరి కార్యక్రమం కోసం తీర్మానం చేసి లక్ష మందితో ర్యాలీ చేయడానికి నిర్ణయం తీసుకుంటామన్నారు. ఉత్తరాంధ్ర ప్రధాన ఆయువు స్టీల్ ప్లాంట్‌ను ఎట్టి పరిస్థితుల్లో ప్రవేట్ పరం కానివ్వమనిస్పష్టం చేశారు. గ్రామాలను ప్రాణాలను త్యాగం చేసి స్టీల్ ప్లాంట్‌ను ఏర్పాటు చేసుకున్నామని ఆంధ్రుల హక్కు విశాక ఉక్కు ను కాపాడడం కోసం ఉద్యమంలో అందరూ భాగస్వామ్యం కావాలని కోరారు. కేంద్రం రాష్ట్రంలోనే రాజకీయ నాయకుల మాటలన్నీ అవాస్తవాలని గందరగోళానికి గురిచేస్తున్నారని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వానికి పన్నుల చెల్లింపుల్లో ముందుండే పరిశ్రమ విశాఖ ఉక్కు అని దానిని కావాలని మోడీ ప్రభుత్వం నీర్వర్యం చేసి ప్రవేటీకరణ చేయాలని కుట్ర పన్నుతొందని ఆందోళన వ్యక్తంచేశారు. 4090మందిని తొలగిస్తే వారి పరిస్థితి ఏమిటని ఆవేదన వ్యక్తం చేశారు. అక్రమ హామీలతో కార్మికులను పక్కదారి పట్టిస్తూ ప్రవేటీకరణ కు కే ంద్రం సిద్ధమవుతోందని తెలిపారు. సొంత గనులు కేటాయించి రూ.పది వేల కోట్లు కేటాయిస్తే రేపటి నుండే లాభాల్లో ప్లాంట్ ఉంటుందని వెల్లడించారు. రూ.5వేల కోట్ల పెటుబడితో స్టీల్‌ప్లాంట్ ప్రారంభమై లక్ష కోట్లకు పైగా లాభాల బాత పట్టిందని ఆయన గుర్తు చేశారు. ఉత్తరా ంధ్ర ప్రజా సంస్థ ఆధ్వర్యంలో జరిగే భారీ ర్యాలీని జయప్రదం చేయాలని కోరారు. సమావేశం అనంతరం ప్రజా సంఘాల నాయులు సమావేశమై తదుపరి చేపట్టే ఉద య్యమం కార్యచరణపై చర్చించారు. సమావేశంలో ఎం లక్ష్మీ వై నూకరాజు,జె రవి, కేఎస్ చలం న్యాయవాదుల సంఘం కె పద ్మ సూర్యప్రకాష్ రవి సహృద సాహితీ ప్రధాన కార్యదర్శి చిన సూర్యనారాయణ ఉప్పల లక్ష్మణరావు కార్మిక సంఘం నాయకులు డెంకాడ ఆనంద్ సీఎంఎస్ లలిత, సూడదాసి సుధాకర్ మేడా మస్తాన్ రెడ్డి విశాఖ సిటిజన్ ఫోరం పిఎన్ తిలక్ స్టీల్‌ప్లాంట్ రిటైర్ సీనియర్ ఇంజనీర్ ఎస్ఎస్ శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

## ది బెస్ట్ ఇన్ బౌండ్ టూర్ ఆపరేటర్...హాలిడే వరల్డ్

విశాఖపట్నం, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త

పర్యాటక రంగంలో పేరొందిన హాలిడే వరల్డ్ సంస్థ మరో పురస్కారం దక్కించుకుంది 2023-24 సంవత్సరానికి ది బెస్ట్ ఇన్ బౌండ్ ఆపరేటర్ పేరిట అవార్డు అందుకుంది. పర్యాటక దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఓ ప్రత్యేక కార్యక్రమలో ఏపీ పర్యాటక మంత్రి కందుల దుర్గేష్ చేతుల మీదుగా హాలిడే వరల్డ్ ప్రతినిది కె విజయమోహన్ ఆ పురస్కారాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ఏపీ టూరిజం అసోసియేషన్‌తో పాటు ఏపీటీడీసీ చైర్మన్ ఆపురస్కరాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ఏపీ టూరిజం అసోసియేషన్‌తో పాటు ఏపీటీడీసీ చైర్మన్ బాలాజీ నూకసాని ఆ శాఖ కార్యదర్శి వినయ్ చంద్, ఎండీ అభిషేక్ కిషోర్ తదితరులకు విజయ్‌మోహన్ కృతజ్ఞతలు తెలిపారు.

## తిరుమలలో జరిగిన ఘోరాలు అపచారాలు

7వ పేజీ తరువాయి..

27పథకాలు రద్దుచేసి ఐదు సంవత్సరాలు వారికి సంక్షేమాన్ని అందకుండా చేసిన దళితుల గురించి మాట్లాడే అర్హత ఉందా అని అన్నారు మరోపక్క మాజీ చైర్మన్ కురుణాకర్‌రెడ్డి జగన్ రెడ్డి తిరుమలలో ప్రార్ధనలు చేయడానికి వెళుతున్నారని అడ్డుకోవడం భావ్యమా అని అన్నారు. మాటిమాటికి జగన్‌రెడ్డి చంద్రబాబు డైవర్షన్ పాలిటిక్స్ చేస్తూ ప్రజలను మోసం చేస్తున్నారని చెప్పడం చూస్తుంటే వింతగా ఉందని మీ అబద్ధాలను ప్రజలు నమ్మలేదు కాబట్టి ఇటీవల జరిగిన ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పి 11సీట్లు ఇచ్చి నిన్ను శాసనసభ్యులుగా మిగిల్చారని ఇప్పుడైనా ప్రభుత్వానికి సహకరించి వైయస్సార్సీపీ అధ్యక్షునిగా ప్రభుత్వానికి సూచనలు సలహాలు ఉంటే ఇవ్వండి లేకపోతే గతంలో మీరు చేసిన అవినీతి అక్రమాలు దోపిడీలు అరాచకాలుపై చట్టం తన పని తాను చేసుకుపోతుందని అన్నారు.

## భారత్‌దర్శన్‌లో భాగంగా 15 మంది ..

విశాఖపట్నం, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త

భారత్ దర్శన్‌లో భాగంగా నార్త్ ఈస్ట్రన్ పోలీస్ అకాడమీ డిప్యూటీ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీను నేమిచంద్ భాతియా ఆధ్వర్యంలో 15మంది ట్రైనీ పోలీసుల బృందం విశాఖపట్నం పోర్టులో పర్యటించింది. పోర్టు అధికారులు ట్రైనీ అధికారులకు సాదరంగా స్వాగతం పలికారు. పోర్టులో జరుగుతున్న కార్యకలాపాలు ఎగుమతులు దిగుమతులు వ్యాపార అవకాశాలు వంటి అంశాలను విశాఖపట్నం పోర్టు అధికారులు ట్రైనీ పోలీసులకు వివరించారు. పోర్టులో జరుగుతున్న కార్యకలాపాల పైన శిక్షణ లో ఉన్న పోలీసులకు అవగాహన కల్పించేందుకు ఈ యాత్రను ఉద్దేశించారు. పోర్టులో జరుగుతున్న కార్యకలాపాలను సమగ్రంగా వివరించినందుకు ట్రైనీ పోలీసుల బృందం పోర్టు అధికారులకు కృతజ్ఞతలు తెలిపింది.

## సీఎం రిలీఫ్ ఫండ్‌కు రూ.25లక్షలు

విశాఖపట్నం, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త

విజయవాడ వరద బాధితులకు సాయం చేయడానికి వైజాగ్ ఫిల్మ్ నగర్ కల్చరల్ సెంటర్ ముందుకు వచ్చింది. ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ.25లక్ష విరాళం ప్రకటించి ఆ చెక్కును విశాఖ తూర్పు ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు కు అందించారు. అనుకోని విపత్తుకు విజయవాడ తల్లడిల్లిందని బాధితులను ఆదుకోవడానికి సొసైటీ విరాళం ప్రకటించడం ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు 10రోజులపాటు వరద ప్రభావిత ప్రాంతాల్లోనే ఉంటూ సాధారణ పరిస్థితి నెలకొల్పారని ప్రశంసించారు. చెక్కును తొందర్లోనే ముఖ్యమంత్రికి అందిస్తామని చెప్పారు. కార్యక్రమంలో టీడీపీ భీమిలి ఇంచార్జి కోరాడ రాజబాబు, ఫిల్మ్ నగర్ సొసైటీ ప్రతినిధులు కాయల వెంకటరెడ్డి ఎంఎస్ఎన్ రాజు భాస్కరనాయుడు శివాజాజీ ప్రసాద్ ఎమ్ ఎన్‌రాజు నరేంద్రరెడ్డి చంద్రమౌళిప్రసాద్, బీవీఎస్ మణికంఠ పాల్గొన్నారు.

## శ్రీవెంకటేశ్వర స్వామి..

7వ పేజీ తరువాయి..

గురించి టీడీపీ ప్రభుత్వం చేసినటువంటి నీచమైన ఆరోపణలు దారుణమని ఆయన దుయ్యబట్టారు. గతంలో టీటీడీ హయాంలో 4 సార్లు లడ్డు టెండర్లు వెనక్కు పంపించారని అప్పుడు కూడా కల్తీ జరిగింది అని ఒప్పుకుంటున్నారా అని ఆయన ప్రశ్నించారు. వారు అధికారంలోకి వచ్చిన తరువాత నాలుగు టేంకర్లు వారానికి ఇప్పుడు ఏమిటి అని ఆయన ప్రశ్నించారు. స్టీల్‌ప్లాంట్‌లో 4 వేల మందికి ఉద్యోగాలు తీసివేసారు వారు రోడ్డుపడ్డారని, మరో వైపు వరదలు సైడ్ ట్రాక్ పట్టించాలని ఆలోచనలు చేస్తున్నారని తెలిపారు. వీరు వేసిన కమిటీలు కావని హైకోర్టు, సుప్రీంకోర్టు, సీబీఐ విచారణ జరపాలని ఆయన డిమాండ్ చేశారు. జగన్‌మోహన్ రెడ్డి తిరుమల స్వామివారి దర్శనం కోసం వెళ్ళుతానని చెప్పితే అడ్డుకుంటామని, అనుమతులులేవని నోటీసు ఇవ్వడం ఎక్కడైనా ఉందా అని ప్రశ్నించారు. ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి, మేయర్ గొలగాని హరివెంకట కుమారితోపాటు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా కేవీఆర్ జన్మదిన వేడుకలు

విశాఖపట్నం, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త

వైసీపీ సీనియర్ నాయకులు కాయల వెంకటరెడ్డి జన్మదిన వేడుకలు శనివారం సీతమ్మధారలో కేవీఆర్ గ్రూప్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు ఆయన అభిమానులు, పలువురు శుభాకాంక్షలు తెలిపి పుష్పగుచ్ఛాలు అందజేశారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబుతో ..

విశాఖపట్నం, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడితో లులు గ్రూప్ ఇంటర్నేషనల్ చైర్మన్ యూసుఫ్ అలీ భేటీ అయ్యారు. ఉండవల్లిలోని తన నివాసంలో మధ్యాహ్నం దాదాపు రెండు గంటల పాటు ముఖ్యమంత్రితో లులు గ్రూప్ చైర్మన్ సమావేశం అయ్యారు. ఆయనతో పాటు వచ్చిన బృందంతో రాష్ట్రంలో పెట్టుబడులపై చంద్రబాబు చర్చించారు. విశాఖలో మాల్ ,మల్టీప్లెక్స్, విజయవాడ, తిరుపతిలో హైపర్ మార్కెట్, మల్టీప్లెక్స్ నిర్మించే అంశంపై చర్చలు జరిపారు. అదే విధంగా రాష్ట్రంలో ఫుడ్ ప్రాసెసింగ్ ఇండస్ట్రీ పెట్టుబడులు పెట్టేం దుకు లులు గ్రూప్ ఆసక్తి చూపించింది. గత తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో విశాఖలో పెట్టుబడులకు లులు గ్రూప్ నాడు ప్రభుత్వంతో ఒప్పందం చేసుకుంది. అయితే తదుపరి వచ్చిన ప్రభుత్వ తీరు కారణంగా లులు గ్రూప్ ఆసక్తి చూపించలేదు. ఆ సంస్థ చైర్మన్ తన బృందంతో వచ్చి ముఖ్యమంత్రిని కలిశారు. లులు గ్రూప్ చైర్మన్‌తో సమావేశం సందర్భంగా పెట్టుబడులకు సంబంధించిన పలు అంశాలపై ముఖ్యమంత్రి వారితో చర్చించారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ తోపాటు స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌కు తాము సహకారం, ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. లులు గ్రూప్ తిరిగి ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపడంపై ముఖ్యమంత్రి ఎంతో సంతోషం వ్యక్తం చేశారు. లులు గ్రూప్ వంటి సంస్థ రాకతోపారిశ్రామిక వేత్తల్లో రాష్ట్రంలో పెట్టుబడులపై ఆసక్తి, చర్చ జరుగుతుందని ఇది రాష్ట్రానికి మేలు చేస్తుందని సీఎం అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలో లులు బృందం పర్యటించి తాము తీసుకువస్తున్న నూతన పాలసీల గురించి చంద్రబాబు లులు గ్రూప్ చైర్మన్‌కు వివరించారు. రాష్ట్రంలో మూడు ప్రాంతాల్లో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపించినందుకు ధన్యవాదాలు తెలిపారు. లులు గ్రూప్ చైర్మన్‌తోపాటు హాజరైన సంస్థ ప్రతినిధులను ముఖ్యమంత్రి సత్కరించారు.

## రెప రెప లాడే విప్లవ పతాక భగత్ సింగ్...! : టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు

భీమునిపట్నం, సెప్టెంబర్ 28, ప్రభాత వార్త



మండే అగ్ని గోళం, జ్వలించే నిప్పు కణిక, రెప రెప లాడే విప్లవ పతాక భగత్ సింగ్ అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుడు భగత్ సింగ్ 117 వ జయంతి సందర్బంగా భీమిలి జోన్ 3వ వార్డు తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి గంటా నూకరాజు ముఖ్య అతిథిగా విచ్చేసి భీమిలి మండల కార్యాలయంలో ఉన్న భగత్ సింగ్ నిలువెత్తు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన అనంతరం మాట్లాడారు. భారతదేశ ఔనత్యాన్ని దెబ్బతీసేవిధంగా ఆంగ్లేయుల పాలన సాగుతున్న రోజుల్లో వారిపై తిరుగుబాటు చేసి బ్రిటిష్ స్థావరాలను కొల్లగొట్టారని అన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు కాసరపు నాగరాజు, మారోజు సంజీవకుమార్, సంకురుభక్త జోగారావు, అప్పికొండ నూకరాజు, గండిబోయిన పోలిరాజు, బొడ్డు రమేష్, వియ్యపు పోతురాజు, కాసరపు ఎల్లాజీ, జలగడుగుల మురళి, కుప్పిల గురుమూర్తి, పైడిపల్లి నర్సింగరావు, కర్రి శివ, కృష్ణారావు మాస్టర్, కందుల సుందర్ రావు, వాసుపల్లి వంశీ, శంకర్, సత్తరవు చిన్న, మట్టా కొండ, పీతల వెంకటరావు, వాడమొదలు తవుడయ్య, చింతకాయల అశోక్, సత్య నారాయణ, రాజు, అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

## రహదారి భద్రత అందరి బాధ్యత : డిటీసీ జీసీ రాజారత్నం

గాజువాక,సెప్టెంబర్ 28,ప్రభాతవార్త



ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని,ప్రమాద రహిత నగరంగా విశాఖను తీర్చిదిద్దే బాధ్యత అందరిపై ఉందని డిప్యూటీ ట్రాన్స్ పోర్ట్ కమిషనర్ జీసీ రాజారత్నం అన్నారు. పాత గాజువాక సీఎంఆర్ సెంట్రల్ వద్ద శ్రీరామ్ ఫైనాన్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన టూ వీలర్ లోన్ అండ్ ఎక్స్చేంజ్ మేళాను శనివారం ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రహదారి భద్రత చాలా ముఖ్యమని చెప్పారు. నగరంలో లైసెన్స్ లేని అనేక వాహనాలను సీజ్ చేయడమే కాకుండా కేసులు కూడా నమోదు చేశామన్నారు. నమ్మకమైన సంస్థల ద్వారానే రుణాలు తీసుకోవాలని సూచించారు. శ్రీరామ్ ఫైనాన్స్ సంస్థ అన్ని కంపెనీల వాహనాలను ఒకే వేదికపైకి తీసుకొచ్చి మేళా ఏర్పాటు చేయడం శుభపరిణామం అని అన్నారు. పారిశ్రామికంగా ఎంతగానో అభివృద్ధి చెందుతున్న గాజువాకలో ఇటువంటి మేళాలు ఎంతగానో ప్రజలకు ఉపయోగపడతాయని చెప్పారు. అనంతరం కొత్తగా వాహనాలు కొనుగోలు చేసిన వారికి డిటీసీ చేతుల మీదుగా తాళాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో విశాఖ,గాజువాక ప్రాంతీయ రవాణా శాఖ అధికారులు వి జయప్రకాష్,శ్రీనివాస్,ఫైనాన్స్ సంస్థ ఏపీ కోస్టల్ అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్ ఈ. నాగేంద్ర,కిరణ్,వాసు,రమణరాజు, జగదీష్,సూరిబాబు,వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## సీతంలో ఘనంగా జరిగిన"పరిచయ్" ఫ్రెషర్స్ డే వేడుకలు

(మాధవధార - ప్రభాతవార్త)



స్థానిక గాజులరేగ పరిధిలో గల సీతం ఇంజనీరింగ్ కళాశాలలో"పరిచయ్" ఫ్రెషర్స్ డే సెలబ్రేషన్స్ ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జేఎన్టీయూ-గురజాడ విజయనగరం వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ జి.జె. నాగరాజు విచ్చేశారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ఒక కల ఉండాలని, దానిని సాధించడానికి కష్టపడే మనస్తత్వం ఉండాలని విద్యార్థులకు సూచించారు. అలాగే ఇంజనీరింగ్‌లోని అన్ని ప్రోగ్రామ్స్‌కు సమాన ప్రాముఖ్యత ఉందని, మీరు భవిష్యత్తులో ఉద్యోగార్థులుగా కాకుండా ఉద్యోగ సృష్టికర్తలుగా ఉండాలని ఆయన విద్యార్థులను కోరారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ మజ్జి.శశిభూషణరావు మాట్లాడుతూ విద్యార్థులు తమ కమ్యూనికేషన్ స్కిల్స్ మరియు సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించుకోవాలని, విద్యార్థులందరికీ ప్లేస్‌మెంట్‌లకు భరోసా ఇవ్వగలమని సూచించారు. వేడుకల్లో భాగంగా విద్యార్థులకు వివిధ ఆటల్లో పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు ప్రదానం చేసి, ఆరోగ్యకరమైన పోటీ స్ఫూర్తిని పెంపొందించారు. సత్య విద్యాసంస్థల సెక్రటరీ మరియు కరస్పాండెంట్ డాక్టర్ బొత్స ఝాన్సీ లక్ష్మి, ప్రిన్సిపాల్ డాక్టర్ డి. వి.రామమూర్తి, డాక్టర్ కె.శ్రీలత, సత్య డిగ్రీ, పీజీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సాయి దేవమణి, పద విశ్లేషకుడు ఆర్.ఉగ్ర నరసింహం, పాల్గొన్నారు.అత్యంత ఆకర్షణీయమైన సాంస్కృతిక ప్రదర్శనలు, అనేక రకాల వినోదభరితమైన కార్యక్రమాలు, మంత్రముగ్ధులను చేసే నృత్య ప్రదర్శనలు, శ్రావ్యమైన సంగీత ప్రదర్శనలు మరియు ఆకర్షణీయమైన స్కిట్‌లు ప్రేక్షకులను ఉర్రూతలూగించాయి, పండుగ వాతావరణాన్ని కలిగించాయి.

## మరోసారి రాజుకున్న మధురవాడ వారపు సంత వివాదం

(విశాఖపట్నం - ప్రభాత వార్త)



మధురవాడ వారపు సంత వివాదం మరోసారి రాజుకుంది.. మధురవాడ హైవే సర్వీస్ రోడ్డులో ఉన్న వారపు సంతను గతంలో మాతో చోటకి మార్చడానికి ప్రయత్నించి విఫలమైన సంగతి తెలిసిందే.. ఈ మేరకు మధురవాడలో ట్రాఫిక్ సమస్య విపరీతంగా పెరిగిపోవడంతో అందులోనూ శనివారం వారాంతపు సంత కారణంగా ట్రాఫిక్ రద్దీ వలన వాహనచోదకులు అవస్థలు పడుతుండడంతో మరో సారి సంత మార్పిడి అంశం తెరమీదకు వచ్చింది. అధికారులు వారపు సంతను కొమ్మాది మాస్టర్ ప్లాన్ రోడ్డులో మూడుగుడుల వెనుక పరిసర ప్రాంతాలలోకి తరలించాలని నిర్ణయించారు. ఈ నిర్ణయాన్ని వర్తకులు, సీఐటియూ నాయకులు తీవ్రంగా వ్యతిరేఖించారు. శనివారం ఉదయం 11 నుంచి 1గంట వరకు పలు దఫాలు జీవీఎంసీ, పోలీసు అధికారులు, టీడీపీ నాయకులు వ్యాపారులు, సీఐటీయూ నాయకులతో చర్యలు జరిపారు. కొమ్మాది రోడ్డులోకి కాకపోతే, ఆఫీసు సమీపంలోనే ఉన్న దేవాశాఖ భూమి లేదా కరెంటు ఆఫీసు సమీపంలో ఉన్న ఖాళీ స్థలంలోకి వెళ్లాలని జెడ్సీ సింహాచలం, పోలీస్ అధికారులు, టీడీపీ నాయకులు మొల్లి లక్ష్మణరావు, వాండ్రాసి అప్పలరాజు తదితరులు కోరారు. దీనికి వ్యాపారులు అంగీకరించలేదు. ఇదే స్థలంలో ఆదివారం అయినా నిర్వహించుకోవడానికి అవకాశం ఇవ్వాలని, లేదంటే తాము రోడ్డున పడతామని భీష్మించుకు కూర్చున్నారు. చర్చలు విఫలం కావడంతో వ్యాపారులు సీఐటీయూ ఆధ్వర్యంలో ఆఫీసు బైట బైఠాయించారు. అయినా సీఐటియూ నాయకులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అధికారులు శాంతించడంతో సాయంత్రం సంత యధా విధిగా నిర్వహించారు.

## బీచ్‌లో పర్యాటకులను రక్షించిన లైఫ్ గార్డులు

(విశాఖపట్నం - ప్రభాతవార్త)



విశాఖపట్నం ఆర్కే బీచ్‌లో మునిగిపోతున్న ఇద్దరు పర్యాటకులను జీవీఎంసీ లైఫ్ గార్డులు రక్షించారని జీవీఎంసీ అదనపు కమిషనర్ డి.వి.రమణమూర్తి శనివారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు చెందిన ఐదుగురు స్నేహితులు శనివారం నగరంలో ఆర్కే బీచ్ లో సరదాగా గడిపేందుకు వచ్చారని, వారిలో ఇద్దరు స్నేహితులు పార్వతీపురం మన్యం జిల్లాకు చెందిన సోమ్మూరి రంగారావు (21), చిత్తూరు జిల్లాకు చెందిన కొంపిలి చైతన్య (21) రిప్ కరెంటులో పడి బీచ్ లోపలికి వెళ్ళిపోతూ మునిగిపోతున్న వారిని నగరంలో బీచ్ ప్రాంతాల్లో నిత్యం నిఘాలో ఉంటున్న జీవీఎంసీ లైఫ్ గార్డ్స్ ఎం.ధనరాజు, ఎం.నవీన్‌లు గమనించి వారిని రక్షించి బయటకి తీసుకువచ్చి మిగిలిన స్నేహితులకు అప్పగించగా పోలీసులు వారికి కౌన్సిలింగ్ ఇచ్చి పంపించడం జరిగినదని అదనపు కమిషనర్ తెలిపారు.విశాఖ నగరానికి విచ్చేస్తున్న సందర్శకులు, పర్యాటకులు, విహార యాత్రికులు, నగర ప్రజలు విశాఖ సముద్రతీరాలను, అందాలను తిలకిస్తూ ఆహ్లాదకరమైన వాతావరణాన్ని ఆస్వాదించాలన్నారు, అంతే కాకుండా సముద్రంలో స్నానా లకు వెళ్లి ప్రమాదాలకు గురికాకూడదని, సముద్ర తీరాలలో జీవీఎంసీ హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసినప్పటికీ సందర్శకులు బీచ్‌లలో స్నానానికి దిగి లోతట్టు ప్రాంతాలకు వెళ్లి ప్రమాదాలకు గురవు తున్నారని, ఎవరూ కూడా సముద్ర తీర ప్రాంతం వెంబడి బీచ్ లలో స్నానాలకు వెళ్ళి తమ ప్రాణాలకు అపాయం కలిగించుకోరాదని అదనపు కమిషనర్ ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

## జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తమ్మిరెడ్డి శివశంకర్‌కు అభినందనల వెల్లువ

గాజువాక,సెప్టెంబర్ 28,ప్రభాతవార్త



జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తమ్మిరెడ్డి శివశంకర్‌కు ఆంధ్రప్రదేశ్ మైక్రో స్మాల్ మీడియం ఎంటర్ప్రైజ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్గా నియమితులైన సందర్భంగా గాజువాక జనసేన పార్టీ శ్రేణులు అభినందనలు తెలిపారు. శనివారం నగరంలోని ఆయన నివాసంలో కలిసి పుష్పగుచ్చనిచ్చి శాలువా కప్పి అభినందనలు తెలియజేసారు. అభినందనలు తెలియజేసిన వారిలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు గుంటూర్ నరసింహమూర్తి, మిస్టర్ ఇండియా స్వర్ణ పతాక విజేత తుమ్మల శ్రీనివాసరావు (మాజీ ఇండియన్ నేవీ బాడీ బిల్డర్), మజ్జి సంతోష్ కుమార్, మజ్జి భాస్కర్ ప్రసాద్, మారెడ్డి అవినాష్ తదితరులు ఉన్నారు.

## వరద ప్రభావిత ప్రాంతాలలో పర్యటించిన వైకాపా నేతలు

గూడెంకొత్తవీధి సెప్టెంబర్ 28 ప్రభాతవార్త



వరద కష్టాలతో కొట్టుమిట్టాడుతూ కన్నీటి వేదనతో మదన పడుతున్న బాధితులను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫల మైందని వైకాపా నేతలు ఎమ్మెల్సీ కుంభ రవిబాబు,ఎంపీ తనుజారాణి,ఎమ్మెల్యే విశ్వేశ్వరరాజు అన్నారు. శనివారం వైకాపా నేతలు ఉమ్మడి విశాఖ జెడ్పీ చైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర, అరకు ఎమ్మెల్యే రేగం మత్యలింగం, పాడేరు మాజీ ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి జిల్లా నాయకులతో జీకేవీది మండలంలో గుమ్మిరేవుల, మాదిమాళ్ళు, దారకొండ,సప్పర్ల వరద ప్రభావిత ప్రాంతాలలో పర్యటించారు.పంట పొలాలను సందర్శిం చి పంటలు కోల్పోయిన రైతులకు భరోసా కల్పిస్తూ మేమున్నామంటూ ధైర్యాన్నిచ్చారు. బాధితులకు లవ్ అండ్ కేర్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులు నగదు అందజేశారు. ఈ సందర్భంగా వైకాపా నేతలు మాట్లాడుతూ ఇంత ఘోర విపత్తు సంభవించి ఇల్లులు కోల్పోయి తీవ్ర ఆస్తినష్టం సంభవించిన ప్రభుత్వం గిరిజనులకు సహాయం అందించడంలో ఆదుకోవడంలో విఫలమైందని మండిపడ్డారు. తూతూ మంత్రంగా హడావిడి చేసి చేతులు దులుపుకున్నారని ఇది కూటమి ప్రభుత్వానికి తగునా అంటూ ప్రశ్నించారు. ఇంత ఘోర విపత్తు తమను కలిసి వేసిందని గతంలో ఇటువంటి విపత్తును గిరిజన ప్రాంతాలలో చూడలేదన్నారు.తీవ్రమైన వరద కారణంగా వాగులు ఉప్పొంగి అనేకమంది సర్వం కోల్పోయారని సుమారు 40 ఎకరాల పంట పొలాలపై ఇసుక మేటలు వేయడంతో పంట పొలాలు పూర్తిగా ధ్వంసం కావడంతో రైతులు పంటలను కోల్పోయారన్నారు. నష్టపోయిన రైతులకు ఎకరాకు 5 లక్షల చొప్పున నష్టపరిహారం అందించాలని వరద ప్రభావం కారణంగా బాధితులు కాబడ్డవారికీ తక్షణమే న్యాయం జరిగేలాగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు. జిల్లా నేతలు ఎంపీపీలు, జడ్పిటిసిలు, సర్పంచులు, వైయస్సార్సీపి శ్రేణులు పాల్గొన్నారు.

## సెప్టెంబరు 30 లోగా ఆస్తి, ఖాళీ స్థలాల పన్నులను చెల్లించండి

### జీవీఎంసీ డిప్యూటీ కమిషనర్ రెవెన్యూ ఎతస్.శ్రీనివాస్

(విశాఖపట్నం - ప్రభాత వార్త)

జీవీఎంసీకి చెల్లించవలసిన ఆస్తి, ఖాళీ స్థలాల పన్నులను సెప్టెంబర్ 30వ తేదీలోగా చెల్లించాలని జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్ ఆదేశాల మేరకు జీవీఎంసీ డిప్యూటీ కమిషనర్ రెవెన్యూ ఎస్.శ్రీనివాస్ శనివారం పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు.మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ పరిధిలో గల ఆస్తి, ఖాళీ స్థలాల పన్ను చెల్లింపు దారులు 2024-25 మొదటి అర్థ సంవత్సరమునకు చెల్లించవలసిన ఆస్తి, ఖాళీ స్థలాల పన్నులను సెప్టెంబర్ 30 తేదీలోగా చెల్లించాలని డిసిఆర్ ఎస్.శ్రీనివాస్ తెలిపారు. అలాగే ఆస్తి, ఖాళీ స్థలాల పన్నులతో పాటు, నీటి చార్జీలను కూడా సకాలంలో చెల్లించి మహా విశాఖ నగర పాలక సంస్థ అభివృద్ధికి సహకరించవలసిందిగా ఆయన కోరారు. ఆస్తి, ఖాళీ స్థలాల పన్నుల బకాయలు, నీటి చార్జీల బకాయిలను బకాయిదారులు వెంటనే చెల్లించి చట్ట ప్రకారం జీవీఎంసీ తీసుకొను చర్యలను నివారింపు చేసుకొనవలసినదిగా డిసిఆర్ తెలిపారు. ఆస్తి,ఖాళీ స్థలాల పన్నుదారులు సకాలంలో పన్నులను చెల్లించని యెడల వడ్డీ భారానికి గురి కాగలరని ఆయన సూచించారు.

## రేబిస్ వ్యాధి ప్రాణాంతకారమైనదని.. టీకా ఒక్కటే నివారణకు మార్గం

గాజువాక,సెప్టెంబర్ 28,ప్రభాతవార్త



జీవీఎంసీ 40వ వార్డులో గల పశు వైద్యశాల నందు శనివారం ప్రపంచ రేబిస్ డే సందర్భంగా పెంపుడు కుక్కల యజమానులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వార్డు కార్పొరేటర్ గుండపు నాగేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ రేబిస్ వ్యాధి ప్రాణాంతకారమైనదని ఈ వ్యాధికి టీకా నివారణ ఒక్కటే మార్గమని అందుచేత పెంపుడు కుక్కలకు రేబిస్ వ్యాధి టీకాలను ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా వేయించాలని కోరారు. జీవీఎంసీ వెటర్నరీ డాక్టర్ సునీల్ కుమార్ మాట్లాడుతూ రేబిస్ వ్యాధి టీకాలు ఫ్రీగా ఆస్పత్రిలో వేయడం జరుగుతుందని కావున ప్రతి ఒక్కరూ వారి వారి పెంపుడు కుక్కలను తప్పనిసరిగా తీసుకొచ్చి టీకాలు వేయించాలని కోరుతూ మనుషులను కరిసిన కూడా ఒక విధంగా ఈ టీకా వేయించడం వల్ల ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు. 45 పెంపుడు కుక్కలకు రేబిస్ టీకాలు వేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలకృష్ణ, నరసింహమూర్తి, పెంపుడు కుక్కల యజమానులు పాల్గొన్నారు.

## కంచరపాలెం సీఐగా చంద్రశేఖర్ బాధ్యతలు స్వీకరణ

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



కంచరపాలెం లాండ్ ఆర్డర్ సీఐగా వి.చంద్రశేఖర్ బాధ్యతలు స్వీకరించారు. 1998 బ్యాచ్‌కు చెందిన ఆయన ఎస్ఐగా విజయనగరం జిల్లా బలిజిపేట, సాలూరు, కొమరాడ స్టేషన్‌లలో విధులు నిర్వహించారు. అనంతరం 2010లో సిఐగా పదోన్నతి పొందిన ఆయన కొత్తవలస, విజయనగరం, పలాస, రణస్థలం తదితర ప్రాంతాల్లో విధులు నిర్వహించి ప్రస్తుతం రేంజ్ విఆర్ నుండి కంచరపాలెం లాండ్ ఆర్డర్ సిఐ గా బదిలీపై వచ్చారు. సిఐ చంద్రశేఖర్‌కు స్టేషన్ సిబ్బంది పుష్ప గుచ్చాలు అందజేసి అభినందనలు తెలియజేశారు. అనంతరం స్టేషన్ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించిన ఆయన పెండింగ్ కేసులపై ఆరా తీశారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ నేర నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించి సిబ్బందిని సమన్వయ పరుస్తూ ముందుకు వెళ్తామన్నారు. రౌడీషీటర్స్ ఆగడాలకు చెక్ పెడుతూ, నేరాల నివారణకు కృషి చేస్తామని తెలిపారు.

## నేడు 69వ వార్డులో ఉచిత మెగా వైద్య శిబిరం



గాజువాక,సెప్టెంబర్ 28,ప్రభాతవార్త

జీవీఎంసీ 69వ వార్డ్ తుంగ్లాం శ్రీ విజయ రాఘవ స్వామి ఆలయం ప్రాంగణం వద్ద ఆదివారం ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. వార్డ్ కార్పొరేటర్ కాకి గోవిందరెడ్డి ఆధ్వర్యంలో మెడికవర్ సౌజన్యంతో ఉదయం 9.30గం.లకు ఉచిత మెగా శిభిరం ప్రారంభమవుతుందని, ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి,మందులను ఉచితంగా అందజేయబడునని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు స్ఫూర్తి హెల్త్ ఎడ్యుకేషన్ అసోసియేషన్ ప్రతినిధులు కోరారు.

## కోలాట నాట్య కళను అభ్యషించటం ఒక వరం

గాజువాక,సెప్టెంబర్ 28,ప్రభాతవార్త

కోలాట నాట్య కళను అభ్యషించటం ఒక వరం అని, అలాంటి కళ అంతరించపోకుండ కాపాడుకుంటామని ప్రముఖ కోలాట నాట్య గురువు ఆకుల లొవ రాజేశ్వరి అన్నారు. జీవీఎంసీ 58వ వార్డు గుల్లలపాలెం, శ్రీ కృష్ణుడు గుడి వద్ద శనివారం సాయింత్రం రాజరాజేశ్వరి కోలాట నాట్య కళా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కోలాట నాట్య కళపరిచయ వేధిక జరిగింది. కోలాట గురువు ఆకుల లొవ రాజేశ్వరి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి అతిధులుగా జిల్లా అగ్నికుల సంఘ అధ్యక్షులు మాతా వెంకటరమణ, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ లక్ష్మి నారాయణ, ఉపాధ్యక్షులు కొప్పాడి బలరాముడు, వార్డు మాజీ కార్పొరేటర్ శ్రీరం ఉమామహేశ్వరి తదితరులు పాల్గొని మాట్లాడుతూ కోలాట ప్రదర్శన ఎక్కడ జరుగుతుందో అక్కడ దేవతలు కొలువుదీరుతారు అన్నది ఒక నమ్మకం అని, దైవ మందిరాల వద్ద ఆ దేవతమూర్తుల చెంత ఇలాంటి కోలాట నాట్య కళలు ఒకనాడు జరిగేవన్నారు. సుమారు 20కి పైగా కోలాట నాట్య బృందాలు ఇక్కడ పలు దేవుని పాటలకు నృత్యాలను చేసి ఆహుతులను ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో నాట్య కళాకారులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## సమర్ధవంతంగా పోలీసింగ్ నిర్వహించాలి

### మత్తు పదార్థాలు రవాణా జరగకుండా పూర్తిగా నిరోధించాలి -అసాంఘిక కార్యకలాపాలు జరుగకుండా పూర్తిగా నివారించండి -ఈవ్ టీజింగ్, ట్రిపుల్ రైడింగ్, రాష్ డ్రైవింగ్‌లు చోటు చేసుకోకుండా పటిష్ట చర్యలు చేపట్టండి -నెలవారీ రివ్యూ సమావేశంలో పోలీస్ కమిషనర్ శంఖబ్రత

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



నూతన సాంకేతికతను వినియోగించుకొని పోలీసింగ్‌ను మరింత సమర్ధవంతంగా నిర్వహించాలని పోలీస్ కమిషనర్ శంఖబ్రత పోలీస్ అధికారులకు సూచించారు. శనివారం పోలీస్ సమావేశ మందిరం లో పోలీసు ఉన్నతాధికారులతో కలిసి ఏడీసీపీలు నుండి ఇన్స్పెక్టర్ స్థాయి అధికారులతో నెలవారీ రివ్యూ సమావేశం నిర్వహించారు.. ఈ సందర్భంగా పరారీలో ఉన్న నేరస్తులను కనిపెట్టి అరెస్టు చేసేలా, నేరాలలో విచారణ త్వరితగతిన చేసి కేసులను చేదించేలా పలు మెళుకువలపై అవగాహన కలిగించారు. ఎన్డిపిఎస్ కేసులు నమోదు చేసేటప్పుడు కఠిన శిక్షలు పడేలా, కేసులను పటిష్టముగా నమోదు చేసేందుకు ఆయా ఎన్డిపిఎస్ చట్టాలపై పూర్తి అవగాహన కల్పించారు. ఎన్డిపిఎస్ యాక్ట్‌లో నేరం పునరావృతం చేస్తే కఠినముగా వ్యవహరిస్తూ పి.డి యాక్ట్ నమోదు చేసేలా, షీట్లు తెరిచే విధముగా, ఇతర చర్యలపై పబ్లిక్ ప్రాసిక్యూటర్లతో అవగాహన కల్పించారు.అలాగే బడ్స్ యాక్ట్ పైన అవగాహన కల్పించారు. నగరంలో అనధికారిక డిపాజిట్లను సేకరించే వారిపై, అనధికారిక చీటీలు /ఫండ్‌లు నిర్వహించే వారిపై చట్ట ప్రకారం ఏ విధమైన చర్యలు తీసుకోవాలో, వారి బారిన పడి మోసపోయిన బాధితులకు ఏవిధముగా న్యాయం చేయుటకు వీలు కలుగుతుందో, నిందితుల ఆస్తులు జప్తు చేసి బాధితులకు న్యాయం చేసే చట్టపరమైన పద్ధతులను అనుభవజ్ఞులైన పబ్లిక్ ప్రాసిక్యూటర్లతో వివరిస్తూ అవగాహన కల్పించారు. అలాగే ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో యాక్టీవ్‌గా ఉన్న రౌడీ షీటర్లు, వారిపై పెడుతున్న నిఘా చర్యలను ఆరా తీశారు. ఎన్డిపీఎస్ కేసు వివరాలను సమీక్షించి, మాదక ద్రవ్యాలు రవాణా జరగకుండా పూర్తిగా నిరోధించాలని తెలిపారు. ట్రాఫిక్, క్రైమ్, లా అండ్ ఆర్డర్ లకు నిర్వహించి ఆయా విభాగాల పనితీరును ఆయన పూర్తిగా సమీక్షించారు. టోల్ ఫ్రీ నంబరుకు వచ్చిన ఫిర్యాదులు ఆధారముగా పలు సమస్యాత్మక ప్రాంతాలను తెలియజేసి, చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతీ స్టేషన్ పరిధిలో ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు జరుగకుండా పూర్తిగా నివారించాలని, నిర్మానుష్య ప్రాంతాలను, సమస్యాత్మక ప్రాంతాలను పరిశీలిస్తూ విజిబుల్ పోలీసింగ్, పికేట్, అవసరం మేరకు డికొయ్ టీంలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. శాంతి భద్రతలు పూర్తి అదుపులో ఉండాలనీ, గంజాయి ఎక్కడా ఉండరాదని, ఈవ్ టీజింగ్, ట్రిపుల్ రైడింగ్, రాష్ డ్రైవింగ్ వంటి ఏ స్టేషన్ పరిధిలోనూ చోటు చేసుకోకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని, అందుకు అదనంగా వెహికల్, మెన్ ఇతర అవసరాలు ఏమైనా ఉన్నచో తనకు తెలియ జేయాలని తెలిపారు.సీజ్ వెహికల్స్ భద్రపరుచుటకు డంపింగ్ యార్డు ఏర్పాటుకు చర్చలు జరిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమంలో ఫిర్యాధులు స్వీకరిస్తున్న తీరు, విచారణ చేసి పరిష్కరిస్తున్న విధానాలపై పలు ముఖ్య కార్యాచరణను తెలిపి తక్షణమే ఆచరణలో పెట్టాలని తెలిపారు. అన్ని పోలీస్ స్టేషన్ల లో కేసులు నమోదు చేస్తున్న తీరు, అధికారులు ఫిర్యాదుదారులతో ప్రవర్తిస్తున్న తీరుపై ఆరా తీసి, తగు ఆదేశాలు జారీ చేశారు.పోక్సో కేసుల పైన ఆరా తీశారు, నగరంలో క్రైమ్ రేటు తగ్గు ముఖం పట్టేలా రాత్రి పూట నిఘా మరింత పటిష్టం చేయాలనీ తెలిపారు. విజిటర్స్ మానిటరింగ్ సిస్టమ్ ను పూర్తిగా లా అండ్ ఆర్డర్, క్రైమ్ సిబ్బంది వినియోగిస్తూ నిందితులను మరింత వేగముగా గుర్తించాలని తెలిపారు. సైబర్ క్రైమ్ పై మరింత బలోపేతం చేసే చర్యలపై చర్చించారు, ప్రజలకు పూర్తి అవగాహన అయ్యేలా మరిన్ని అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. పలు కొత్త సాఫ్ట్ వేర్ లను తీసుకొని వినియోగించాలని సూచించారు. ఉమెన్ సేఫ్టీకు ప్రధమ ప్రాధాన్యత ఇవ్వాలని, మహిళల పైన వేదింపులు, మహిళ మిస్సింగ్ సంబంధిత కేసులలో జాప్యం లేకుండా తక్షణమే స్పందించి ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానంలో వారితో వ్యవహరించాలన్నారు,పోక్సో కేసుల పైన ఆరా తీశారు. లోక్ ఆధాలత్ నందు గతంలో కంటే మరిన్ని ఎక్కువ కేసులు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. నగరంలో పోలీస్ స్టేషన్లో పెండింగ్లో ఉన్న కేసుల వివరాలు, కేసు పెండింగ్ ఉండడానికి గల కారణాలు తెలుసుకొని సదరు పెండింగ్లో ఉన్న కేసులను సత్వరమే పరిష్కరించివలసిందిగా ఆదేశించారు, క్రైమ్, ట్రాఫిక్ విభాగాల పనితీరు సమీక్షించారు.కోర్టు తీర్పు వెలువరించిన కేసుల వివరాలు తెలుసుకున్నారు. వచ్చే నెల నిర్వహించబోవు రివ్యూ మీటింగ్ నందు ప్రతి పోలీస్ స్టేషన్ గత నెల కంటే మెరుగ్గా, క్రైమ్ తగ్గు ముఖం పట్టే విధముగా పోలీసింగ్ ఉండాలని తెలిపారు. పబ్లిక్ ప్రాసక్యూటర్లతో పరస్పర సమావేశం నిర్వహించి, పలు చట్టపరమైన అంశాలపై సందేహాలను నివృత్తి చేసుకొని, కేసులను మరింత సమర్ధవంతముగా నమోదు చేసేలా, కన్విక్షన్ పడే అవకాశాలు పెంచేలా చర్యలు తీసుకున్నారు. ఈ సమావేశంలో జాయింట్ సీపీ కే.ఫక్కీరప్ప, ,డి.సి.పి-1(ఎల్ అండ్ ఓ) అజితా వేజెండ్ల, డి.సి.పి-2(ఎల్ అండ్ ఓ) తుహిన్ సిన్హా, డి.సి.పి(క్రైమ్స్) కే.లతా మాధురి, నగర ట్రాఫిక్ ఉన్నతాధికారులు, నగర ఏ.డి.సి.పిలు, సంబంధిత ఏ.సి.పి లు, స్టేషన్ ఎస్.హెచ్.ఓలు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## విశాఖలో సీబీఐ సోదాలు .. పలు కాల్ సెంటర్లలో రికార్డుల పరిశీలన

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

విశాఖలో పలు కాల్ సెంటర్‌లపై సీబీఐ సోదాలు నిర్వహించింది. ఢిల్లీ నుంచి వచ్చిన ప్రత్యేక బృందం ఈ సోదాల్లో పాల్గొని తనిఖీలు నిర్వహించారు.ఇప్పటికే దేశవ్యాప్తంగా పలుచోట్ల సీబీఐ దాడులు నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఈ మేరకు ఎడాడు, సాగర్ నగర్‌కు చెందిన అక్షయ్ పర్సనల్, ధీరజ్ జోషి, హేమంత్ శర్మ,, ప్రత్ బలి, ప్రతేష్ నవీన్ చంద్రపై కేసు నమోదు చేసినట్లు తెలుస్తోంది. విశాఖలోని కాల్ సెంటర్ లపై సీబీఐ ఎందుకు సోదాలు నిర్వహించారన్న విషయాలు తెలియాల్సి ఉంది.

## వరద బాధితులకు రూ. 4.89 లక్షలు విరాళం : ఎమ్మెల్యే



విజయనగరం, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త ప్రతినిధి :
వరద బాధితులకు రూ.4,89,481 విలువైన చెక్‌లను దాతలు తరపున విజయనగరం ఎమ్మెల్యే పూసపాటి అదితి గజపతిరాజు శనివారం జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్‌కు అందజేశారు. ఈ మొత్తంలో గంటా రవి రూ.20 వేలు, జమ్మ గ్రామసుత్లఉ 62,365, పరిణితి శ్రీ ఎడ్యుకేషనల్ సొసైటీ రూ.50 వేలు, బాలాజీ వాకర్స్ రూ.25,116, న్యూహెచ్ఎంపి విజయనగరం మినిట్రక్ ఓవర్స్, వర్కర్స్, వెల్ఫేర్ అసోసియేషన్ రూ 12 వేలు, డివిఎస్ఎ.రామరాజు పది వేలు, ఏపి ప్రైవేటు ఆన్ ఎయిడెఎడ్ స్కూల్ మేనేజ్‌మెంటు అసోసియేషన్ రెండు లక్షలు, అవనాపు విజయ్,బార్గవి యాభైవేలు, ప్రదీప్‌నగర్ ఫ్రెండ్స్ అసోసియేట్ రూ.60 వేలు అందజేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. వరదబాదితుల కోసం ఇప్పటి వరకు రూ.7,71,916 అందజేసినట్లు అదితి వివరించారు. విశాల హృదయంతో ముందుకు వచ్చిన పెద్ద మొత్తంలో విరాళాన్ని అందజేసిన దాతలను జిల్లా కలెక్టర్ అభినందించారు.

## చంద్రబాబునాయుడు పాలనలో రైతులకు అన్యాయం




గుర్ల, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త :
రాష్ట్ర పరిపాలనలో సీఎం చంద్రబాబునాయుడు ఘోర వైఫల్యం చెందారని ఎంపిపి పొట్నూరు ప్రమీల, వైకాపా జిల్లా కార్యవర్గ సభ్యుడు పొట్నూరు సన్యాసినాయుడు విమర్శించారు. శనివారం జరిగిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ అన్ని వర్గాల వారికి నేరవేర్చలేనివి హామీలు ఎన్నో ఇచ్చి అమలు చేయడం లేదని విమర్శించారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం రైతులకు ఎరువుల అందించడంలో పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు. ఎరువులుపై రైతులు పక్క జిల్లాలకు, పక్క మండలాలకు వెళ్ళాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. దళారులు ఆటోలతో గ్రామాలకు తీసుకొచ్చి అధిక ధరలకు అమ్ముతున్నారన్నారు. గత ముఖ్యమంత్రిగా వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి హయాంలో వంద రోజుల్లో 87శాతం హామీలు అమల చేసి దేశ్యానికి ఆదర్శంగా నిలిచారన్నారు. అప్పట్లో అన్ని రైతు భరోసా కేంద్రాల్లో రైతులకు ఎరువులు పూర్తిస్థాయిలో ఉండేవని గుర్తు చేశారు. చంద్రబాబునాయుడుపై నమ్మకంతో ప్రజలు గెలిపించారని హామీలు పక్కన బెట్టి వంద రోజులు పాలన ఘోర వైఫల్యం చెందిందని విమర్శించారు.

## వరద బాధితుల కోసం విరాళాలు సేకరించిన విద్యార్థులు



కురుపాం, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త :
విజయవాడ వరద బాధితుల కోసం కురుపాం శ్రీవైరిచర్ల కిశోర్ చంద్రదేవ్ విద్యార్థులు విరాళాలు సేకరించారు. శనివారం వీరి సహకరించిన 51 వేల 116 రూపాలను ఆంధ్ర యూనివర్సిటీ డీన్‌కు చెక్‌ను కిశోర్‌చంద్ర డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ వి.గురువులు వైస్ ప్రిన్సిపాల్ జి.మహేంద్ర, కళాశాల సిబ్బంది అందజేశారు. దీనికి ఆంధ్రయూనివర్సిటీ డీన్ ప్రిన్సిపాల్ని, వైస్ ప్రిన్సిపాల్‌ని కళాశాల సిబ్బందిని విద్యార్థినీ విద్యార్థులను అభినందించారు.

## వెంకన్న ఆలయంలో మాజీ డీసీఎం ప్రత్యేక పూజలు



సాలూరు, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త :
శ్రీతిరుమల తిరుపతి వెంకటేశ్వస్వామి లడ్డూ ప్రసాదాన్ని అపపవిత్రం చేసిన చంద్రబాబు పాపానికి ప్రక్షాళన కోరుతూ వై.ఎస్.కాంగ్రెస్ పార్టీ మాజీ డిప్యూటీ సీఎం పీడీక రాజన్న దొర ఆధ్వర్యంలో పట్టణంలో ఉన్న కల్యాణ వెకంటేశ్వరస్వామి ఆలంలో శనివారం ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆనంతరం ఆయన మాట్లాడుతూ శ్రీవారి లడ్డూ కల్తీ జరిగిన విషయంపై సబిఐతో విచారణ జరపాలని అలాగే హైకోర్టు, సుప్రీం కోర్టు న్యాయమూర్తులతో విచారణ చేయాలని కోరారు. అతేకాకుండా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజల మనోభావాలు దెబ్బతీసే విధంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. వైసిపి పట్టణ అధక్షుడు అప్పలనాఉడు, గిరిబాబు, పిరిడి రామకృష్ణ చండీ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ నాయకులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



రామభద్రపురం, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త :
మండలంలో బుసాయివలస గ్రామానికి చెందిన వైసిపి నాయకుడు ఒమ్మిరెడ్డి గోవింద ఇటీవల కాలంలో అమ్మ, నాన్న, అన్నయ్యలను వారం రోజుల కాల వ్యవధిలో కోల్పోవ దంతో బాధలో ఉన్న వారిని బొబ్బిలి మాజీ ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు శనివారం పరామర్శించారు. వారంలో ఒకే కుటుంబంలో ముగ్గురు వ్యక్తులు మృతి చెందడం బాధాకరమన్నారు. మృతి పట్ల ఆయన తీవ్రమైన దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అధైర్య పడవద్దని అన్ని విధాల పార్టీ అండదండలు ఉంటాయని హామీ ఇచ్చారు. ఆయన వెంట ఎంపిపి చొక్కాపు లక్ష్మణరావు, మండల పార్టీ అద్యక్షుడు అప్పికొండ లక్ష్మం నాయుడు, జిసిఎస కన్వీనర్ చింతల సింహాచలం, కిర్లశేఖర్, పత్తిగుళ్ల ఏకనాద్, చంద్రశేఖర్ ఉన్నారు.

## చంద్రబాబునాయుడుకి మంచి బుద్ధి ప్రసాదించాలి



బలిజిపేట, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త :
రాజకీయ దుర్బుద్ధితో కొన్ని రోజులుగా కూటమి ప్రభుత్వం సీఎం చంద్రబాబునాయుడు చేస్తున్నటువంటి అబద్ధపు ప్రచారాలతో వెకంటేశ్వరస్వామి వైభవాన్ని, వెంకటేశ్వరస్వామి ప్రసాదమైన లడ్డూ పవిత్రతను అపవిత్రం చేసిన క్రమంలో చంద్రబాబునాయుడు చేసిన పాపాన్ని ప్రక్షాళన చేయాలని అందుకు నేడు రాష్ట్ర వ్యాప్తంగా దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించాలని పార్టీ అధ్యక్షుడు వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి, స్థానిక మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు ఇచ్చిన పిలుపు మేరకు పార్వతీపురం నియోజకవర్గం బలిజిపేట మండల కేంద్రంలో గల శ్రీ వెంకటేశ్వరస్వామి వారి దేవాలయంలో పెద్దఎత్తున పార్టీ శ్రేణులు అంతా కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానంగా చంద్రబాబుకు మంచి బుద్ధి ప్రసాదించాలని, రాష్ట్రంలో బాగుండాలని, తిరుమల తిరుపతి దేవస్థానం ప్రాముఖ్యత, తిరుపతి లడ్డూ విశిష్టత మరింత ముందుకు తీసుకెళ్లి భక్తుల్లో నమ్మకాన్ని విశ్వాసాన్ని పెంపొందించాలని కోరుకున్నాం. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ మండల పార్టీ అధ్యక్షుడు, ఎంపిపి వైస్ ఎంపిపి ప్రజాప్రతినిధులు, సర్పంచ్, ఎంపిటిసి సభ్యులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పాచిపెంట మెయిన్ రోడ్డుకు మహర్దశ



పాచిపెంట, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త :
మండల కేంద్రమైన పాచిపెంట మెయిన్ రోడ్డు సిమ్మెంటు రోడ్డు నిర్మాణం ఎప్పటి నుంచో ఎదురు చూస్తున్న ఈ రోడ్డుకు మహర్దశ పట్టిందని పిన్నింటి ప్రసాద్ అన్నారు. నిర్మాణం పనులు సర్పంచ్ ప్రతినిధి పిన్నింటి ప్రసాద్‌బాబు, సర్పంచ్ సంతోషి, నిర్మాణం పనులు చేపట్టారు. ఈ సంద ర్భంగా సర్పంచ్ ప్రతినిధి ప్రసాద్‌బాబు మాట్లాడుతూ పంచాయతీల్లో నిధులు లేక పోవడంతో పంచాయతీ అభివృద్ధి ఆనుకున్న సమయంలో అభివృద్ధి చేయలేకపోయామని ఆయన అన్నారు. వైఎస్సార్ ప్రభుత్వంలో గ్రామ పంచాయతీలకు వచ్చిన నిధులు వేరే దానికి జగన్మోహన్‌రెడ్డి మళ్లించడంతో పంచాయతీ అభివృద్ధి గండి కొట్టిందని ఆయన అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే పంచాయతీలకు యథావిధిగా నిధులు రావడంతో ఈ పనులు చేపట్టినట్లు ఆయన తెలిపారు. గత 20 సంవత్సరాలు క్రితం దేశం హయాంలో నిర్మాణం పనులు చేపట్టి రెండు దశాబ్దాలు కావడంతో మెయిన్ రోడ్డు పూర్తిగా శిథిలం పస్తుకు గుంట గోతులు కావడంతో వచ్చే పోయే ప్రయాణీకులకు నిత్యం తీవ్ర ఇబ్బందులు పడుతుండే వారు. మళ్లీ దేశం పార్టీ హయాంలో ఈ సిమ్మెంటు రోడ్డు నిర్మాణం చేపట్టడం హర్షణీయమని పాదచారులు, ద్విచక్ర వాహనదారులు ఆనందం వ్యక్తం చేశారు.

## రాష్ట్రంలో రాక్షస పాలన నడుస్తోంది : మాజీ ఎమ్మెల్యే



శృంగవరపుకోట, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త :
రాష్ట్రంలో రాక్షస పాలన నడుస్తుందని ప్రజలు స్వేచ్ఛగా జీవించే పరిస్థితి లేదని మాజీ ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అన్నారు. తిరుమల వెంకటేశ్వర స్వామి దేవస్థానంలోని ప్రసాదం లడ్డూలో జంతువుల కొవ్వు కల్తీ జరిగిందని ముఖ్యమంత్రి చంద్రబాబు అసత్య ప్రచారం చేసే వెంకటేశ్వరస్వామి విశిష్టతను అప విత్రం చేసేందుకు వైసిపి పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ ఆదేశాల మేరకు మాజీ ఎమ్మెల్యే ఆధ్వర్యంలో శనివారం ఎస్.కోటలోని శ్రీ వెంకటేశ్వరస్వామి, దుర్గాదేవి ఆలయాల్లో ప్రత్యేక, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మాజీ సీఎం జగన్మోహన్‌రెడ్డిని రాకీయంగా నేరుగా ఎదుర్కొనే కలియుగ ప్రత్యక్ష దైవం వెంకటేశ్వర స్వామిని అడ్డం పెట్టుకుని లడ్డూలో కల్తీ జరిగిందని భక్తుల మనోభావాలను దెబ్బతీసే విధంగా చంద్రబాబు ప్రచారం చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ వేచలపు చిన రామునాయుడు, నాయకులు నెక్కల నాయుడుబాబు, వైసిపి జడ్పీటీసీ, ఎంపిపిలు, సర్పంచ్, ఎంపిటిసిలు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అమ్మవారి సిరిమాను వృక్షాలకు పూజలు



విజయనగరం, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త ప్రతినిధి :
శ్రీశ్రీశ్రీ పైడితల్లి అమ్మవారి సిరిమాను, ఇరుసుమాను వృక్షాలను బూదేవి నుంచి వేరు చేసే ప్రక్రియలో భాగంగా పెదతాడివాడలోని నిర్వహించిన పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే పూసపాటి అతిది గజపతిరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉత్తరాంధ్ర ఇలవేల్పు శ్రీశ్రీశ్రీ పైడితల్లి అమ్మవారి పండుగ సుమారు గత 250 ఏళ్ళుగా ఎంతో వైభవంగా జరుపుకుంటన్నామని, ప్రతి ఏడాది పూజారి కలలో కనిపించి అమ్మవారి సిరిమాను వృక్షాన్ని తెలపడం జరుగుతుందని, ఈ వృక్షాన్ని ప్రార్థించి శనివారం బూదేవి నుంచి వేరు చేయడం జరుగుతుంద న్నారు. 2019లో శ్రీపైడితల్లి అమ్మవారి పండుగను రాష్ట్ర పండుగగా ప్రకటించడం జరిగిందనానరు. ఈసారి రాష్ట్ర పండుగగా జరుపుకుంటున్నామని ఈ సందర్భంగా గుర్తు చేశారు. శ్రీపైడితలి అమ్మవారి పండుగ అక్టోబర్ 14వ తేదీన తొలేళ్ల ఉత్సవం, 16న సిరిమాను ఊరేగింపు జరుగుతుందన్నారు. గత ఏడాది నారా చంద్రబాబునాయుడుని అక్రమంగా అరెస్టు చేసిన సందర్భంలో ఆయనకు శ్రీపైడితల్లి అమ్మవారి పండుగ రోజు బెయిల్ రావడం జరిగిందని, ఈ ఏడాది ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు పూర్తయిన రోజున అమ్మవారి పండుగ పందిరారట వేయడం జరిగిందన్నారు. విజయనగరం ప్రజలను, రాష్ట్ర ప్రజలను శ్రీశ్రీశ్రీ పైడితల్లి అమ్మవారు ఎల్లప్పుడూ కాపాడతారని ఎమ్మెల్యే అన్నారు.

## ఆలయంలో పూజలు నిర్వహించిన అలజంగి



పార్వతీపురం, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త :
శ్రీ వెంకటేశ్వరస్వామి లడ్డూ వివాదంపై రాష్ట్ర వ్యాప్తంగా దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహిం చాలని వైసిపి అధ్యక్షుడు జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు స్థానిక మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు సారథ్యంలో జిల్లా పార్టీ అధ్యక్షుడు శత్రుచర్ల పరీక్షత్ రాజు అధ్యక్షతన నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు కలిసి శనివారం నియోజకవర్గ కేంద్రం బెలగాంలో గల కోవెల వీధిలో కొలువైన శ్రీ వెంకటేశ్వరస్వామి వారి దేవాలయం వద్దకు ర్యాలీ చేరుకుని చంద్రబాబు నాయుడుకు మంచి బుద్ధి ప్రసాదిచంఆలని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయం వెలుపల మాజీ ఎమ్మెల్యే జోగారావు విలేకర్లతో మాట్లాడుతూ రాజకీయ దుర్బుద్ధితో కొన్ని రోజులుగా కూటమి ప్రభుత్వం చంద్రబాబునాయుడు చేస్తున్నటువంటి అబద్దపు ప్రచారాలతో వెంకటేశ్వరస్వామి వైభవాన్ని, వెంకటేశ్వరస్వామి ప్రసాదమైన లడ్డూ పవిత్రతను అపవిత్రం చేసిన క్రమంలో చంద్రబాబునాయుడు చేసిన పాపాన్ని ప్రక్షాళన చేయాలని ప్రత్యేక పూజలు నిర్వహించామని అన్నారు. తిరుపతి లడ్డూపై అసత్య ప్రచారారం బెడిసిక ఒట్టడంతో దాన్నుంచి డైవర్ట్ చేసేందుకు సీఎం చంద్రబాబు చేసిన మరో కుతంత్రమే తిరుమలలో జగన్ డిక్లరేషన్ ఇవ్వాలనే కొత్త వాదన తీసుకొచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు అభిమానులు పెద్దసంక్యలో పాల్గొన్నారు.

## స్వర్ణాంధ్ర-2047 పోటీల విజేతలు వీరే



మెరకముడిదాం, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త :
బాలిక సంరక్షణ, స్వర్ణాంధ్ర-2047 అనే అంశాలపై జిల్లా విద్యాశాఖ, సమగ్ర శిక్ష వారి ఆదేశాలు మేరకు మండల స్థాయిలో స్థానిక మండల వనరుల కేంద్రంలో వ్యాసరచన, వకృత్వం, చిత్రలేఖనంపై పోటీలు నిర్వహించారు. ఈ పోటీ లలో మండలంలో గల అనిన యాజమాన్య పాఠశాలల నుంచి 30 మంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొనడం జరిగింది ఈ పోటీలు మండల విద్యాశాఖాధికారి టి దర్మశ్రీ ఆధ్వర్యంలో జరిగాయి. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.ఎల్లం నాయుడు, చినబంటుపలి ప్రదానోపాధ్యాయులు ఆల్తి రాంబాబు పోటీలో పాల్గొన్న విద్యార్థులకు గైడ్ టీచర్స్‌గా వ్యవహరించారు. ఈ పోటీల్లో విజేతలుగా బాలిక సంరక్షణ అంశంలో వ్యాసరచన, వకృత్వం పోటీల్లో స్థానిక కస్తూరిబా పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న ఎం.విజయలక్ష్మి ప్రథమస్థానంలో నిలిచింది. చిత్రలేఖనంలో ప్రథమస్థానం బురిడి మణి ప్రియ తొమ్మిది తరగతి బిళ్లలవలస, స్వర్ణాంధ్రప్రదేశ్ అంశంలో వ్యాసరచన, వకృత్వం పోటీల్లో ప్రథమ స్థానంగా రౌగు గిరిష్మా పదోతరగతి ఉత్తరావల్లి నిలిచారు. ఈ నెల 30వ తేదీ సోమవారం నాడు జిల్లాస్థాయిలో సాంస్కృతిక పాఠశాల విజయనగరంలో జరగబోయే పోటీలకు అర్హత సాధించారు. ఈ సందర్భంగా విజేతలకు మండల విద్యాశాఖాఇకారి, ఉపాధ్యాయ బృందం అభినందనలు తెలిపారు.

## తిరుమల లడ్డూలపై వచ్చేది రాజకీయ ఆరోపణలు



దత్తిరాజేరు, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త :
తిరుమల లడ్డూలుపై వచ్చే ఆరోపణలనీన రాజకీయ ఆరోపణలనే వాటిలో నిజం లేదని ఎంపిపి సింహాద్రప్పలప్ప నాయుడు అన్నారు. శనివారం శ్రీదేవి భూదేది కల్యాణ వెంకటేశ్వస్వామి ఆలయంలో పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలియుగ దైవం ఏడుకొండల వెంకటరమణ తిరుమల లడ్డూపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేసే ఆరోపణలు నిజం లేదని అవన్నీ రాజకీయ ఆరోపించని వాటిని ఖండిస్తున్నాను అని ఆయన అన్నారుఏ. ఓటమి ప్రభుత్వం ప్రభుత్వం నాయకులు మాటలు ప్రజలు గమనిస్తున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ మంత్రి అప్పలనాయుడు వైస్ ఎంపిపిలు బమ్మిడి అప్పలనాయుడు మిత్తిరెడ్డి రమేష్‌నాయుడు మండల పార్టీ అధ్యక్షుడు రాపాక కృష్ణార్జున సర్పంచ్‌లు ఎంపిటిసిలు పాల్గొన్నారు.

## కోమటివీధిలో భారీ అన్న సమారాధన

లక్కవరపుకోట, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త :
మండలంలోని ఎల.కోట మేజర్ పంచాయతీలో నిర్వ హిస్తున్న వినాయక నవరాత్రి ఉత్స వాలలో భాగంగా శని వారం బారీ అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామంలోని ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం మేళ తాళాలతో భజనలతో భక్తి పారవశ్య నృత్యాలతో ఊరేగింపుగా వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్లఉ మహిళలు పిల్లలు పాల్గొని సందడి చేశారు.

## పశువైద్య కళాశాలకు త్వరలో నిధులు

### పశు సంవర్ధక శాఖ ముఖ్య కార్యదర్శి ఎం.ఎం.నాయక్



గరివిడి, సెప్టెంబరు 28 ప్రభాతవార్త :
గరివిడి పశు వైద్యకళాశాలకు అవసరమైన నిధులు త్వరలో మంజూరు చేస్తామని, నిధులు మంజూరులో ఎలాంటి జాప్యం జరగదని ఎపి పశుసంవర్ధక శాఖ ముఖ్యకార్యదర్శి ఎం.ఎం.నాయక్ స్పష్టం చేశారు. కళాశాలలో బోధన, బోధ నేతర సిబ్బంది సమస్యలు పరిష్కార చర్యలు చేపడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు శనివారం స్థానిక పశు వైద్య కళాశాలను సందర్శించిన ఆయన కళాశాలలో జరుగుతున్న నిర్మాణ పనులనుపరిశీలించారు. పశు గణ క్షేత్రాన్ని, బాల బాలికల వసతి గృహాలను సందర్శించి విద్యార్దులతో సంభాషించారు. స్వచ్ఛతాహి సేవా కార్యక్రమాలులో భాగంగా కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఆరోగ్యకర వాతావరణం భవిష్యత్తు తరాలను అందించేందుకు విద్యార్దులు మొక్కలు నాటాలని అన్నారు. ఎన్ఎస్ఎస్ సేవా కార్యక్రమాల పట్ల ఆయన ముగ్దులయ్యారు. వలంటీర్లు, ప్రోగ్రామ్ అదికారులు ను ఆయన ప్రశంసించారు. కళాశాలలో నిర్వహిస్తున్న పలు అభివృద్ధి కార్యక్రమాలు, విద్యార్దులు సాధించిన ప్రగతిసాధించిన పతకాలు తదితర అంశాలను కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ మక్కేన శ్రీను ముఖ్యకార్యదర్శి ఎం.ఎం.నాయక్‌కు వివరించారు. కార్యక్రమంలో విద్య సంబంధాల అదికారి డాక్టర్ సుధారాణి, జాతీయ సేవా పదకం ప్రోగ్రామ్ అధికారులు డాక్టర్ షేక్ మస్తాన్ భీ, డాక్టర్ బి.ప్రకాష్ కుమార్, డాక్టర్ వైఆర్ అంబేద్కర్, డాక్టర్ జి.హరిత, డాక్టర్ఎస్ గంగునాయుడు తదితరులు పాల్గొన్నారు.

## గవర వీధిలో గ్రామ శాంతి హోమం



లక్కవరపుకోట, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త :
ఎల.కోట మండల కేంద్రంలోని గవరవీధిలో శనివారం వేద పండితులు అక్కాజోష్యుల శ్రీహరిశర్మ ఆధ్వర్యంలో గ్రామస్తులు గ్రామశాంతి కోసం చండి హోమాన్ని నిర్వహించారు. గ్రామంలో జరిగే అరిష్టాలకు నిరోదించి అందరికి శుభం చేకూరాలని అనే ఉద్దేశ్యంతో ఈ హోమాన్ని నిర్వహించారు. ఈ కారక్రమంలో గ్రామస్తులు గరవీధిలోని వారందరూ పాల్గొన్నారు.

## అక్టోబర్ 1 నుంచి సభ్యత్వ నమోదు కార్యక్రమం



చీపురుపల్లి, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త :
రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు అక్టోబర్ 1వ తేదీ నుంచి జరగబోయే తెలుగుదేశం పార్టీ సభ్యత్వం నమోదు కార్యక్రమాన్ని విజయవంతంగా చేయాలని తెలుగు దేశంపార్టీ రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామ్‌మల్లిక్‌నాయుడు అన్నారు. చీపురుపల్లిలో జరిగిన చీపురుపల్లి నియోజక వర్గస్థాయి క్లస్టర్ ఇన్‌చార్జి మండలస్థాయి నాయకులు సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ తెలుగుదేశంపార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం విజయంతం చేయసేందుకు ముందుగా క్లస్టర్ ఇన్‌చార్జి యూనిట్ ఇన్‌చార్జిలతో సమావేశాన్ని ఏర్పాటు చేసి తెలియజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రౌతు కామునాయుడు, మాజీ ఆర్ఇసిఎస్ చైర్మన్ దన్నాన రామచంద్రుడు, తాడిన సన్యాసినాయుడు, వెన్నె సన్యాసినాయుడు, కోల్ల మోతీలాల్‌నాయుడు, తిరుమలరాజు కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

విజయనగరం
పార్వతీపురం మన్యం
25 Glorious years
వార్త

## తిరుమల లడ్డూ ప్రసాదంలో అపచారం బాధాకరం

### - ఎంపీ కలిశెట్టి, ఎమ్మెల్యే లోకం నాగ మాధవి
### - రామతీర్థంలో భారీ స్థాయిలో ప్రాయశ్చిత్త హోమం



నెల్లిమర్ల, సెప్టెంబరు 28 ప్రభాతవార్త :
ప్రపంచ ప్రసిద్ధి చెందిన తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంలోని ప్రసాదానికి కల్తీ నెయ్యి వినియోగాన్ని నిరోధించలేకపోవడం వైసిపి ప్రభుత్వ అలసత్వమేనని విజయనగరం ఎంపి కలిశెట్టి అప్పలనాయుడు, ఎంఎల్ఎ లోకం నాగమాధవి, రాష్ట్ర మార్క్‌ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగా ర్రాజు స్పష్టీకరించారు.తిరుమల ప్రసాదంలో కల్తీ నెయ్యి వినియోగంలో జరిగిన తప్పిదానికి కూటమి ప్రభుత్వ పెద్దలు ఇచ్చిన పిలుపు మేరకు ప్రసిద్ధ పుణ్యక్షేత్రం రామతీర్థంలో శనివారం భారీ స్థాయిలో ప్రాయశ్చిత్త పరిహార మహాశాంతి హోమాన్ని నిర్వహించారు. సుమారు మూడుగంటల పాటు కొనసాగిన ఈ హోమంలో ఎంపీ అప్పలనాయుడు, ఎంఎల్ఎ లోకం నాగమాధవి, ఇరు పార్టీల నాయకులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ అప్పలనాయుడు, ఎంఎల్ఎ నాగమాధవి, బంగా ర్రాజు మాట్లాడుతూ తిరుమల లడ్డూ తయారీలో అపచారం జరగడం బాధాకరమని అన్నారు. జరిగిన తప్పి దానికి ప్రాయశ్చిత్త పరిహార మహాశాంతి హోమం జరిపించి వెంకటేశ్వర స్వామిని క్షమించమని కోరుతున్నామన్నారు. ఆ దేవదేవుడి ఆశీస్సులతో ప్రపంచ ప్రజలు సుఖంగా, ఆనందంగా జీవించాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో జనసేన ,టిడిపి నాయకులు,సువ్వాడ రవిశేఖర్, చనమల్లు వెంకటరమణ,కడగల ఆనంద్‌కుమార్, మహంతి చిన్నంనాయుడు, కంది చంద్రశేఖర్, పతివాడ తమ్మినాయుడు, అప్పలనారాయణ,కోటపాటి తిరుపతిరావు,తాడ్డి సత్యనారాయణ, రవ్వా నాని,నల్లి శేఖర్, తుమ్ము వెంకటరమణ, కరుమజ్జి గోవిందరావు, నవుగట్ల పైడిరాజు,పతివాడ శ్రీనివాసరావు, రామతీర్థం సేవా సంఘం ప్రతినిధులు కాటమనేని బాలాజీ,రేగాన గోవిందరావు, రిటైర్డ్ తహసీల్దార్ ఆనంద్‌కుమార్, దేవస్థానం ఇఓ వై.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## వెంకన్నస్వామి.. చంద్రబాబుకు సద్బుద్ధిని ప్రసాదించు

### - మాజీ ఎమ్మెల్యే బొత్స అప్పలనర్సయ్య



గజపతినగరం, సెప్టెంబరు 28 ప్రభాతవార్త :
ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు సద్బుద్ధిని ప్రసాదించాలని మాజీఎంఎల్ఎ బొత్స అప్పలనర్సయ్య వేడుకున్నారు. వైసిపి అధిష్టానం ఆదేశాల మేరకు స్థానిక వెంకటేశ్వర స్వామి దేవాలయంలో బొత్స అప్పలనర్సయ్య తమ పార్టీ నాయకులతో కలిసి శనివారం ప్రత్యేక్ర పూజలు చేశారు. చంద్రబాబునాయుడు పవిత్రమైన లడ్డు విషయాన్ని తన రాజకీయ లబ్ధి కోసం వాడుకుని అపచారంచేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన తప్పును క్షమించి, మంచి బుద్దిని కల్పించాలని పూజలు చేశారు. అనంతరం ఆయన విలేకర్లతో మాట్లాడారు. ఎన్నికల హామీలను ఏ ఒక్కటి అమలు చేయకుండా ప్రజల నుంచి వ్యతిరేకత వస్తుందేమోనని భయంలో తిరుపతి లడ్డు అంశాన్ని వివాదాస్పదం చేశారని విమర్శించారు. తమ అధినేత జగన్మోహనరెడ్డి తిరుపతి వెంకన్నస్వామి సన్నిధిలో ప్రమాణం చేయడానికి సిద్ధమని ప్రకటించగా, చంద్రబాబునాయుడు ఎందుకు కుటుంబ సమేతంగా ప్రమాణం చేయడానికి రావడం లేదని ప్రశ్నించారు. చంద్రబాబు ఇకనైనా నీచ రాజకీయాలు మానుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు బూడి వెంకటరావు, బెల్లాన త్రినాధరావు, మండల సురేష్, కరణం ఆదినారాయణ, కర్రి రామినాయుడు, కర్ర నానాజి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ చైతన్య స్పోర్ట్స్ శర్మిని



విజయనగరం (బొబ్బిలి), సెప్టెంబర్ 28 ప్రభాతవార్త :
బొబ్బిలి శ్రీ చైతన్య స్కూల్ స్పోర్ట్స్ శర్మిని ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా పాల్గొన్న బొబ్బిలి డిఎస్పీ శ్రీనివాస్, సిఐ సతీష్‌కుమార్‌లు విద్యార్థులకు క్రీడల అవశ్య కతను తెలియజేశారు. ఆటలు ఆడటం వల్ల ఎంతో దృఢమైన విశ్వాసం కలిగి ఉంటారని విద్యార్థులకు తెలియజేశారు. ప్రిన్సిపాల్ మురళీధర్, వైస్ ప్రిన్సిపాల్ చంద్రశేఖర్, డీన్ దుర్గా ప్రసాద్‌లు విద్యార్థులకు క్రీడలపై అవశ్యకతను తెలియజేశారు. ఇలాంటి మంచి కార్యక్రమాలు చేయడం వల్ల ఎజిఎం సురేష్, రీజనల్ కోఆర్డి నేటర్ బాలరాజు, మేనేజ్‌మెంటు తరపున పాఠశాల సిబ్బందికి అభినందనలు తెలిజేశారు. ఈ కార్యక్మంలో పిఇటి సిబ్బంది సహ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## మన ఇల్లు మన గౌరవం అవగాహన సదస్సు




మక్కువ, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త :
మండలంలోని చెముడు గ్రామంలో మన ఇల్లు మన గౌరవం అవగాహన సదస్సు శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఇల్లు పూర్తి చేయనటువంటి లబ్ధి దారులకు మంచి అవకాశం అని హౌసింగ్ ఏఈ సింహచలం అన్నారు. మండలంలో మొత్తం 526 గృహ నిర్మాణాలు వివిధ దశలలో పెండింగ్‌లో ఉన్నాయని ఆయన తెలిపారు. త్వరగా తన ఇల్లు పూర్తి చేయడానికి సలహాలు సూచనలు లబ్ధిదారులకు అందజేశారు. లబ్ధిదారులకు ఇంటి నిర్మాణానికి అవసరమైన సిమ్మెంటు, ఇనుము అందిస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బి.రాజేశ్వరి, మండల తెలుగుదేశంపార్టీ అద్యక్షుడు జి.వేణుగోపాలరావు, ఎంఈఒలు సత్యనారాయణ, శ్యామ సుందరరావు, హౌసింగ్ సిబ్బంది ఇంజనీరింగ్ అసిస్టెంట్లు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## కమ్యుటేషన్‌పై చర్చ



విజయనగరం, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త :
స్థానిక రెవెన్యూ పెన్షనర్ల సంఘం కార్యాలయంలో శనివారం ఉదయం 11 గంటల నుంచి కమ్యుటేషన్‌పై చర్చిం చడం జరిగింది. సదరు సమావేశంలో ఉమ్మిడి విజయనగరం జిల్లాశాఖ మానవహక్కుల వేదిక జిల్లా కన్వీనర్, ఎపిటిఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు బంకురు జోగినాయుడు పాల్గొని ప్రసంగించారు. సర్వీసు పెన్షనర్లకు పదవి విరమణ సందర్భంలో ఇస్తున్న కమ్యుటేషన్ విలువకు బదులుగా ప్రతీ నెల పెన్షన్ నుంచి 40 శాతం రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకుంటున్నాయన్నారు. పదవీ విరమణ అనంతరం కమ్యుటేషన్‌ను చెల్లించిన నాటి నుంచి 15 సంవత్సరాల 40శాతాన్ని నెలవారీ పెన్షన్ నుంచి మినహాయించుకోవడం వల్ల రాష్ట్ర ప్రభుత్వాలు పెన్షనర్లకు చెల్లించిన దానికంటే సుమారు రెట్టింపు వారి నుంచి వసూలు చేస్తున్నాయని ఆయన తెలిపారు. హర్యానా, తెలంగాణ, గుజరాత్ తదితర రాష్ట్రాల హైకోర్టులను సర్వీసు పెన్షనర్లు ఆశ్రయించడం వల్ల హైకోర్టు స్పందించి కమ్యుటేషన్ చెల్లించిన నాటి నుంచి 40శాతం పెన్షన్ మినహాయించడాన్ని పది సంవత్సరాలు పూర్తవ్వగాని నిలుపుదల చేయాలని మధ్యంతర తీర్పులను నిలువరించడం హర్షణీయమని ఆయన అన్నారు. ఏదిఏమైనప్పటికీ రాష్ట్ర ప్రభుత్వ అధికార యంత్రాంగం స్పందించి సానుకూల నిర్ణయం తీసుకోవాలని రెవెన్యూ రిటైర్డ్ ఉద్యోగుల సంక్షేమ సంఘం విజ్ఞప్తి చేశారన్నారు.

## చంద్రబాబు మనసు మార్చు వెంకటేశ్వరా : మాజీ ఉప ముఖ్యమంత్రి



కురుపాం, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త :
ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజలకు మేలు చేయకుండా మత కలహాలు సృష్టించే ప్రయత్నాలు చేస్తున్నారని కాబట్టి ప్రజలకు మేలు చేసే విధంగా అతని మనస్సు మార్చాలని వెంకటేశ్వ రుని వేడుకుంటూ మాజీ ఉప ముఖ్యమంత్రి పాముల పుష్ప శ్రీవాణి పూజలు నిర్వహించారు. ప్రభుత్వం ప్రజలకు ఇచ్చినటువంటి హామీలు అమలు చేయలేక ప్రపంచ ప్రసిద్ధిగాంచి పుణ్యక్షేత్రం అయినటువంటి తిరుపతి దేవస్థాన పవిత్రైన లడ్డుపై రాజకీయకం చేస్తూ మత విద్వాంసాలు రెచ్చగొడుతున్నారని పుష్పశ్రీవాణి అన్నారు. శనివారం నియోజకవర్గ కేంద్రమైన కురుపాం సమీపంలో గల కస్పా గదవలసలో ఉన్నటువంటి వెంకటేశ్వర స్వామి ఆలయంలో చంద్రబాబునాయుడు మనసుస మార్చి ప్రజలకు మంచి చేయాలని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి వంద రోజులైన ఇచ్చినటువంటి హామీలు ఏ ఒక్కటి కూడా అమలు చేయకుండా ప్రజలను పక్కదారి పట్కిటస్తూ లడ్డూ రాజకీయం చేస్తూ మత విద్వంసాలను రెచ్చగొడుతూ ప్రజల మధ్య చిచ్చు పెడుతున్నారన్నారు. లడ్డూ కల్తీ అంటున్నారని దానిపై సమగ్ర విచారణ సిబిఐతో దర్యాప్తు జరపమని మాజీ ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి డిమాండ్ చేస్తుంటే కూటమి నాయకులు సిట్ దర్యాప్తు చేయడం ఎంతవరకు సమంసజమని సిట్ అనేది వారు వేసిన కమిటీ అని దానివల్ల నిజాలు నిగ్గు ఎలా తేలుతాయన్నారు.

శ్రీకాకుళం వార్త



## టీడీపీని గ్రామగ్రామాన బలోపేతం చేయాలి



**ఆమదాలవలస, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీని గ్రామ గ్రామాల్లో మరింత బలోపేతం చేసేందుకు మరింత కృషి చేయాలని ఎమ్మెల్యే రవికుమార్ అన్నారు. అక్కులపేటలో పి.వి.ఎస్.సూర్యనారాయణతల్లి శ్యామలమ్మ ఇటీవల మృతి చెందడంతో ఆయన కుటుంబాన్ని శనివారం రవికుమార్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కూన మాట్లాడుతూ టీడీపీపార్టీ క్రమశిక్షణ గల పార్టీ అని అన్నారు. టీడీపీ పార్టీలో ప్రతి కార్యకర్తకు గుర్తింపు, ఆదరణ ఉంటుందని తెలిపారు. పార్టీ ప్రతిష్టతకు గుర్తింపు పదవులు కల్పిస్తుందని వివరించారు. 100 రోజుల్లో మంచి ప్రభుత్వం అనిపించుకుందన్నారు. రాష్ట్ర అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కృషి చేస్తున్నారని అన్నారు. రాష్ట్రానికి పరిశ్రమలు నెలకొల్పి నిరుద్యోగ సమస్య లేకుండా ఉండడానికి ముఖ్యమంత్రి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారని అన్నారు. ఒకేసారి వెయ్యి రూపాయలు పెంచిన ఘనత టీడీపీకే సాధ్యమని అన్నారు. టీడీపీ పేదల ప్రభుత్వమని, పేదల కోసమే నిరంతరం పని చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బొడ్డేపల్లి గౌరీపతి, చినబాబు, పేడాడ ప్రకాశరావు, పి.అప్పలనాయుడు, గ్రామస్తులు పాల్గొన్నారు.

### లడ్డు వివాదంపై కొనసాగుతున్న

## దుష్ప్రచారం మా వైఎస్ఆర్‌సీపీ ప్రమేయం లేదు



**కంచిలి, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త :** కంచిలి మండల కేంద్రంలో వెలసియున్న శ్రీవెంకటేశ్వరస్వామి దేవాలయం మరియు శ్రీకంచమ్మతల్లి దేవాలయంలో వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు తిరుపతి లడ్డు వివాదంపై కొనసాగుతున్న దుష్ప్రచారం మా వైఎస్సార్‌సీపీ ప్రమేయం లేదు. ఎవరు ఉన్నారో వారిని ఆ స్వామి వారు శిక్షించాలని వైసీపీ నేతలు దేవునికి పూజలు చేసి వేడుకున్నారు. ఎంపీపీ పైల దేవదాసురెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మండల పరిధిలో గల వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## వంశధార కళాశాలలో స్వర్ణాంధ్ర 2047 అభిప్రాయ సేకరణ



**కోటబొమ్మాళి, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త :** వికసిత భారత్ 2047లో భాగంగా దేశ ప్రగతి, అభ్యున్నతిలో తెలుగు జాతి ముందుండాలి, రాష్ట్రం అగ్రస్థానంలో నిలవాలని ఆకాంక్షిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రూపొందించిన స్వర్ణాంధ్ర 2047 విజన్ ప్రణాళికపై అభిప్రాయ సేకరణ కార్యక్రమం కోటబొమ్మాళి వంశధార కళాశాలలో శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వంశధార కళాశాల వ్యవస్థాపకులు చింతాడ అనిరుద్రుడు మాట్లాడుతూ 2047 విజన్ సాకారం కావాలంటే వ్యూహాత్మక దృష్టి అవసరమన్నారు. విద్య, నైపుణ్యాల అంశంపై ఈ నెల 27 నుంచి 29 వరకు కళాశాలలో పలు పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. 2047 అభిప్రాయ సేకరణ, ప్రణాళిక గురించి విద్యార్థులకు అభిప్రాయాలు తెలియజేసి స్వర్ణాంధ్ర 2047లో భాగం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డి.వి.రమణమూర్తి, ఏఓ కొర్రాయి శ్రీనివాసరావు, కోట సింహాచలం, నంబారి వెంకటేశ్వరరావు, ఆనందరావు, ధనలక్ష్మి, ధరణి, నగేష్, బెహర రాజేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాల ఆకస్మిక తనిఖీ



**పాతపట్నం, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త :** ఇంటర్మీడియెట్ పరీక్షల్లో శతశాతం ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు ఇప్పటి నుంచే ప్రణాళికలు తయారు చేసుకోవాలని విద్యార్థులపై ప్రత్యేక పర్యవేక్షణ ఉంచాలని సాంఘిక సంక్షేమ గురుకులాలు జిల్లా సమన్వయ అధికారి ఎన్.బాలాజీ అన్నారు. మండలంలోని ప్రహరాజపాలెంలో ఉన్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గురుకుల పాఠశాలను శనివారం ఆకస్మిక తనిఖీ చేపట్టారు. విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యను అందించాలని విద్యార్థులపై ఎటువంటి ఒత్తిడి లేకుండా చూడాలన్నారు. పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. విద్యార్థులకు వండుతున్న భోజనాన్ని పరిశీలించారు. అదే విధంగా త్రాగునీటి సౌకర్యాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వి.అర్చన, కొల్లివలస ప్రిన్సిపాల్ డి.దేవేంద్రరావు మరియు ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలి

### మన ఇల్లు.. మన గౌరవం కార్యక్రమంలో ఎమ్మెల్యే ఎన్ఇఆర్




**రణస్థలం, సెప్టెంబరు 28ప్రభాతవార్త :** వివిధ దశల్లో ఉన్న ఇళ్ల నిర్మాణాలను లబ్ధిదారులు త్వరితగతేనా పూర్తి చేయాలని ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు అన్నారు. మండలంలోని రణస్థలం పరిధిలో పేదలకు కేటాయించిన ఇళ్ల స్థలాల వద్ద శనివారం గృహ నిర్మాణ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మన ఇల్లు .. మన గౌరవ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్డీయే ప్రభుత్వ పాలనలో పేదలకు సొంతింటి కళ నెరవేరుతుందని అన్నారు. అన్ని మౌళిక సదుపాయల కల్పన, సకాలంలో బిల్లులు చెల్లింపు, ఇసుక, సిమ్మెంటు ఇనుము సరఫరా చేసి లబ్ధిదారులు ఇళ్లు పూర్తి చేసుకోవడానికి చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. ఇళ్లు మంజూరైన లబ్ధిదారులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఎన్.ప్రసాధరావు, కూటమి నాయకులు పిషిణి జగన్నాథంనాయుడు, డీజీఎం ఆనందరావు, పిన్నింటి వెంకటభానోజీనాయుడు, పైడి అప్పుడుదొర, దన్నాన వంశీకృష్ణ, కొత్తకోట్ల సత్యమప్పుడు, పిషిణి అసిరినాయుడు, ముక్కు ఆదినారాయణ, హౌసింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణ భారతిలో భగత్‌సింగ్ జయంతి వేడుకలు



**ఇచ్ఛాపురం, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త :** స్థానిక స్వర్ణభారతి విద్యాసంస్థల ఆధ్వర్యంలో స్వాతంత్ర్య సమరయోధులు భగత్‌సింగ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి వెలిగించి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో స్వర్ణభారతి అధ్యపకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## భక్తుల మన్ననలు పొందేలా ఏర్పాటు చేయాలి



**కోటబొమ్మాళి, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త :** అక్టోబర్ 1 నుంచి 3వ తేదీ వరకు జరగనున్న శ్రీకొత్తమ్మతల్లి ఉత్సవాలకు హాజరయ్యే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా భక్తుల మన్ననలు పొందేలా ఏర్పాట్లు చేయాలని టెక్కలి డిఆర్‌డిఓ సుదర్శన దొర పిలుపునిచ్చారు. శనివారం ఆయన మండలస్థాయి అధికారులతో కొత్తమ్మతల్లి ఆలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్సవాలలో ముఖ్యంగా ఆయన మాట్లాడుతూ ఉత్సవాల్లో ముఖ్యంగా పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించి వీలైనంత ఎక్కువ మంది కార్మికులను వినియోగించుకోవాలన్నారు. క్యూలైన్‌లో ఉన్న పెద్దలకు చిన్నారులకు నిత్యం మంచినీరు,పాలు అందే విధంగా ఏర్పాట్లు చేయాలన్నారు. మూడవ రోజు జంగిడితో పెద్ద సంఖ్యలో భక్తులు వస్తారు కనుక ఆ సమయంలో ఎటువంటి ఘర్షణలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తును ఏర్పాటు చేయాలన్నారు. ఈ మూడు రోజులు ఫైర్, విద్యుత్ సిబ్బంది అందుబాటులో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ కె.శ్రీనివాసరావు, ఈఓపిఆర్‌డి బి.రామారావు, తహశీల్దార్ అప్పలరాజు, ఎంపీడీఓ కుప్పిలి ఫణీంద్ర కుమార్, విద్యుత్‌శాఖ ఏఈ సురేష్, స్థానిక ఎస్సై సత్యనారాయణ, ఆర్‌డబ్ల్యుఎస్‌జెఈ కావ్య, ఆలయ ఈఓ రాధాకృష్ణ, దేశం నేతలు బోయిన రమేష్, కల్లి నాగయ్యరెడ్డి, లక్ష్మణరెడ్డి తదితరులు ఉన్నారు.

## యుక్త వయస్సులో పెరుగుతున్న కార్డియాక్ అరెస్ట్‌లు

**అరసవిల్లి , సెప్టెంబర్ 28, ప్రభాత వార్త :** యుక్త వయస్సులో కార్డియాక్ అరెస్ట్‌లు పెరుగుతున్నాయని, ఇది వైద్య సమాజాన్ని ఆశ్చర్యపరుస్తుందని శివ హార్ట్ సెంటర్, మెడికోవర్ హాస్పిటల్స్ సీనియర్ కన్సల్టెంట్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ శివ కుమార్ దరిమిరెడ్డి తెలిపారు. గుండెపోటు, ఆకస్మిక కార్డియాక్ అరెస్ట్‌లు ఒకప్పుడు వృద్ధుల ఆరోగ్య సమస్యగా ఉండేదన్నారు. ఇప్పుడు 20 నుంచి 45 సంవత్సరాల వ్యక్తులను ఎక్కువగా ప్రభావితం చేస్తున్నాయన్నారు. ఈ పరిణామం గుండె ఆరోగ్యంపై మరింత అవగాహన పెంచాల్సిన అవసరాన్ని తెలియజేస్తుందన్నారు.

## రాజాం పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన డిఎస్పీ



**రాజాం, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త :** నూతనంగా బాధ్యతలు చేపట్టిన చీపురుపల్లి డిఎస్పీ ఎస్.రాఘవులు శనివారం రాజాం పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం స్టేషన్‌లో రికార్డులు పరిశీలించి పట్టణంలో ట్రాఫిక్, నేర నియంత్రణపై సూచనలు ఇవ్వడం జరిగింది. డిఎస్పీతో పాటు పట్టణ, రూరల్ సీఐలు కె.అశోక్‌కుమార్, హెచ్.ఉపేంద్ర, ఎస్సై రవికిరణ్ పాల్గొన్నారు.

## ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు





**శ్రీకాకుళం, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త :** కోటబొమ్మాళి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం ఫ్రెషర్స్‌డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు కళాశాలలో వోకేషనల్ జూనియర్ లెక్చరర్‌గా పని చేస్తున్న పి.రాజ సురేష్ అందించిన సేవలను ప్రశంసిస్తూ బెస్ట్ అవార్డును అందజేస్తూ విద్యార్థులు, కళాశాల సిబ్బంది ఆయనకు దుశ్శాలువ కప్పి జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. కళాశాల ప్రిన్సిపాల్ సి.సంతోషి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

## సూరాడవానిపేటలో ప్రత్యేక వైద్య శిబిరం



**సంతబొమ్మాళి, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త :** సంతబొమ్మాళి మండలం మేఘవరం పంచాయతీ సూరాడవానిపేట గ్రామంలో శనివారం ప్రత్యేక వైద్య శిబిరం జరిగింది. సంతబొమ్మాళి మండల తెలుగుదేశం ఉపాధ్యక్షులు సూరాడ రాయుడు ఆధ్వర్యంలో ఈ వైద్య శిబిరం నిర్వహించారు. ఎంఎల్‌హెచ్‌పి దారపు హేమలత ఆధ్వర్యంలో వర్షాల కారణంగా ప్రజలు పడుతున్న జ్వరాలు వల్లన మెడికల్ క్యాంప్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయతీలోని ఆశ వర్కర్లు, ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## 8 కిలోల గంజాయి తరలిస్తున్న వ్యక్తి అరెస్టు



**ఇచ్ఛాపురం, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త :** పట్టణ పోలీస్‌స్టేషన్ పరిధిలో 8.160 కిలోల గంజాయి తరలిస్తున్న వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు సీఐ ఎం.చిన్నంనాయుడు చెప్పారు. ఒడిశా గంజాం జిల్లా కొలసర గ్రామానికి చెందిన సింహాచల మహంతి అనే యువకుడు గంజాయి తరలిస్తుండగా రైల్వేస్టేషన్‌రోడ్డు అన్న క్యాంటీన్ వద్ద అరెస్ట్ చేసి గంజాయితో పాటు సెల్‌ఫోన్‌ను సీజ్ చేసినట్లు చెప్పారు. ఫాస్ట్ ఫుడ్ సెంటర్ నడిపే సింహాచల మహంతి బడగోలు గ్రామానికి చెందిన ప్రమోద్ అనే వ్యక్తితో కలిసి కిలో గంజాయి 5వేల రూపాయలకు కొని గుజరాత్‌లోని సూరత్‌లో కలియా అనే వ్యక్తికి పది వేల రూపాయలకు అమ్ముతున్నట్లు చెప్పారు. ఈ మేరకు అతన్ని అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపర్చినట్లు చెప్పారు. ఈ సమావేశంలో రూరల్ ఎస్సై శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## పుట్టిన రోజు సందర్భంగా కొబ్బరి మొక్కలను నాటిన ఉపాధ్యాయులు



**జలుమూరు, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త :** కెవిఎన్‌జిజిహెచ్‌ఎస్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఇప్పిలి వేణుగోపాలరావు పుట్టినరోజు సందర్భంగా శనివారం విద్యార్థులు, ఉపాధ్యాయులు పాఠశాల ఆవరణలో కొబ్బరి మొక్కను నాటారు. ఇది పచ్చని చెట్టు ప్రగతికి మెట్టు అనేదానికి తార్కాణం.

### సీఎం వ్యాఖ్యలకు నిరసనగా


## దేవాలయాల్లో ప్రత్యేక పూజలు

### - ఏపీ మాజీ స్పీకర్ జిల్లా పార్లమెంటరీ పరిశీలకులు తమ్మినేని సీతారాం



**ఆమదాలవలస, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త :** తన రాజకీయ మనుగడ కోసం ఎటువంటి చర్యలకైనా వెనుకాడని నైజం చంద్రబాబు రాజకీయం చరిత్రలోనే ఉందని, ఏపీ మాజీ స్పీకర్ పార్లమెంటరీ పరిశీలకులు తమ్మినేని సీతారాం అన్నారు. కలియుగ దైవంగా కోట్లాది మంది భక్తుల నీరాజనాలు అందుకుంటున్న తిరుమలేశుని లడ్డు కల్తీ జరిగిందంటూ సరికొత్త నాటకానికి తెరలేపిన సీఎం చంద్రబాబు తాను చేసిన ఆరోపణలను ప్రజల సమక్షంలో నిరూపించాలని తమ్మినేని సవాల్ విసిరారు. శనివారం పార్టీ పిలుపు మేరకు నిర్వహించిన నిరసన కార్యక్రమం తమ్మినేని ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా ఆమదాలవలస మున్సిపాలిటీ పరిధిలోని స్థానిక వెంకటేశ్వర స్వామి దేవాలయంలో పార్టీ క్యాడర్‌తో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. చంద్రబాబు ఆడిన అబద్దాలకు, తిరుమలపై చేసిన పాపాలకు ప్రక్షాళన చేసేందుకు ప్రత్యేక పూజలను రాష్ట్ర వ్యాప్తంగా వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో నిర్వహించామన్నారు. కల్తీ నెయ్యి వాడలేదని దేవస్థానం ఈఓ చెబుతుంటే కల్తీ జరిగిందని రాజకీయ కోణంలో చంద్రబాబు ఆరోపణలు చేశారన్నారు. గతంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు, జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు చంద్రబాబునాయుడు ప్రతిపక్ష నేత హోదాలో తిరుమలకు వచ్చినప్పుడు పాలకపక్ష హోదాలో నాటి ఇద్దరు సీఎంలు ఎటువంటి అభ్యంతరం చెప్పలేదన్నారు. పాదయాత్ర తర్వాత కాలినడకన వెళ్లి శ్రీవారిని దర్శించుకోలేదా అని ప్రశ్నించారు. ఇప్పుడు చంద్రబాబునాయుడు డిక్లరేషన్ అడగడం కరెక్టేనా అని ప్రశ్నించారు. పాలిటిక్స్ డైవర్షన్ కోసమే పవిత్రమైన తిరుమల లడ్డు కల్తీ నాటకాన్ని చంద్రబాబు తెరపైకి తెచ్చారన్నారు. దీనిపై సీఎం చంద్రబాబు నాయుడు కోట్లాది మంది స్వామి వారి భక్తులకు బహిరంగ క్షమాపణలు చెప్పాలని తమ్మినేని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు తమ్మినేని చిరంజీవినాగ్, ప్రచార విభాగం జోనల్ ఇన్‌చార్జ్ చింతాడ రవికుమార్, సీనియర్ నాయకులు కోట గోవిందరావు, మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ బొడ్డేపల్లి రమేష్‌కుమార్ గురుగుబిల్లి ప్రభాకరరావు, మొండేటి కూర్మారావు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లేడు ద్రావణం వలన రైతులకు ఉపయోగం



**కంచిలి, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త :** కంచిలి మండలం అంపురం యూనిట్‌లో గల పెద్దపాత్రపడ గ్రామంలో శనివారం జిల్లేడు ద్రావణం గూర్చి రైతులకు అవగాహన కల్పిస్తూ దాని వలన ఉపయోగాలు అడిషనల్ డిపిఎం ధనుంజయ జిల్లేడు ద్రావణం వలన కూరగాయలలో వచ్చే ఎరుపు తెగులు మరియు పొటాష్ లోపం మరియు రసం పీల్చు పురుగులు, తెగుళ్ల నివారణ జరుగుతుందని రైతులకు తెలియజేయడం జరిగింది. అదే విధంగా తయారీ విధానం కూడా డెమో రూపంలో 200 లీటర్ల నీటిలో 20 కేజీల జిల్లేడు ఆకులు గుండగా చేసి 10 లీటర్ల దేశీయ ఆవు మూత్రం వేసి మూడు రోజులు ఉదయం సాయంత్రం సవ్య దిశలో కలుపుతుండాలి. నాల్గవ రోజు నుంచి ఏడు రోజుల లోపల పూర్తిగా వాడేయాలని రైతులకు చెప్పడం జరిగింది. ఎన్ఎఫ్ఎ బాలాజీ, ఎంఎ శివానందం, ఎల్ టు కామరాజు, మరియు ఆల్ అంపురం ఐసిఆర్‌పిఎస్ మహిళా రైతులు హాజరయ్యారు.

### అక్టోబర్ 1 నుంచి

## అమేజాన్ ఫ్రెష్ యొక్క ఫెస్టివ్ సూపర్ వేల్యూ డేస్

**గార, సెప్టెంబర్ 28, ప్రభాత వార్త :** అక్టోబర్ ఒకటో తేదీ నుంచి ఏడవ తేదీ వరకు అమేజాన్ ఫ్రెష్ యొక్క సూపర్ వేల్యూ డేస్ నిర్వహించనున్నట్టు ఆ సంస్థ ప్రతినిధి చెప్పారు. తాజా పండ్లు, కూరగాయలు, స్నాక్స్, పానియాలు, నిత్యావసరాలు సహా విస్తృత శ్రేణి ఉత్పత్తులలో 50 శాతం రాయితీలు అందిస్తున్నామన్నారు. దుర్గా పూజ, దసరా, దీపావళి ఇంకా ఎన్నో పండగలతో పండగల సంబరాలు పూర్తి స్థాయిలో సమీపిస్తున్నందున, కస్టమర్లు తమ ప్యాంట్రీ బాగా నిండి ఉండటాన్ని నిర్ధారించడానికి తాము ప్రాదాన్యతనిచ్చిన సమయంలో ఇంటి వద్ద డెలివరీలు పొందే సౌకర్యంతో ఆశీర్వాద్, టాటా సంపన్, పార్లే, బికాజీ, పి&జి, మారికో, సెన్సోడైన్, నివియా, హిమాలయ, మరియు డవ్ వంటి బ్రాండ్స్‌పై ఆధారపడ్డారన్నారు. అమేజాన్ ఫ్రెష్‌కి ఇప్పటికే కస్టమర్‌గా ఉన్నా లేదా కొత్త కస్టమర్ అయినా, గొప్ప డీల్స్ మరియు విలువ ఆఫర్లతో, ప్రతి ఒక్కరు రాబోయే పండగ సీజన్‌ను భారీ ఆదాలతో సంబరం చేయవచ్చునన్నారు. ఫ్లాట్ రూ.400 క్యాష్ బాక్‌తో 50 శాతం వరకు ప్రైమ్ రిపీట్ కస్టమర్లు ఆనందించవచ్చు అని చెప్పారు.

## చిన్న మరువాడకు తొలగిన లోఓల్టేజీ సమస్య

### - మంత్రి చొరవతో ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు



**సంతబొమ్మాళి, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త :** లో ఓల్టేజీ సమస్యతో ఇబ్బందులు పడుతున్న చిన్న మరువాడ గ్రామస్తులకు ఎట్టకేలకు సమస్య తొలగిపోయింది. రాష్ట్ర వ్యవసాయ, మత్స్యకార శాఖామంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు చొరవతో శనివారం విద్యుత్‌శాఖ అధికారులు గ్రామంలో కొత్త ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేశారు. గ్రామంలో గత కొద్ది కాలంగా ట్రాన్స్‌ఫార్మర్ లేక లో ఓల్టేజీ విద్యుత్ సరఫరాతో ఇబ్బందులు పడుతుండడంతో మరువాడ సర్పంచ్ ప్రతినిధి దాసురాజు ఇటీవల మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై ఆయన విద్యుత్‌శాఖ ఏఈ శివకుమార్‌కు ఆదేశాలు ఇవ్వడంతో చర్యలు చేపట్టారు. సమస్య పరిష్కారంపై పలువురు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మేరుగు నూకయ్య, వార్డు మెంబర్ గంట భీమారావు గ్రామపెద్దలు, యువకులు, నాయకులు పాల్గొన్నారు.

## తల్లి తర్వాత స్థానం అంగన్వాడీలదే



**ఇచ్ఛాపురం, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త :** గర్భిణీలకు, బాలింతలకు చిన్నారులకు సేవ చేసే విషయంలో తల్లి తర్వాత స్థానం అంగన్వాడీలకే దక్కుతుందని ఎమ్మెల్యే బెందాళం అశోక్ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో పోషణ మహ మాసోత్సవాలు ముగింపు కార్యక్రమంలో భాగంగా గర్భిణీలకు సామూహిక సీమంతాలు మరియు పౌష్టికాహార ప్రదర్శన కార్యక్రమంలో పాల్గొన్నారు. దేశంలోనే అత్యంత ఆదరణ గల సేవా కార్యక్రమం అంగన్వాడీ వ్యవస్థ అని అన్నారు. అంగన్వాడీల బాధ్యతల్లో రాజకీయ జోక్యం చేసుకోకూడదని కక్ష సాధింపు చర్యలకు పాల్పడకుండా స్వేచ్ఛగా పని చేసుకునే అవకాశం కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బోర పుష్ప, ఇన్‌చార్జ్ ఎంపీడీఓ రామారావు,ఐసిడిఎస్ పీఓ నాగరాణి, సూపర్‌వైజర్లు నీలవేణి, ప్రమీల, తదితరులు పాల్గొన్నారు.

## భవిష్యత్తులో స్వర్ణాంధ్ర సాధనకై విద్యారంగం సాధన



**సరుబుజ్జిలి, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో గల విద్యాశాఖ కార్యాలయంలో శనివారం నిర్వహించిన భవిష్యత్తులో స్వర్ణాంధ్ర సాధించుటకు రాబోవు ఐదు సంవత్సరాల్లో విద్యారంగంలో తీసుకోవల్సిన సంస్కరణలపైన వ్యాసరచన, విద్యార్థులలో వ్యక్తిత్వ డిబేటింగ్‌కు ఏడు హైస్కూళ్లస్థాయి నుంచి స్కూల్ కాంప్లెక్స్ స్థాయికి ఎంపిక కాబడిన 16 మంది విద్యార్థులకు శనివారం విద్యాశాఖ కార్యాలయంలో మండల స్థాయి పోటీలను నిర్వహించడం జరిగింది. వ్యాసరచనలో ప్రథమస్థానంలో కె.జ్యోతి, జెడ్పీహెచ్‌ఎస్ స్కూల్ కొత్తకోట, ద్వితీయ స్థానంలో కె.సుస్మిత జెడ్పీహెచ్‌ఎస్ రొట్టవలస, కాగా వ్యక్తిత్వ డిబేటింగ్‌లో ప్రథమస్థానంలో సృజన్ జెడ్పీహెచ్‌ఎస్ కొత్తకోట, ద్వితీయస్థానంలో పి.వినయ్‌కుమార్ జెడ్పీహెచ్‌ఎస్ సరుబుజ్జిలి. ఎంపిక కాబడిన విద్యార్థులను జిల్లా స్థాయిలో ఈ నెల 30వ తేదీన నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ఎంఈఓ బాలరాజు, సిఆర్‌ఎంటి బెండి చిన్నారావు, రోహిణి, చిరంజీవి, ఎంఐఎస్ కోఆర్డినేటర్ మురళీకృష్ణ పాల్గొన్నారు.




## గృహ నిర్మాణాలు ఆపొద్దు

**వీరఘట్టం, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త :** గృహనిర్మాణ పనులు అపవద్దు ఏ స్థాయిలో ఉన్నా పనులు పూర్తి చేయాలని టీడీపీ మండల అధ్యక్షులు ఉదయాన ఉదయభాస్కర్ లబ్ధిదారులకు సూచించారు. శనివారం మండలం విక్రంపురం గ్రామంలో మన ఇల్లు మన గౌరవం కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. గత ప్రభుత్వంలో మంజూరైన గృహాలకు సంబంధించి బిల్లులందక అర్ధాంతరంగా నిలిపి వేశారని తక్షణమే పనులు ప్రారంభించాలని ఇందుకు బిల్లులు కూడా చెల్లింపులు జరుగుతాయని స్పష్టం చేశారు. 2014 నుంచి 2019, 2019 నుంచి 2024 వరకు చేపట్టిన గృహనిర్మాణాల బిల్లులు చెల్లింపులు జరుగుతాయన్నారు. ఎవరు కూడా నిర్మాణాల కోసం అపోహలు చెందవద్దని 2025 మార్చి 31 నాటికి నిర్మాణాలు పూర్తి చేయాలని లబ్ధిదారులను కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు ఎంపీటీసీ పొదిలాపు కృష్ణమూర్తి నాయుడు, ఎంపీడీఓ వై.వెంకటరమణ, గృహనిర్మాణ శాఖ ఏఈ వి.వినోద్‌కుమార్, మాచర్ల గీతా నందీశ్వరరావు, యమక అప్పలనాయుడు, మాచర్ల అనిల్, కె.లక్ష్మణ్, ఎం.వెంకటరమణ, హౌసింగ్ వర్క్ ఇన్‌స్పెక్టర్ ఉమా మహేశ్వరరావు, లబ్ధిదారులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## అల్లెనలో మన ఇల్లు మన గౌరవం



**బూర్జ, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఆమదాలవలస శాసనసభ్యులు కూన రవికుమార్ ఆదేశాల మేరకు మండలంలోని అల్లెన గ్రామ సచివాలయంలో శనివారం మన ఇల్లు మన గౌరవం కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వావిలపల్లి రాంజీ ఆధ్వర్యంలో నిర్వహించారు. 2016-2019 మధ్య కాలంలో తెలుగుదేశం పార్టీ మంజూరు చేసినటువంటి ఎన్టీఆర్ పక్కా గృహాలు ఎన్నికల నోటిఫికేషన్ రావడంతో కొన్ని బిల్లులు అప్పట్లో పెండింగ్ ఉండిపోయాయి. ఈ గ్రహ లబ్ధిదారులందరూ తెలుగుదేశం పార్టీకి చెందిన వారిని ఆ గృహాలకు బిల్లులు చెల్లించకుండా తర్వాత వచ్చిన జగన్‌రెడ్డి ప్రభుత్వం నిర్లక్ష్యం చేసింది. ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఆ గృహాలకు బిల్లులు చెల్లించేందుకు కంకణం కట్టుకుంది. అందరూ రాష్ట్ర ప్రజలనే ఉద్దేశ్యంతో వైఎస్సార్‌సీపీ మంజూరు చేసిన గృహాలకు కూడా కూటమి ప్రభుత్వం బిల్లులు చెల్లించేందుకు నిర్ణయం తీసుకుంది. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ సోషల్ మీడియా అధ్యక్షులు వారాడ రాంబాబు, మాజీ సొసైటీ డైరెక్టర్ టంకాల గోవిందరావు, హౌసింగ్ అధికారులు, లబ్ధిదారులు గ్రామస్తులు పాల్గొన్నారు. అలాగే అన్ని సచివాలయాల్లో మన ఇల్లు, మన గౌరవం అనే కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ నాయకులు సర్పంచ్‌లు నిర్వహించారు.



## జలుమూరు ఎంపిడిఓగా అప్పలనాయుడు

**జలుమూరు, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త :** ఎంపీడీఓగా కె.అప్పలనాయుడు శుక్రవారం బాధ్యతలను చేపట్టారు. గతంలో ఇతను ఇదే మండలానికి ఏఓగా పని చేశారు. ఇంతకు ముందు యలమంచిలి ఎంపీడీఓగా పని చేసి బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ సిబ్బంది అభినందనలు తెలిపారు.

## బంగారు ఆభరణాలు అపహరణపై ఫిర్యాదు

**వీరఘట్టం, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త :** తన ఇంటిలో బంగారం అపహరణకు గురైందంటూ మండలంలోని బటివాడ గ్రామానికి చెందిన బమ్మిడి ముక్కల చంద్ర కళాదేవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై జి.కళాధర్ శనివారం విలేకర్లకు తెలిపారు. పది రోజుల క్రితం ఈమె శ్రీకాకుళంలో ఉన్న కుమార్తె దరగ్గకు వెళ్లింది. తర్వాత ఇంటికి వచ్చి చూడగా బీరువా తాళం వేసినట్టుగా ఉంది గాని అనుమానం వచ్చి తలుపులు తెరిచి చూడగా అందులో ఉన్న ఆరున్నర తులాల బంగారం 37 తులాల వెండి ఆభరణాలు అపహరణకు గురైనట్లు ఫిర్యాదులు పేర్కొన్నారు. ఎస్సై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## శ్రీ నీలమణి దుర్గమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే ఎంజీఆర్

**పాతపట్నం, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త :** దసరా ఉత్సవాలు సందర్భంగా శనివారం పాతపట్నం నీలమణి దుర్గ అమ్మవారిని దర్శించుకుని అనంతరం పోస్టర్లు మరియు కరపత్రాలు ఆవిష్కరణ చేసిన పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు, ఆయనతో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రూప్ ఆఫ్ డెత్‌లో టీమిండియా




## బడా జట్లతో కఠిన పరీక్ష

### ఛాలెంజ్‌గా ఉమెన్స్ టి20 వరల్డ్ కప్

**న్యూఢిల్లీ:** మహిళల టి20 వరల్డ్ కప్-2024 కోసం భారత్ మహిళా జట్టు రెడీ అవుతోంది. అక్టోబరు 3వ తేదీ నుండి యునైటెడ్ అరబిక్ ఎమిరేట్స్ వేదికగా ఈ టోర్నమెంట్ జరగనుంది. ఉమెన్స్ టి20 వరల్డ్ కప్ టోర్నమెంట్ టీమిండియాకు గ్రూప్ ఆఫ్ డెత్ కానుంది. బడా జట్లతో కఠిన పరీక్షను ఎదుర్కోవాల్సి ఉంటుంది. ఈ వరల్డ్ కప్ టోర్నీలో పాల్గొనే జట్లను రెండు గ్రూప్‌లుగా విభజించారు. ప్రతీ గ్రూప్‌లో 5 జట్లు ఉన్నాయి. గ్రూప్ ఎ లో ఇండియా, ఆస్ట్రేలియా, పాకిస్థాన్, న్యూజిలాండ్, శ్రీలంక ఉన్నాయి. ఇక గ్రూప్ బి లో దక్షిణాఫ్రికా ఇంగ్లండ్, వెస్టిండీస్, బంగ్లాదేశ్, స్కాట్లాండ్ ఉన్నాయి. ఈ టోర్నమెంట్‌లో మొత్తం 23 మ్యాచ్‌లు జరగనున్నాయి. అయితే హర్మన్ ప్రీత్ సేనకు ఈ వరల్డ్ కప్ టోర్నమెంట్‌లో గట్టి పోటీ ఎదురు కానుంది.

ప్రధానంగా మహిళా జట్లలో బలమైన ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, పాకిస్థాన్ వంటి టాప్ టీమ్‌ను ఓడిస్తేనే టోర్నీలో ముందుకు వెళుతుంది. ఆస్ట్రేలియా ఉమెన్స్ టీమ్ ఎంత స్ట్రాంగ్ అనేది ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. వారిని ఓడించాలంటే టీమిండియా అసాధరణ ప్రదర్శన చేయాల్సి ఉంటుంది. ఆస్ట్రేలియా ఉమెన్ టీమ్ 6 సార్లు ఛాంపియన్లు, డిఫెండింగ్ టైటిల్ హోల్డర్‌ను కూడా దక్కించుకున్న చరిత్ర జట్టుకు ఉంది. ఇక న్యూజిలాండ్ మహిళల జట్టు సైతం బలమైనదే. ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ టీ20 ర్యాంకింగ్స్‌లో ఆ టీమ్ మూడో స్థానంలో ఉంది. మరోవైపు టీమిండియా మొదటిసారి టి20 ప్రపంచ కప్ కైవసం చేసుకునేందుకు లక్ష్యంగా పెట్టుకుంది. ఆస్ట్రేలియా, పాకిస్థాన్‌తో ఇండియా ఆడే మ్యాచ్‌లపై భారీ అంచనాలు ఉన్నాయ. అయితే గ్రూప్ ఎ లో శ్రీలంక మినహాయిస్తూ, మిగిలిన మూడు జట్లపై గెలవడం అంత ఈజీ కాదు. అందుకే టీమిండియాకు ఇది గ్రూప్ ఆఫ్ డెత్ అవుతుందని క్రికెట్ వర్గాలు చెబుతున్నాయి.

**ఇండియా స్క్వాడ్:** హర్మన్ ప్రీత్ కౌర్ (కెప్టెన్), స్మృతి మందాన, షఫాలీ వర్మ, దీప్తి శర్మ, జెమిమా రోడ్రిగ్స్, రిచా ఘోష్, యాస్తికా భాటియా (ఫిట్‌నెస్ సాధించాల్సి ఉంది), పూజా వస్త్రాకర్, అరుంధతి రెడ్డి, రేణుకా సింగ్ ఠాకూర్, దయాళన్ హేమలత, ఆశా శోభన, రాధా యాదవ్, శ్రేయాంక పాటిల్ (ఫిట్‌నెస్ సాధిస్తే), సజన సజీవన్.

**ఆస్ట్రేలియా స్క్వాడ్:** అలిస్సా హీలీ (కెప్టెన్), డార్సీ బ్రౌన్, యాష్ గార్డనర్, కిమ్ గార్త్, గ్రేస్ హారిస్, అలానా కింగ్, ఫొటో లిచ్‌ఫీల్డ్, తహ్లియా మెక్‌గ్రాతత్ (వికెట్ కీపర్), సఫీ మోలినక్స్, బెత్ మూనీ, ఎల్లీస్ పెర్రీ, మేగాన్ షట్, అన్నాబెల్ సదర్లాండ్, టేలా వ్లామిన్క్, జార్జియా వేర్‌హామ్.

**పాకిస్థాన్:** ఫాతిమా సనా (కెప్టెన్), అలియా రియాజ్, దయానా బేగ్, గుల్ ఫిరోజా, ఇరామ్ జావేద్, మునీబా అలీ, నష్రా సుంధు, నిదా దార్, ఒమైమా సోహైల్, సదాష్ షహాస్ సాదియా ఇక్బాల్ (షిట్‌నెస్ సాధిస్తే), సిద్రా అమీన్, సయ్యదా, అరూబ్ షా, తస్మియా రుబాబ్, తుబా హాసన్.

**న్యూజిలాండ్:** సోఫీ డివైన్ (కెప్టెన్), జుజీ బేట్స్, ఈడెన్ కార్సన్, ఇజ్జీ గేజ్, మ్యాడీ గ్రీన్, బ్రూక్ మాలిడె, ఫ్రాన్స్ జోనాస్, లి కాస్పెరెక్, మెలీ కెర్, జెస్ కెర్, రోజ్మెరీ మెయిర్, మోలీ పెన్ ఫోల్డ్, జార్జియా ప్లిమ్మర్, హన్నా రోవ్, లీ తహు.




## ఓపెన్ వరల్డ్ బ్యాడ్మింటన్ సెమీస్‌లో భారత్ జోడీ

### చైనీస్ తైపీ జంటపై గెలిచిన గాయత్రి, జాలీ

### క్వార్టర్ ఫైనల్లో ఓడిన వరల్డ్ మాజీ నంబర్ వన్ శ్రీకాంత్

**న్యూఢిల్లీ:** వరుసగా ఐదు టోర్నమెంట్లలో క్వార్ట ఫైనల్ దాటి ముందుకు వెళ్ల లేకపోయిన భారత్‌కు చెందిన పుల్లెల గాయత్రి-ట్రెసా జాలీ ద్వయం ఆ అడ్డంకిని ఎట్టకేలకు ఆరో ప్రయత్నంలో అధిగమించింది. మకావ్ ఓపెన్ వరల్డ్ టూర్ సపర్-300 బ్యాడ్మింట్ టోర్నమెంట్‌లో మూడో సీడ్ గాయత్రి-జాలీ జంట సెమీ ఫైనల్లోకి దూసుకెళ్లింది. మకావ్‌లో జరిగిన క్వార్టర్ ఫైనల్లో గాయత్రి-జాలీ జోడీ 21-12, 21-17తో ఆరో సీడ్ చైనీస్ తైపీకి చెందిన సు యిన్ హుయ్-లోన్ జియున్ జంటపై గెలిచింది. గత జూన్‌లో సింగపూర్ ఓపెన్ వరల్డ్ టూర్ సూపర్-750 టోర్నీలో సెమీ ఫైనల్ చేరి తర్వాత గాయత్రి-జాలీ జోడీ ఐదు టోర్నీలు ఆడారు. అయితే ఈ ఐదు టోర్నీలో వారు క్వార్టర్ ఫైనల్ దాటలేకపోయారు. మరోవైపు పురుషుల సింగిల్స్ విభాగంలో భారత్ ఆటగాళ్లు అర్థంతరంగా ఇంటిదారి పట్టారు. బరిలో మిగిలిన భారత్‌కు చెందిన ఒకే ఒక్కడు ప్రపంచ మాజీ నంబర్ వన్ క్రీడాకారుడు కిడాంబి శ్రీకాంత్ క్వార్టర్ ఫైనల్లో పరాజయంతో వెనుదిరిగాడు. హాంకాంగ్‌కు చెందిన ఎన్జీ కా లాంగ్ అంగుస్‌తో జరిగిన మ్యాచ్‌లో శ్రీకాంత్ 16-21, 12-21తో ఓడిపోయాడు.



### చైనా ఓపెన్‌లో క్వార్టర్స్‌కు ముందే

## బోపన్న ఓటమి

**న్యూఢిల్లీ:** భారత్ సీనియర్ టెన్నిస్ స్టార్ ఆటగాడు రోహన్ బోపన్న ఓటముల పరంపర కొనసాగుతోంది. యూఎస్ ఓపెన్‌లో క్వార్టర్స్‌కు ముందే ఇంటిదారి పట్టిన బోపన్న తాజాగా శనివారం జరిగిన చైనా ఓపెన్‌లోనూ నిరాశపరిచాడు. అసోసియేషన్ ఆఫ్ టెన్నిస్ ప్రొఫెషనల్స్ (ఎటిపి)-500 టోర్నీ అయిన చైనా ఓపెన్ పురుషుల డబుల్స్‌లో క్రొయేషియాకు చెందిన ఇవాన్ డోడిగ్‌తో కలిసి ఆడిన భారత్ స్టార్‌కు తొలి రౌండ్‌లోనే చుక్కెదురైంది. ఈ మ్యాచ్‌లో బోపన్న ద్వయానికి అన్‌సీడెడ్ ఆటగాళ్లు చెక్ పెట్టారు. చైనా ఓపెన్‌లో ఫేవరెట్‌గా అడుగుపెట్టిన బోపన్న-ఇవాన్ జోడీకి ఫ్రాన్సిస్కోకు చెందిన సెరునుడొలో, నికోలస్ ద్వయం బోపన్న జంటకు గట్టి పోటీ ఇచ్చింది. తొలి సెట్‌ను ఒక్క పాయింట్ తేడాతో గెలుపొంది, రెండో సెట్‌ను కూడా అంతే తేడాతో సొంతం చేసుకుంది. దాంతో బోపన్నద్వయం 5-6,6-7తోఅనూహ్యంగా ఓటమిపాలైంది.

# రెండో రోజు ఆట రద్దు

### నిరాశలో భారత్, బంగ్లా జట్లు

**న్యూఢిల్లీ:** టీమిండియా-బంగ్లాదేశ్ జట్ల మధ్య జరుగుతున్న రెండో టెస్టు మళ్లీ రద్దయింది. శనివారం నాడు కాన్పూర్ వేదికగా జరగాల్సిన రెండో రోజు ఆట ఒక్క బంతి కూడా పడకుండానే రద్దయింది. వర్షం కారణంగా రెండో రోజు మ్యాచ్‌ను నిర్వహించడం సాధ్యం రాలేదని, అందువల్ల ఈ మ్యాచ్‌ను రద్దు చేస్తున్నట్లు రిఫరీలు ప్రకటించారు. ఇక కాన్పూర్‌లో గురువారం రాత్రి నుండి వర్షం కురుస్తోంది. దీంతో మైదానం చిత్తడిగా మారింది. అందుకే తొలి రోజు శుక్రవారం ఉదయం 9 గంటలకు టాస్ వేయాల్సి ఉండగా, గంట సేపు ఆలస్యం అయ్యింది. ఇక మ్యాచ్ 10.30 గంటలకు ప్రారంభమైంది. 8.3 ఓవర్ వద్ద ఓపెనర్ జకీర్ హసన్‌ను పేసర్ ఆకాశ్ దీప్ డకౌట్ చేశాడు. ఆకాశ్ వేసిన బంతిని డిఫెన్స్ ఆడబోయిన జకీర్ స్లిప్‌లో యశస్వీ జైస్వాల్‌కు చిక్కాడు. కాసేపటికే మరోఓపెనర్ షదమన్ స్లామ్ 24 పరుగులు చేసేటప్పటికి ఆకాశ్ పెవిలియన్ పంపాడు. అతడిని ఎల్‌బీడబ్ల్యూగా ఔట్ చేశాడు. ఈ దశలో మొమినుల్ హక్,



నజ్ముల్ షాంటో 31పరుగులతో ఇన్నింగ్స్‌ను చక్కదిద్దే ప్రయత్నం చేశారు. వీరద్దరూ 3 వికెట్‌కు 51 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. బాంగ్లాదేశ్ 3 వికెట్ల నష్టానికి 107 పరుగులు చేసే సమయానికి వర్షం భారీగా పెరగడంతో ఆ మ్యాచ్‌ను రిఫరీలు రద్దు చేశారు. ఆ సమయంలో బంగ్లా బ్యాటర్లు మొమినుల్ హక్ 40 పరుగులు, ముష్ఫికర్ రహీమ్ 6 పరుగులతో క్రీజులో ఉన్నారు. కాగా ఇప్పటికే రెండు టెస్టుల సిరీస్‌లో భాగంగా ఒక టెస్టు గెలిచిన భారత్ 1-0 ఆధిక్యంలో కొనసాగుతోంది.

## వన్డేలో ఆసిస్ అతి పెద్ద ఓటమి

### ఇంగ్లండ్ చేతిలో ఘోర పరాజయం

**న్యూఢిల్లీ:** ఇంగ్లండ్‌తో జరిగిన వన్డే మ్యాచ్‌లో ఆస్ట్రేలియా ఘోర పరాజయాన్ని చవిచూడాల్సి వచ్చింది. వన్డేల్లో ఇది 4వ అతి పెద్ద ఓటమిగా నమోదైంది. ఇంగ్లండ్-ఆస్ట్రేలియా జట్ల మధ్య ఐదు వన్డేల సిరీస్‌లో నాలుగో మ్యాచ్ లార్డ్స్ వేదికగా జరిగింది. వర్షం కారణంగా అంపైర్లు మ్యాచ్‌ను 39-39 ఓవర్లకు కుదించారు. తొలుత బ్యాటింగ్ చేసిన ఇంగ్లండ్ 39 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 312 పరుగులు చేసింది. అనంతరం ఆస్ట్రేలియా జట్టు 24.4 ఓవర్లలో 126 పరుగులులకే కుప్పకూలింది. ఆస్ట్రేలియా కెప్టెన్ మిచెల్ మార్ష్ టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్నాడు. ప్రారంభం నుండి ఇంగ్లండ్ వైపు నుండి చాలా దూకుడు బ్యాటింగ్ కనిపించింది. ఓపెనర్ ఫీల్‌స్టార్ 27 బంతుల్లో 22 పరుగులు చేశాడు. ఇది కాకుండా బెన్ డకెట్ 62 పరుగులు చేశాడు. మిచెల్ స్టార్క్ వేసిన ఒకే ఓవర్‌లో లియామ్ లివింగ్‌స్టోన్ 28 పరుగులు ఇచ్చాడు. ఇక లక్ష్య ఛేదనలో ఆస్ట్రేలియాకు శుభారంభం లభించింది. ఓపెనర్ ట్రావిస్ హెడ్, కెప్టెన్ మిచెల్ మార్ష్‌లు తొలి వికెట్‌కు 8.4 ఓవర్లలో 68 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. మార్ష్ 34 బంతుల్లో 2 ఫోర్లు, 1 సిక్స్ సాయంతో 28 పరుగులు చేశాడు. కాగా ట్రావిస్ హెడ్ 23 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్సర్ల సాయంతో 34 పరుగులు చేశాడు. అయితే ఆ తర్వాత ఇన్నింగ్స్ తడబడింది. జట్టులోని మిడిల్, లోయర్ ఆర్డర్ పూర్తిగా ఫ్లాప్ అయింది. ఇంగ్లండ్ తరపున మాథ్యూ పాట్స్ 4 వికెట్లు తీయగా, బ్రైడెన్ కార్సే 3 వికెట్లు తీయడంతో వెంటనే ఇన్నింగ్స్‌ను ముగించారు. ప్రస్తుతం 5 మ్యాచ్‌ల సిరీస్ 2-2తో సమమైంది. ఇంగ్లండ్ కెప్టెన్ హ్యారీ బ్రూక్ తన అద్భుతమైన ఇన్నింగ్స్‌తో ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్‌గా ఎంపికయ్యాడు.

# వాణిజ్యం

## ఇకపై ఈజీగా రుణాలు: ఆర్‌బిఐ


**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 28:** పెద్ద సంఖ్యలో రుణ గ్రహీతలకు ఉపశమనం కలిగించేలా రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. లోన్ల జారీని మరింత సులభతరం చేసే దిశగా, న్యూ టెక్నాలజీ ప్లాట్‌ఫామ్ యూనిఫైడ్ లెండింగ్ ఇంటర్‌ఫేస్ (యుఎల్ఐ) తీసుకురాబోతుంది. ఇది ఒక డిజిటల్ ప్లాట్‌ఫాం. ఇది రుణాల జారీ ప్రక్రియను క్రమబద్ధీకరించి, మరింత సులభతరం చేస్తుందని చెప్పారు స్ఫెస్ మనీ ఫౌండర్ అండ్ సిఇఒ దిలీప్ మోడీ. ముఖ్యంగా గామీణ ప్రాంతాల్లోని రైతులకు పంట రుణాల జారీకి, చిన్న మొత్తాల్లో లోన్లు పొందాలనుకునే చిన్న వ్యాపారులు వంటి వారికి ఈజీగా లోన్లు అందించేందుకు తోడ్పడుతుంది. యుఎల్ఐని ఇండియాలో మరో యుపిఐగా చెప్పొచ్చు. యుపిఐలా ప్రాచుర్యం కల్పించాలని ఆర్‌బిఐ చూస్తోంది. యుఎల్ఐ అనేది సదరు రుణ గ్రహీత సంబంధిత సమాచారాన్ని అంతా ఒకే ప్లాట్ ఫాంలో నిక్షిప్తం చేస్తుంది. ఇక్కడ ఫైనాన్షియల్, నాన్ ఫైనాన్షియల్ సమాచారం పొందవచ్చు. రుణ గ్రహీత అర్హతను నిర్ధరించేందుకు ఆధార్, ఇ-కెవైసి రికార్డులు, పాన్ వివరాలు, స్టేట్ ల్యాండ్ రికార్డ్స్ వంటివి సరిపోతాయని భావిస్తోంది. రియల్ టైమ్ ప్రాతిపదికన రుణ గ్రహీత డేటా మొత్తం ఒకే ప్లాట్‌ఫాంలో కనిపిస్తుంది. దీంతో రుణం పొందే అర్హతను తెలుసుకునేందుకు పెద్దగా సమయం అవసరం లేదు. దీంతో లోన్




అప్లికేషన్ల పరిశీలన, జారీ ఈజీ అయిపోతుంది. బ్యాంకు బ్రాంచ్‌ను సందర్శించాల్సి అవసరం లేకుండానే సమయాన్ని ఆదా చేస్తూ క్షణాల్లో లోన్ పొందే వెసులుబాటును కూడా ఇది కల్పిస్తుందని తెలుస్తోంది.

## బుక్ మై షో సిఇఒకు సమన్లు

**ముంబై, సెప్టెంబర్ 28:** ప్రముఖ టిక్కెట్ బుకింగ్ ప్లాట్‌ఫామ్ బుక్ మై షో సిఇఒ, సహ వ్యవస్థాపకుడు అశీష్ హేమరాజనికి చుక్కెదురైంది. బ్రిటిష్ రాక్ బ్యాండ్ ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమానికి సంబంధించిన టిక్కెట్లను బ్లాక్‌లో విక్రయించిన ఆరోపణ తీవ్ర వివాదానికి దారితీసింది. దీంతో ముంబై పోలీసులు ఆయనకు సమన్లు జారీ చేసినట్లు సంబంధిత అధికారులు వెల్లడించారు. సిఇఒతో పాటు కంపెనీ టెక్నికల్ హెడ్‌కు కూడా సమన్లు పంపినట్లు తెలుస్తోంది. వచ్చే యేడాది జనవరిలో 19 నుంచి 21 వరకు నవీ ముంబైలోని డివై పాటిల్ స్టేడియంలో కోల్డ్ ప్లే కార్యక్రమం జరగనుంది. బ్రిటిష్ రాక్‌బ్యాండ్ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ కన్సర్ట్‌కు అనూహ్య స్పందన వస్తోంది. దీంతో బ్లాక్‌లో ఈ ప్రోగ్రామ్ టిక్కెట్ల విక్రయం జరిగినట్లుగా ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ అంశంపై న్యాయవాది అవిత్ వ్యాస్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కోల్డ్‌ప్లే టిక్కెట్ ధర వాస్తవానికి రూ.2500 ఉందని, కానీ థర్డ్‌పార్టీ ద్వారా రూ.3 లక్షలకు విక్రయిస్తున్నారని అందులో ఆరోపించారు. కోల్డ్‌ప్లే అభిమానులను బుక్‌మై షో మోసం చేసిందని, అందుకుగానూ వీరిపై కేసు నమోదుచేయాలని ఆయన కోరారు. ఇచ్చిన ఫిర్యాదుపై ముంబై పోలీస్ ఎకనామిక్ అఫెన్సెస్ వింగ్ విచారణ ప్రారంభించింది. ఇప్పటికే పలువురు బ్రోకర్లను గుర్తించింది.




## ఎన్ఎస్ఇ, బిఎస్ఇ ట్రాన్సాక్షన్ ఛార్జీలు పెంపు ..

**ముంబై, సెప్టెంబర్ 28:** దేశీయ స్టాక్ మార్కెట్లు కొన్ని నెలలుగా తమ ప్రతాపాన్ని చూపిస్తున్నాయి. ఈ క్రమంలో బుల్ జోరును కొనసాగిస్తూ సరికొత్త జీవిత కాల గరిష్టాలకు ఎగబాకుతున్నాయి. ఈ క్రమంలో బెంచ్ మార్క్ సూచి సెన్సెక్స్ ఇటీవల 85వేల మార్కును అధిగమించింది. మార్కెట్లో రోజు రోజుకూ కొత్త కంపెనీ ఐపిఒలు రావడం కూడా మార్కెట్ బెంచ్ మార్క్ సూచీల పెరుగుదలకు కారణంగా కొందరు నిపుణులు చెబుతున్నారు. అయితే ప్రస్తుతం మార్కెట్లో ఇన్వెస్టర్లు, నిపుణులు త్వరలోనే సెన్సెక్స్ సూచి లక్ష పాయింట్ల మార్కును తాకుతుందని భావిస్తున్నారు. అయితే ఈ యేడాదే సూచి మార్కును అందుకోవడంలో విజయం సాధిస్తుందా లేక ఇంకా సమయం పడుతుందా అనే దానిపై మార్కెట్లో పెద్ద చర్చ కొనసాగుతోంది. వాస్తవానికి భారతీయ స్టాక్ మార్కెట్లు క్రమంగా పెరగడానికి గల కారణాలను పరిశీలిస్తే బలమైన ఆర్థిక అంచనాలు, ప్రపంచ మార్కెట్ పరిస్థితులను మెరుగుపరచడం, సహాయక విధాన నిర్ణయాలు, దేశీయ స్థాయిలో పెట్టుబడులను పెంచడం వంటి కీలక కారణాలు తోడ్పాటును అందిస్తున్నాయి. దీనికి తోడు భారీగా రిటైల్ ఇన్వెస్టర్లు రాకతో లిక్విడిటీ,డిమాండ్ పెరిగిందని నిపుణులు చెబుతున్నారు. సెన్సెక్స్‌ను ట్రాక్ చేస్తున్న కొందరు నిపుణులు వచ్చే యేడాది ప్రారంభంలో సెన్సెక్స్ సూచి లక్ష పాయింట్లకు చేరుకోవచ్చని భావిస్తున్నారు. కాబట్టి కొంతమంది నిపుణులు ఈ విషయంలో భిన్నమైన అభిప్రాయాలను కలిగి ఉన్నారు. వారు




మాత్రం బెంచ్ మార్క్ సూచి లక్ష పాయింట్ల స్థాయికి చేరుకోవడానికి దాదాపు మూడేళ్లు పట్టొచ్చని వాదిస్తున్నారు. ఇదిలా ఉండగా, భారతీయ స్టాక్ ఎక్చేంజీలు ఎన్ఎస్ఇ, బిఎస్ఇ కరెన్సీ, ఫ్యూచర్స్ అండ్ ఆప్షన్స్ డీల్స్ కోసం తమ లావాదేవీల ఛార్జీలను సవరించాయి. ఎన్ఎస్ఇ, బిఎస్ఇ సవరించిన లావాదేవీ ఛార్జీలు అక్టోబర్ 1 నుంచి వర్తిస్తాయని స్టాక్ ఎక్చేంజీలు వేర్వేరు సర్క్యూలర్‌లలో తెలిపాయి. సెబి స్టాక్ ఎక్చేంజీలతో సహా మార్కెట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌తో వ్యవహరించే సంస్థల సభ్యులందరికీ ఒకే విధమైన రుసుము నిర్మాణాన్ని తప్పనిసరి చేసిన తర్వాత ఈ చర్య వచ్చింది. ఛార్జీలు సవరించిన తర్వాత కోటి ప్రీమియం ట్రేడ్‌కు రూ.3,250 చెల్లించాల్సి ఉంది. మార్కెట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్‌స్టిట్యూషన్‌ల ఛార్జీలకు సంబంధించి సెబి జులైలో సర్క్యులర్‌లను జారీ చేసింది.

## భారీగా పెరిగిన నిత్యావసరాల ధరలు

**ముంబై, సెప్టెంబర్ 28:** దసరా పండుగకు ముందు నిత్యవసర సరుకుల ధరలు పెరగడంతో సామాన్యుడు భగ్గుమంటున్నాడు. కూరగాయల ధరలు, పప్పులు, నూనెలు, బియ్యం ఇలా ఒక్కటేమిటీ దేనిని పట్టుకున్నా షాక్ కొట్టేలా ఉంది పరిస్థితి. పిల్లల చదువులు, ఇంట్లో నిత్యావసర సరుకులు, ఇంటి కిరాయిలు ఇతర ఖర్చులకు అరకొర సంపాదించే సామాన్యుడి జీతం నెల తిరిగేసరికి ఆవిరైపోతుంది. ఇక దినసరి కూలీ విషయం సరేసరి. నిత్యావసర సరుకులు పెరుగుదలపై ప్రభుత్వ నియంత్రణ లేకపోవడంతో ఇష్టారీతిగా సరుకులధరలు పెరిగిపోతున్నాయి. ఫలితంగా సామాన్యుడు పెరిగిన ధరలతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నాడు. గత కొంతకాలంగా పెరిగినధరలు, ఇతర వ్యయాలతో కుటుంబ బడ్జెట్ తలకిందులవుతుంది. ఇంటి కిరాయిలు, పాలు, చక్కెర, పప్పులు, బియ్యం, కూరగాయలు, ఇలా ఒక్కటేమిటి అన్ని రకాల నిత్యావసర ధరలు భగ్గుమంటున్నాయి. పెరిగిన ధరలతో సామాన్యుల నోట మాట రావడం లేదు. ప్రస్తుతం లీటరు నూనె ప్యాకెట్‌పై ఏకంగా రూ.20 నుంచి రూ.45కు పెరిగింది. బియ్యం ధరలు క్వింటాల్‌కు రూ.300 నుంచి రూ.500 పెరిగాయి. ఇక పప్పుల ధరలు కూడా కొండెక్కి కూర్చున్నాయి. అందులో భాగంగా కందిపప్పు కేజీ రూ.150నుంచిరూ.175, పెసరపప్పుకేజీరూ.135 నుంచి రూ.150, మినపప్పు రూ.135కి చేరింది. అల్లం కిలో రూ.100 నుంచి రూ.150 వరకుఉంది. వెల్లుల్లి కిలోరూ.300 నుంచి రూ.360, ఎండు మిర్చి రూ.200గా ఉంది. ఇక ఉల్లిధరలు అయితే రూ.60 నుంచి కిందకు దిగడం లేదు. అటూ కూరగాయల ధరలు కూడా అంతే ఉన్నాయి.



## భారత్‌లో పెరుగుతున్న వైద్య ఖర్చులు..

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 28:** దేశంలో వైద్య ఖర్చులు మరింత భారంగా మారుతున్నాయి. ద్రవ్యోల్బణం కారణంగా వీటి వ్యయం వార్షికంగా 14 శాతం మేర పెరుగుతోంది. ఇది కుటుంబాలపై ఆర్థికభారం కానుంది. ఈ విషయాన్ని ఎసికెఒ ఇండియా హెల్త్ ఇన్సూరెన్స్ ఇండెక్స్ 2024 నివేదికలో వెల్లడించింది. దీంతో పాటు పలు ఆసక్తికర విషయాలను ఈ నివేదిక విడుదల చేసింది. ఎసికెఒ విడుదల చేసిన నివేదిక ప్రకారం, చాలా మంది ఆసుపత్రి ఖర్చుల్లో 23శాతం మొత్తాన్ని రుణాల ద్వారా తీరుస్తున్నట్లు తెలిసింది. దీంతో ఈ కుటుంబాలపై తీవ్ర ఆర్థికభారం పడుతోంది. ఆరోగ్య సంరక్షణ ఖర్చుల్లో 62 శాతాన్ని జేబుల నుంచి స్వయంగా వెచ్చిస్తున్నారని తెలుస్తోంది. అనుకోకుండా వచ్చే అనారోగ్య సమస్యల నుంచి బయపడేందుకు మెరుగైన ఆరోగ్య కవరేజీ ముఖ్యమని ఈ నివేదిక అభిప్రాయపడింది. ఢిల్లీ ఎన్‌సిఆర్‌లోనే కిడ్నీకి సంబంధించి ఎక్కువగా క్లెయిమ్‌లు నమోదయ్యాయని నివేదిక తెలిపింది. ఆ తర్వాత కొచ్చి, సికింద్రాబాద్, బెంగళూరు, జైపూర్ నగరాల్లో కిడ్నీ సంబంధిత క్లెయిమ్‌ల సంఖ్య సగటు కంటే అధికంగా ఉందని వెల్లడించింది. కిడ్నీ సమస్యతో బాధపడుతున్న వారి సగటు వయసు 47 కాగా, ఈ సమస్య కారణంగా అందించిన చికిత్సతో నమోదైన బిల్లు మొత్తం ఒక్కరికి గరిష్టంగా రూ.24,73,894గా ఉందని తెలిపింది. కోల్‌కత్తా, ముంబై నగరాల్లో మరీ ముఖ్యంగా 31-35 మధ్య వయసున్న వారు ఎక్కువగా గుండె సంబంధిత వ్యాధులతో బాధపడుతున్నట్లు వెల్లడించింది. కేన్సర్ రేటు రానున్న యేళ్లలో పెరిగే అవకాశం ఉందని నివేదిక తెలిపింది. 2020 నుంచి 2025 నాటికి కేన్సర్ కేసులు 13శాతం పెరగొచ్చని అంచనా వేసింది. ఇదిలా ఉండగా, తాజాగా కేంద్రకేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. దేశంలోని 70 యేళ్లు, అంతకంటే ఎక్కువ వయసు కలిగిన సీనియర్ సిటిజన్లందరికీ ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య బీమా కింద బీమా కవరేజ్ అందిస్తున్నట్లు ప్రకటించింది. దీంతో ఆర్థికస్థితితో సంబంధం లేకుండా రూ.5 లక్షల వరకు ఉచిత చికిత్స సౌకర్యాన్ని పొందొచ్చు.



## 4 బిలియన్ డాలర్లతో అదానీ డేటా సెంటర్

**ముంబై, సెప్టెంబర్ 28:** ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా డేటా సెంటర్లకు భారీ డిమాండ్‌ఏర్పడింది. దీంతో దిగ్గజ కంపెనీలు ఈ వ్యాపారంపై దృష్టిసారించాయి. ఈ నేపథ్యంలో దేశీయ దిగ్గజ సంస్థ అదానీ గ్రూప్ ఒకడుగు ముందుకేసి 4 బిలియన్ డాలర్లతో డేటా సెంటర్‌విస్తరన చేపట్టడానికి ప్రయత్నాలను వేగవంతం చేస్తుంది. డేటా సెంటర్ సేవలతో అదానీ గ్రూప్ తన అవసరాలను తీర్చుకోవాలని చూస్తుంది. ఇప్పటికే సంస్థ ఆధ్వర్యంలోని అదానీ కన్నెక్స్ ప్రైవేట్ లిమిటెడ్, అదానీ ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్, వర్జీనియా-ఆధారిత ఎడ్జ్‌కనెక్ట్ మధ్య జాయింట్ వెంచర్, ప్రస్తుతం 17 మెగావాట్ల డేటా సెంటర్ సామర్థ్యాన్ని నిర్వహిస్తోంది. దీనితో పాటు నిర్మాణ దశల్లో 210 ఎండబ్ల్యూల ప్రాజెక్ట్ జరుగుతుంది. డేటా సెంటర్ సేవలకు డిమాండ్ విపరీతంగా పెరగడంతో, అదానీ గ్రూప్ ఇప్పుడు ఒకటి నుంచి 1.5 గిగావాట్ల డేటా సెంటర్ సామర్థ్యాన్ని రాబోయే ఒకటి నుంచి రెండు సంవత్సరాలలో సాధించాలని లక్ష్యంగా పెట్టుకుంది. దీంతో భారీ ఖర్చులకు కూడా వెనుకాడడం లేదు. అందుకే వేగంగా ఈ సామర్థ్యాన్ని సాధించడానికి అదనంగా 4బిలియన్ డాలర్లు పెట్టుబడి పెట్టాలని కంపెనీయోచిస్తోంది. వ్యూహాత్మక మార్పులో భాగంగా డేటా సెంటర్ వ్యాపారంలోకి నిధులను మళ్లించడానికి ఇతర రంగాల్లో పెట్టుబడులు తగ్గించే అవకాశం ఉంది. ప్రస్తుతం అదానీగ్రూప్ భారత దేశ డేటాసెంటర్ మార్కెట్లో కేవలం 2.5 శాతంవాటాను మాత్రమే కలిగి ఉంది. ఇది దాని ప్రస్తుత సామర్థ్యం 700 ఎండబ్ల్యూ నుంచి 2030 నాటికి 4 జిడబ్ల్యూకి విస్తరిస్తుంది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.